ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
26-9-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 237, పేజీలు : 10+6 వెల : 6.50

ప్రధాని వాట్సప్ ఛానెల్‌కు 50 లక్షల ఫాలోయర్లు

బిలాస్‌పూర్ రైలులో ప్రయాణించిన రాహుల్

5లో

## నిపుణుల కమిటీ సిఫార్సులు విస్మరించిన టిడిపి సర్కార్

### అమరావతి రాజధాని కోసం భూసేకరణలో అవకతవకలు

### భూసమీకరణలో భారీగా ఆర్థిక భారం

### మాస్టర్‌ప్లాన్‌కు కన్సల్టెంట్ల ఎంపికలోనూ లోపాలే

### తూర్పారబట్టిన 'కాగ్'

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని కోసం గత ప్రభుత్వం భూసేకరణలో నిపుణుల కమిటీ సిఫార్సులను విస్మరించిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభా సమావేశాల్లో కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.రాజధానికి అవసరమైన మొత్తంలో భూమిలో 70శాతం భూసమీకరణ ద్వారా సేకరించాలనే నిర్ణయం వల్ల భారీ ఆర్థిక భారం పడిందని కాగ్ నివేదికలో స్పష్టం చేసింది.రాజధాని మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి కన్సలెంట్ల ఎంపికలో తగిన విధానాన్ని అనుసరించలేదని తప్పుపట్టింది.నామినేషన్ పద్ధతిలో ఎంపిక చేయటాన్ని కాగ్ తప్పుపట్టింది. భూసమీకరణ కోసం ఎపి సీఆర్డీఏ రూ.2,244 కోట్లు ఖర్చు చేసిందన్నారు. సేకరించిన ఈ భూమి నిరుపయోగంగా ఉందని విమర్శించింది.విశాఖలో 876 పరిశ్రమల్లో 70 పరిశ్రమలు సరైన అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు కాగ్ గుర్తించింది.అమరావతి ప్రాంతంలో ల్యాండ్ పూలింగ్ భూముల్లో మౌలిక సదుపాయాల కల్పన కోపం రూ.13,802 కోట్లు ఖర్చు చేయాలని ప్రతిపాదన ఉన్నా, దీనిలో 2021 నాటికి రూ.183 కోట్లు మాత్రము ఖర్చు చేసినట్లు కాగ్ గుర్తించింది.ప్రాధాన్యం ఉన్న మౌలిక సదుపాయాల ప్యాకేజీల కోసం రూ.3,23కోట్లు ఖర్చుచేసారు. 2015-20 మధ్య కాలంలో రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర గ్రాంట్లు రూ.129 కోట్లు తగ్గుదల, 2016-2018 మధ్య కాలంలో పనితీరు గ్రాంట్లులో రూ.28.93 కోట్ల కోత పడిందని తెలిపింది. 2016-2021 మధ్య నిధుల వినియోగంపై కాగ్ పలు అభియోగాలు చేసింది.

తాడిపత్రి, శ్రీకాళహస్తి, పుంగనూరు, అద్దంకి మున్సిపాలిటీలను వాటి అర్హతకు తగినట్లు పెంచలేదని కాగ్ గుర్తించింది.2016-22 మధ్య కాలంలో 2022 లేబర్ సెస్ కింద రూ.55.39 కోట్లు వసూలు చేసారని వివరించింది.వసూలు చేసిన రూ.55.39 కోట్లను ఎపి భవన కార్మికుల సంక్షేమ బోర్డుకు బదిలీ చేయలేదని కాగ్ పేర్కొంది.రాజధాని కోసం భూసేకరణపై గత ప్రభుత్వం తీరును కాగ్ తప్పుపట్టింది.అమరావతి ప్రాంతంలో పనుల నిలుపుదల వల్ల నిధులు నిరుపయోగంపై ప్రస్తుత ప్రభుత్వ తీరును కాగ్ నివేదిక తప్పుబట్టింది.2019 మే నుంచి వివిధ పనులను నిలిపివేసారన్న కాగ్ తెలిపింది. జలవనరుల పరిధిలో ప్రజా వేదికను నిబంధనలకు విరుద్ధంగా అనాధికారికంగా కట్టారు. ఆ తరువాత ఆ వేదికను కూల్చివేయడం వల్ల రూ.11.51కోట్ల ప్రజాధనం వృధా అయ్యిందని తెలిపింది.

## ఎన్డీఏకు అన్నా డిఎంకె గుడ్‌బై

### ఒంటరి పోటీకి నిర్ణయం

**చెన్నై, సెప్టెంబరు 25:** కేంద్రంలో అధికారంలో ఉన్న నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ ఎన్డీఏకు గుడ్‌బై చెప్తున్నట్లు ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం అన్నాడిఎంకె వెల్లడించింది. ఈ మేరకు పార్టీ మీటింగ్‌లో అన్నా డిఎంకె ఎంపిలు, ఎమ్మెల్యేలు, మిగిలిన నేతలంతా ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. ఈ మేరకు ఆ పార్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ, తమిళనాడు మాజీ మంత్రి కెపి మునుస్వామి ప్రకటించారు. తమిళ నాడులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంతర్వాత అన్నాడిఎంకె బిజెపితో పొత్తును తెంచుకున్నట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి లేకుండానే ఒంటరిగా బరిలోకి దిగనున్నట్లు అన్నాడిఎంకె స్పష్టం చేసింది. గత కొన్ని రోజుల నుంచి అన్నాడిఎంకె,బిజెపి నేతలు బహిరంగంగానే ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు గుప్పించుకుంటున్నారు. దీంతో ఎన్డీఏనుంచి అన్నా డిఎంకె బయటికి వస్తుందని రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చ జరిగింది. తమ పార్టీని, పార్టీ నాయకులను నిరంతరం అవమానిస్తున్న బిజెపితో పొత్తు ఉండబోదని ఇప్పటికే చాలా మంది అన్నాడిఎంకె నేతలు బహిరంగంగానే ప్రకటించగా అధికారికంగా మాత్రం సోమవారం ప్రకటించారు. ఈ

≫2

## అసైన్డ్, లంక భూములపై

# పేదలకు హక్కులు



### అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి ధర్మాన

### ప్రైవేటు వర్సిటీల బిల్లు, వస్తు, సేవల పన్ను బిల్లుకు ఆమోదం

### సమావేశాలు బహిష్కరించిన టిడిపి ఎమ్మెల్యేలు

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా తీసుకునివచ్చిన భూ సంస్కరణలు పేద, సామాన్య రైతులతోపాటు అన్ని వర్గాలకు మేలు చేస్తున్నాయని రెవెన్యూ శాఖా మం త్రి ధర్మాన ప్రసాధరావు స్పష్టం చేసారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఉదయం తొమ్మిదిగంటలకు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు తెలుగుదేశం ఎంఎల్‌ఏలు ఎవ్వరు హాజరు కాలేదు, చంద్రబాబు రిమాండ్‌పై వాయిదా తీర్మానానికి అంగీకరించనందున టిడిపి ఎంఎల్‌ఏలు సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.మూడవ రోజు సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ఎంఎల్‌ఏలకు స్పీకరు తమ్మినేని అవకాశం కల్పించారు.ఆయా అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి విశ్వరూప్. మెరుగు నాగార్జున,కాకాణి గోవర్ధన్‌రెడ్డి బదులిచ్చారు.

అనంతరం అసెంబ్లీ సమావేశాల్లో సమగ్ర భూసర్వేపై జరిగిన చర్చలో ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ అసైన్డ్ లాండ్స్‌పై గతంలో ఎవరు దృష్టి పెట్టలేదన్నారు. వైఎస్సార్ హయంలో 7లక్షల ఎకరాలు అసైన్ట్ ల్యాండ్ అందజేసారన్నారు. సిఎంజగన్ మరిన్ని అడుగులువేసి రెవెన్యూ వ్యవస్థలో కీలక సంప్కరణలను తీసుకుని వచ్చారన్నారు.లంక భూములపై సాగుదారులకు సంపూర్ణ హక్కును కల్పిస్తు

≫2

## చంద్రబాబు కస్టడీ, బెయిలు పిటిషన్లపై

# విచారణ నేటికి వాయిదా

### రెండు రోజుల కస్టడీ విచారణ నివేదిక

### సీల్డ్‌కవర్‌లో జడ్జికి అందజేసిన సిఐడి అధికారులు



**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు బెయిల్ పిటిషన్. సిఐడి దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లపై విజయవాడ ఎసిబి కోర్టులో విచారణ సోమవారం జరిగింది. సిఐడి,చంద్రబాబు న్యాయవాదుల వాద, ప్రతివాదనల తరువాత విచారణ మంగళవారానికి వాయిదా పడింది. సిఐడి కస్టడీ పిటిషన్‌పై కౌంటరు దాఖలు చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులను ఎసిబి న్యాయస్థానం ఆదేశించింది.ఈ రెండు పిటిషన్లపై మంగళవారం విచారణ జరిపి ఉత్తర్వులు ఇస్తామని ఎసిబి న్యాయస్థానం ఆదేశించింది.

అంతకు ముందుకు రెండు రోజుల కస్టడీ నివేదికను సిఐడి అధికారులు సీల్డ్ కవర్‌లో న్యాయస్థానానికి అందజేసారు.మరో అయిదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేసారు.తొలుత బెయిల్ పిటిషన్‌పై విచారించాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు.ముందుగా కస్టడీ పిటిషన్‌ను విచారించాలని సిఐడి న్యాయవాదులు అభ్యర్ధించారు.ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సోమవారం ఉదయం సిఐడి న్యాయవాది ఎసిబి కోర్టులో కౌంటర్ దాఖలు చేసారు.కౌంటర్‌లో సవరణలు చేసి ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశిస్తూ మధ్యాహ్నానికి వాయిదా వేసారు. తరువాత న్యాయమూర్తి విచారణను ప్రారంభించిన సందర్భంలో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై ముందు విచారణ కొనసాగించాలని కోరారు.అయితే

≫2

## 'సుప్రీం'లో నేడు విచారణ

**విజయవాడ, సెప్టెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సోమవారం ఈ పిటిషన్‌ను చంద్రబాబు న్యాయవాది సిద్దార్ లూథ్రా మెన్షన్ చేసారు.చంద్రబాబు జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారని అత్యవసరంగా విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ చంద్రచూడ్‌ను కోరారు. ఇది ఆంధ్రప్రదేశ్ వ్యవహారమని అక్కడ ప్రతిపక్షాలను అణచివేస్తున్నారని సిజెఐ వద్ద ప్రస్తావించారు. ఎన్ని రోజుల నుంచి కస్టడీలో ఉన్నారని సిజెఐ చంద్రబాబు

≫2

## మహిళా బిల్లుకు అసెంబ్లీ మద్దతు

### ఏకగ్రీవ తీర్మానం ఆమోదం

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా రిజర్వేషన్ మద్దతుగా అసెంబ్లీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.సోమవారం మూడవ రోజు అసెంబ్లీ సమావేశంలో ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించారు.పార్లమెంట్ ఉభయసభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళా బిల్లుకు ఆమోదం లభించింది. ఇదొక చారిత్రత్మక పరిణామం,ఈ బిల్లుకు అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. పాలనా వ్యవస్థలో స్త్రీలకు అత్యధిక భాగస్వామ్యం ఇవ్వాలనే లక్ష్యంతో సిఎం జగన్ తీసుకుని వచ్చిన సంస్కరణలకు ఈ బిల్లు మరింత బలాన్ని చేకూర్చిందని బిల్లుకు మద్దతు ప్రకటన సందర్భంలో సభ అభిప్రాయపడింది, సభలో మహిళా బిల్లు అంశంపై చర్చకు స్పీకరు తమ్మినేని సీతారామ్ అనుమతినిచ్చారు. మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి ఉషశ్రీచరణ్ చర్చలో పాల్గొంటూ సీఎం జగన్ సారధ్యంలో మహిళా సాధికారతకు అడుగులు వేసినట్లు తెలిపారు. వైఎస్సార్ చేయూతలో మహి

≫2

## 1 నుంచి పవన్ నాలుగో విడత వారాహి యాత్ర



**విజయవాడ, సెప్టెంబరు25, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రంలో నాలుగవ విడుత వారాహి యాత్రను త్వరలోనే ప్రారంభించనున్నారు.చంద్రబాబు అరెస్ట్ తరువాత రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబును పవన్ కల్యాణ్ ములాఖత్‌లో కలుసుకున్నారు. అనంతర పరిణామాల్లో టిడిపితో జనసేనతో పొత్తుకు నిర్ణయించుకుందని పవన్ కల్యాణ్ ప్రకటించారు.చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా జనసేన టిడిపితో కలిసి సంఘటిత ఉద్యమాలను చేస్తోంది.ఈ క్రమంలోనే పవన్ కల్యాణ్ నాలుగవ విడుత వారాహి యాత్రను చేపట్టాలని నిర్ణయంచుకున్నారు.ఈ యాత్రను ఉమ్మడి కృష్ణా జిల్లా దివిసీమలో అక్టోబరు 1నుంచి పవన్ కల్యాణ్ చేపడతారు. అవనిగడ్డలో ఈ యాత్ర ప్రారంభం కానున్నది. సోమవారం ఉమ్మడి కృష్ణా జిల్లా ముఖ్య నాయకులతో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంలో వెల్లడించారు.

అవనిగడ్డ నుంచి మచిలీపట్టణం, పెడన, కైకలూరు నియోజకవర్గాల మీదుగా ఈయాత్ర సాగే విధంగా రూట్ మ్యాప్‌ను ఖరారు చేసినట్లు నాదెండ్ల తెలిపారు. తెలుగుదేశంతో ఎందుకు జనసేన పొత్తులో వెళ్తుంది, చంద్రబాబు అక్రమంగా అరెస్ట్ చేసిన వ్యవహారంపై పవన్ వారాహి యాత్ర సందర్భంగా వెల్లడిస్తారని తెలిపారు.



సోమవారం జగ్గంపేట నియోజకవర్గంలో మహిళలు, టిడిపి నేతలు చేపట్టిన నిరసన దీక్షలో భువనేశ్వరి

## రాష్ట్రం కోసం కష్టపడడం చంద్రబాబు తప్పా?

### ప్రజల ఆదరాభిమానాలే కొండంత అండ

### సింహంలా బయటకొచ్చి మీ కోసం మళ్లీ పనిచేస్తారు

### ప్రజల సొమ్ము కోసం ఆశపడే కుటుంబం మాది కాదు

### జగ్గంపేట నిరసన దీక్షలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రం అభివృద్ధి ప్రజల కోసం కష్ట పడ టమే చంద్రబాబు చేసినతప్పా అని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రశ్నించారు. ప్రజలఆదరాభిమానాలే చంద్రబాబుకు కొండంత అండ అని అన్నారు. ప్రజల సొమ్ము కోసం ఆశపడే కుటుంబం తమదికాదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలో మహిళలు, టిడిపి నేతలు చేపట్టిన నిరసన దీక్షలో సోమవారం భువనేశ్వరి పాల్గొని సంఘీభావంతెలిపారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన అనంతరం ఆమెమాట్లాడారు.

చంద్రబాబు సింహంలా బయటకు వచ్చి మీ కోసం మళ్లీ పనిచేస్తారని అన్నారు. ఆయన 45 ఏళ్ల రాజకీయ జీవితం ప్రజలతోనే ముడిపడి ఉందన్నారు. ప్రజల్ని ముందుకు నడిపించడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. అవినీతి మరక అంటించి 17 రోజులుగా జైల్లో పెట్టారన్నారు. ఆయనేం తప్పు చేశాడని జైల్లో నిర్బంధించారని

≫2

## బాబుపై ఆధారాల్లేని తప్పుడు కేసులు



### 17 రోజులుగా ఒక్క ఆధారం చూపని వైనం

### వచ్చేవారం నుంచి మళ్లీ 'యువగళం' పాదయాత్ర

### ఎన్నికల్లో టిడిపికి వన్‌సైడ్ విజయం తథ్యం: అచ్చెన్నాయుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ఎటువంటి ఆధారాల్లేకుండా చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. దేశంలో ఇలాంటి తరహా కేసు ఇదివర కెన్నడూ లేదని, ప్రాథమిక ఆధారాలు లేకపోయినా చంద్రబాబును అరెస్టు చేశారని మండిపడ్డారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబుతో సోమవారం భువనేశ్వరి, బ్రాహ్మణి, అచ్చెన్నాయుడు ములాఖత్ అయ్యారు. అనంతరం అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ ఎక్కడైనా ఆధారాలుంటే అరెస్టు చేస్తారు కానీ చంద్రబాబును అరెస్టు చేశాక ఆధారాలు సేకరిస్తామని సిఐడి అధికారులు చెప్తున్నారు.

17 రోజులుగా ఒక్క ఆధారం కూడా చూపించలేదు. ఫైల్ ఎక్కడుందంటే లేదంటారు. అరెస్టు చేసేవరకు ఎఫ్ఐఆర్‌లో పేరు లేదన్నారు.

≫2

## 'కృషి'బ్యాంక్ డైరెక్టర్ శ్రీధర్ అరెస్టు

### రూ. 36కోట్ల కుంభకోణంలో 22 యేళ్లకు పట్టుబడిన నిందితుడు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రెండువేల దశకంలో వెలుగుచూసిన కృషీ బ్యాంక్ గోల్‌మాల్ గురించి అందరికి తెలిసిందే. హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటై 2001లో బిచాణా ఎత్తేసిన కృషి బ్యాంక్ గోల్‌మాల్ ఉదంతంలో 36.37 కోట్ల రూపాయలను బ్యాంకు ఛైర్మన్, ఎండిగా వున్న కొసరాజు వెంకటేశ్వరరావు సహా ఇతర డైరక్టర్లు కొట్టేయడం విదితమే. అప్పటి ఘటనలో బ్యాంకు ఛైర్మన్, ఎండి అయిన కొసరాజు వెంకటేశ్వరరావు సహా మరికొందరిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఆ సమయంలో డైరక్టర్‌గా వుండి, ఎ3 నిందితుడుగా వున్న కాగితాల శ్రీధర్ (ఇప్పుడు అతని వయస్సు 51 సంవత్సరాలు)ను 22 ఏళ్ల తరువాత సిఐడిఅధికారులు తాజాగా అరెస్టు చేశారు. అప్పట్లో సికింద్రాబాద్‌లో వున్న శ్రీధర్ ఆ తరువాత పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు ఉడాయించి అక్కడే రహస్యంగా జీవించసాగాడు. కాగా శ్రీధర్ ఆచూకి గురించి సిఐడి వాకబు చేయగా అతని ఆచూకీ

≫2


సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలుసుకొన్న 2021 బ్యాచ్ ఐఎఎస్ అధికారుల బృందం

# పేదలకు హక్కులు

≫ న్నామన్నారు. అసైన్డ్ ల్యాండ్‌పై సర్వహక్కులు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.ప్రజల పక్షాన నిలబడే నాయకుడు సీఎం జగన్ అన్నారు.రెవెన్యూశాఖలో తీసుకుని వచ్చిన మార్పులు మేలు చేస్తున్నాయన్నారు.అందరి గర్వపడే విధంగా సీఎం జగన్ నేతృత్వంలో ఈ సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు.. సంస్కరణలు చేయాలంటే సమాజాన్ని అర్ధం చేసుకోవాలన్నారు.సీఎం జగన్ పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు.పాదయాత్రలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నారన్నారు.భూములు బలవంతంగా లాక్కునే పరిస్థితులు నేడు లేవన్నారు. అసైన్డ్ ల్యాండ్‌పై సర్వహక్కులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.సమగ్ర భూసర్వే సత్ఫలితాలను సాధిస్తుందన్నారు.ఈ వర్గలో నందిగామ శాసనసభ్యుడు మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ భూసర్వేతో కోస్తాల్లోనూ మిగిలిపోయిన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.అయితే సర్వే సందర్భంలో ప్రయోజనదారులకు స్వల్ప భూమి అంశాలపై ఇబ్బందులున్నట్లు అక్కడక్కడ గమనించినట్లు తెలిపారు.ఈ అంశాలను పరిష్కరించాలని కోరారు.అన్ని వర్గాలకు న్యాయం చేసే ఉద్దేశంతోనే భూసమగ్ర సర్వే జరుగుతున్న దశలో చిన్న,చిన్న అంశాలను పరిష్కరించాలన్నారు.పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పేదలకు అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కు గొప్పవరమన్నారు.ఈ దిశలో చర్యలు చేపట్టిన సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఎంఎల్‌సి సుధాకర్‌బాబు మాట్లాడుతూ వాగ్దానాలు చేయడమేకాదు,వాటిని అమలు చేయడం సీఎం జగన్‌కే సాధ్యమన్నారు.గత ప్రభుత్వహయంలో పేదలకు తీరని అన్యాయం జరిగిందన్నారు.గత ప్రభుత్వం పేద రైతుల సమస్యలను గాలికి వదిలేసారన్నారు.గత ప్రభుత్వ వదిలేసిన సమస్యలను సీఎం జగన్ పరిష్కరించారన్నారు.అందరికి సమానమైన స్థాయి,న్యాయం జరగాలనేదే ప్రభుత్వ ఆలోచన అన్నారు. వ్యవసాయాన్ని దండగ మారిదిగా చేసిన మహనేత జగన్ అన్నారు.సీఎం జగన్ కార్యక్రమాలను,కర్షకులను ప్రేమిస్తారన్నారు.భూసమతను కొండలకే సొంతం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.పవన్ విలువకు సపోర్టు చేస్తున్నాడన్నారు.స్కిల్ స్కామ్‌లో దొరికిన వ్యక్తికి పవన్ సపోర్టు చేస్తున్నాడన్నారు.రాజకీయాల్లో ఉండేందుకు చంద్రబాబు అనర్హుడు అన్నారు. ఏ వర్గానికి చంద్రబాబు న్యాయం చేయలేదన్నారు. ఏ రోజైనా పేదలకు ఇళ్ళ పట్టాలు చంద్రబాబు ఇచ్చాడా అన్నారు.33లక్షల మందికి ఇళ్ల పట్టాలు,ఇళ్లు సీఎం జగన్ ఇచ్చారన్నారు.వీటికి అంతరాయం కలిగించాలని చంద్రబాబు న్యాయస్థానాల ద్వారా ప్రయత్నించాడన్నారు. రెవెన్యూలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేసారు.గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందన్నారు.సమగ్ర భూసర్వే గొప్ప కార్యక్రమం అన్నారు. క్యూఆర్‌కోడ్ ద్వారా భూవివరాలు తెలుసుకోవచ్చునన్నారు. అన్ని వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.అసైన్డ్ భూములపై హక్కులు కల్పించడం అనేది పేదవారికి సీఎం జగన్ ఇచ్చిన గొప్పవరమన్నారు.ఈ క్రమంలో భూదాన్- గ్రామదాన్ సవరణ బిల్లును రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు సభలో ప్రవేశపెడుతూ ఉమ్మడి రాష్ట్రంలో చట్టానికి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొన్ని సవరణలు చేసినట్లు తెలిపారు.ఈ బిల్లుకు సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.అంతకు ముందు సభలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చ జరిగింది. మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి సీఎం జగన్ నేతృత్వంలో విద్యావ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయన్నారు. ఏపీ విద్యార్థులు ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించడం హార్షణీయం అన్నారు.గత ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ఆంక్షలు పెట్టిందన్నారు.సీఎం జగన్ పేదవాడి సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అందిస్తున్నారన్నారు.ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ కింద రూ.160,23కోట్లు,మత్స్యకార భరోసా కింద రూ.6.10కోట్లు, వైఎస్సార్ సున్నావడ్డీ రూ.817,61 కోట్లు, వైఎస్సార్ చేయూత కానుక రూ.13,410,52 కోట్లు వ్యయం చేసిందన్నారు.ఏపీ ప్రైవేటు యూనివర్సిటీస్ సవరణ బిల్లు, గూడ్స్అండ్ సర్వీసెస్ టాక్స్ సవరణ బిల్లు2023, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సవరణ బిల్లు 2023,ఏపీ వస్తు సేవల పన్నుల సవరణ బిల్లు–2023ను ఆయా మంత్రుల ప్రతిపాదన మేరకు స్పీకర్ తమ్మినేని సీతారామ్ సభలో ప్రవేశపెట్టేందుకు అనుమతినిచ్చారు.బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదితమయ్యాయి.విద్యలో సీఎం జగన్ విప్లవాత్మకంగా నాడు,నేడు ద్వారా తీసుకొచ్చిన కార్యక్రమాలతో మార్పులు తీసుకుని వచ్చారని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి వ్యాఖ్యానించారు.ఇంగ్లీషు మాధ్యమంలో విద్యాభోధన మంచి ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు.ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చిన వ్యక్తి సీఎం జగన్ అని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు.చంద్రబాబు రుణమాఫీపై రైతులను మోసం చేసాడన్నారు.చంద్రబాబు పెట్టి వెళ్ళిపోయిన బకాయిలన్ని సీఎం జగన్ చెల్లించారన్నారు.గత నాలుగేళ్లలో సిఎం జగన్ రైతు భరోసా కింద రూ.34 వేలుకోట్లు అందించారన్నారు.సభలో ప్రశ్నోత్తర సమయంలో టీడీపీ సభ్యులు అడిగిన ప్రశ్నలు చర్చకు వచ్చిన సందర్భంగా వారు లేకపోవడం పట్ల స్పీకర్ తమ్మినేని సీతారామ్ విచారం వ్యక్తం చేసారు.


సోమవారం ఛత్తీస్‌గఢ్‌లోని జైపూర్‌లో 'గ్రామీణ ఆవాస్ న్యాయ్ యోజన' మహిళలకు చెక్కును అందజేస్తున్న రాహుల్ గాంధీ. చిత్రంలో సిఎం భూపేష్ బఘేల్

# తప్పుడు కేసులు

≫ వాళ్లు సెలెక్ట్ చేసుకుని చెప్పాలనుకున్నదే బయటకు చెప్తున్నారు తప్ప వాస్తవాలు ప్రజలకు చెప్పలేదు. చంద్రబాబును రెండు రోజులు కస్టడీకి తీసుకుని 33 ప్రశ్నలు అడిగారు. డబ్బులు ట్రాన్స్ఫర్ ఎక్కడ జరిగింది, ఎవరికి డబ్బులు అందాయో చెప్పడం లేదని విమర్శించారు. సిఐడీ కస్టడీలో సంబంధం లేని ప్రశ్నలు చంద్రబాబును వేశారు. ఆయనను అడిగిన 33 ప్రశ్నలు లీకు చేసుకున్నారు. లీగల్ ఒపీనియన్ తీసుకుని, స్టడీ చేసి ప్రతీ ప్రశ్నకూ సమాధానం రేపు ఇస్తామని చెప్పారు. జగన్ 16 నెలలు జైల్లో ఉన్నాడని తెలుగుజాతి మొత్తాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన నేతను తప్పుడు కేసుల్లో ఇరికించారు. 14 ఏళ్లు సీఎంగా చేసిన వ్యక్తి, లక్షల కోట్ల బడ్జెట్‌ను రాష్ట్రానికి ఖర్చు చేసిన వ్యక్తి రూ.371 కోట్లు అవినీతి చేశారని ఆరోపించి జైల్లో పెట్టారు. తప్పు చేసి జైలుకి వెళ్లే ప్రజల్లో ఇంతటి స్పందన ఉండదు. ప్రతీరోజూ ప్రజలు బయటకు వచ్చి నిరసనలు తెలుపుతున్నారన్నారు. 70 దేశాల్లో ఉద్యోగులు చేస్తున్న యువత ఎక్కడిక్కడ ఉద్యోగాలు ఖండించి రోడ్లపైకి వస్తున్నారు. పోలీసులు ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణిచి వేసేందుకు ప్రయత్నిస్తున్నారని, హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న ఐటీ ఉద్యోగులు రాజమండ్రికి వస్తుంటే అల్లకల్లోలం సృష్టించారు. ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుందని అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే మన పోరాటం చేయాలని చంద్రబాబు సూచించారు. చంద్రబాబు సూచనలతో పార్టీని ముందుకు తీసుకెళ్తాం. చంద్రబాబు భద్రతపై మాకు అనుమానాలు వస్తున్నాయి. సరైన శుభ్రత లేదు. జైలు అధికారులపైనా నమ్మకం పోతోంది. దోమలు విపరీతంగా ఉన్నాయి. ఈ జైల్లోనే డెంగ్యూతో ఓ ఖైదీ మరణించారని, పోలాబాబు, పోలీసులే ఏకైక మార్గమని చంద్రబాబు అన్నారని తెలిపారు. అనుమతులన్నీ తీసుకుని వచ్చే వారం నుండి యువగళం పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. చంద్రబాబుపై ఈ కేసు కావాలని పెట్టిందే. గ్రామస్థాయి కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి నేత వరకూ జనసేన కార్యకర్తలతో కలిసి కార్యక్రమాలు చేయాలని ఆదేశించాం. ఇప్పటికే కలిసి కార్యక్రమాలు చేస్తున్నారు. చిన్నపిల్లాడిని అడిగినా చంద్రబాబుపై కేసులు కక్ష సాధింపే అంటారని, రాజశేఖర్‌రెడ్డి 30 కేసులు వేసి ఒక్కటైనా నిరూపించారా? జగన్ తల్లి విజయలక్ష్మి వేసిన పిటిషన్‌పై గతంలో కోర్టులు చివాట్లు పెట్టడంతో వెనక్కి తీసుకోలేదా అని ప్రశ్నించారు. చంద్రబాబును ప్రశ్నలు అడగటానికి అధికారులు సిగ్గు సమేమతున్నారని కేసులు ఆలస్యం చేసి, నాలుగు రోజులు జైల్లో పెట్టి శునకానందం పొందాలని చూస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మేం సిద్ధంగా ఉన్నాం. గుండు కొట్టించుకోవడానికి బొత్స సత్యనారాయణ సిద్ధంగా ఉండాలి. ప్రజలు తిరగబడిఆ కొట్టే పరిస్థితి వచ్చింది. టిడిపి వన్ సైడ్‌గా గెలవబోతుందని అచ్చెన్నాయుడు జోస్యం చెప్పారు. టిడిపిలో ప్రతీ కార్యకర్త ఒక చంద్రబాబులా పోరాడతారు. అరెస్టులు, కేసులకు భయపడం . తప్పు చేయాల్సిన అవసరం మాకు లేదు. లీగల్ అంశాలపైనే లాయర్లతో మాట్లాడేందుకు, నేషనల్ మీడియాకు వాస్తవాలు చెప్పేందుకు లోకేష ఢిల్లీకి వెళ్లారు. వచ్చేవారం నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభిస్తామని తెలిపారు.

## అసెంబ్లీ మద్దతు

≫ కలను సీఎం జగన్ ఆదుకుంటున్నారన్నారు. యువత పేరుతో చంద్రబాబు స్కిల్ స్కామ్‌తో దోచుకుతిన్నాడన్నారు.హెరిటేజ్‌కు లబ్ధి కలిగించేందుకు మిగతా డైయిరీలకు నష్టం కలిగించారు. స్వాముల సీఎంగా చంద్రబాబు గుర్తిండిపోయారు. సీఎం జగన్ సారధ్యంలో మహిళా సాధికారిత కోసం గత ప్రభుత్వాల కంటే పది రెట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు .పాస్ కావడానికి మూడేళ్ల ముందుగానే రాష్ట్రంలో 50శాతం రిజర్వేషన్లుకల్పించారన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో ప్రతిఅడుగు కస్తూర్బ సిఎం జగన్ తుడిచారన్నారు. మహిళా సాధికారత కోసం సిఎం జగన్ ఎంతో కృషి చేసారన్నారు.సీఎం జగన్ మహిళల కోసం చేసిన కృషి మరువలేనిదన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి పుష్పశ్రీ వాణి,ఎమ్మెల్యే నాగులప్పల్లి ధనలక్ష్మి, ఎంఎల్‌సి కె.శ్రీదేవి,ఎమ్మెల్యే రెడ్డి శాంతి తదిత రులు మహిళా బిల్లుపై సుల్లుకారిత చర్చల్లో పాల్గొంటూ మంత్రివర్గంలో అత్యధిక ప్రాధాన్యతను సీఎం జగన్ ఇచ్చారన్నారు.తాను పదవి చేపట్టిన తరుణంలో ఒక మహిళకు ఉపముఖ్యమంత్రి పదవి నిచ్చిన ఘనత సిఎంజగన్‌దన్నారు. స్థానిక సంస్థల నుంచి కార్పోరేషన్లు,నామినేటెడ్ సంస్థలో మహిళలకు 55శాతం వరకు అవకాశం కల్పించిన నేత జగన్ అన్నారు.మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకునేందుకు సిఎం జగన్ అండగా నిలిచారన్నారు. మహిళా బిల్లుకు సభ మద్దతును ప్రకటిం చిన అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారామ్ సభను రేపటికి వాయిదా వేసారు.

## విచారణ

≫ న్యాయవాదిని ప్రశ్నించారు.ఈ నెల 8న ఆయనను అరెస్ట్ చేశారని లూథ్రా ఆయనకు తెలిపారు. సిఐడి కస్టడీలో ఉన్నారన్నారు. ఇప్పుడు న్నారా? అని న్యాయమూర్తి ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కేసు అత్యవసరంగా విచారించాల్సి ఉందని చంద్రబాబు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా సిజెకి సూచించారు.దాంతో పిటిషన్ అంశాన్ని ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ చంద్రబాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఈ కేసు ఈరోజుకు విచారణకు వస్తుందని భావించారు. అయితే సిజెఐ మంగళవారం మెన్షన్ చేయాలని సూచించారు.ఏపీ ప్రభుత్వం తరఫున హైకోర్టులో ముకుల్ రోహత్గీ, సిఐడి తరఫున వాదించిన రంజిత్‌కుమార్‌లు ఈ రోజు సుప్రీం కోర్టుకు హాజరయ్యారు.

## శ్రీధర్ అరెస్టు

≫ లభించింది. ఇదే సమయంలో ఆతనిపై వున్న నాన్ బెయిలబుల్ వారంట్‌ను అమలు చేసి అరెస్టు చేసి హైద రాబాద్‌కు తీసుకువచ్చి ఇక్కడి కోర్టులో హాజరుపరిచి చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. సిఐడి ఎస్‌పి రాంరెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం ఈ నేరగాడిని అరెస్టు చేసింది. కాగా 22 ఏళ్లుగా పరారీలో వున్న ఒ నేరగాడిని అరెస్టు చేసిన సిఐడి బృందాన్ని ఆ విభాగం అద నపు డిజిపి మహేష్ భగవత్ అభినందించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:25/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 551140
2nd Prize Rs.7000/- 73394
3rd Prize Rs.3500/-
14557 24787 28412 32237 44222
49605 51373 79671 89654 96808
4th Prize Rs.200/-
0425 1787 2519 3277 3411 3935 7273
8418 9023 9129
5th Prize Rs.100/-
0930 1191 2416 4644 4833 8160 8476
8824 9153 9635
6th Prize Rs.50/-
0134 1785 2671 4028 5783 7674 8981
0172 1852 2725 4055 5847 7747 9403
0403 2009 2757 4159 5974 7775 9405
0455 2041 2779 4399 5991 7792 9493
0519 2051 2825 4661 6318 7963 9517
0526 2096 2858 4793 6447 8443 9750
0813 2227 2988 4898 6462 8572 9896
0830 2254 3225 5027 6573 8642 9934
0877 2259 3248 5186 6701 8729 9950
0878 2280 3261 5242 6814 8888 9959
0974 2340 3374 5465 6841 8912
0980 2367 3390 5505 6862 8920
1101 2385 3499 5568 7176 8950
1425 2503 3510 5603 7568 8967
1603 2608 3699 5713 7623 8976

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 221932
2nd Prize Rs.7000/- 53689
3rd Prize Rs.3500/-
33296 35868 43020 44541 48890
56190 63009 78649 87860 99337
4th Prize Rs.200/-
4021 4273 4512 5049 7341 7549 8274
8736 8846 9799
5th Prize Rs.100/-
0195 1737 5085 5156 5231 5449 6009
6470 6659 7040
6th Prize Rs.50/-
0548 2076 3445 4848 6404 8273 9364
1053 2186 3519 4917 6424 8298 9445
1130 2193 3531 4980 6449 8477 9740
1175 2284 3545 5055 6467 8605 9751
1191 2379 3565 5134 6575 8689 9788
1242 2389 3923 5193 6872 8713 9829
1255 2662 3976 5331 6888 8764 9844
1281 2897 4212 5516 6975 8857 9927
1301 2922 4453 5660 7126 8882 9960
1455 2983 4485 5666 7273 8899 9975
1589 3143 4589 5902 7303 8919
1820 3152 4666 5926 7333 9059
1956 3303 4668 6197 7892 9200
1995 3331 4769 6317 7974 9240
2005 3372 4845 6350 8138 9281

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:25/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 367715
2nd Prize Rs.7000/- 38886
3rd Prize Rs.3500/-
05112 15872 21691 48473 53086
53775 53815 59950 61769 94050
4th Prize Rs.200/-
0118 0184 2157 3145 3787 5719 6651
6780 7581 8519
5th Prize Rs.100/-
0217 0874 4051 5804 5806 6166 6315
9236 9737 9879
6th Prize Rs.50/-
0073 1609 3354 4232 6130 7650 9150
0094 1620 3457 4314 6264 7731 9173
0218 1775 3513 4343 6295 7817 9321
0392 2225 3656 4468 6567 7844 9327
0399 2436 3664 4620 6570 7888 9431
0448 2493 3776 4635 6704 7958 9695
0495 2585 3790 4865 6913 7968 9786
0725 2595 3803 4867 6987 8138 9814
0753 2692 3857 4915 7054 8331 9891
0758 2703 4056 4945 7063 8476 9931
0967 2797 4112 5012 7183 8659
1124 2860 4149 5252 7228 8742
1185 2888 4167 5346 7343 8801
1349 3008 4184 5394 7528 8952
1434 3243 4223 5545 7649 8975

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 564323
2nd Prize Rs.7000/- 17599
3rd Prize Rs.3500/-
20656 30534 36519 40702 52450
74542 81783 93864 96774 99792
4th Prize Rs.200/-
1025 1143 2497 3369 3408 3900 4526
6652 9368 9743
5th Prize Rs.100/-
0193 1823 2141 2949 3557 4027 7137
7437 8798 9708
6th Prize Rs.50/-
0160 1477 3184 4364 6132 7077 8848
0209 1522 3323 4382 6278 7223 8939
0324 1983 3351 4503 6281 7398 9071
0351 2089 3594 4784 6296 7405 9100
0414 2191 3647 5024 6476 7425 9105
0441 2330 3649 5093 6527 7616 9253
0678 2386 3697 5234 6558 7617 9363
0687 2481 3839 5487 6664 7663 9561
0708 2515 3982 5561 6738 7982 9795
0871 2635 3996 5587 6764 8194 9942
1123 2652 4051 5671 6769 8364
1206 2694 4068 5834 6858 8400
1250 2740 4222 5870 6894 8410
1314 3031 4267 6062 6952 8516
1381 3115 4317 6080 7016 8549

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:25/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 162200
2nd Prize Rs.7000/- 99224
3rd Prize Rs.3500/-
12138 17806 22212 24085 25117
27907 39251 41917 46844 49103
4th Prize Rs.200/-
0449 1410 1664 3074 4475 6316 7688
7909 8796 9890
5th Prize Rs.100/-
0031 1075 1397 2274 3189 4609 5858
8501 9207 9955
6th Prize Rs.50/-
0103 1795 2823 4239 5320 7171 8640
0295 1843 2981 4351 5419 7297 9008
0376 1883 3121 4378 5425 7309 9069
0439 1932 3387 4460 5727 7486 9221
0537 1944 3409 4467 5957 7713 9243
0668 2250 3547 4586 5992 7935 9430
0787 2254 3658 4631 6144 8010 9461
0995 2380 3661 4651 6166 8049 9684
1082 2426 3768 4883 6236 8080 9813
1324 2456 3830 5124 6351 8083 9875
1332 2460 3840 5162 6409 8119
1579 2487 3914 5190 6490 8179
1663 2500 4102 5268 7029 8423
1666 2513 4152 5297 7095 8463
1759 2726 4217 5307 7138 8539

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 449254
2nd Prize Rs.7000/- 90605
3rd Prize Rs.3500/-
01754 08151 37132 38235 41317
48538 50606 61459 62392 78875
4th Prize Rs.200/-
0199 1405 2331 2971 3047 3156 3394
3892 6705 6937
5th Prize Rs.100/-
0057 2036 2608 3850 4087 5982 5998
6365 8763 9010
6th Prize Rs.50/-
0006 1420 2592 4183 5290 7321 9027
0034 1512 2618 4225 5294 7329 9187
0037 1516 2805 4226 5507 7432 9271
0082 1535 2833 4391 5943 7792 9379
0101 1759 2840 4422 5945 7837 9482
0311 1780 3005 4553 6079 7897 9579
0390 1982 3080 4620 6160 7960 9591
0946 2014 3262 4669 6261 8054 9652
1065 2273 3331 4801 6297 8120 9752
1073 2275 3420 4819 6509 8202 9962
1093 2433 3681 4887 6684 8495
1120 2555 3772 4902 6933 8741
1203 2556 3836 5025 6949 8751
1299 2573 4004 5063 7036 8774
1329 2590 4177 5259 7082 8852

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:25/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 559221
2nd Prize Rs.7000/- 63694
3rd Prize Rs.3500/-
04598 07821 12246 19564 40480
57158 58814 61016 65486 66435
4th Prize Rs.200/-
1929 2872 3284 3664 4238 4722 5992
8120 9148 9658
5th Prize Rs.100/-
1558 2811 4823 4826 5770 7025 7533
8198 9730 9747
6th Prize Rs.50/-
0325 1406 2814 4068 5506 7162 8764
0339 1451 2905 4298 6078 7359 8778
0433 1512 3197 4321 6096 7385 8874
0621 1576 3223 4341 6179 7476 9086
0704 1705 3302 4395 6254 7630 9093
0776 2037 3448 4406 6309 7870 9312
0787 2064 3475 4459 6313 7898 9566
0826 2073 3479 4510 6407 8017 9655
0832 2178 3533 4729 6477 8021 9725
0977 2181 3593 4761 6680 8116 9947
1121 2203 3596 5150 6870 8139
1159 2470 3707 5207 6914 8200
1176 2550 3787 5303 6954 8544
1238 2592 3863 5470 7131 8608
1367 2713 4033 5493 7146 8739

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 449377
2nd Prize Rs.7000/- 77048
3rd Prize Rs.3500/-
05186 45675 51139 67387 69670
71721 74578 75325 82693 89774
4th Prize Rs.200/-
0119 2691 3060 4457 4759 5491 6968
7237 8972 9100
5th Prize Rs.100/-
1085 1526 3334 4792 6064 6823 8801
9072 9925 9956
6th Prize Rs.50/-
0256 1733 3151 4669 5673 7304 8814
0367 1762 3351 4727 5704 7381 8948
0459 1949 3519 4826 5737 7404 8978
0503 1954 3576 4871 5956 7498 9030
0542 2108 3620 5091 6173 7731 9207
0791 2130 3953 5122 6174 7802 9224
0797 2132 4102 5208 6235 7829 9478
0833 2192 4284 5407 6335 7994 9523
0885 2235 4345 5414 6460 8098 9619
0952 2268 4471 5449 6547 8148 9623
1169 2291 4488 5479 6615 8349
1173 2667 4514 5510 6772 8373
1216 2722 4600 5587 6795 8519
1251 3010 4605 5632 6813 8734
1436 3053 4642 5660 7303 8794

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:25/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 134305
2nd Prize Rs.7000/- 27232
3rd Prize Rs.3500/-
03112 12336 30650 35540 37904
61858 85408 92052 92901 99576
4th Prize Rs.200/-
2489 2844 2869 3568 5558 6376 6880
8529 9766 9782
5th Prize Rs.100/-
0013 0335 0931 1894 2248 2338 4567
6125 7970 9717
6th Prize Rs.50/-
0084 1238 3182 4853 5670 7396 8891
0123 1645 3247 4871 5746 7461 8897
0134 1776 3396 4878 5883 7649 9276
0344 1869 3458 4914 6090 7708 9355
0419 2128 3613 4945 6150 7709 9406
0591 2324 3975 5017 6219 8037 9625
0599 2478 4166 5038 6493 8144 9668
0703 2515 4210 5092 6520 8434 9687
0894 2524 4276 5288 6648 8467 9709
0930 2693 4291 5325 6673 8475 9998
0932 2710 4445 5404 6750 8580
0940 2722 4470 5455 6782 8653
1067 2961 4618 5521 6868 8694
1224 3007 4842 5538 6881 8795
1234 3122 4845 5587 7080 8822

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 865510
2nd Prize Rs.7000/- 46416
3rd Prize Rs.3500/-
02274 04842 09797 34722 34944
42760 52334 52987 54453 74872
4th Prize Rs.200/-
0310 0463 2351 2764 3051 3674 4001
7075 7983 8728
5th Prize Rs.100/-
0291 1727 4375 4664 4912 6111 7192
7606 9751 9990
6th Prize Rs.50/-
0035 1874 3327 4479 5944 7582 8966
0127 1912 3557 4589 6248 7635 9056
0152 1999 3606 4655 6286 7655 9301
0334 2004 3625 4661 6507 7719 9341
0869 2014 3693 4673 6569 7937 9472
0873 2175 3710 4745 6683 8058 9589
1013 2214 3761 4760 6849 8115 9614
1214 2435 3778 4931 6900 8127 9712
1222 2461 3908 4989 7023 8140 9722
1227 2691 3963 5129 7044 8354 9737
1286 2721 4014 5131 7059 8368
1289 2767 4127 5503 7069 8379
1405 2992 4179 5652 7153 8393
1602 3074 4270 5727 7318 8858
1696 3273 4427 5873 7543 8960

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:25/09/23

DAY - SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 139344
2nd Prize Rs.7000/- 52314
3rd Prize Rs.3500/-
17501 28717 39528 41136 41938
52819 63400 74305 85510 96234
4th Prize Rs.200/-
1139 1653 2400 4223 6552 7352 7550
7861 8331 9973
5th Prize Rs.100/-
0401 0501 0564 2711 3902 5724 6564
8630 9529 9954
6th Prize Rs.50/-
0006 1611 2892 4288 5891 7807 9121
0182 1665 2949 4511 6055 7833 9278
0233 1908 2964 4587 6080 7853 9521
0522 2156 3049 4588 6084 7918 9569
0575 2248 3151 4675 6128 8005 9580
0718 2273 3345 4698 6499 8030 9649
0745 2293 3428 5001 6558 8085 9724
0802 2368 3438 5060 6834 8209 9871
0805 2382 3493 5169 7210 8303 9881
0968 2441 3507 5237 7228 8305 9932
1327 2689 3828 5251 7411 8311
1479 2812 3942 5379 7643 8313
1501 2839 4028 5453 7651 8404
1530 2848 4170 5492 7684 8847
1607 2861 4195 5807 7727 8936

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 984970
2nd Prize Rs.7000/- 73142
3rd Prize Rs.3500/-
16765 27105 27755 38926 49895
51802 62606 73709 84436 95661
4th Prize Rs.200/-
1033 3313 3504 3761 4282 7054 7185
7529 9108 9949
5th Prize Rs.100/-
0155 0338 0605 2857 3019 3130 5178
5814 8105 8552
6th Prize Rs.50/-
0284 1953 3484 4884 6372 7552 9096
0301 2164 3486 5026 6374 7590 9311
0303 2185 3524 5084 6497 7601 9395
0311 2255 3784 5134 6546 7617 9481
0391 2422 3850 5392 6550 7911 9512
0492 2683 3891 5420 6584 7936 9526
0759 2811 3897 5557 6639 8037 9606
0920 2872 3959 5597 6771 8059 9680
1144 2942 4074 5599 6782 8309 9854
1198 2953 4104 5639 6788 8463 9860
1367 2970 4161 5651 6819 8603
1401 3265 4267 5703 6928 8653
1461 3361 4407 5767 7234 8710
1579 3418 4780 5800 7379 8713
1678 3471 4786 5854 7402 8822

# విచారణ నేటికి వాయిదా

≫ సిఐడి దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న దశలో ఏలా బెయిల్ పిటిషన్‌పై ముందుగా నిర్ణయం తీసుకుంటామని న్యాయమూర్తి తెలిపారు.ఆ తరువాత న్యాయమూర్తి సిఐడి కస్టడీ అంశంపై ఉభయ పక్ష న్యాయవాదుల వాదనలను విన్నారు.ఈ కేసుతో పాటు,చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పైన విచారణ మంగళవారానికి వాయిదా పడింది.స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో నేరాభియోగాలు ఎదుర్కొంటున్న చంద్రబాబును ఎసిబి కోర్టు ఆదేశాల మేరకు సిఐడి కస్టడీకి తీసుకుంది. న్యాయవాదుల సమక్షంలో రాజమండ్రి సెంట్రల్ జైలు రెండు విచారణ నిర్వహించి ఆయనను వర్చువల్‌గా ఏసీబీ కోర్టు ఎదుట హాజరు పర్చింది.

ఎసిబి కోర్టు ఆయన రిమాండ్‌ను మరో 11 రోజుల పాటు పొడిగించింది.ఈ నేపథ్యంలో సిఐడి ఆయనను మరో అయిదు రోజులు కస్టడీకి కోరింది.ఆయన రెండు రోజులపాటు కస్టడీ జరిపిన విచారణ సహకరించలేదని కోర్టుకు తెలిపింది.ఇదే సమయంలో కస్టడీ పిటిషన్ పొడిగింపు అంశంపై సిఐడి వాదనకు చంద్రబాబు న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు.ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు.ఈ క్రమంలో విచారణను ఎసిబి కోర్టు మంగళవారానికి వాయిదా వేసింది.

# ఎన్డీఎకు అన్నా డిఎంకె గుడ్‌బై

≫సందర్భంగా పార్టీ ఆఫీస్ ముందు అన్నా డిఎంకె నేతలు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. తమిళనాడు మాజీ సిఎంలు అన్నాదురై, జయలలితలపై తమిళనాడు బిజెపి చీఫ్ అన్నామలై ఇటీవల చేసిన వ్యాఖ్యలు బిజెపి, అన్నాడిఎంకె పార్టీల మధ్య వివాదానికి కారణమయ్యాయి. అప్పటి నుంచి ఇరు పార్టీలకు చెందిన నేతలు తీవ్ర విమర్శలు గుప్పించుకుంటూనే ఉన్నారు. మొదట తమిళ దిగ్గజం అన్నాదురైపై సంచలన వ్యాఖ్యలు చేసిన అన్నామలై ఆ తర్వాత జయలలితపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 1956లో మధురైలో జరిగిన ఓ కార్యక్రమంలో హిందూ మతాన్ని అన్నాదురై అవమానించారని అన్నామలై ఆరోపించారు. ఆ తర్వాత అన్నాదురైని మధురైలో దాచి ఉంచారని, క్షమాపణలు చెప్పిన తర్వాత ఆయన తప్పించుకున్నారని అన్నామలై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇదే ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర మాటలయుద్ధానికి దారితీసింది. ఆ తర్వాత తమిళనాడు మాజీ సిఎం జయలలితపైనా అన్నామలై తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. అన్నాడిఎంకె అధికంలో ఉన్నప్పుడు జరిగిన అవినీతి జాబితాను విడుదల చేస్తానని అనడంతో ఆ పార్టీల నేతల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కూటమిలో ఉన్న పార్టీ పట్ల బిజెపి ఈ విధంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు.

# చంద్రబాబు తప్పా?

≫ప్రశ్నించారు. ప్రజల సొమ్ము ఆయనేమి తీసుకోలేదు మా కుటుంబానికి ప్రజల సొమ్ము అవసరం లేదు. నేను హెరిటేజ్ కంపెనీ నడుపుతున్నా అందులో 2శాతం అమ్ముకున్నా రూ.4 వందల కోట్లు వస్తాయని భువనేశ్వరి తెలిపారు. మీ అందరికీ ఎన్టీఆర్ తెలుసు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నమ్మిన వ్యక్తి అలాంటి మహోన్నత వ్యక్తి నీడలో నేను పెరిగాను. నేను బ్రాహ్మణి ఏనాడు బయటకు రాలేదు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవలు అందిస్తున్నామని మన రాష్ట్రంలో, దేశంలో ఎక్కడైనా విపత్తులు వచ్చినప్పుడు ప్రభుత్వం కంటే ఎన్టీఆర్ ట్రస్టు ముందుంటుందన్నారు. సొమ్ము కోసం కాదు.. మీ కోసం, ప్రజల కోసం మేము వస్తున్నాం. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా 2వేల మంది అనాథ పిల్లలను ఉచితంగా చదివిస్తున్నాం. అలాంటి సేవే మాకు ఎన్టీఆర్ చూపించిన మార్గం. చంద్రబాబు ఎప్పుడూ ప్రజలనే పరితపిస్తుంటారు. ప్రజలకు ఏం చేద్దాం అన్నదానిపై ఆయన ఆలోచిస్తారన్నారు. హైదరాబాద్‌లో రాళ్లు, రప్పలున్న ప్రాంతంలో హైటెక్ సిటీ నిర్మించారు. కనీసం సదుపాయాలు లేని ప్రాంతంలో హైటెక్ సిటీ ఏంటని ఆనాడు అందరూ నవ్వారు కానీ ఇప్పుడు అక్కడ వేలాది మంది ఉద్యోగాలు చేస్తున్నారు. ఐటీ ఉత్పత్తుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. చంద్రబాబు సంపద సృష్టించే నాయకుడు. కానీ నేడు ఆయన్ను జైల్లో నిర్బంధించారు. కుటుంబం ఏమైనా ఫర్వాలేదు. ప్రజలు ముందు అని ఆలోచించే వ్యక్తిని జైల్లో పెట్టినందుకు బాధ కలుగుతోంది. బ్రిటీష్ పాలకుల కాలంలో మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు లాంటి వ్యక్తులు జైలుకు వెళ్లారు. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో చంద్రబాబు ప్రజల కోసం జైలుకు వెళ్లారు. రాష్ట్రం, ప్రజల కోసం కష్టపడటం తప్పా స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లబ్ధి పొందిన వారు ఉన్నత స్థానాల్లో ఉండి లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారు. యువత జీవితాలు మార్చడం తప్పా అని ప్రశ్నించారు. మా కుటుంబానికి సంఘీభావం తెలిపేందుకు ఐటీ ప్రొఫెషనల్స్ హైదరాబాద్ నుండి రాజమహేంద్రవరం వస్తుంటే పోలీసులు భయపెట్టి ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. సెల్‌ఫోన్లు కూడా లాక్కున్ని వారి సమాచారం తెలుసుకున్నారు. దీన్ని నేను ఖండిస్తున్నా. తెలంగాణా నుండి ఏపికి రావడానికి వీసా కావాలా ప్రజాస్వామ్యం దేశంలో ప్రజలకుఎ ఎక్కడికైనా వెళ్లే హక్కుంది. మహిళలు తలచుకుంటే ఏదైనా చేయగలరు. ఎప్పుడూ బయటకు రాని మహిళలు చంద్రబాబు కోసం బయటకు వచ్చారని చంద్రబాబుకు సంఘీభావం తెలిపి నిరసనలు చేస్తున్న ప్రతీ ఒక్కరికీ భువనేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, కోర్పు లచ్చయ్యదొర, పోతుల మోహనరావు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

26-9-2023, మంగళవారం
శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం,
దక్షిణాయనం, భాద్రపద మాసం,
వర్షఋతువు, శుక్లపక్షం
ద్వాదశి రా.1.05, శ్రవణం ఉ.9.40,
వ.మ.1.16–2.42,
దు.ఉ.8.23–9.10,
2) రా.10.47–11.35.
శుభసమయం – లేదు,
రాహుకాలం – మ.3.00–4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. బాధ్యతలు పెరుగుతాయి. వస్తువుల కొనుగోలు.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ముఖ్యమైన పనులలో తొందరపాటు వద్దు.

**మిథునం :** ఆకస్మిక ధనలాభం. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు. ధనలాభం.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు. పనులలో విజయం సాధిస్తారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**సింహం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. సంతానం నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**కన్య :** కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు. ప్రమోషన్లు ఉంటాయి

**తుల :** కుటుంబ సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. వ్యవహారాలలో కుటుంబసభ్యుల సాయం అందిస్తారు.

**వృశ్చికం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు దక్కుతాయి.గౌరవ ప్రతిష్ఠలు పొందుతారు.

**ధనుస్సు :** రుణ వత్తిడులు తీరి ఊరట చెందుతారు. మానసిక ప్రశాంతత తీరి ఊరట చెందుతారు.

**మకరం :** శత్రువులు సైతం మిత్రులుగా మారుతారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**కుంభం:** సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు. సభలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

26-09Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:14 AM Page 1





## చంద్రబాబు పచ్చి అవినీతిపరుడని ప్రజలు విశ్వసిస్తున్నారు

### - అంబటి రాంబాబు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** పచ్చి అవినీతిపరుడని చట్టం విశ్వసిస్తున్న తరుణంలో చంద్రబాబును నీతిమంతుడిగా ప్రజల ముందు ఉంచేందుకు టిడిపి ఎంఎల్‌ఏలు ప్రయత్నిస్తున్నారని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.అసెంబ్లీ మూడవ రోజు సమావేశాల్లో పలు అంశాలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ సాక్ష్యాధారాలతోనే చంద్రబాబును సీఐడీ అరెస్ట్ చేసిందన్నారు.చంద్రబాబు అరెస్ట్‌పై శాసనసభలో టిడిపి ఎంఎల్‌ఏలువాయిదా తీర్మానం కోరారన్నారు.స్పీకరు పొడియం దగ్గర నానా యాగీ చేసారన్నారు.తీరా ఈ వ్యవహారంపై చర్చకు రండి అనగానే పారిపోయారన్నారు.అచ్చెన్నాయుడు న్యాయస్థానంలో కేసుఉండగా సభలో చర్చ ఏమిటీ అని శాసనసభ బయట వ్యాఖ్యానించారన్నారు.మరి అటువంటివాడు వాయిదాతీర్మానం ఎందుకు కోరాడన్నారు.రెండు నాలుకల వైఖరి అచ్చెన్నదన్నారు. బాబు పిటిషన్లు కోర్టు తిరస్కరిస్తుందంటే కేసు బలీయంగా ఉందో అర్ధమవుతుందన్నారు.చంద్రబాబు ఇంకా పలు నేరాలు చేసారన్నారు.ఇవన్నీ బయటకు ఒక్కొక్కటి బయటపడుతాయన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు.

## సత్యదేవుని సందర్శించిన భువనేశ్వరి

### వేద ఆశీర్వచనం అందించిన పండితులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల నుండి బయట పడాలని, చంద్రబాబు ఆరోగ్యంకోసం ఆయన సతీమణి నారా భువనేశ్వరి సోమవారం అన్నవరం సత్యదేవుని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆలయ మర్యాదలతో అధికారులు భువనేశ్వరికి స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు. ఆలయ ఏసీ రమేష్ బాబు స్వామి చిత్రపటం, ప్రసాదం అందించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వరుపుల సత్యప్రభ, తుని ఇంచార్జి యనమల దివ్యలు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భువనేశ్వరికి భారీ స్వాగతం పలకడంతో అన్నవరం కొండ కార్యకర్తలతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్, జ్యోతుల నెహ్రూ, పర్వత సురేష్, ముదునూరి మురళీ కృష్ణంరాజు, మాజీ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, వర్మ, చిన రాజప్ప, యనమల కృష్ణుడు, వెన్నా శివ, బద్ధి రామారావు, ఉల్లి వీరభద్రరావు, యాళ్ళ జగదీష్, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విషవాయువు పీల్చి ఇద్దరు వ్యక్తులు మృతి

**బొబ్బిలి:సెప్టెంబరు 25ప్రభాతవార్త:** విషవాయువు పీల్చి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం గ్రోత్ సెంటర్లో ఉన్న సత్యన్నారాయణ రెడ్డి పెట్రోల్ బంకులో ఇద్దరు కూలీలు విషవాయువు పీల్చి పెద్దింటి పోలినాయుడు(52)మరొకవ్యక్తి అన్సు(25)మృతి చెందారని ఎస్సై చదులవాడ సత్యనారాయణ తెలియజేసారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రోత్ సెంటర్ లోఉన్నసత్యనారయణ రెడ్డి పెట్రోల్ బంకు చింతాడ గ్రామం నుంచి వచ్చిన ముగ్గురు రోజువారీ కూలీలు భూమిలో ఉన్న పెట్రోల్ ట్యాంకు సుభ్రం చేస్తుండంగా ట్యాంకులో పెద్దింటి పోలినాయుడు దిగాడు.ఎప్పటి నుంచో నిల్వఉన్న పెట్రోల్ విషవాయువు పీల్చి లోన మృతిచెందాడని తెయగానే రోడ్డు ప్రక్కనే గత 10 రోజులుగా ఆగి ఉన్న లారీ క్లీనర్ ప్రమాదస్థలంకువచ్చి పోలినాయుడును బయటకు తీస్తానని చెప్పి ట్యాంకులోకి దిగాడు అంతలో అన్సు కూడా ఊపిరి ఆడక మృతి చెందాడు. ఈవిషయాన్నిపోలీసులకు తెలియపరచగా ఇరు కుటుంబాలను రప్పించి శవపంచనామ చేసి మృతిదేహాలను కుటుంబసభ్యులకు అందజేసారు. బొబ్బిలి ఆర్‌డిఓ పి శేషశైలజ సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదంకు కారణమైన ట్యాంకు పరిశీలించారు. అనంతరం కేసునమోదు చేసి దర్యాప్తు చేయమని పోలీసులకు ఆదేశించారు పెట్రోల్‌బంకు ఓనర్‌ను అదుపులోకి తీసుకొన్నారు.

## బాబుకు మద్దతుగా పరిటాల సునీత

# ఆమరణ నిరాహార దీక్ష

### సంఘీభావం తెలిపిన టిడిపి సీనియర్ నేత పిజెఆర్



మాజీ మంత్రి పరిటాల సునీతతో దీక్షలో సంఘీభావంగా కూర్చున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ రాప్తాడు నియోజకవర్గం తేదేపా ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పరిటాల సునీత సోమవారం అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డు జొన్న ఐరన్ మార్ట్ సమీపంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తేదేపా ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆమరణ నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ గుంతకల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. సైకో సీఎం జగన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో ఏమి అభివృద్ధి చేశారన్నారు.

జగన్‌పాలన అంతా మొత్తం టిడిపి వారిపై అక్రమ కేసులు పెట్టడానికే సరిపోయిందన్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పిన జగన్‌రెడ్డి ఇంత వరకు ప్రత్యేక హోదా ఊసే ఎత్తలేదన్నారు. పరిశ్రమలు లేక ఉద్యోగాలు లేవన్నారు. నారా చంద్రబాబునాయుడు హయాంలో కియా ఫ్యాక్టరీ తెచ్చి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. అభివృద్ధి వైపు బాబు అడుగులేశారన్నారు. నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. బాబు చేసిన తప్పేంటి అంటే ఇంతవరకు ఆధారాలు చూపించలేదన్నారు. జగన్‌పోలీసులకు సిఐడి అధికారులను చేతిలో పెట్టుకుని బాబుపై అక్రమ కేసులు పెడుతున్నారనాను. జగన్‌రెడ్డి షర్మిల పాదయాత్రలు చేసినప్పుడు బాబు పోలీసులచే రక్షణ కల్పించారన్నారు. అక్రమ ఇసుక రవాణా, భూదందాలు మద్యం మాఫజయా ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎక్కువయ్యాయన్నారు. పేద వారు ఇల్లు కట్టుకోవాలంటే ఇసుక కూడా దొరకలేని దుస్థితి జగన్ కల్పించారన్నారు.

బాబు కోసం పరిటాల సునీత ఆమరణనిరాహార దీక్ష చేయడం ఇక్కడకి వచిచన మహిళలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ బాబుకి తోడుగా బాబుతో నేను అంటూ రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా దీక్షలు, నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 144 సెక్షన్‌పెట్టి ఎక్కడే గాని నిరసన తెలుపకూడదని ఉద్దేశ్యంతో 144 సెక్షన్ పెట్టారన్నారు. మర్డర్లు చేశారా, రౌడీ ఇజం చేశారా ఎందుకు 144 సెక్షన్ పెట్టారన్నారు. కేవలం బాబుకి సంఘీభావం ఎవరు తెలపకూడదని ఉద్దేశ్యంతోనే 144 సెక్షన్ పెట్టారన్నారు.

ఎన్ని కేసులు పెట్టినా బాబు కోసం చేసే పోరాటం ఆగదన్నారు. ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగపాల్‌నాయుడు, ఆదిరెడ్డి, రామాంజి, రామాంజినేయులురెడ్డి, మున్నా, బాషా, చాంద్‌బాషా, నబిరసూల్, నరేంద్ర, హరినాథ్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## 'ఆయుష్ సిబ్బందిని భర్తీ చేయండి'




జెడ్డంగి పిహెచ్‌సిలో మూతపడిన ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రభుత్వ ఆయుర్వేద, హోమియో ఆసుపత్రులు వరుసగా మూతపడుతున్నాయి. ఆయుష్ కొనసాగడానికి వైద్యులు, కాంపౌండర్లు, పారా మెడికల్ సిబ్బంది లేరు. ఆయుష్ పోయాలంటే భర్తీ అనివార్యం. వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి కొనసాగేది. ఇక్కడ వైద్యులు విజయవాడ బదిలీ కావడం, కాంపౌండర్ అడ్డతీగల బదిలీకావడంతో ఆసుపత్రి మూత పడింది, రాజవొమ్మంగిలో ప్రభుత్వ హోమియో ఆసుపత్రి మంజూరైనా వైద్యులు లేక ప్రారంభం కాలేదు. అడ్డతీగల మండలం చినవడిసక్రలో ఆయుర్వేద ఆసుపత్రిని అడ్డతీగలకు మార్పు చేసారు. మారేడుమిల్లి మండలం వేటుకుర్రు ఆసుపత్రిని మారేడుమిల్లి మార్చారు. కూనవరంలో ఆయుర్వేద ఆసుపత్రిఉంది. ఈ ప్రాంతాల్లో వైద్యులు లేక మూత పడ్డాయి. రంపచోడవరంలో హోమియో ఆసుపత్రి ఉన్నా కొనసాగటం లేదు.

ఈసమస్యలుపై ఆయుష్ రీజినల్ జాయింట్ డైరక్టర్ టి.వెంకటకృష్ణను ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా 8జిల్లాల పరిధిలో ఆయుర్వేద, హోమియో, యూనాని ఆసుపత్రులు కలిపి 144 ఉండగా 74 మంది వైద్యులు మాత్రమే ఉన్నారన్నారు. కాంపొండర్లు 25 మంది, పారామెడికల్ సిబ్బంది 25 మంది ఉన్నట్లు వివరణ ఇచ్చారు. అల్లూరిజిల్లాలో ఆసుపత్రులు మూత పడటానికి వైద్యులు, సిబ్బంది లేకపోవడమే కారణమన్నారు. 2012సం.లో పోస్టులు ఎంపిక జరిగిందన్నారు.

ఇటీవల ఎపిపియస్సీ ద్వారా మూడు విభాగాలకు 72 వైద్యులు ఎంపికకు పరీక్షలు జరిగాయన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసిన వైద్యులు తమకు మార్కులు కలపాలని కోర్టును ఆశ్రయించారన్నారు. యూనాని వైద్యులకు కోర్టు అనుమతులు వచ్చాయన్నారు. పారామెడికల్, కాంపొండర్లును కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీకి ఆయుష్ కమీషనర్ దృష్టిలో పరిశీలనలో ఉందన్నారు. ఆయుష్‌ను బ్రతికిస్తారో లేదో చూడాలి మరి.

## భోళాశంకరుని దర్శనం, భక్తుల సంబరం

### ఇటు మృత్యుంజయ అభిషేకాలు, అటు నిత్యకళ్యాణం సంబరాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. భోళాశంకరుని దర్శనంతో భక్తులు సంబర పడ్డారు. ఆలయంలో భోళాశంకరుని దర్శనానికి భక్తులు తహతహ లాడారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు పచ్చతోరణం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి ప్రత్యేకాలంకారాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవంనిర్వహించటం ఆనవాయితి. ఈనేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.

ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## షార్‌లో ఘనంగా సతీష్‌థావన్ జయంతి వేడుకలు



సతీష్‌థవన్ చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పిస్తున్న షార్ డైరెక్టర్ రాజరాజన్

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** శ్రీహరికోటలోని సతీష్‌థావన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో ఇస్రో మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ సతీష్‌థవన్ జయంతికి అంతరిక్ష శాస్త్రవేత్తలు ఘనంగా నివాళి అర్పించారు. షార్‌లోని జీరోపాయింట్ వద్ద ఉన్న థవన్ విగ్రహానికి పూజలు చేసి నివాళి అర్పించారు. సతీష్‌థావన్ పేరుతో నిర్మించిన మెమోరియల్ ఆసుపత్రిలో ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీహరికోటతో థవన్‌కు ఉన్న సంబంధాలను ఈ సందర్భంగా షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తదితరులు గుర్తు చేసుకున్నారు. ఇక్కడి ప్రకృతి అందచందాలు, వలస విహంగాల కేరింతలు, అమాయకులైన యానాదుల జీవితాలు, వివిధ విలువైన వృక్ష జాతులు థావన్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఎంతో ఆకట్టుకున్నాయని పలువురు శాస్త్రవేత్తలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 1920 సెప్టెంబర్ 25న శ్రీనగర్‌లో జన్మించిన థవన్ 1972లో డాక్టర్ విక్రమ్ సారాభాయ్ హఠాన్మరణానంతరం ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి అంతరిక్ష పరిశోధనలో ఎన్నో మైలురాళ్లను ఆయన అధిగమించారు. ముఖ్యంగా రాకెట్ ప్రయోగ కేంద్రమైన శ్రీహరికోటలో ఎస్‌ఎల్‌వి3 ప్రాజెక్టుకు సారధ్యం వహించారు. ఇటీవల చంద్రయాన్-3తో ప్రపంచ ప్రఖ్యాతి సాధించిన ఇస్రో అభివృద్ధి అభివృద్ధిలో థావన్ పాత్ర ఎంతో ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు కొనియాడారు. డైరెక్టర్ రాజరాజన్‌తో పాటు అసోసియేట్ డైరెక్టర్ హామీద్, కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి, కార్యక్రమాల అమలు ఛైర్మన్ శంకరన్, పలు విభాగాల డిప్యూటీ డైరెక్టర్లు రఘురామ్, రమేష్‌బాబు, సెంథిల్‌కుమార్, గ్రహందొరై, ముత్తుచెలియన్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## వైభవంగా శ్రీవారి రథోత్సవం

### గోవిందనామస్మరణతో మారుమోగిన మాడవీధులు

**తిరుమల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమల శ్రీ వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం 6.55 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్ప స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారు బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయదేవేరులతో మలయప్ప స్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేసారు. శ్రీవారిని భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. అనాదికాలం నుండి రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్దాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధి దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది. తిరుమలలో రథోత్సవం అన్ని విధాలా ప్రసిద్ధమైంది. రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికి ఉండే సంబంధాన్ని రథరూపకల్పనతో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు విషయాలే వీధులు, ఈ రీతిలో శరీరాన్ని రథంలో పోల్చడంతో స్థూల శరీరంవేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, ఈవో ఎవి. ధర్మారెడ్డి దంపతులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, డిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పలువురు బోర్డు సభ్యులు , జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీమలయప్ప



**తిరుమల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన సోమవారం రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్పస్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవ జరిగింది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనాలు, కోలాటాలు, జీయ్యంగార్లు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనాదిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని, నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నాడు. కాగా, బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉదయం 6 నుండి 9 గంటల వరకు స్వామి పుష్కరిణిలో స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు ధ్వజారోహణం జరుగనుంది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, ఈవో ఏవి ధర్మారెడ్డి దంపతులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జేఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మాం సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తి

**తిరుమల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీ వారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన సెప్టెంబర్ 26న చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 6 నుండి 9 గంటల వరకు శ్రీ వరాహస్వామి వారి ఆలయం వద్ద గల స్వామి పుష్కరిణిలో శ్రీ దేవి, భూ దేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారికి శ్రీ చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం ఆ తరువాత చక్రస్నానం నిర్వహిస్తారు. ఇందుకోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పుష్కరిణిలో గ్యాలరీలు, స్నానఘట్టాలు ఏర్పాటు చేశారు. భద్రతాపరంగా ఇబ్బందులు లేకుండా టిటిడి భద్రతా సిబ్బందితో పాటు ఎన్‌పిఎఫ్ సిబ్బంది, ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. చక్రస్నానం పవిత్రత రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనం పాటించి పుష్కరిణిలో స్నానం చేయాలని టిటిడి కోరుతోంది. భక్తులు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేశారు.

**అధికారులు టీమ్ వర్క్‌ను అభినందించిన జెఇఒ..**

శ్రీ వారి బ్రహ్మోత్సవాల్లో మాడ వీధులు, బయటి క్యూలైన్లు, ఇతర సెక్టార్లలో బాధ్యతలు అప్పగించిన టిటిడి అధికారులు, ఉద్యోగులు టీమ్ వర్క్‌తో చక్కగా పనిచేశారని టిటిడి జేఈవో వీరబ్రహ్మం అభినందించారు. తిరుమలలో సోమవారం జరిగిన సెక్టోరల్ అధికారుల సమావేశంలో జేఈవో మాట్లాడుతూ గరుడ సేవ విజయవంతానికి అధికారులందరూ అంకిత భావంతో పనిచేశారని కొనియాడారు. మరో 20 రోజుల వ్యవధిలో జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని కోరారు. అనంతరం నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని సెక్టోరల్ అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్వీబీసీ సిఇఒ షణ్ముఖ్ కుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్ రెడ్డి, సెక్టోరల్ అధికారులుగా ఉన్న సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వారి బ్రహ్మోత్సవాలు విజయవంతం

### టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

**తిరుమల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమల శ్రీ వారి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చెప్పారు. సోమవారం రాత్రి అశ్వవాహన సేవ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు హాజరైన ప్రతి భక్తుడు స్వామి వారిని కనులారా దర్శించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. మంగళవారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ముగిస్తాయని ఆయన చెప్పారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలు కూడా అద్భుతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని కురుణాకర్ రెడ్డి చెప్పారు. చిన్నతనం నుండే పిల్లల్లో భక్తి భావం పెంపొందించడానికి టిటిడి ప్రారంభించిన గోవింద కోటి రాసి యువత తరించాలని ఆయన పిలుపునిచ్చారు.

వార్త


ఎక్కడ ఆగిపోవాలో తెలిసిన వ్యక్తి ఎప్పటికీ ప్రమాదాల్లో చిక్కుకోడు.

-లావోట్సె

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు!

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ధైర్యాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా,మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్నఎదురుదెబ్బతగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధైపోతాడు. అందుకే మానవజీవన పోరాటంలో విశ్వాసం అనేదిఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతిని దేశంలో అన్నంపెట్టే రైతన్నలనే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరని నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వందలు కాదు దేశవ్యాప్తంగా వేలాదిమంది ఆత్మాహుతులైపోతున్నారు. ఎవరు ఎన్నిమాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా వారిలో విశ్వాసం నింపేందుకు మరెన్ని ప్రయత్నాలు చేసినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కొన్ని కార్యక్రమాలు చేపట్టినా ముఖ్యంగా తెలంగాణలో కరెంటు కష్టాలు తొలగించి రైతుబంధు లాంటి పథకాలతో రైతులకు కొంత ఊరటనిస్తున్నా ఆత్మహత్యలు ఆగడం లేదు. గతంలో కూడా రైతులకు సంబంధించి ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పరికరాలు తదితర ముడి పదార్థాలను సబ్సిడీ రేట్లతో అందించే కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. జరుగుతున్నాయి. అయినా రైతుల ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింతగా దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. గ్రామీణ వ్యవసాయం చేసేవారు తగ్గిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా పప్పుదినుసుల సాగు గణనీయంగా పడిపోతున్నది. దీనిని అధిగమించేందుకు పాలక వర్గాలు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు చేయడం లేదు. కొరతలు ఏర్పడినప్పుడు విదేశాల నుండి దిగుమతుల కోసమే ప్రయత్నిస్తున్నారు తప్ప స్వదేశంలో ఉత్పత్తులు పెంచేందుకు రైతులకు చేయూతనివ్వడం లేదు. ఏదిఏమైనా ప్రభుత్వ విధానాలు ఆచరణలో జరుగుతున్న అవకతవకలతో రైతుల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రైతులకు ఏమాత్రం లాభదాయకంగా లేవు. ఆరుగాలం శ్రమించి పండించే రైతన్నకు కనీస మద్దతు ధర దక్కడం లేదనేది అందరికి తెలిసిన విషయమే. వాస్తవానికి కేంద్ర పెద్దలు నిర్ణయిస్తున్న ధరలు ఏ కోణంలో చూసినా రైతులకు గిట్టుబాటు కావడం లేదు. యేడాదియేడాదికి ఖర్చులు పెరిగిపోతున్నాయి. కూలీల రేట్ల పరిస్థితి రైతులు మోయలేనంతగా తయారైనాయి. ఎరువుల ధరల గురించి చెప్పాల్సిన పనిలేదు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని వాస్తవంగా పెట్టుబడికి అవుతున్న ఖర్చులను పరిగణనలోకి తీసుకొని ధరలు నిర్ణయిస్తే కొంతలోకొంత మేలు జరిగే అవకాశాలు ఉండేవి.సాగు ఖర్చులు అవగాహన లేకుండా నిర్ణయిస్తున్న కనీస మద్దతు ధరలతో రైతుల్లో నిరాశానిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. ఈ కనీస మద్దతు ధరలు ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో ఖర్చులుఎలా అంచనావేస్తారో, ఎవరికి అర్థంకాని నిగూఢ రహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని,వ్యవసాయ ఉత్పత్తుల వ్యయాలు, ధరల కమిషన్‌ను 1998లో భానుప్రతాప్ కమిటీ అధికారికంగానే ప్రకటించింది.పూర్వాపరాల్లోకి వెళ్లితే 1960లో దేశంలో ఏర్పడిన ప్రత్యేకపరిస్థితుల ఆధారంగా 'ఝూ' కమిటీ ప్రతిపాదనల మేరకు వ్యవసాయ ఉత్పత్తులధర కమిషన్‌ను ఏర్పాటుచేశారు. మద్దతు నిర్ణయించడంలో కీలకపాత్రను ఈ కమిషనే నిర్వహిస్తుంది. పన్నెండు రకాల అంశాలను పరిగణనలోకి తీసుకొని మద్దతు ధర ప్రకటిస్తుందని చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అవగాహన లేకుండా అధ్యయనం చేయకుండా ఈ ధరలు నిర్ణయిస్తున్నారనేది రైతులవాదన. ఫలితంగా తమకు న్యాయమైన కనీస గిట్టుబాటు ధర లభించడం లేదని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా ఇబ్బడిముబ్బడిగా పెరిగిన, పెరుగుతున్న ఎరువులు, కూలీల రేట్ల వల్ల సాగు ఖర్చు చుక్కలను అంటుకుంటున్నది.కూలీల కొరత పెరిగిన ఖర్చుల భారాన్ని భరించలేక వ్యవసాయానికే మంగళం పాడుతున్న రైతులు ఎందరో ఉన్నారు. అసలు ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం కొనసాగించాలా? లేదా అని రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.సబ్సిడీలు కూడా రైతులకు ఆశించి మేరకు సకాలంలో అందించలేకపోతున్నారు. అయితేఇలాంటి సబ్సిడీలు రైతులను బిచ్చగాళ్లుగా మారుస్తున్నాయని కొందరు మేధావులు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతున్నారు. సబ్సిడీలతో ఆర్థిక వ్యవస్థ కూలిపోతుందని కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కింద ఎన్ని లక్షలకోట్ల మాఫీలు ఇస్తున్నారో,సబ్సిడీలుఅందిస్తున్నారో, వడ్డీలు రద్దుచేస్తున్నారో పెద్దలకు తెలియంది కాదు. అలా ఇవ్వడం తప్పని చెప్పడం లేదు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే అదితప్పదు. అదే సిద్ధాంతాన్ని ఇక్కడ కూడా ఎందుకు వర్తింపచేయరు.వ్యవసాయానికి ప్రోత్సాహకాలు అందివ్వడంలో మనదేశం చాలా వెనుకబడి ఉంది. అమెరికా, జపాన్ వంటి దేశాలు అత్యధికంగా ప్రోత్సాహకాలు ప్రకటించి అభివృద్ధిచెందినసాంకేతిక పరిజ్ఞానం, పరికరాలతో లెక్కకుమించిన ప్రోత్సాహకాలతో ఆయాదేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో అంతంత మాత్రం ప్రోత్సాహకాలు ఇస్తూ మరోకపక్క కాలం చెల్లిన పాతపద్ధతులతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. అన్ని పార్టీల నేతలు రాజకీయాలకు అతీతంగా రైతు సంక్షేమం గురించి ఆలోచించాల్సిన తరుణమిది. వారికున్న ఏకైక ఉపాధి వారిపాలిట మృత్యువుగా మార్చొద్దు.

విషయాలను యథాతథంగా చూడగల నేర్పరితనంతోబాటు, వాటిని నిర్వహించవలసిన రీతిలో నిర్వహించడమే లోకజ్ఞానం.



సి.ఇ.స్టోవ్

చేతినిండా పని లేనప్పుడు పనితో సతమతమవుతున్నవారిపై దాడి చేయడం సాధారణం.



అట్కిన్సన్

## ప్రజావాక్కు



### భారత్ గురించి కెనడా తెలుసుకోవాలి

ఇతర దేశాల నుండి ఉగ్రవాద చర్యలైనా లేక వేర్పాటువాద చర్యలైనా మన భారతదేశంలో ఎవరైనా, ఏ సంస్థ అయినా నిర్వహిస్తున్నప్పుడు భారత ప్రభుత్వం ఎప్పుడూ ఊరుకోదు. తప్పకుండా కఠినచర్యలు తీసుకుంటుంది. ఖలిస్థాన్ వేర్పాటు, ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ కెనడా పౌరునిగా ఉంటూ సిక్కు వేర్పాటు వాదానికి నాయకత్వం వహిస్తూ మనదేశంలో అల్లకల్లోలంచేస్తున్నప్పుడు మనదేశం మౌనంగా ఉండదు. ఒసామా బిన్‌లాడెన్ ప్రపంచమంతా మతం పేరు మీద ఉగ్రవాదాన్ని పెంచుతున్నప్పుడు అమెరికా సైన్యం పాకిస్థాన్‌లో చంపివేయలేదా? అప్పుడు కెనడా ప్రభుత్వం ఎందుకు అమెరికాను వ్యతిరేకించలేదు?మరి నిజ్జర్,తెలియని వారిచేత చంపబడినప్పుడు ఎందుకు రాద్ధాంతం? దానికి భారత దౌత్యవేత్తలను నిందించడం ఎందుకు? ప్రపంచమంతా ఉగ్రవాదం మీద యుద్ధం చేస్తుండగా కెనడా ప్రభుత్వంమాత్రం దానిని ప్రోత్సహిస్తుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### ప్రమాద భరితంగా వృక్షాలు

సికింద్రాబాద్ లాల్‌బజార్ నుండి సుచిత్ర మార్గంలో డైరీఫారం రోడ్డు గ్రీన్ ఫీల్డ్ నుండి ఎన్‌హెచ్ 44వరకు రక్షణశాఖకు చెందిన భూమిలో చెట్లు వృక్షాలు చాలా ఎత్తు పెరిగి దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వరకు వాహనాలు రాకపోకలకు, ఆనుకొని ఉన్న కాలనీల ప్రజలకు చాలా ఇబ్బందులు కలిగిస్తున్నవి. ఈమార్గంలో చెట్ల కొమ్మలు, మండలు రోడ్డుపైకి ఒక మీటరు దూరం వచ్చినవి. కొన్నిచెట్ల కొమ్మలు ఎండిపోయి అప్పుడప్పుడు రోడ్డుపై పడుతున్నవి. తృటిలో ప్రమాదాలు తప్పిన సందర్భాలున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి మండలిచే ఆమోదించబడిన గ్యారంటీ పెన్షన్‌విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులు అంగీకరించడం లేదు.పేరులో మాత్రమే గ్యారంటీ కలిగి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కు మరొక రూపాంతరంగా జిపిఎస్‌ను చెప్పవచ్చును. జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కాకముందు, అంటే అధికారంలోకి రాకముందు సిపిఎస్ రద్దు అనే హామీని ఎన్నికల ప్రచార సమయంలో ప్రకటించారు. జిపిఎస్ ప్రవేశపెట్టడం ద్వారా కేవలం సిపిఎస్ రద్దుహామీ నెరవేర్చుకునేందుకు చేసినట్లుగా ఉంది. అనేక రాష్ట్రాలు పాతపెన్షన్ విధానాన్నే అమలు చేస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### అవయవదాతలకు గౌరవం

అవయవదానం మహాదానం.మానవత్వంతో తోటి వారి ప్రాణాలు నిలబెట్టి మరణానంతరం కూడా జీవించి ఉండగలిగే గొప్ప కార్యం అవయవదానం. అవయవదాతలకు మరణానంతరం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో గౌరవప్రదమైనది. బ్రెయిన్‌డెత్ అయిన వ్యక్తి నుంచి సేకరించిన కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు,గుండె,పాంక్రియాస్, చిన్నపేగు అవసరమైనవ్యక్తులకుఅమర్చవచ్చు.అవయవదాతలు,వారి కుటుంబ సభ్యుల త్యాగాన్ని గుర్తించి అంత్యక్రియల విషయంలో స్టాలిన్ తీసుకున్న నిర్ణయం అవయవదాతలకు ప్రోత్సాహకరం.ఈ నిర్ణయంమరింతమంది అవయవదానం చేయడానికి ఉపకరిస్తుంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రభుత్వ వైఫల్యం

టీచర్లబదలీలు పదోన్నతులు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, కొందరి స్వార్థం వెరసి ఎనిమిదేళ్ల తర్వాత నిర్వహిస్తున్న పదోన్నతులు రెండో మల్టీజోన్‌లో ముందుకు సాగడం లేదు. క్యాడర్ స్ట్రెంత్‌ను ఖాతరు చేయకుండా 31 జీవోను అధికారులు ఇష్టారాజ్యంగా అమలు చేశారని రంగారెడ్డిజిల్లాకు చెందిన ఉపాధ్యాయులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో టీచర్ల బదలీలు, పదోన్నతులపై హైకోర్టు స్టే ఇచ్చింది. దీనిపై ప్రభుత్వం హైకోర్టు, డివిజన్ బెంచ్‌ను సంప్రదించి స్టేను తొలగించాల్సిందిపోయి ఎమ్‌జెడ్-1లోప్రమోషన్లు నిర్వహిస్తున్నారు. ఇలా మల్టీజోన్‌లు, జిల్లాలు, పోస్టులు వేటిపై వివాదం ఉంటే వాటిని పక్కకుపెట్టి మిగతావి నిర్వహించాలనే ప్రభుత్వ చర్య సరికాదు. ఈచర్య టీచర్లను విభజించి పాలించడమే అవుతుంది. పిటిషన్‌లకు గల అవకాశాలను పరిశీలించి బదలీలు, ప్రమోషన్లు సంపూర్తిగా జరిగేందుకు కృషి చేయాలి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

### కందకు లేని దురద..

లిక్కర్ స్కాంలో కల్వకుంట్ల కవిత, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరిని ఇ.డి.,సంస్థల వారు అనేక మార్లు విచారించారు. ఆధారాలు దొరికితే వారిని ఏదో ఒకరోజు అరెస్టు చేస్తారు. రాజకీయాల్లో ఉన్న ప్రముఖుల కేసుల్లో ఇరుక్కోవడం, అరెస్టు అవడం తరువాత విడుదల అవటం జరుగుతుంటుంది. అలానే చంద్రబాబు నాయుడు కూడా అరెస్టుఅయ్యారు. చిన్నకోర్టు ఆయనకు శిక్ష విధించినా హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో వాదనలు జరిగి ఎలాగోలా ఆయన విడుదలై బయటకి వస్తారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

# రసాయనరహిత వ్యవసాయమే జీవనాధారం

*మూడున్నర దశాబ్దాలుగా రసాయనాలతో అధిక పంటల వ్యవసాయ తతంగం ఇప్పుడు పతాకస్థాయికి చేరుకొని కొనసాగడం నేటి, రాబోయే తరాలకు ఒక పెద్ద శాపంగా పరిణమించింది. ఫర్టిలైజర్స్, ఇతర రసాయనాలు వాడకుంటే పంటలే పండవు అనే అత్యంత దుర్మార్గ ఆలోచన నేటి గ్రామస్థాయి అన్నిస్థాయిల రైతుల మెదట్లో పాతుకుపోయింది. లక్షల మంది రైతులు ఆత్మహత్యల పాలైనా అందుకు మూలకారణాన్ని బతికి ఉండి వ్యవసాయం కొనసాగిస్తున్న రైతులు ఆలోచించడంలేదు. తమ స్వయం తప్పిదాలను గుర్తించడంలేదు. పైగా ప్రభుత్వాలే మమ్మల్ని కాపాడుతాయనే పరాధీ నతలో సగటు రైతు కూరుకుపోయిండు. స్వతంత్ర ఆలోచన లేకుండా గుడ్డెద్దు చేల్లో బడి మేసినట్లు అధిక పెట్టుబడికి అలవాటుపడి అనేక పంటలు పండించే కల్చర్ వదిలి మోనో కల్చర్‌కు అలవాటుపడి కేవలం వరి, పత్తి చెరుకు మోనో కల్చర్ విషసం స్మృతిలో కొట్టుమిట్టాడుతున్నారు నేటి సగటు రైతులు. ఇప్పుడు 'వరి రైతుకు ఉరి' 'పత్తి మెడ మీద కత్తి' అని గ్రహించాల్సిన పరిస్థితి దాపురించింది.*

**గడీల సుధాకర్‌రెడ్డి**

మనిషి జీవితంలో అత్యంత ప్రధానమైనది ఆహారం. ఆ ఆహార పంటలకు మూలం వ్యవసాయం. వ్యవసాయంలో రసాయనాలు ఉపయోగించకుండా పండించిన ఆహార ధాన్యాలే మనిషి మనుగడకు మూలం. స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు, స్వచ్ఛమైన ఆహార పదార్థాలు లభించినప్పుడే మానవులు ఆరోగ్యంగా బతుకుతూ నిండు నూరేళ్లకాలం వెళ్లదీసే అవకాశం ఉంటుంది. ప్రపంచీకరణ, ఆర్థిక సరళీకరణ, ప్రైవేటీకరణ సంస్కరణల ప్రభావంతో మానవ సమాజం ధనమే సర్వస్వం అన్నట్లు వ్యవహారశైలిగా మారి ఆ ధన సంపాదన వ్యామోహంలో నిట్టనిలువునా కూరుకుపోయి, కూర్చున్న చెట్టుకొమ్మనే నరుక్కునే అత్యంత మూర్ఖవిధానాలను అన్ని విషయాల్లో అవలంబిస్తున్నాడు. విపరీతంగా విచ్చలవిడిగా ప్లాస్టిక్ పాలిథిన్ ఉత్పత్తులను వాడుతున్నాడు. భూమిని, వాతావరణాన్ని, నీటిని కాలుష్యమయం చేస్తున్నాడు. తినే ఆహార పంటలను వదలకుండా విచ్చలవిడిగా రసాయనాలు, ఫెర్టిలైజర్స్, పురుగు మందులు, కలుపు మందులు, గ్రోత్ ప్రమోటర్స్ మొదలగునవి ఉపయోగించి పండించడం మూలంగా ప్రజలు అనారోగ్యానికి గురవ్వడమే కాకుండా, రైతులు అధిక పెట్టుబడులతో అప్పులు పాలవుతూ సమాజాన్ని రోగగ్రస్తం చేస్తున్నారు. పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్నారు. మూడున్నర దశాబ్దాలుగా రసాయనాలతో అధిక పంటల వ్యవసాయ తతంగం ఇప్పుడు పతాకస్థాయికి చేరుకొని కొనసాగడం నేటి, రాబోయే తరాలకు ఒక పెద్ద శాపంగా పరిణమించింది. ఫర్టిలైజర్స్, ఇతర రసాయనాలు వాడకుంటే పంటలే పండవు అనే అత్యంత దుర్మార్గ ఆలోచన నేటి గ్రామస్థాయి అన్ని స్థాయిల రైతుల మెదట్లో పాతుకుపోయింది. లక్షల మంది రైతులు ఆత్మహత్యల పాలైనా అందుకు మూలకారణాన్ని బతికి ఉండి వ్యవసాయం కొనసాగిస్తున్న రైతులు ఆలోచించడం లేదు. తమ స్వయం తప్పిదాలను గుర్తించడం లేదు. పైగా ప్రభుత్వాలే మమ్మల్ని కాపాడుతాయనే పరాధీనతలో సగటు రైతు కూరుకుపోయిండు. స్వతంత్ర ఆలోచన లేకుండా గుడ్డెద్దు చేల్లో బడి మేసినట్లు అధిక పెట్టుబడికి అలవాటుపడి అనేక పంటలు పండించే కల్చర్ వదిలి మోనో కల్చర్‌కు అలవాటుపడి కేవలం వరి, పత్తి చెరుకు మోనో కల్చర్ విషసం స్మృతిలో కొట్టుమిట్టాడుతున్నారు నేటి సగటు రైతులు. ఇప్పుడు 'వరి రైతుకు ఉరి' 'పత్తి మెడ మీద కత్తి' అని గ్రహించాల్సిన పరిస్థితి దాపురించింది. అధిక పెట్టుబడుల ఊబిలో కూరుకుపోతున్న రైతులు పంట భూములను, పరిసరాలను, ప్రకృతిని విషతుల్యం చేస్తూ వస్తున్నారు. ప్రజలకు అనారోగ్యాన్ని పంచుతున్నారు. ఇప్పుడు పంట భూముల్లో జీవం లేకుండా చేశారు. అంతా రసాయన విషమయమే. కనీసం నేల సారాన్ని ఇనుమడింప చేసే వానపాములను బతకనీయకుండా పాపాన్ని మూటగట్టుకుంటున్నారు ఆధునిక రైతులు. కేవలం ప్రభుత్వాలే రైతులను వ్యవసాయాన్ని బతికించలేవనే నగ్నసత్యాన్ని ఆధునిక రైతులు గుర్తించి



తమ వ్యవసాయాన్ని సమూలమార్పులతో లాభసాటిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అత్యావశ్యకత నేడు నెలకొంది. అధికపెట్టుబడికి కారణమవుతున్న హైబ్రిడ్ విత్తనాలను కొనడం మానేసి, అప్పుల పాలవడానికి ప్రధాన కారణమైన అన్ని రకాల రసాయనాలను కొనడం మానేసి స్థానిక విత్తనాలతో రసాయనరహిత వ్యవసాయం కొరకు ప్రతి రైతు ముందుకు రావాలి. నగరాల్లోని కొన్ని పట్టణాల్లోని మిద్దె తోటల పెంపకాన్ని ప్రతి పల్లె రైతులు చూసి నేర్చుకోవాలి. సేంద్రీయ వ్యవసాయం అవశ్యకతను మిద్దె తోటల పెంపకం ఆధునిక అవసరాలకు సరిపోకున్నా పెంపకందారుల కుటుంబాలు మాత్రం ఆరోగ్యంలో ముందుంటారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇప్పుడు ఏ ఒక్క రైతు రసాయనాలతో కూడిన వ్యవసాయాన్ని చేయకూడదు. అలాంటి వ్యయసాయం పాపకార్యమని తలచి సేంద్రీయ వ్యవసాయం చేసి పాపవిముక్తులు కావాలి. తాము వ్యవసాయంలో స్వయం ప్రతిపత్తి సాధించడం ఖాయమని గ్రహించాలి. సేంద్రీయ వ్యవసాయమే చేవగల్ల వ్యవసాయము అని, తమకు సమాజానికి మేలు చేసే వ్యవసాయం అని అదే అసలు సిసలు అయిన ఆరోగ్యకర వ్యవసాయం అనే అవగాహనతో ముందుకెళ్లాల్సిన తరుణం ఇది. ఎన్నోరకాల కూరగాయలు, ఆకు కూరలు, పండ్ల చెట్లు, ఔషధ మొక్కలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, పండించడం వ్యవసాయానికి అనుబంధం కావాలి. చిన్న,సన్నకారు రైతులు ఒక ఎకరం నుండి ఐదు ఎకరాల వ్యవసాయ భూములున్న అనుబంధంగా ఉన్నవారు సమూహాలుగా, సహకార బృందాలుగా గ్రామగ్రామాన ఏర్పడి మోనో కల్చర్ వదిలి బహుళ పంటల వ్యవసాయానికి నాంది పలికితేనే రైతులు అప్పుల బంధవిముక్తులై తామే అప్పులిచ్చే స్థితికి ఎదగొచ్చు. తమ వ్యవసాయానికి అనుబంధంగా కోళ్ళు, గొర్రెలు, మేకలు, బర్రెలు, చేపల పెంపకం చేపడితే సరిసంపదలు రైతుల వశమవుతాయి. ప్రతీరైతు సముదాయం ఒక మినీ సూపర్ మార్కెట్ అవుతుంది. ప్రజాసమూహాలు ఆరోగ్యంగా ఉంటాయి. పర్యావరణం కాలుష్యనియంత్రణలో ఉంటుంది. అనేక లాభాలు సేంద్రీయ వ్యవసాయం ద్వారా కలుగుతాయి. కావాల్సింది రైతుల్లో సమష్టికృషి, సహకార భావన, ఐకమత్యభావన మూడున్నర దశాబ్దాల క్రితపు గతకాల వ్యవసాయ వైభవాన్ని గుర్తు చేసుకొని ఈతచెట్లు, తాటిచెట్లు పెంచుతూ నీరా తాగుతూ సమాజానికి తాగిస్తే, మద్యపాన బంధవిముక్తి కలిగిస్తే పల్లెలన్నీ ఆరోగ్యంగా ఆహ్లాదంగా జీవనం కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడతాయి. అరటి, అల్లనేరెడు, నేరేడు, జీడి, సపోటా, జామ, నిమ్మ, దానిమ్మ, సంత్ర, కొబ్బరి, మునగ, బొప్పాయి. చింత, మామిడి, వెలగ, సీతాఫలం, రామసీతాఫలం, లక్ష్మణఫలం మొదలగు సవాలక్ష పండ్ల చెట్లతోపాటు తీగజాతి, ఇతర అనిరకాల కూరగాయలు, ఆకు కూరలు, దుంపకూరలు పండించడం వలన రైతు ఆదాయానికి కొదువ ఉండదు. కావాల్సింది రైతులకు సమూహాలుగా ఏర్పడాలనే చిత్తశుద్ధి, కలిసి ఐకమత్యంగా పనిచేయడం అనే పట్టుదల. రసాయనాలు ఉపయోగిస్తేనే పంటలు పండుతాయి అనే పరమ చెత్త మూర్ఖపు ఆలోచనకు స్వస్తిపలకాలి. ఆకులలములు, చెర్ల మట్టి, కుంటమట్టి, ఒర్రెలమట్టి, పశువులపేడ, గొర్రెరువు, కోడెరువు అసలు సిసలైన ఎరువులని గ్రహించి అనవసర పెట్టుబడుల బరువుకు దూరం కావాలి. సేంద్రీయ వ్యవసాయమే అన్ని విధాలా శ్రేయస్కరం. అది లేకుంటే మానవ జాతి అధోగతి. ●

# 'నారీశక్తి వందన్' మహిళలకు ముందడుగు



పరిమి శ్యామలా రాధాకృష్ణ

అభివృద్ధికి మారుపేరైన అమెరికాలో స్త్రీలు ఓటు హక్కును సంతరించుకోవడానికి 144 సంవత్సరాలు పట్టిందట! ఆ విషయానికొస్తే మన భారత మహిళలకు అనేక ప్రపంచ దేశాలలో కన్నా ముందే ప్రభుత్వం ఓటుహక్కుపై గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినందుకు స్త్రీలు గర్వపడాలి. అలనాడు భారతీయ, బ్రిటిష్ ఉభయులూ కాలోనియాల్ శాసన సభ్యులు ఫ్రాంఛైజీని విస్తరించాలన్న ప్రతిపాదనలను ప్రతిఘటించారట. వారు ఓటు వ్యతిరేకులు. డాక్టర్ ఫోర్బ్స్ ప్రకారం 'ప్రజా వ్యవహారాల్లో మహిళలన్యూనత, అసమర్థత గురించి మాట్లాడారు. స్త్రీలకు ఓటు వేయడం వల్ల భర్తలు, బిడ్డలను నిర్లక్ష్యం చేస్తారని కొందరు అభిప్రాయపడ్డారట. 1935 నాటికి వయోజన జనాభాలో ఐదవ వంతు మంది మహిళలకు ఓటు హక్కు విస్తరించారట. ఆస్తిగల స్త్రీ, వితంతువు, జవాను భార్య ఇలా కొందరే ఓటు హక్కుదార్లు. ఓటు హక్కు మాట అటుంచి యుఎన్ నివేదిక భారతదేశానికి 148వ ర్యాంకు ఇచ్చినది. 542 సభ్యుల దిగువ సభలో 64 స్థానాల్లో మాత్రమే ఉన్నారు. ఓటు హక్కు మాట అటుంచి ఇంతటి అధునాతన పార్లమెంటు భవన ప్రారంభానికి, ప్రథమ పౌరురాలు ముర్ముగార్ని మరిచిపోయారంటే అది ప్రొటోకాల్ సహించదు సుమా! దాంపత్యవ్యాకరణం! అంటూ అంతుపట్టని కొందరు వ్యాఖ్యలు. కుటుంబ పొదరిల్లుకు మహిళ భావాల హరివిల్లు! అమ్మప్రేమ ముందు కొండకూడా చిన్నదైనది. ప్రేమకు పెన్నిధి అమ్మ. ఆ అమ్మకూడా మహిళేగా! ఆమెకు బ్రహ్మరథం పట్టమనికాదు. ఆమెకు ఉచిత స్థానం, సాధికారత ప్రేమాభిమానాలు, బాల్యాన్ని, జీవితాన్ని కోల్పోతున్న చిన్నారి బాలికల ఉద్ధరణకు బాలికా బచావో చేయూతనివ్వండి! ఈ బాలికలే రేపటి భారతమాతకు ముద్దు మహిళలుకాదా? వారిని మహిళలుగా ఎదగనివ్వండి. అన్ని రంగాల్లో వారికందించిన చిరురిజర్వేషన్ ద్వారా అన్నిరంగాల్లో మేధావులుగా, సృజన నైపుణ్యాలతో వారు మెరికలవ్వనీయండి. దేశాభ్యుదయానికి ముఖ్యంగా గ్రామీణ మహిళాభ్యుదయానికి పురుషులుగా మీ వంతు మీరు అన్నయ్యలుగా, స్వార్థరహితులుగా నిలబడండి. సమిష్టి కృషే సంజీవని.కాదా? సమతా, సౌభ్రాతృత్వం, సమతుల్యత, సహనం, సత్‌తత్వం, పరతత్వాలను కమ్మివేయక మీలోని సంకుచితపొరలను ఇన్ని దశాబ్దాల తరువాత అయినా మీ మహిళా లోకానికి సహృదయంతో అవకాశమివ్వాలి. తొలిసారిగా బిల్లును 1927లో పెట్టారు. అటల్‌బిహారీ వాజ్‌పేయిగారి రోజుల్లో ఈ రిజర్వేషన్ బిల్లు ప్రయత్నాలు జరిగి కలగా కాలంతో కల్లలైపోయింది. మోడీగారు ఈ కాల సాకారరూప కల్పనకు, మహిళాలోకానికి అధికారం కల్పించే పనికి తనను ఒక పనిముట్టుగా భగవంతుడు వాడుకున్నాడా అన్నట్లు తమ ప్రభుత్వం హుందా అడుగు ముందుకు వేసిన చారిత్రాత్మక క్షణం నూతన పార్లమెంటు భవనంలో అదికూడా ప్రథమ కార్యక్రమంగా భారతావని నారీమణుల కోసం సరికొత్త ద్వారం తెరుస్తూ మేము నారీశక్తివందన్ అధినియం ద్వారా మనదేశం ప్రజాస్వామ్యమని మరొక్కసారి ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత తమకు దక్కిందని మోడీగారు అన్నారంటే అతిశయోక్తికాదు. ఏకగ్రీవ ఆమోదానికి మహిళల మంతా పురుషసమాజానికి అభివందనాలు. అలనాడే ఈ బిల్లును ప్రవేశపెట్టి తమ సోదరీమణులకు సాధికారితనిచ్చి, రెండు చక్రాలు లేనిదే బండి సవ్యతగా సాఫీగా నడవడానికి అనుకూలం కాదని ఆనాడే మహిళల ప్రాతినిధ్యానికి తమవంతు ప్రయత్నించిన కీర్తిశేషులు, పివి నరసింహారావు, రాజీవ్‌గాంధీ గార్లకు నివాళులు. దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ మహిళ రిజర్వేషన్ బిల్లు గురించి మంచి ప్రోత్సాహకమైన అహంకార రహితంగా మంచి ఆలోచనలతో సరైన అవగాహనతో సామాన్య ప్రజానీకానికి ఉపయుక్తమయ్యేలా ప్రతిపాదనలు చేసినప్పుడు, మంచిని ఆయా రాష్ట్రాలను అనుకరించడం అందరికి, దేశానికి ముఖ్యంగా ఇంతటి మేలు వరాన్ని మహిళలకు అందించినప్పుడు ఎన్నికల సీజన్ అన్నట్లు కాకుండా సోదరసోదరీమణులం భారతీయులం అని లక్ష్యంగా మనవంతు మచ్చలేని మకుటాయమాన సేవలలో జీవం ఉండేలా, మనమేది చేసినా ఏదో పొందాలనే ఉద్దేశ్యంతోకాక, హృదయపూర్వకంగా సంకల్ప బలంతో వైఫల్యాలకు కృశించక, నీరసించక, మన పురుష ప్రపంచం మనకు చేదోడువాదోడుగా వెంటనడవగా సమిష్టిశక్తి దేశశాంతి, సమైఖ్యతలకేగాక, విశ్వశాంతికి అని ముందుకు సాగాలి. ●

# దేశ ప్రగతికి ఊతమివ్వనున్న సెమీకండక్టర్స్ పరిశ్రమ



యేచన్ చంద్రశేఖర్

నాటి ఆది మానవుని నుండి నేటి ఆధునిక మానవుని వరకు ఎడతెరిపి లేకుండా తన మేధస్సుకు పదును పెడుతూ, ఒకనాడు అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేస్తూ నూతన ఆవిష్కరణలను సృష్టిస్తూనే ఉన్నాడు. మానవుని ఈ నిర్విరామ కృషి ఫలితంగానే 1940వ దశకంలో ఎలక్ట్రానిక్స్ శకానికి అంకురార్పణ జరిగిందనుకోవచ్చు. ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగాన్ని విస్తరించేందుకు విశేషమైన సంభావ్యత కలిగిన కొత్త పరికరాల శ్రేణిలో మొదటిది అనదగ్గ ట్రాన్సిస్టర్స్‌ను 1947లో జాన్ బార్డీన్ ఇతర పరిశోధనా సిబ్బందికి చెందిన విలియం బి. షాక్లీలు కొనుగొన్నారు. ట్రాన్సిస్టర్‌లు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్‌ల వంటి తదుపరి పరిణామాలతోపాటు స్ఫటికాకార ఘన పదార్థాలతో రూపుదిద్దుకునే సెమీకండక్టర్స్ అందుబాటులోకి వచ్చాయి. నిరంతర పరిశోధనలతో ఈ రంగం కొత్త పుంతలు తొక్కుతూ 1980 మధ్య నాటికి చవకైన మైక్రో ప్రాసెసర్‌లకు తెరలేపడంతో ప్రోగ్రామబుల్ మైక్రోవేవ్ ఓవెన్‌లు, థర్మోస్టాట్‌లు, వాషింగ్ మెషిన్లు, డ్రైయర్‌లు, సెల్ఫ్‌ట్యూనింగ్ టెలివిజన్లు, సెల్ఫ్‌ఫోకస్ కెమెరాలు, వీసిఆర్‌లు, వీడియోగేమ్‌లు, టెలిఫోన్లు, ఆన్సరింగ్ మెషీన్లు, సంగీత వాయిద్యాలు, గడియారాలు, భద్రతా వ్యవస్థలు అందుబాటులోకి వచ్చాయి. అంతేకాక వాణిజ్యం, పరిశ్రమలు, ప్రభుత్వ, ఇతర రంగాల్లో కూడా మైక్రోఎలక్ట్రానిక్స్‌ల ప్రవేశంతో రిటైల్ స్టోర్‌లలో ఆటోమేటిక్ టెల్లర్ మెషీన్‌లు, పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్స్ నుండి ఆటోమేటెడ్ ఫ్యాక్టరీ అసెంబ్లీ సిస్టమ్స్, ఆఫీస్ వర్క్‌స్టేషన్ల వరకు మైక్రోప్రాసెసర్ ఆధారిత పరికరాలు విస్తరించాయి. గత 50ఏళ్లలో సెమీకండక్టర్ టెక్నాలజీతో జరిగిన పరిణామాలు ఎలక్ట్రానిక్ పరికరాలను సూక్ష్మంగా, వేగంగా, మరింత విశ్వసనీయంగా మార్చాయి.ప్రపంచవ్యాప్తంగా నేడు మన పాలపుంతలో ఉన్న నక్షత్రాల సంఖ్యకుసమానంగా ఉంటే దాదాపు 100 బిలియన్ల ఇంటిగ్రేటెడ్ డిజైన్‌పై దృష్టి సారించే కంపెనీలను 'కల్పిత' అని, తయారీపై దృష్టి సారించే కంపెనీలను 'ఫౌండ్రీస్' అని అలాకాక రెండు కార్యకలాపాలను నిర్వహించే సంస్థలను ఇంటిగ్రేటెడ్ డివైస్ మ్యానుఫ్యాక్చరర్స్ లేదా ఐఎమ్‌డిలు అని అంటారు. సెమీకండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్, ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్‌లు సంయుక్తంగా చేపట్టిన ఒకఅధ్యయనం ప్రకారం దేశీయంగా 67వేలమంది కాకుండా విస్తృత అమెరికా ఆర్థిక వ్యవస్థను పరిగణనలోనికి తీసుకుని 2030నాటికి 1.4 మిలియన్ల సెమీకండక్టర్స్ నిపుణులు, కంప్యూటర్ శాస్త్రజ్ఞులు, ఇతర ఇంజినీర్ల కొరత ఏర్పడనున్నట్లు అంచనా వేసింది.ఇండీడ్ జాబ్‌పోర్టల్ సమాచారం ప్రకారం 2019-2023 మధ్యకాలంలో దేశంలో ఈ రంగంలో ఏడు శాతం ఉద్యోగావకాశాలు పెరిగినట్లు తెలిసింది. ప్రత్యేకించి ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కెమికల్, మెటీరియల్స్ ఇంజినీరింగ్ పట్టభద్రులకు సెమీకండక్టర్స్‌లో డిమాండ్ ఉంటుంది.స్టాటిస్టా అంచనా ప్రకారం భారత్‌నుండి ప్రతి సంవత్సరం దాదాపు 25లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ కోర్సులలో తమ పేర్లనమోదు చేసుకుంటుండగా ప్రపంచవ్యాప్తంగా ఇంజినీరింగ్‌పట్టా అందుకుంటున్న వారిలో దాదాపు 25 శాతం భారతీయులు కావడం విశేషం. ఈ ప్రత్యేకతను అవకాశంగా మలచుకుని మన ఇంజినీర్లకు పరిశ్రమలో సుశిక్షితులైన నిపుణులతో శిక్షణ అందించగలిగితే ప్రతిభావంతులైన ఇంజినీర్లు ఉద్భవించి తమ నైపుణ్యంతో ఈ కొరతను తీర్చవచ్చు. సెమీకండక్టర్స్ లేదా చిప్స్ తయారీలో డిజైనింగ్, టెస్టింగ్, ప్యాకేజింగ్ వరకు ప్రతిదశలోనూ అత్యంత నైపుణ్యం గల వ్యక్తులు అవసరం.చిప్స్ డిజైనింగ్ పరిశ్రమ నిపుణుల అంచనా ప్రకారం భారతదేశంలోప్రస్తుతం చిప్ డిజైనింగ్, డెవలప్‌మెంట్ విభాగాలలో దాదాపు లక్షా ఇరవైఐదువేల బ్యాచిలర్స్, మాస్టర్స్ లేదా పిహెచ్‌డి పూర్తి చేసిన ఇంజినీర్లు పనిచేస్తున్నారు. సాధారణంగా డిజైనింగ్ కార్యకలాపాలు నిర్వహించే సంస్థల్లో పనిచేయడానికి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ లేదా ఎలక్ట్రానిక్స్‌లో బిటెక్, వివిఎల్‌ఎస్ఐ డిజైన్‌లో ఎంటెక్ లేదా సెమీకండక్టర్ టెక్నాలజీ, మెటీరియల్స్ సైన్స్ లేదా కెమికల్ ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి వాంఛనీయం. ఈ రంగంలో పనిచేసే వ్యక్తులు విభిన్న సాంకేతికతలకు సంబంధించిన అంశాలపై విధులు నిర్వర్తించవలసి ఉండడంతో కేవలం ఏదో ఒకకోర్సు పూర్తిచేసి నెట్టుకురావాలంటే సాధ్యమయ్యే పనికాదు. బిటెక్ లేదా ఎంటెక్‌స్థాయిలో ఏర్పడిన ప్రాథమిక



అవగాహనతో ఉద్యోగ నిర్వహణతోపాటు అనుభవం గడిస్తూ కాలానుగుణంగా తమ నైపుణ్యానికి మెరుగులుదిద్దుకోవాల్సి ఉంటుందని స్వతంత్ర సెమీకండక్టర్ల అభిప్రాయం. వేగంగామారుతున్న అవసరాలకు అనుగుణంగా నిపుణులు అందుబాటులో లేకపోవడంతో ఈ రంగంలోని సంస్థలు మేధో వలసను అరికట్టడంతోపాటు తమ ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపర్చడానికి శిక్షణార్థంభారీ మొత్తాన్ని వెచ్చిస్తుంటాయి. అమెరికాలోని ఒకప్రముఖ సెమీకండక్టర్ సంస్థ, తమ సంస్థలోని వందలాదిమంది ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం కోసం ప్రతియేటా 1.40 మిలియన్ డాలర్ల విద్యాసహాయాన్ని అందిస్తుంది. భారత్‌లో పరిశోధన, అభివృద్ధిని విస్తరించడానికి అమెరికాకుచెందిన మైక్రోచిప్ టెక్నాలజీ ఇన్కార్పోరేటెడ్ సుమారు 300 మిలియన్ డాలర్లు, అడ్వాన్స్ మైక్రో డివైజ్ వచ్చే ఐదేళ్లలో 400 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నాయి. కనీసం పది మిలియన్ డాలర్ల ప్రారంభపెట్టుబడితో 'ఇండియా యుఎస్ గ్లోబల్ ఛాలెంజెస్ ఇన్స్టిట్యూట్' ఏర్పాటు కోసం కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్‌టెక్నాలజీ, అసోసియేషన్ ఆఫ్ అమెరికన్ యూనివర్సిటీస్‌ల మధ్యకుదిరిన అవగాహన ఒప్పందాన్ని వారు స్వాగతించారు.దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్‌పూర్తి చేసుకుంటున్న దాదాపు25లక్షల మందికిగాను కేవలం మూడులక్షలమందికి మాత్రమే అధికజీతాలు గల ఉద్యోగాలు లభిస్తున్నతరుణంలో దేశంలో సెమీకండక్టర్ పరిశ్రమకు ఇతోధికంగా ప్రోత్సాహాలు అందించి, ప్రత్యేకించి ప్రతియేటా ఇంజినీరింగ్ పట్టాపుచ్చుకుంటున్న లక్షలాది మందికి ఉపాధికల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం యూనివర్సిటీలు కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నాయి.వచ్చే రెండునుండి ఐదుసంవత్సరాలలో డిజైన్, తయారీ,శిక్షణ,నైపుణ్యం, సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్ కెమికల్స్ అండ్‌మెటీరియల్స్ ఇంజినీరింగ్, ప్యాకేజింగ్, టెస్టింగ్‌లకు సంబంధించిన పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు ఏర్పడనుండడంతో మనదేశం ఈరంగంలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు ప్రణాళికబద్ధమైనశిక్షణ అందించగలిగితే ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమకు నిపుణులైన మానవ వనరులను అందించి తన ఆధిపత్యాన్ని చాటుకోవడంతోపాటు రోజురోజుకు పెచ్చుమీరుతున్న నిరుద్యోగ సమస్యను కూడా అధిగమించవచ్చు. అయితే భారత్‌లో ఈ సాంకేతికపరమైన అంశాలను బోధించే అధ్యాపకులకు పరిశ్రమలో పనిచేసిన ప్రత్యక్షఅనుభవం లేకపోవడం ప్రతికూలంశమని పరిశ్రమప్రముఖుల అభిప్రాయం. అందుచేత ఈ డొమైన్‌లో బోధించే అధ్యాపకులకు యుద్ధప్రాతిపదికన విస్తృతమైన అవగాహన కల్పించి వారిని సుశిక్షితులుగా తీర్చిదిద్దడం తక్షణ కర్తవ్యమే కాక పెను సవాలు కూడా. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## బీహార్‌లో దారుణ ఘటన

### మహిళను వివస్త్రను చేసి నోట్లో మూత్రం పోయించిన వ్యక్తి



**పాట్నా, సెప్టెంబరు 25:** తీసుకున్న అప్పు తిరిగి చెల్లించినా అదనపు వడ్డీ ఇవ్వ లేదని దళిత మహిళపై ఓ వ్యక్తి అత్యంత అమానవీయంగా ప్రవర్తించాడు. ఆమెను వివస్త్రను చేసి దాడి చేశాడు. ఆమె నోట్లో మూత్రం పోయించాడు. ఈ అమానుష ఘటన బీహార్ రాజధాని పాట్నా లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పాట్నా జిల్లా మోసిమ్‌పూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ భర్త స్థానికంగా పలుకుబడి ఉన్న ప్రమోద్‌సింగ్ వద్ద కొన్ని నెలల క్రితం రూ.1500 అప్పుగా తీసుకున్నాడు. ఆ డబ్బును వడ్డీతో సహా తిరిగి చెల్లించినా అదనపు వడ్డీ ఇవ్వాల్సిందేనని ప్రమోద్‌సింగ్ డిమాండ్ చేశాడు. అందుకు వారు అంగీ కరించలేదు. దీంతో ఆ దంపతులపై కోపం పెంచుకున్న ప్రమోద్ గతవారం సదరు మహిళకు ఫోన్ చేసి బెదిరించాడు. అదనపు వడ్డీ ఇవ్వకపోతే నగ్నంగాఊరేగిస్తానని బెదిరించాడు. దీంతో ఆమె పోలీసు లకు ఫిర్యాదుచేశారు. ఈ విషయం తెలుసుకున్న ప్రమోద్ అతడి అనుచరులతో కలిసి మహిళ ఇంటికి వెళ్లాడు. ఆమెను బలవంతంగా ఆ ఇంటినుంచి తీసుకెళ్లి ఆమెపై దాడి చేశాడు. మహిళను వివస్త్రను చేసి కర్రలతో కొట్టించాడు. అక్కడితో ఆగకుండా తన కుమారుడితో మహిళ నోట్లో మూత్రం పోయించాడు. అక్కడినుంచి తప్పించుకున్న బాధిత మహిళ మళ్లీ పోలీసులను ఫిర్యాదు చేశారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రధాన నిందితులైన ప్రమోద్‌సింగ్, అతడి కుమారుడు పరారీలో ఉన్నారని,వారి కోసం గాలింపు చేపట్టినట్లు తెలిపారు. బాధిత మహిళ ప్రస్తుతం గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందు తోందని, ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని పోలీసులు వెల్లడించారు.




## 'జీతం తీసుకోని మీరు..రోజుకు అన్ని లక్షలు ఎలా ఖర్చు చేశారు'

### మమత స్పెయిన్ పర్యటనపై కాంగ్రెస్

**కోల్‌కతా, సెప్టెంబరు 25:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పెయిన్ పర్యటనపై ఆ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు అధిర్ రంజన్ చౌదరీ విమర్శలు గుప్పించారు. ముర్షిదాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో డెంగీ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయని, అయినా సిఎం ప్రజల సమస్యను అర్థంచేసుకోలేకపోతున్నారని అధిర్ ఆరోపించారు. 'అక్టోబరు, నవంబరు నెలల్లో డెంగీ కేసులు పెరిగే అవకాశం ఉంటుందని మేం ముందుగానే ప్రభుత్వాన్ని హెచ్చరించాం. అయినా ప్రభుత్వం ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తోంది. ఒకవైపు ప్రజలు డెంగీ, నిరుద్యోగ సమస్యలతో బాధపడుతుంటే, మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి స్పెయిన్ పర్యటనకు వెళ్లారు. ప్రజల సమస్యను ఆమె అర్థం చేసుకోలేకపోతున్నారు' అని విమర్శించారు. 'మమతి బెనర్జీ జీతం తీసుకోరని మేం విన్నాం. మరి మాడ్రిడ్‌లో ఉన్న విలాసవంతమైన హోటల్‌లో రోజుకు రూ.మూడు లక్షలు ఖర్చు చేశారు. మీకు ఇది ఎలా సాధ్యమైంది? ఈ పర్యటనపై ఇప్పటి వరకు ఎంత ఖర్చు చేశారో తెలపండి? ఈ పర్యటన ఫలితంగా పెట్టుబడి పెట్టేందుకు ఒక్క పారిశ్రామికవేత్తనైనా రాష్ట్రానికి తీసుకువచ్చారా?' అని అధిర్ ప్రశ్నించారు.

## తొలిసారి ఓటు వేయనున్న 93 యేళ్ల వృద్ధుడు..




**రాయ్‌పుర్, సెప్టెంబరు 25:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఛత్తీస్ గఢ్‌లో అరుదైన పరిణామం చోటు చేసుకుంది. నక్సల్ ప్రభావిత జిల్లా కాంకర్‌లోని భైంసాకన్హర్ గ్రామంలో 93 యేళ్ల వృద్ధుడు తొలిసారి తన ఓటును నమోదు చేసు కున్నారు. దాంతో ఆయన త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అర్హులై ఉండి, ఓటర్ల జాబితాలో లేని వారిని చేర్చేందుకు జిల్లాయంత్రాంగం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా 93యేళ్ల షేర్ సింగ్ హెడ్కో ఇంటికి అధికారులు వెళ్లారు. ఇంతవరకు ఆయనకు ఓటు హక్కులేదని తెలుసుకొని ఆశ్చర్యపోయారు. ఓటు హక్కు కోసం సింగ్ సమ ర్పించిన పత్రాల్లోని లోపాల వల్లే ఇంతకాలం ఆయన పేరు చేరలేదని తెలుస్తోంది. ప్రస్తుతం అన్ని ప్రక్రియలు పూర్తిచేసి, ఆయన పేరు చేర్చారు. ఈ విషయం తెలిసిన తర్వాత నుంచి హెడ్కో ఓటు వేసేందుకు ఉత్సాహంగా ఉన్నారని కుటుంబ సభ్యు లు తెలిపారు. అయితే ఆయన వయసురీత్యా సరిగా మాట్లాడలేకపోతున్నారని చెప్పారు. అలాగే ఇతర జిల్లాలైన అంతాగఢ్, భానుప్రతాపూర్ జిల్లాలోని పలువురు వృద్ధుల పేర్లను కూడా తాజాగా జాబితాలోచేర్చారు.దీనిపై ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ కాంకర్ జిల్లాకలెక్టర్ ప్రియాంకాశుక్లా అభినందించారు.ఇది చెప్పుకోదగ్గ పరిణామమని వ్యాఖ్యానించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం..ఐదుగురి మృతి




**భోపాల్, సెప్టెంబరు 25:** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వెళ్తోన్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సోమవారం తెల్లవారుజామున ఉమారియా జిల్లాలోని ఘున్‌ఘటి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో విషయం తెలు సుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసు కున్నారు. అనంతరం దర్యాప్తు ప్రారంభించారు. మృతులంతా ప్రభుత్వ ఉద్యోగులే అని గుర్తించారు. అందరూ పుట్టినరోజు వేడుకకు కారులో వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిందని నిర్ధారించారు. ఈ ప్రమాదంలో వారు ప్రయాణిస్తున్న కారు నుజ్జునుజ్జైందని తెలిపారు.

## వాట్సాప్ ఛానెల్‌కు 50 లక్షల మంది ఫాలోయర్లు ప్రత్యేక మెసేజ్ పోస్టు చేసిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ ఇటీవలే చానెల్ పేరుతో కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. రాజకీయ నాయకుల నుంచి సెలబ్రిటీల వరకు, వ్యాపార సంస్థల నుంచి ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్స్ వరకు ప్రతి ఒక్కరు తమకు సంబంధించిన అప్‌డేట్స్‌ను ఎప్పటికప్పుడు ఫాలోవర్స్‌తో ఛానెల్ ద్వారా షేర్ చేసుకోవచ్చు. ఈ ఫీచర్ పరిచయం చేసిన కొద్ది రోజుల్లోనే దీన్ని ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రధాని మోడీ కూడా ఇటీవలె వాట్సాప్ ఛానెల్‌లో ఖాతాను ప్రారంభించారు. కొద్దిరోజుల్లోనే ఆయ న్ను 50 లక్షల మంది అనుసరించడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధా ని ప్రత్యేక మెసేజ్‌ను పోస్ట్ చేశారు. వాట్సాప్ ఛానెల్‌తో మీరంతా నాతో అనుసంధామైనందుకు ఎంతో గొప్పగా భావిస్తున్నాను. నిరంతరం మీరు అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు. ఈ మాధ్యమం ద్వారా మన సంభాషణలు కొనసాగిస్తున్నందుకు ఆనందంగా ఉంది. భవిష్యత్తులో మరిన్ని అంశాల గురించి మనం మాట్లాడుకుందాం అని ప్రధాని మోడీ వాట్సాప్ ఛానెల్‌లో మెసేజ్‌ను పోస్ట్ చేశారు. మరోవైపు పలువురు సెలబ్రిటీలు సైతం వాట్సాప్ ఛానెల్‌లో ఖాతాలను ప్రారంభించారు. బాలీవుడ్ నటి కత్రినాకైఫ్‌ను 1.3 కోట్ల మంది అనుసరిస్తుండగా, 60 లక్షల మంది ఫాలోవర్లతో అక్షయ్ కుమార్ రెండో స్థానంలో ఉన్నారు. ఇండియన్ క్రికెట్ టీమ్‌ను 80 లక్షల మంది, స్టార్స్ స్పోర్ట్స్‌ను 50 లక్షల మంది అనుసరిస్తున్నారు.

# యుపిలో విద్యార్థిపై చెంపదెబ్బలు

### సీనియర్ ఐపిఎస్ అధికారితో దర్యాప్తునకు ఆదేశించిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లో ఓ ఉపాధ్యాయురాలు మతపరమైన వ్యాఖ్యలతోపాటు తోటి విద్యార్థులతో మరో వర్గానికి చెందిన విద్యార్థికి చెంప దెబ్బలు కొట్టించిన ఘటన ఇటీవల తీవ్ర దుమారం రేపిన విషయం విది తమే. ఈఘటనపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, ఈ కేసులో యుపి పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుబట్టింది. ఆ ఘటనపై సీనియర్ ఐపిఎస్ అధికారి నేతృత్వంలో దర్యాప్తు జరిపించాలని ఆదేశించింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లా ఖుబ్బాపూర్ గ్రామంలో గత నెల ఓ స్కూల్లో ఉపాధ్యాయురాలు రెండో తరగతి విద్యార్థి పట్ల అనుచితంగా ప్రవర్తించారు. హోంవర్క్ చేయకపోవడంతో ఆ విద్యార్థికి తోటి విద్యార్థులతో చెంపదెబ్బలు కొట్టించారు. మతపరమైన వ్యాఖ్యలుచేశారు. ఈ ఘటనకు సంబంధించిన విడియో వైరల్ కావడంతో ఇది కాస్తా తీవ్ర వివాదాస్పదమైంది. దీంతో ముజఫర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు ఈ ఘటనపై సుప్రీం కోర్టులో కేసు నమోదైంది. దీనిపై తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం, యుపి ప్రభుత్వం, రాష్ట్ర పోలీసులపై అసంతృప్తి వ్యక్తం చేసింది. 'ఈ ఆరోపణలు నిజమైతే, ఓ టీచర్ విధించిన అత్యంత దారుణమైన పనిష్‌మెంట్ ఇదే అవుతుంది. ఇది చాలా తీవ్రమైన కేసు, ఆందోళకరం. రాష్ట్ర మనస్సాక్షిని కదిలించాలి. టీచర్ ఓవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రవర్తించారు. విద్యార్థులకు బోధించాల్సింది ఇదేనా? నాణ్యమైన విద్యను అందించడం ఇదేనా? దీనికి రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత వహించాలి' అని ధర్మాసన వ్యాఖ్యా నించింది. ఇక ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్‌లోనూ లోపాలు ఉన్నట్లు సుప్రీంకోర్టు గుర్తించింది. బాధిత విద్యార్థి తండ్రి చేసిన ఆరోపణలను ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయలేదని. కేసు నమోదు కూడా ఆలస్యంగా జరిగిందని అని న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. దీనిపై దర్యాప్తునకు సీనియర్ ఐపిఎస్ అధికారిని నియమించాలని యుపి ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇక బాధిత విద్యార్థి చదువు బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వమే చూసు కోవాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా బాధిత విద్యార్థి, అతడిని చెంప దెబ్బలు కొట్టిన పిల్లలకు కౌన్సెలింగ్ ఇప్పించి ఆ నివేదికను సమర్పించాలని సూచించింది. అనంతరం ఈ కేసు విచారణను అక్టోబరు 30వ తేదీకి వాయిదా వేసింది. ఈ ఘటనపై సదరు ఉపాధ్యాయురాలు తొలుత స్పం దిస్తూ ఇందుకు తానేం సిగ్గుపడడం లేదని చెప్పడం విశేషం. ఆ తర్వాత తన తప్పును అంగీకరించిన ఆమె, తాను దివ్యాంగురాలినని, అసైన్‌మెంట్ పూర్తి చేయకపోవడంతో విద్యార్థి వద్దకు తాను వెళ్లలేక విద్యార్థులతో చెంపదెబ్బ వేయించానని పేర్కొన్నారు. అయితే ఏ మతాన్ని ఉద్దేశిస్తూ తాను వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు.


## మంచి చేయాలంటే రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదు

### కేంద్రమంత్రి సింధియా కుమారుడు మహానార్యమన్ సింధియా



**భోపాల్, సెప్టెంబరు 25:** మంచి పనులు చేయాలంటే రాజకీయాల్లోకి రావాల్సి న అవసరం లేదంటూ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య కుమారుడు మహా నార్యమన్ సింధియా రాజకీయ ప్రవేశంపై తాజాగా స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక వ్యక్తి సమాజంలో మార్పులను ఖచ్చితంగా తీసుకురాగలడు అందుకు రాజకీయాల్లోకి రావాల్సి న అవసరం లేదు. మహా త్మాగాంధీ భారత్, దక్షిణాఫ్రికాలో రాజకీయేతర విప్లవాన్ని ఒంటరిగానే ప్రారంభించారు. కొన్ని సందర్భాల్లో సమాజంలో మార్పులు తీసుకురావా లంటే రాజకీయాలు ఒక మాధ్యమైనప్పటికీ మంచి పనులు చేయాలంటే దానికి రాజకీయాలను ఎంచుకోవాల్సి న అవసరంలేదు. ప్రస్తుతం రాజకీ యాల్లోకి వచ్చే ఆలోచన లేదు. మధ్యప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కావాలని మా తండ్రి మద్దతుదారులు ఆశిస్తున్నారు. ఆశాభావంతో ఉండటం ప్రతి ఒక్కరి హక్కు.అయితే ఈ రాజకీయ అం శాలపై చర్చించడానికి ఇష్టపడను. ప్రస్తుతం నాకు ఆసక్తి ఉన్న పనిపైనే దృష్టిపెడు తున్నాను అని అన్నారు. గ్వాలియర్ డివిజన్ క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, మధ్యప్రదేశ్‌క్రికెట్ అసోసి యేషన్ సభ్యుడిగా మహానార్యమన్ సింధియా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభావంతులను ప్రోత్సహించడానికి క్రికెట్ లీగ్‌ను ప్రారంభించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ లీగ్ ప్రారంభానికి సంబంధించిన విషయాన్ని త్వరలో అధికారికంగా ప్రకటిస్తానని ఆయన పేర్కొన్నారు.

## అధికారం కోసమే బతకడం లేదు: దేవెగౌడ భావోద్వేగం!



**బెంగళూరు, సెప్టెంబరు 25:** కావేరి జలాల పంపిణీ విషయంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య ఎంతోకాలంగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నీటి ఎద్దడి, పంటల పరిస్థితిపై నిపుణుల కమిటీతో అధ్యయనం చేయించాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ లేఖ రాశారు. బెంగళూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన జెడి అధినేత ఓ సందర్భంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న నీటి పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు ఓ నిపుణుల బృందాన్ని పంపించాలని కేంద్రాన్ని కోరుతున్నా. రాజకీయాలకోసమో, అధికారం కోసమో నేను బతకడంలేదు. రాష్ట్ర ప్రజలను రక్షించేందుకే ఉన్నాం. మా పార్టీ కూడా అందుకే ఉంది అని హెచ్‌డి దేవెగౌడ భావోద్వే గంతో పేర్కొన్నారు. ఇక్కడి ప్రభుత్వం తమిళనాడుకు నీటిని విడుదల చేయడాన్ని తప్పుపట్టిన ఆయన రాష్ట్రప్రభుత్వం ప్రజల జీవితాలతో ఆడుకుం టుందన్నారు. కావేరి జలాల పంపిణీ విషయంలో రెండు రాష్ట్రాలకు సం బంధం లేకుండా బయట ఏజెన్సీని ఏర్పాటు చేసేలా కేంద్ర జల్‌శక్తి మంత్రి త్వశాఖను ఆదేశించాలని మోడీకి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కావేరి జలాల విడుదల విషయంలో ఇటు కర్ణా టకతో పాటు తమిళనాడు లోనూ నిరసనలు కొనసాగుతున్నాయి. తమిళనాడుకు నీటిని విడుదల చేయడాన్ని నిరసిస్తూ కర్ణాటకలోని రైతు సంఘాలు ఆందోళన చేపట్టాయి. మొన్నటి వరకు మండ్యకే పరిమితమైన ఆందోళనలు తాజాగా రాష్ట్రమంతటా విస్తరించాయి. కావేరి బేసిన్‌లో ఈ సీజన్‌లో సరైన వర్షాలు లేకపోవడంతో రిజర్వాయర్లన్నీ నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయని కన్నడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో సెప్టెంబరు26న బెంగళూరు బంద్‌కు పిలుపు నిచ్చాయి. మరోవైపు తమకు అవసరమైన నీటిని విడుదల చేసి తమ పం టలను రక్షించాలంటూ తమిళనాడు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.


## కావేరి వివాదం: రేపు బెంగళూరు బంద్



**బెంగుళూరు, సెప్టెంబరు 25:** కర్ణాటక, తమిళనాడు మధ్య మరోసారి కావేరీ జల వివాదం రాజుకుంటోంది. నీటి విడుదలకు అనుకూలంగా, వ్యతిరేకంగా ఇరు రాష్ట్రాలకు చెందిన రైతులు ధర్నాలు, నిరసనలు చేపడుతున్నారు. నీటి పంచాయతీ సుప్రీంకోర్టుకు చేరింది. తమిళనాడుకు 5000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కావేరి బోర్డు ఆదేశించింది. దీనిపై కన్నడిగులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడుకు నీరు విడుదల చేయవద్దని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ రైతులు నిరసనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ది కావేరి వాటర్ మెనేజ్‌మెంట్ అథారిటీ ఆదేశాలకు వ్యతిరేకంగా కన్నడ అనుకూల సంస్థలు సెప్టెంబరు 26న బెంగళూరు బంద్‌కు పిలుపునిచ్చాయి. మరో 15 రోజులపాటు 5,000 క్యూసెక్కుల చొప్పున నీటిని కావేరీ బేసిన్ నుంచి తమిళనాడుకు విడుదల చేయాలంటూ ఇచ్చిన ఆదేశాలపై ఈ నెల 26న నిర్ణయం తీసుకుంటామని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో కన్నడ అనుకూల సంఘాలు, సంస్థలు బంద్‌ను చేపడుతున్నాయి. కర్ణాటక ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయనున్నాయి. రాజధాని బెంగుళూరుతో పాటు కర్ణాటక వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. దీనిపై ఆయా సంఘాలు తమ నిర్ణయాన్ని ప్రకటించనున్నాయి. కర్ణాటక వాటర్ కన్జర్వేషన్ కమిటీ ప్రెసిడెంట్ కురుబుర్ శంతకుమార్ ఆధ్వర్యంలో ఈ బంద్ జరుగుతోంది. స్కూళ్లు, కాలేజీలు, ఐటి కంపెనీలు, ఫిల్మ్ చాంబర్ బంద్‌కు మద్దతుగా 26న సెలవు ప్రకటించాలని కోరారు. టౌన్‌హాల్ నుంచి ఎస్బీ ఎం సర్కిల్ వరకూ భారీ ప్రదర్శన చేపట్టనున్నారు. ఈ బంద్‌కు బిజెపి, జెడిఎస్, ఆమ్ ఆద్మీ పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఓలా ఊబర్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ కూడా అనుకూల నిర్ణయం తీసుకుంది. దీంతో విమానాశ్రయ క్యాబ్ సేవలపై ప్రభావం పడనుంది. బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్, కర్ణాటక స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ సైతం బంద్‌కు మద్దతు పలికాయి. బంద్‌కు కర్ణాటక ఫిల్మ్ ఇండస్ట్రీ సంఘీభావం ప్రకటించింది. అయితే, ఆసుపత్రులు, నర్సింగ్‌హోమ్స్, మెడికల్ షాపులు, అత్యవసర సర్వీసులు, ప్రభుత్వ కార్యాలయాలు, మెట్రో సర్వీసులు యధావిధిగా నడుస్తాయి. ప్రైవేట్ పాఠశాలలు సైతం తెరుచుకోకున్నాయి. బంద్‌కు సంఘీభావంగా విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరిస్తారని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి తెలిపారు. దుకాణాలు, కమర్షియల్ కాంప్లెక్సులు, పరిశ్రమలు, వీధి వ్యాపారులు, హోటల్స్, రెస్టారెంట్లు, థియేటర్లు, మాల్స్, మల్టీప్లెక్స్‌లు మూసివేస్తారు.

## ఖాకీ దుస్తుల్లో ఎవరొచ్చినా కరిచేలా శునకాలకు ట్రైనింగ్

### తనిఖీల్లో పోలీసులకు భయానక అనుభవం



తిరువనంతపురం, సెప్టెంబరు 25: అనుమానిత డ్రగ్ డీలర్ ఇంట్లో ఆకస్మిక తనిఖీ చేపట్టిన పోలీసులపై ఒక్కసారిగా శునకాలు దాడి చేశాయి. ఖాకీ దుస్తులు ధరించిన వారిని గాయపరిచేలా వాటికి శిక్షణ ఇచ్చినట్లు తెలుసుకుని వారు ఖంగుతిన్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నారనే సమాచారంతో కేరళలోని కొట్టాయంలో ఓ వ్యక్తి ఇంట్లో పోలీసులు ఆకస్మికతనిఖీలు చేపట్టారు. ఆ బృందంలో ఘటనా స్థలానికి సమీపంలోని పోలీసు స్టేషన్‌కు చెందిన సిబ్బంది కూడా ఉన్నారు. సోదాల నిమిత్తం ఇంట్లోకి వెళ్లిన వారిపైకి ఒక్కసారిగా శునకాలు దూసుకెళ్లాయి. అనుమానిత డ్రగ్ డీలర్ ఇంట్లో అన్ని కుక్కలు ఉంటాయని ఊహించలేదు.అవి హింసాత్మకంగా ప్రవర్తిస్తాయని అనుకోలేదు. దాంతో మేం సరిగా సోదాలు చేయలేకపోయాం అని కొట్టాయం ఎస్పీ వెల్లడించారు. అలాగే అధికారులు కుక్కల దాడి నుంచి తమనుతాము రక్షించుకునే సమయంలో నిందితులు చక్కా జారుకున్నారని తెలుస్తోంది. అదృష్టవశాత్తూఏ ఒక్క అధికారి కూడా గాయపడలేదని ఎస్పీ తెలిపారు. అలాగే ఘటనా స్థలం నుంచి 17 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతేగా కుండా నిందితుడి గురించి కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. ప్రాథమిక సమాచారం మేరకు నిందితుడు అద్దె ఇంట్లో ఉంటున్నాడు. అతడు ఒక డాగ్ ట్రైనర్‌గా చెలామణి అవుతున్నాడు. ఖాకీ దుస్తులు ధరించిన వారిని కరిచేలా కుక్కలకు ట్రైనిం గ్ ఇచ్చాడు. అంతకు ముందు శునకాలను అదుపు చేయడం ఎలా? వంటి విషయాల గురించి విశ్రాంత బిఎస్ఎఫ్ అధి కారి వద్ద శిక్షణ పొం దాడు. అయితే ప్రత్యేకం గా ఖాకీ దుస్తులు ధరిం చిన వారిని గాయపర చడం గురించి ప్రశ్నలు అడగడంతో అతడిని గెంటేశారు. కానీ ప్రస్తుతం ఉంటున్న ఇంట్లో డాగ్ ట్రైనర్‌గా అందరకీ పరిచయం కావడంతో ఆ ప్రాంతవాసులు అతడింట్లో శునకాలను వదిలివెళ్లేవారు. అందుకోసం ఒక్కో శునకానికి రోజుకు వెయ్యి రూపాయల చొప్పున చెల్లిస్తున్నారు అని ఎస్పీ తెలిపారు. అలాగే ఘటన సమయంలో అతడి వద్ద 13 శునకాలు ఉన్నా యని, వాటిని యజమానులకు అప్పగించామని వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ డ్రగ్ రాకెట్ వెనుక ఎవరెవరు ఉన్నారో గుర్తించనున్నామని చెప్పారు.

## బిలాస్‌పూర్, రాయ్‌పూర్ ట్రైన్‌లో ప్రయాణించిన రాహుల్‌గాంధీ



**రాయ్‌పూర్, సెప్టెంబరు25:** మొన్నటికి మొన్న రైల్వే హమాలీ అవతారం ఎత్తిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తాజాగా సాధారణ వ్యక్తిలా ట్రైన్‌లో ప్రయాణించారు. పార్టీ నేతలతో కలిసి ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ నుంచి రాయ్‌పూర్ వరకు ఇంటర్ సిటీ రైల్లో ప్రయాణం చేశారు. తోటి ప్రయాణికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు రాహుల్‌తో ఫొటోలు దిగేందుకు, ఆటోగ్రాఫ్ తీసుకునేందుకు ఆసక్తి కనబరిచారు. అంతకుముందు ఛత్తీస్‌గఢ్‌లో నిర్వహించిన గృహ నిర్మాణాలకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ కుల గణన నిర్వహించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. గడిచిన కొన్ని నెలల్లో రాష్ట్రంలో 2,600 రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసిందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు. సమావేశం అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు కుమారి సెల్జా కలిసి రైల్లో ప్రయాణించారు.ఇందుకు సంబంధించిన చిత్రాలను కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పంచుకుంది.

## మరో మహమ్మారి ముప్పు: బ్రిటన్ శాస్త్రవేత్తలు



**లండన్, సెప్టెంబరు 25:** ప్రపంచానికి డిసీజ్ ఎక్స్ రూపంలో మరో మహమ్మారి ముప్పు పొంచి ఉందని ఆరోగ్యరంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా మహమ్మారి తరహాలో డిసీజ్ ఎక్స్ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిపై ప్రభావం చూపిస్తుందని బ్రిటన్ వ్యాక్సిన్ టాస్క్‌ఫోర్స్‌కు నాయకత్వం వహిస్తున్న డేమ్ కేట్ బింగ్‌హామ్ చెప్పారని డైలీ మెయిల్ తన కథనంలో పేర్కొంది. కరోనా మహమ్మారి కంటే డిసీజ్ ఎక్స్ ప్రజలపై ఏడు రెట్లు అధిక ప్రభావం చూపిస్తుందని ఆమె వెల్లడించారు. మరోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా మరో కొత్త మహమ్మారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఎంతో కాలంగా సూచిస్తూనే ఉంది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వైరస్‌లు వేగంగా రూపాంతరం చెందుతున్నాయి. వాటన్నింటినీ మానవాళికి ముప్పుగా భావించలేం. కానీ వాటిలో కొన్ని మనుషులపై తీవ్ర ప్రభావం చూపించవచ్చు. వేలకొద్ది వైరస్‌లు ఉన్న 25 వైరస్ కుటుంబాలను శాస్త్రవేత్తలు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. వాటిలో ఏదైనా వైరస్ మహమ్మారిగా రూపాంతరం చెందవచ్చు. అయితే జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తిచెందే వైరస్‌లు ఈ జాబితాలోలేవు. కరోనా మహమ్మారి సోకిన వారిలో ఎక్కువ మంది వైరస్ బారి నుంచి బయటపడగలిగారు. కానీ డిసీజ్ ఎక్స్ మాత్రం ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మందిపై ప్రభావం చూపిస్తుంది అని డేమ్ కేటన అభిప్రాయపడ్డారు. డిసీజ్ ఎక్స్‌ను ఎదుర్కొనేందుకు బ్రిటన్ శాస్త్రవేత్తలు ఇప్పటికే వ్యాక్సిన్ అభివృద్ధి చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. సుమారు 200మంది శాస్త్రవేత్తలు విల్ట్‌షైర్‌లోని పోర్ట్‌డౌన్ లేబొరేటరీలో జంతువుల నుంచి మనుషులకు వేగంగా వ్యాపించే వైరస్‌లను అడ్డుకునేందుకు వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలుస్తోంది.



## ఒడెస్సా పోర్టులో రష్యా భారీ విధ్వంసం!


**కీవ్, సెప్టెంబరు 25:** ఉక్రెయిన్‌కు ఉన్న ఏకైక ప్రధాన పోర్టు అయిన ఒడెస్సాపై రష్యా విరుచుకుపడింది. ఈ దాడిలో పోర్టు, ధాన్యం నిల్వ గోదాములు, ఓ హోటల్ తీవ్రంగా దెబ్బతిన్నాయి. రష్యా ఆధీనంలోని క్రిమియా నౌకాదళ స్థావరం ప్రధాన కార్యాలయంపై ఉక్రెయిన్ క్షిపణి దాడి చేసిన కొన్ని రోజుల్లోనే ఇది చోటు చేసుకోవడం గమనార్హం. మొత్తం 12 కల్బిర్ క్షిపణులు, 19 డ్రోన్లు, రెండు ఒనెక్స్ సూపర్ సోనిక్ క్షిపణులను ప్రయోగించింది. వీటిల్లో కల్బిర్ క్షిపణులను సబ్‌మెరైన్లు, నౌకలపై నుంచి ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వర్గాలు వెల్లడించాయి. వీటిల్లో అత్యధిక శాతాన్ని తాము కూల్చివేశామని కీవ్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ దాడిలో ఒడెస్సా నౌకాశ్రయంలోని ఆహార ధాన్యాల గోదావులు, ఇతర పోర్టు మౌలిక వసతులు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయి. ధాన్యపు ఒప్పందం అమలుకు అవసరమైన పరికరాలు, ప్రదేశాలు దెబ్బతిన్నాయని ఉక్రెయిన్ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా ఒనెక్స్ క్షిపణులు పోర్టును బాగా దెబ్బతీసినట్లు సమాచారం. కాకపోతే ప్రాణనష్టం నుంచి ఉక్రెయిన్ తప్పించుకొంది. ఈ దాడుల్లో ఓ హోటల్ కూడా తీవ్రంగా దెబ్బతింది. నల్లసముద్రంలోని అంతర్జాతీయ జలాలు కాకుండా పొరుగు దేశాల జలాల్లో నుంచి మాత్రమే ధాన్యం రవాణా చేసేలా మార్గాలను ఉక్రెయిన్ ప్రస్తుతం పరీక్షిస్తోంది. ఇందుకోసం నాటో సభ్యదేశాలైన బల్గేరియా, రొమానియా తీరాలను వాడుకుంటోంది. ఈ మార్గంలో రవాణా చేసిన తొలి రెండు షిప్‌మెంట్‌లు తాజాగా తుర్కియే చేరుకొన్నాయి. ప్రపంచ ఆహార సరఫరా వ్యవస్థల్లో ఉక్రెయిన్, రష్యా రెండూ కీలకమైనవే. మరోవైపు ఉక్రెయిన్ ప్రయోగించిన నాలుగు డ్రోన్లను తాము కూల్చేసినట్లు రష్యా ప్రకటించింది. వీటిల్లో కొన్ని క్రిమియా దిశగా దూసుకొచ్చాయని పేర్కొంది.

## భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధం: చైనా రాయబారి



**బీజింగ్, సెప్టెంబరకు 25:** ఆసియా క్రీడల్లో భాగంగా కొందరు భారత్ ఆటగాళ్లకు చైనా వీసాలతో పాటు అక్రిడిటేషన్ నిరాకరించడంపై ఇరుదేశాల మధ్య మరోసారి వివాదం మొదలైంది. దీనిపై భారత్ నిరసన తెలియచేసింది. చైనా ఉద్దేశపూర్వకంగానే ఈ చర్యలకు పాల్పడిందని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల సంబంధాలపై కోల్‌కతాలోని చైనా రాయబారి ఝా లియూ ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం భారత్-చైనాల మధ్య సంబంధాలు స్థిరంగా ఉన్నాయని అన్నారు.ముఖ్యమైన అంశాలపై ఇరుదేశాల నాయకులు చర్చించి ఏకాభిప్రా యాన్ని అమలు చేసేందుకు, ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరి చేందుకే, సుస్థిర అభివృద్ధి భాగస్వామ్యానికి భారత్‌తో చర్చలకు చైనా సుముఖంగా ఉంది. ప్రపంచ అభివృద్ధి, శాంతి కోసం భారత్ సహా పొరుగు దేశాలతో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధం. ఈ భాగస్వామ్యం భారత్-చైనా ప్రజలతో పాటు ప్రపంచానికి మేలు చేకూరుస్తుంది' అని కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో లియూ వెల్లడించారు. అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులకు వీసా తిర స్కరణ గురించి మాట్లాడుతూ, ఇది ద్వైపాక్షిక సమస్య. ఆసియా క్రీడలు మన అందరి కోసం..మనమంతా ఓ కుటుంబం. ఈ అంశంపై వారు చైనా రాయ బార కార్యాలయాన్ని సంప్రదించాలి' అని లియూ తెలిపారు.

## కెనడాలోని ఖలిస్థానీ ఉగ్రవాదికి..లష్కరేతో సంబంధాలు?




**ఒట్టావా, సెప్టెంబరు 25:** ఖలిస్థానీ అంశంతో భారత్, కెనడా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కెనడాలో ఉంటున్న ఖలిస్థానీ ఉగ్రవాది అర్ష్‌దీప్ దల్లాకు లష్కరే తోయిబా ఉగ్ర ముఠాతో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. పంజాబ్‌లో ఉన్న హిందూ నేతలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరపాలని అర్ష్‌దీప్ కుట్రలు పన్నుతున్నాడని ఢిల్లీ పోలీసులు గుర్తించినట్లు పలు కథనాలు వెలువడ్డాయి. ఇద్దరు అనుమానిత ఉగ్రవాదుల కోసం ఢిల్లీ పోలీసులు చేపట్టిన దర్యాప్తులో భాగంగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ యేడాది జనవరిలో ఢిల్లీలోని జహంగిర్‌పురిలో ఆయుధాలు లభ్యమయ్యాయి. అనంతరం తనిఖీలు చేపట్టిన పోలీసులు ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులను అరెస్టుచేశారు. వారిని విచారించిన పోలీసులు ఇటీవల కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ దర్యాప్తులో సంచలన విషయాలు బయటపడ్డాయని పోలీసులు ఆ ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నట్లు సమాచారం. అరెస్టయిన అనుమానిత ఉగ్రవాదుల్లో ఒకడు, తాను అర్ష్‌దీప్ దల్లాతో టచ్‌లో ఉన్నట్లు అంగీకరించినట్లు తెలిసింది. పంజాబ్‌లో ఉగ్ర కార్యకలాపాలకు సిద్ధమవ్వాలని దల్లా, తనకు సూచించాడని విచారణలో చెప్పినట్లు పోలీసులు తమ ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు.

26-09Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:13 AM Page 1



# టిడిపి అంటే ఒక కుటుంబం.. కార్యకర్తలు మా బిడ్డలు

## పార్టీ జెండా రెపరెపలాడటం కోసం కార్యకర్తలు లాఠీ దెబ్బలు తింటున్నారు

## చంద్రబాబు స్ట్రాంగ్ పర్సన్.. ఆయన్ను మానసిక క్షోభకు గురిచేయలేరు: నారా భువనేశ్వరి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** టిడీపీ అంటే ఒక కుటుంబమని, కార్యకర్తలు మా బిడ్డల్లాంటి వారని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. టిడిపి జెండా రెపరెపలాడటం కోసం కార్యకర్తలు లాఠీ దెబ్బలు తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుపై నిరసనల్లో పాల్గొన్న మహిళల పట్ల ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరు చూస్తే రాష్ట్రంలో ఎలాంటి నాయకత్వం ఉందో అర్థం అవుతోందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్రంలో జరుగుతున్న శాంతియుత నిరసనలను సైతం అనుమతించకుండా ప్రభుత్వం వ్యవహారిస్తున్న అణచివేతధోరణిని భువనేశ్వరి తీవ్రంగా తప్పుబట్టారు. కార్యకర్తలు మా బిడ్డలతో సమానం. ఆ బిడ్డలు తల్లిదండ్రుల కోసం నేడు హింసకు గురవుతున్నారని, అక్రమ కేసులకు గురై జైలుకు వెళ్తున్నారని బాధను వ్యక్తం చేశారు. పార్టీ జెండా రెపరెపలాడాలని వారి జీవితాలనే ఫణంగా పెట్టారని, మహిళలు అన్న సంగతికూడా మర్చిపోయి పోలీసులు ఇష్టానుసరంగా లాగిపడేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నేటి లీడర్ షిప్ ఎలా ఉందో తెలుసుకోవడానికి ఆ ఘటనలే నిదర్శనమన్నారు. పోలీసులు ఏం చేసినా తమ బిడ్డలు బెదరరని, టిడిపి కుటుంబానికి పెద్ద అయిన చంద్రబాబు కోసం బిడ్డల్లాంటి కార్యకర్తలు నిరాహారదీక్ష చేస్తుంటే లాఠీలతో కొట్టడం బాధాకరమన్నారు.

**చిల్లర పనులతో చంద్రబాబును మానసిక క్షోభకు గురిచేయలేరు:** చిల్లర పనులతో చంద్రబాబును మానసిక క్షోభకు గురిచేయలేరని, తప్పుడు కేసులతో చంద్రబాబును జైల్లో పెట్టిన ప్రభుత్వం ఆయన భోజనం చేసేందుకు కనీసం టేబుల్ కూడా సమకూర్చలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అడ్వకేట్ లెటర్ పెట్టిన తర్వాత మాత్రమే ఆయనకు టేబుల్ ఏర్పాటు చేశారన్నారు. చంద్రబాబును మానసిక క్షోభకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇలాంటి చిల్లర ఆలోచనలతో చంద్రబాబును ఎవరూ మానసిక క్షోభకు గురిచేయలేరని భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ధైర్యంగా, ఆత్మస్థైర్యంతో ఉన్నారన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పవిత్రోత్సవాలకు శ్రీకారం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు సోమవారం భక్తి శ్రద్దలతో స్థానిక సంప్రదాయం ప్రకారం ప్రారంభమయ్యాయి. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులచే సంకల్పం చేయించారు.ఆలయంలో నిత్యం జరిగే పూజలు,అభిషేకాలు,సేవలకు సంబంధించి తెలిసి తెలియక జరిగే తప్పిదాలను నివృత్తి చేయటానికి మూలవిరాట్లకు పునరేత్తేజం తెచ్చే విధంగా పూజలను చేపట్టారు. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ పూజలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఉత్సవాలు నిర్వహణకు వేదపండితులు,ఆలయ అర్చకులు నిర్ణయించారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా శ్రీ-కాళ-హస్తి ఉత్సవర్లను మహర్షి భరద్వాజ మహర్షి ఉత్సవమూర్తిని కొలువు తీర్చి విశేష అభిషేక పూజలు నిర్వహించారు.ఉత్సవర్లకు వివిధ రకాల పూజ ద్రవ్యాలతో అబిషేకాలు నిర్వహించారు.విశిష్ట అలంకారాలు, ధూపదీప నైవేద్యాలు నివేదించి పూర్ణాహుతి అందించారు.

కలశ స్థాపన,అభిషేకాలు:శ్రీకాళహస్తీశ్వరాలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద అలంకారాలను కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు చేసారు. ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తుల సందడి కనబడింది.పవిత్రోత్సవాల సందర్భంగా కలశ స్థాపనను శాస్త్రోక్తంగా ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా భరద్వాజమహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు జరిపారు.పూజల అనంతరం పునీతమైన కలశం నీటితో స్వామి అమ్మవార్లను అభిషేకించారు.

**లోక కళ్యాణార్థం:** శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమాల్ని లోక కళ్యాణార్థం నిర్వహించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించి కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇక్కడి ఆచార వ్యవహారాలు ప్రత్యేకత ఉంటుందన్నారు. మూలవిరాట్లకు మంత్రంతో నూతన తేజస్సు తీసుకురావటం వల్ల ఈ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలని దర్శించుకున్న భక్తులకు దేవతా మూర్తుల ఆశీస్సులు లభించి ప్రతి ఒక్కరు ఆయూరారోగ్యాలతో అష్ట్యాశ్వర్యాలతో తుల తూగాలని, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని దోషాలన్నీ హరించాలని పూజా కార్యక్రమాలు సంప్రదాయపద్ధతిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరిం చారు.ఈ కార్యక్రమాలు ఐదు రోజులుగా నిర్వహిస్తున్నట్లు చైర్మెన్ వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రదానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరిస్వామి,ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, అర్చకులు శ్రీనివాస గురుకుల్, తేజస్వామి, గోవింద్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఇఓవెంకటసుబ్బయ్య,ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఆలయ సూపరిం టెం డెంట్ నాగభూషణం, ఆలయ ఇన్సెపెక్టర్ సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీల విషయంలో టిఎస్ గవర్నర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** గవర్నర్ కోటా ఎమ్మెల్సీల విషయంలో రాష్ట్ర గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు, ఈ నిర్ణయానికి అభినందనలు తెలుపడంతోపాటు ధన్యవాదాలు చెబుతున్నావని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గవర్నర్ కోటా, రాష్ట్రపతి కోటాలు మేధావులకు, విద్యావంతులకు, కవులకు, కళాకారులకు, సామాజిక కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన నామినేటెడ్ పదవులు అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో కూడా అనేక క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తులకు ఎమ్మెల్సీలుగా నియమించాలని గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపితే గవర్నర్ తిరస్కరించిన విషయం తెలిసిందే. కెసిఆర్ కుటుంబానికి సేవ చేసే వ్యక్తులకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించాల్సిన అవసరం లేదన్నారు తెలంగాణ గవర్నర్ తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనది, ఆమెకు తెలంగాణ ప్రజలకు తరుపున దన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. కెసిఆర్‌కు అనుకూలంగా ఉంటేనే గవర్నర్‌గా వ్యవహా రించినట్లా? కెసిఆర్ చేస్తున్న తప్పిదాలు పొరపాట్లను ఎత్తిచూపుతూ ధూర్యం నిర్ణం తీసుకుంటే, గవర్నర్‌గా మీకు నచ్చరా? అని ప్రశ్నించారు. గవర్నర్ స్వతంత్రంగా వ్యవహారిస్తారు? ఏ పార్టీతో ఆ పదవికి సంబందం ఉండదు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఉండాలని కోరకోవడం సమం జసం కాదు, తెలంగాణ గవర్నర్ తీసుకున్న నిర్ణయం సరైన నిర్ణయం అన్నారు.

# వైభవోపేతం..కాణిపాకం రథోత్సవం

## పోటెత్తిన భక్తజనం





కాణిపాకంలో సోమవారం జరిగిన రథోత్సవం, సర్వాలాంకృతులైన స్వామి, అమ్మవార్లు

**కాణిపాకం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారికి రథోత్సవం వైభవోపే తంగా జరిగింది. ఈమేరకు వేకువజామున దేవస్థానం వారిచే అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి సర్వాంగసుందరంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవ మూర్తులను అలంకార మండపంలో వుంచి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరంఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆలయంనుండి తీసుకువచ్చి రథంపై ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్లకు అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాలు, వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు, అశేషంగా తరలివచ్చిన భక్తజనం గణేష్ నామస్మరణల నడుమ కొంత దూరం లాగి వదిలిపెట్టారు. ఈసందర్భంగా రథంపై భక్తులు బొరుగులు, మిరియాలు, ఉప్పు చల్లి మొక్కులను తీర్చుకున్నారు. తిరిగి మధ్యాహ్నం 2.30 గంటలకు వర్షపు జల్లులు కురుస్తున్నా ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా రథానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా పదాతిదళాలు, విచిత్ర వేషదారణలు, కోలాటాలు, చెక్కభజనలు, లంబాడి నృత్యాలు, పొడుగరి మనుషుల వేషదారణలు, పిల్లనగ్రోవి వంటి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు భక్తుల గణేష్ నామస్మరణలు మిన్నంటుతుండగా స్వామివారు రథంపై కాణిపాకం పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రథోత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిన అశేష భక్తజనంతో కాణిపాకం పురవీధులన్ని కిక్కిరిశాయి. రథోత్సవం సందర్భంగా ప్రఖ్యాత కళాకారులచే ప్రదర్శించిన వివిధ రకాల సాంస్కృతికకార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి.అలాగే రథోత్సవం సందర్భంగా ప్రధాన ఆలయాన్ని వివిధ రకాల స్వదేశీ,విదేశీ జాతి పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు.రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి,రూరల్‌వెస్ట్ సీఐ రవిశంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మో హన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఇఇ వెంకట నారాయణ, ఏఈఓలు ఎస్వీ,కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి,రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, రంగస్వామి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు,సురేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి,ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు ఉత్సవ ఉభయదారులు భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఉగ్రవాది..ధనపిశాచి అంశంపై వాయిదా తీర్మానానికి టిడిపి సభ్యుల పట్టు





మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో మాక్ అసెంబ్లీ నిర్వహించిన టిడిపి నేతలు, జగన్ అవినీతిని వివరిస్తున్న నిమ్మల రామానాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ కార్యాలయంలో టిడిపి నేతలు సోమవారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్థిక ఉగ్రవాది ధన పిశాచి' అంశంపై వాయిదా తీర్మానాన్ని టిడిపి సభ్యులు ప్రవేశపెట్టారు. మాక్ అసెంబ్లీలో జగన్‌రెడ్డి అవినీతి, దోపిడిని సుస్పష్టంగా ఆధారాలతోసహా టిడిపి సభ్యులకు, మీడియాకు టిడిపి ఎమ్మెల్యే , టిడిఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు వివరించారు.

**రూ.3,30,500 కోట్ల ప్రజాధనాన్ని దిగమింగిన ధన పిశాచి జగన్:** 16నెలల జైలు జీవితం . 38 క్రిమినల్ కేసులు, 54 డిశ్చార్జి పిటిషన్లు, 158 స్టేలు, లెక్కకు మించిన ఐపిసి సెక్షన్లు, మొన్ననే పూర్తయిన పదేళ్ల బెయిల్ కాలం.,. ఇదీ జగన్‌రెడ్డి సచ్చీలత అని తెలిపారు. తన అవినీతి , దోపిడీని ప్రశ్నిస్తూ ప్రభుత్వదుర్మార్గాలు ఎదిరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొసుకొస్తున్నారనే అక్కసుతో కుట్రలు.. కుతంత్రాలతోనే జగన్‌రెడ్డి ఏ తప్పూ చేయని చంద్రబాబుని అన్యాయంగా కటకటాలపాలు చేశారన్నారు. ప్రజలారా వాస్తవం తెలుసుకోండి..జగన్‌రెడ్డి అవినీతి సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పెకలించే ప్రజానాయకుడిని ఆదరించండి అని కోరారు. ఉమ్మడి రాష్ట్రానికి క్విడ్ ప్రోకో , షెల్ కంపెనీలు, మనీ ల్యాండరింగ్, ఇన్‌సైడ్ ట్రేడింగ్ వంటి పదాలను ..వారి తీరుతెన్నులను పరిచయం చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అని పేర్కొన్నారు. వాటిద్వారా నాడు తండ్రి అధికారాంతో వేల కోట్లు కొట్టేసింది చాలక, ఈ నాలుగేళ్లలో ప్రజలను పీడిస్తూ, రాష్ట్రాన్ని లూఠీచేసి లక్షల కోట్లు సంపాదించారని నిమ్మల రామానాయుడు తెలిపారు. అలాంటి వ్యక్తి ఈ రోజు అవినీతిపై సుభాషితాలు చెప్పటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు.

**రామానాయుడు మాక్ అసెంబ్లీలో వివరించిన అంశాలు**

.. ఆయన మాటల్లోనే..టిడిపి అధినేత చంద్రబాబు రాజకీయ చరిత్ర మొత్తం తెరిచిన పుస్తకం అని అన్నారు. అలాంటి వ్యక్తిపై జగన్ తండ్రి రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నపుడు 26 హౌస్ కమిటీలు వేసి ఏమీ తేల్చలేకపోయారన్నారు. వాటన్నింటిని విచారణలో కడిగిన ముత్యంలా చంద్రబాబు ఆనాడు బయటపడ్డారని అన్నారు. తర్వాత జగన్‌రెడ్డి తల్లి విజయమ్మ గారు చంద్రబాబు అవినీతి చేశారని, న్యాయస్థానాల్లో పిటిషన్లువేసి, ఆధారాలు, సాక్ష్యాలు లేకపోవటంతో చివరకు తన పిటిషన్లు తానే వెనక్కి తీసుకున్నారని అన్నారు. అదీ చంద్రబాబు నాయుడి నీతి, నిజాయితీ, నిబద్ధతకు నిదర్శనాలు అని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు వ్యక్తిగతం అలా ఉంటే.. సిఎం జగన్‌రెడ్డి అవినీతి దోపిడీఎలా మొదలై. ఎలా కొనసాగి , నేడు ఎలా పతాక స్థాయికి చేరిందో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికీ అర్థమయ్యేలా వివరిస్తానని అన్నారు. ఆర్థిక ఉగ్రవాది అయిన జగన్‌రెడ్డి ధనపిశాచిగా మారారన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జగన్‌రెడ్డి అతని కుటుంబం అపర కుబేరులుగా ఎదిగిన తీరు.. ఆర్థిక ఉగ్రవాది అయిన **జగన్‌రెడ్డి ధన పిశాచిగా మారిన వైనం..** 2000 సంవత్సరంలో జగన్‌రెడ్డి,ఆయన తండ్రి రాజశే ఖరరెడ్డి , జగన్‌మోహన్‌రెడ్డి బంజారా హిల్స్ రోడ్ నెం.2లో తమకున్న 2075గజాల చిన్న ఇల్లు అమ్ముకోవటానికి అనుమతి నివ్వాలని 2000లో నాటి ప్రభుత్వాన్ని కోరారని తెలిపారు. జగన్‌రెడ్డిపాలన అవినీతిమయం అయ్యిందన్నారు.

**అవినీతిలో కాదు.. నేరచరిత్రలోనూ జగన్‌దే అగ్రస్థానం**

తనపూ 38 క్రిమినల్ కేసులున్నాయని, స్వయంగా జగన్‌రెడ్డి 2019లో వేసిన తన ఎన్నికల అఫిడవిట్‌లో చెప్పారన్నారు.ఆ కేసులు నిమిత్తం 54 డిశ్చార్జ్ పిటిషన్లు వేశారన్నారు. సదరు కేసుల్లో ఇప్పటి వరకు న్యాయస్థానాల నుంచి ఆయన తెచ్చుకున్న స్టేలు 158 అని తెలిపారు.. ఇక జగన్‌రెడ్డిపై నమోదైన ఐపిసి సెక్షన్ల జాబితా కొండవీటి చాంతాడునే మించిపోతుందని అన్నారు. ఇండియన్ పీనల్ కోడ్‌లోఎన్ని సెక్షన్లు ఉన్నాయో . అన్నీ ఆయనపై ఉన్నాయని తెలిపారు.. మొన్ననే ఆయన తన పార్టీ శ్రేణులతో కలిసి పదవ బెయిల్ వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారని అన్నారు. న్యాయస్థానాల కళ్లుగప్పి పదేళ్లుగా బెయిల్‌పై ఉంటున్న వ్యక్తి జగన్‌రెడ్డి దేశ నేర చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారని చెప్పక తప్పదన్నారు. ఈసందర్భంగా జగన్‌రెడ్డి నేరచరిత్ర,క్రిమినల్ మనస్థత్వంపై ప్రముఖులు,న్యాయస్థానాలుచేసిన వ్యాఖ్యలను వివరించారు.

**అవినీతి పుట్ట చార్జి షీట్లు:** జగన్‌రెడ్డికి చెందిన రూ.43 వేట్ల కోట్లు ఈడీ జప్తు చేసినపుడు , దానికి సంబంధించి సిబిఐ ఆయనపై 11 చార్జిషీట్లు నమోదు చేసిందన్నారు. ఆ చార్జిషీట్లు అన్నింటిలో జగన్ ఎ1 ముద్దాయిగా ఉన్నారన్నారు.అవన్నీ పరిశీలిస్తే ఆయన అవినీతి పుట్టలు, వాటిలో నుంచి బయటకొచ్చిన వేల కోట్ల కట్టల పాములు కన్పిస్తాయన్నారు. ఈ సందర్భంగా ,.విశాఖపట్నం సహా., దాని చుట్టుపక్కల వారంతా పనికారాని సెంటు భూమి, ఇళ్లపట్టాల పేరుతో ఎందుకూ పనికిరాని సెంట్ల పత్రాలకు ఆయన ఆదేశం వ్యక్తం చేశారు.

# మహిళా బిల్లులో బిసి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలి

## రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల నేతలు, బిసి సంఘాల డిమాండ్



సమావేశంలో అభివాదం చేస్తున్న మధుయాష్కీ, వి.హెచ్, జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ బిల్లులో బిసి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని పలువురు వక్తలు కోరారు. మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ..బిసి సంక్షేమసంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో బిసి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు కుందారం గణేష్‌చారి అధ్యక్షతన లక్డీకపూల్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. దీనికి టిపిసిసి ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్, మాజీ ఎంపి వి.హనుమంతరావు, ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు విశారధన్ మహారాజ్ ,మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్యతోపాటు పలువురు బిసిసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ఓబిసిల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. మొన్న జరిగిన సిడబ్ల్యూసి సమావేశాల్లో రాహుల్‌గాంధీతో బిసిసంఘాల సమావేశం జరగాల్సి ఉన్నా అనివర్య కారణాల వల్ల అధి జరగలేదని త్వరలో బిసి సంఘాల నాయకులం దరినీ తీసుకెళ్ళి రాహుల్‌గాంధీతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. మాజీ ఎంపి వి.హెచ్ మాట్లాడుతూ మహిళ బిల్లు మంచిదేనని ..కానీ బిసి మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ మొదటివారంలో 10వేలమంది మహిళలతో జంగ్‌సరైన్‌సభ నిర్వహిస్తామన్నారు. ప్రధాని మోదీకి వినపడేలా కోటిమంది మహిళలతో లేఖలు రాస్తామన్నారు. కేంద్రం తెచ్చిన మహిళా బిల్లు నారీ వందన్ కాదని ..నారీ వంచన్ బిల్లు అని ఆరోపించారు.

తెలంగాణ వచ్చిందే సబ్బండ కులాల పోరాటంతో అని ఏపార్టీ బిసి సిఎంను ప్రకటించిన పార్టీకే మద్దతు ఉంటుందని లేదంటే కొత్తపార్టీ వస్తుందని జాజుల స్పష్టం చేశారు.

అగ్రవర్ణాల మహిళలే రాజకీయంగా ఎదగాలని మహిళా బిల్లు తెచ్చారని ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు విశారధ్ మహారాజ్ ఆరోపించారు.

ఈకార్యక్రమంలో ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, నాయకుల ఇందిరా శోభన్, బాలలక్ష్మీ, మణిమంజరి, విక్రంగౌడ్, కనకాల శ్యాం కురుమ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమంపై శ్రద్ధ

## వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అత్యంత శ్రద్ధతో పనిచేస్తోందని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేసారు.గ్రామీణ వ్యవసాయరంగంలో రైతుభరోసా కేంద్రాల ద్వారా విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చారన్నారు.సోమవారం ఆయన శాసనసభలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చ సందర్భంగా కాకాణి గోవ ర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుం టుందని సీఎం జగన్ సిద్ధాంతం అన్నారు,.రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుంచి పంటల వ్యవసాయ ఉత్పత్తి వరకు ప్రభుత్వం అన్ని సేవలు అందిస్తోం దన్నారు. కోవిడ్ సంక్షోభంలోను మా ప్రభుత్వం రైతులను ఆదుకుంది.,రైతు సంకేమం కోసం ప్రభుత్వం కట్టుబడిపనిచేస్తోందన్నారు. రైతులను అన్ని విధా లుగా ఆదుకుంటున్నామన్నారు. ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం అన్నారు.,రైతులకు సహకారంఅందించే విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుం దన్నారు.వ్యవసాయం రాష్ట్రానికి కీలక ఆర్థికవ్యవస్థ అన్నారు,రైతులకు రైతు భరోసా కింద ఏటా మూడు విడుతలుగా పెట్టుబడి

# భక్తులు సంయమనంతో చక్రస్నానం ఆచరించాలి: టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి

**తిరుమల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీ వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం జరగనున్న చక్రస్నానం భక్తులు సంయమనంతో వ్యవహరించి విడతల వారీగా పుణ్యస్నానాలు ఆచరించాలని టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి కోరారు. సోమవారం రాత్రి అశ్వవాహన సేవ సందర్భంగా చక్రస్నానం ఏర్పాట్లను పరిశీలించారు. పుష్కరిణివద్ద ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. చక్రస్నానం ప్రభావం రోజంతా ఉంటుందని, తమ వంతు వచ్చేవరకు భక్తులు వేచి ఉండి చక్రస్నానం ఆచరిం చాలని కోరారు. కేరళ నిపుణులు గజరాజులను అదుపు చేసేందుకు వినియోగించే పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు.

# పోచంపల్లి చేనేత వస్త్రాలకు దక్కిన అరుదైన గౌరవం

## ● మిసెస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఫైనల్ పోటీల్లో చేనేత వస్త్రాల్లో ఆకట్టుకున్న ఫైనలిస్టులు



**భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో మాజీ మిస్సెస్ ఇండియా అండ్ ఆసియన్ ఫసిఫిక్ మమతా త్రివేది ఆధ్వర్యంలో ఆదివారంరాత్రి జరిగిన మిసెస్స తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఫైనల్ పోటీలో భాగంగా ఫైనల్‌కు ఎన్నుకోబడిన 34 మంది అభ్యర్థులు పోచంపల్లి చేనేత వస్త్రాల ప్రచారంలో భాగంగా ఫైనలిస్టులందరూ చేనేత వస్త్రాలను ధరించి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ ఇక్కత్ వస్త్రాలలో ఫైనల్ ఇక్కత్ వస్త్రాలను ధరించి ప్రేక్షకులను అలరించారు.

ఈ సందర్భంగా మమతా త్రివేది మాట్లాడుతూ .. పోచంపల్లి చేనేత వస్త్ర కళ ఎంతో అద్భుతంగా ఉంటుందని, ఇక్కడ ప్రాంతాన్ని సందర్శించిన తరువాత కార్మికులు చేనేత వస్త్రాల కోసం కష్టపడుతున్న వారికి రావాల్సిన గుర్తింపు రావడంలేదని, ఇది గమనించిన తరువాత కార్మికులకు మా వంతు సహాయం కోసం వస్త్రాల ప్రచారంతోపాటు ఆదరణ లభించే విధంగా వస్త్రాలకు ప్రచారమే లక్ష్యంగా ఇక్కడ అభ్యర్థులు ధరించి ప్రదర్శన నిర్వహించడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు తెచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు.అనంతరం టై అండ్ డై అధ్యక్షుడు తడక రమేష్ చేనేత వస్త్రంపై రూపొందించిన జి-20 లోగోను ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భారత లవకుమార్, ఉపాధ్యక్షుడు బోగ విష్ణు, కోశాధికారి ముసుకూరి నరసింహా, సభ్యులు సీత లక్ష్మణ్, గంజి బాలరాజ్, సీత భవాని, గుండు ఉప్పలయ్య, తాటి గిరిబాబు, తదితరులు ఉన్నారు.

## శ్రీసంపత్ వినాయగర్ కమల గణపతిగా దర్శనం



విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఆసీలమెట్టలో వేంచేసియున్న శ్రీ సంపత్ వినాయగర్ స్వామి వారికి వినాయకచవితి నవరాత్రి ఉత్సవంలో భాగంగా సోమవారం నవరాత్రి ఉత్సవములలో ఎనిమిదోరోజు శ్రీ స్వామివారికి హోమం, అభిషేకాలు, మంగళ హారితి ప్రసాద స్వీకారం తదుపరి ఉభయ దాతలుచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం నారాయణసేవ అధిక సంఖ్యలో భక్తులకు అన్నదానము నిర్వహించారు. అనంతరం మిగతా 11లో



కేంద్ర మత్స్యశాఖ మంత్రిని శాలువా కప్పి సత్కరించిన పవన్ ఆక్వా గ్రూప్ మేనేజింగ్ పార్టనర్ గోగుల రామారావు. అనంతరం మంత్రితో భేటీ అయ్యి ఆక్వా పరిశ్రమ సమస్యల గురించి చర్చించిన రామారావు

విశాఖపట్నం-ప్రభాతవార్త

### కోవిడ్ అనంతరం

## రాష్ట్రంలో పెట్టుబడులు కళకళ

### 1830 మందికి విద్యాదీవెన ఆర్థిక సహాయం -డబ్బుతో సానుభూతి కొనుక్కుంటున్న చంద్రబాబు : ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి

కోవిడ్ అనంతరం గత 27 నెలల్లో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయని, 60,486 కోట్లు పెట్టుబడులు వాస్తవ రూపంలోకి వచ్చాయని రాజ్య సభ సభ్యుయలు వి.విజయసాయి రెడ్డి చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు. ఇదే సమయంలో కొత్తగా 32,697 కోట్లు ఒప్పందాలు కుదిరినట్లుతెలిపారు. ఈ ఏడాది తొలి మూడు నెలలో 7,187 కోట్ల ఒప్పందాలు కుదిరాయని డీపీఐఐటీ తాజా గణాంకాల్లో వెల్లడైనట్లు తెలిపారు. రాష్ట్రంలో మిగతా 11లో

## త్వరలో మెట్రో రైలు ప్రాజెక్టు పనులకు శ్రీకారం

### సీఎం జగన్ శంకుస్థాపన

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర పరిపాలనా రాజధానిగా విశాఖను ప్రకటించిన సీఎం జగన్మోహన్ రెడ్డి, ప్రస్తుతం మెట్రో రైలు ప్రాజెక్టును పనులకు శ్రీకారం చుట్టడానికి త్వరలోనే శంకుస్థాపన చేయనున్నారు. ప్రభుత్వం మొదటి నుంచి విశాఖపట్నంకే అధిక ప్రాధాన్యత ఇస్తోంది. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు, జీ20 సన్నాహక సదస్సు ఇలా ముఖ్యమైన ఈవెంట్లతో పాటు భారీ పెట్టుబడుల్ని విశాఖకు వచ్చేటట్టు చేస్తోంది. సాగర తీరం అభివృద్ధికి దిశానిర్దేశం చేసేందుకు సీఎం జగన్ ఆదేశాలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఇటీవల విశాఖ విచ్చేసి అధికార్లు తో సమీక్షించారు. ఈ సమీక్షలో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుపై చర్చించారు. 2024 జనవరి నాటికి సాంకేతిక అంశాలతో నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. 2024 ఎన్నికలకు లోగా మెట్రో రైలు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి మిగతా 11లో



### ప్రజాసామ్యంలో

## ప్రజల గొంతు నొక్కుతున్న సిఎం జగన్

### టిడిపి వారిని ఇబ్బంది పెట్టిన వారిపై ప్రైవేట్ కేసులు పెడతాం -చంద్రబాబు కడిగిన ముత్యంలా వస్తారు -విశాఖను అడ్డాగా చేసుకుని అణగదొక్కాలని సిఎం చూస్తున్నారు



11లో

### త్వరలో ఏయూలో

## 528 బోధనా సిబ్బంది నియామకం

### ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి వెల్లడి



11లో

### జగనన్నకు చెబుదాం

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

### అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెరగాలి -సోమవారం జేకేసికి 269అర్జీలు -జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున



11లో

## చంద్రబాబు అరెస్టును సామాన్య ప్రజలు సైతం వ్యతిరేకిస్తున్నారు

### దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ





11లో

## కాలుష్య నిర్మూలనకు సహకరించండి

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



11లో

## విశాఖలో వరుస హత్యలు

తాజాగా ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో మరో దారుణం

-స్నేహితుడిని మేడపై నుంచి తోసి హత్య

-వివాహేతర సంబంధమే కారణం



11లో

## మహాగణపతి హోమం నిర్వహించిన కెకె రాజు



విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

శ్రీ విజయగణపతి వినాయక చవితి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గంల వైఎస్సార్సీపీ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు మహాగణపతి హోమం నిర్వహించారు. నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూలు చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి పి ఉషశ్రీ వి ప్రసాద్, బర్కత్ అలి కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, మిగతా 11లో



### పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరుతూ

## సీఎంకి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్





11లో

## రహదారి నిర్మాణాలలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవు

4 కోట్ల 31 లక్షల వ్యయంతో నూతిబంధ నుంచి రెయిన్ గేజ్ వరకు నిర్మాణ రహదారిని పరిశీలించిన అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



11లో

## జిల్లా స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన నక్కపల్లి హైస్కూలు విద్యార్థులు



నక్కపల్లి,, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ఈనెల 21న నియోజకవర్గస్థాయిలో రాయవరంలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో పోటీలలోఅలాగే ఈనెల 22న కోటఉరట్లలో జరిగిన వివిధ ఈవెంట్సులో నక్కపల్లి హైస్కూలు విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రాణిలలిత తెలియచేసారు. పల్లవి, లక్ష్మణ్, దుర్గాప్రసాద్, జగన్ జిల్లాస్థాయిలో మాకవరపాలెంలో జరిగే ఆటల పోటీలలో వీరు పాల్గొంటారన్నారు. అదేవిధంగా వివిధ ఈవెంట్సులో కూడా జిల్లా స్థాయికి నందకిషోర్, వెంకటసాయి, సిద్దు, ప్రవీణ్‌లు ఎంపికయ్యారని హరిపాలెంలోజరిగే జిల్లాత్రోబాల్ పోటీలలో వీరు పాల్గొంటారని ఆమె తెలియచేసారు. సోమవారం పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలు షేక్‌బీబీ, ఎస్‌విఎస్‌లక్ష్మి, సుందరరావు,టివిరమణ తదితర ఉపాధ్యాయులు వీరిని అభినందించారు.

## జానకయ్యపేటలో ఆకట్టుకున్న రంగవల్లుల శోభ

నక్కపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం జానకయ్యపేట గ్రామంలో వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక నూకాలమ్మయూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లులపోటీలు పలువురిని ఆకర్షించాయి. ముఖ్యఅతిథిగా స్థానిక గ్రామపెద్దలు కురందాసు నూకరాజు పాల్గొన్నారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపోటీలకు న్యాయనిర్ణేతలుగా తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులు వ్యవహరించారన్నారు. ప్రతిఏటా చిన్నపిల్లలనుండి పెద్దవారివరకూ ఉత్సాహంగా ఈపోటీలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ వాతావరణం సంస్కృతి సాంప్రదాయాలకు ఈపోటీలు అద్దంపడతాయని నూకరాజు తెలియచేసారు. ఈపోటీలలో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ఆచార్యులు మాట్లాడుతూ 60మంది ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారని వారిలో దేవర మానస, దేవరశ్రీదేవి, పంపనబోయిన భరణి, వరుసగా ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆకర్షణీయమైన రంగవల్లులను పురవీదుల్లో శోభాయమానంగా తీర్చిదిద్దారన్నారు. ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను నేటితరానికి తెలియచేయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని గ్రామసమైక్యతకు ఇవి అద్దంపడతాయని ఆచార్యులు తెలియచేసారు. విజేతలకు ముగింపురోజున బహుమతులు అందచేస్తామని నూకాలమ్మయూత్ సభ్యులు తెలియచేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కురందాసు సింహాచలం, మాజీ జెడ్పీటిసి కురందాసు నూకరాజు, మామిడిబాబ్జి, కురందాసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేటలోనే నివాసం ఇక్కడే రాజకీయం

### 5నెలల తరువాత.. మళ్ళీపేట రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే చెంగల



పాయకరావుపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

5నెలల తర్వాత మళ్ళీ మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు పాయకరావుపేట రాజకీయతెరపైకి వచ్చారు. 2019లో ఎమ్మెల్యేగా గొల్లబాబూరావు గెలుపొందిన తర్వాత చెంగల నియోజకవర్గానికి వచ్చిన దాఖలాలు అతి తక్కువ. అయితే సుమారు 9,10 నెలలక్రితం ఆనాడు నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయసమీకరణాల ప్రకారం మాజీ ఎమ్మెల్యే చెంగల ఎంట్రీ ఇచ్చారు. ఆసమయంలో చెంగలవెంకట్రావు పాయకరావుపేటవచ్చారు. స్థానిక జిల్లాపరిషత్ గెస్టు హౌస్‌లో తిష్టవేసి అక్కడనుంచే నియోజకవర్గంలో తనకున్న పాతపరిచయాలతో అందర్నీ కలిసి 2024 ఎన్నికల్లో తనకు టికెట్ ఇస్తే అందరూ సహకరించాలని కోరినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. అప్పట్లో గొల్లబాబూరావు మీద నియోజకవర్గంలో కొన్ని మండలాల వైసిపినేతలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో చెంగలకు రాజకీయంగా మంచి భవిష్యత్ ఉండే అవకాశాలు ఉన్నాయని అధిష్టానం సూచనలతోనే చెంగల పాయకరావుపేట వచ్చారని ఆయన మీద ఉన్న కేసుకూడా కొట్టివేస్తారని అందరూ భావించారు. అప్పటివరకూ హుషారుగా పాయకరావుపేట నియోజకవర్గంలో తిరిగిన చెంగలవెంకటరావు ఉన్నట్టుండి ఒక్కసారిగా నియోజకవర్గాన్ని వదిలి వెళ్ళిపోయారు. మళ్ళీచెంగల ఇటీవల ప్రత్యక్షమై వైసిపికి మద్దతు పలుకుతూ నేను ఉన్నానని ఒకప్రెస్‌మీట్ నిర్వహించి తెలంగాణాలో తన సామాజిక వర్గానికి చెందిన మోత్కుపల్లి నరసింహులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన విషయం తెలిసిందే. టిడిపినేత మోత్కుపల్లినరసింహులు జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన నేపథ్యంలో అదేసామాజిక వర్గం చెంగల వెంకట్రావు నరసింహులపై ధ్వజమెత్తారు. అదేవిధంగా మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై కూడా ఆరోపణలు చేసారు. నిజంగా చంద్రబాబునాయుడు తప్పుచేయకపోతే ఆయనకు మద్దతుగా అనేకమంది రోడ్లపైకి వచ్చేవారని కానీ తెలుగుదేశం నేతలే చంద్రబాబునాయుడును పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలుగుదేశంపార్టీలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన చెంగలవెంకట్రావు అప్పుడు టిడిపి ప్రభుత్వం నుంచి చెంగల వెంకట్రావు ఒక్క రుపాయికూడా తీసుకోకుండా తన సొంతడబ్బులతో ఎన్నికల రంగంలో దిగి గెలుపొందని విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న గొల్లబాబూరావును కాదని అధిష్టానం చెంగలవెంకట్రావు రంగంలో దించే అవకాశాలు ఎంతవరకూ ఉన్నాయో ప్రశ్నార్థకమే.

## శాంతినగర్‌లో అన్నసంతర్పణ కార్యక్రమం

పాయకరావుపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



పాయకరావుపేట స్థానిక షుగర్‌ఫ్యాక్టరీరోడ్ శాంతినగర్‌వద్ద సోమవారం వినాయకచవితి వేడుకలలో భాగంగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. గంపలచినరాజు, సారిపల్లిరాజా ,టిసతీష్, ఆర్‌గణేష్, ఎంరాము, కెగాంధీ వీరందరి ఆధ్వర్యంలో సుమారు 500మంది అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో గంపలశ్రీను, వేమగిరిప్రసాద్, బోసదుర్గ, అప్పకొండబోసు, వేమగిరిసత్తిబాబు,వింజరపురమణ, పెదిరెడ్డివీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెరకు టన్ను ధర రూ.4500 నిర్ణయించాలని రైతులు డిమాండ్

చోడవరం, సెప్టెంబరు 25. ప్రభాతవార్త



చోడవరం సీపీఐ కార్యాలయం వద్ద అనకాపల్లి జిల్లా కౌలు రైతుల సంఘం సమావేశం నిర్వహించారు. చోడవరం షుగర్ ఫ్యాక్టరీ గత ఏడాది చివర క్రషింగ్ పేమెంట్ నేటి కూడా చెల్లించకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులు పట్ల మొండి వైఖరి అవలంభిస్తూ రైతులు చిన్నచూపు చూపిస్తున్నారన్నారు. వ్యవసాయానికి వడ్డీ రూపంలో అప్పుతీసుకొచ్చి పెట్టుబడి పెట్టి పండించే చేరుకునే షుగర్ ఫ్యాక్టరీకేసిన నేటి వరకు పేమెంట్ చేయకపోవడంతో రైతులు అప్పులు పాలైపోతునా ్నరన్నారు. షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ నేటికీ పేమెంట్లు చేయకుండా రైతులను ఇబ్బందికి గురి చేస్తామన్నారు. రేపు జరగబోయే మహాజన సభలో టనున్న చెరకు ధరను రూ.4500 చెలి ్లంచాలని డిమాండ్ చేస్తూ సకాలంలో పేమెంట్లు ఇవ్వాలని ఎరువులు ఉచితంగా రైతులు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి సరైన పద్దతిలో మూల్యం చెల్లించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందని అనకాపల్లి జిల్లా కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వగ్రి వరహాలు బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రాము ఎగ్రి నాయుడు, శేషు, కశిరెడ్డి దేముడు నాయుడు బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## 58వ వార్డులో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ తెదేపా నిరసన గళం

ములగాడ,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 58వ వార్డు ప్రధాన రాహదారి కోరమండల్ గేట్ వద్ద, వార్డు తెదేపా అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్కిల్ డవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, తేదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. అక్రమాస్తుల కేసులో 16నెలలు జైలులో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తనలాగే ఇతరులని జైలు పాలు చేసి పైశాచిక ఆనందం పొందుతన్నాడని ద్వజమెత్తారు. అక్రమ అరెస్టులకు తెదేపా భయపడదని అన్నారు. ఆరోగ్యవంతంగా, నిర్దోషిగా నారా చంద్రబాబు నాయుడు విడుదల అవుతారని అన్నారు. జగన్ నిరంకుశ పాలనకు అంతం మొదలైందని, రాష్ట్ర ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రానున్నది తెలుగుదేశం పాలన అని, ముఖ్యమంత్రి జగన్ అవినీతిని బయటపెట్టి ప్రజా కోర్టులో నిలబెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు లాలం లావణ్య, పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## యువత సేవా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలి: ఆడారి ఆనంద్‌కుమార్



ములగాడ,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త

యువత ఆధ్యాత్మిక చింతన కల్గి , సేవా కార్యక్రమాలలో విస్కృతంగా పాల్గొనాలని, చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 62వ వార్డు ప్రకాష్‌నగర్ లో శ్రీఅభయ వినాయక ఆలయం విఎస్‌టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చవితి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఘనంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని అన్నారు. ప్రతీ ఒక్కరూ సేవా భావంతో మెలగాలని, అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ముందుగా గణనాధునికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బల్ల లక్ష్మణరావు, కొణతాల సుధ, నాయకులు రావాడ అప్పారావు, పీల అనంత్, సోషల్ మీడియా స్పందన బాబురావు, భీషెట్టి వెంకటఅప్పారావు, ఏ.రంజిత్, వి.ఎస్.టీ ప్రతినిధులు మహిళలు, భక్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోదొడ్డిలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో సోమవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది, గర్భవతులు, బాలింతలు, బిపి, సుగర్, సాధారణ రోగులు కలిపి 35 మందికి జెడ్డంగి పిహెచ్‌సి డా.సుజి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలని డా.సుజి అన్నారు. ఈకార్యక్రమంలో డా.సుజి యం.యల్.హెచ్.పి భవాని, యం.పి.హెచ్.ఇ.ఓ లక్ష్మణరావు, హెల్త్‌అసిస్టెంట్ కంచెం శ్యామూల్, ఎఎన్ఎమ్ పి.వెంకటలక్ష్మి,104 డిఇఓ శ్రీనివాస్, ఫైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు మల్లేశ్వరి, వెంకటలక్ష్మి, ఏసమ్మ విధులను నిర్వహించారు.

## లోదొడ్డి గ్రామంలో జిల్లేడు ద్రావణం తయారీపై రైతులకు శిక్షణ



రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం కొమరాపురం యూనిట్ లోదొడ్డి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో చీడిపీడలు నివారణకు ఉపయోగపడే జిల్లేడు ద్రావణం తయారీ, వినియోగంపై రైతులకు యం.సి.ఆర్పీ.కోసూరి అప్పలరాజు రైతులకు శిక్షణ ఇచ్చారు. తయారీలో 200 లీటర్లు నీరు, 20 కిలోలు జిల్లేడు ఆకులు,10 లీటర్లు ఆవుమూత్రం కలిపి నిల్వ చేయడం వలన మూడు రోజుల్లో ద్రావణం తయారవుతుందన్నారు. జిల్లేడు ద్రావణం ఈయారు అయిన తరువాత 100 లీటర్లు నీటిలో 10 లీటర్లు జిల్లేడు ద్రావణాన్ని కలిపి ప్రత్తి పంటకు పిచికారీ చేయడం వలన సూక్ష్మపోషకాలు నివారణ, పోటాష్ లోపం నిర్మూలన, రసం పీల్చేపురుగులు నివారణ జరుగుతుందని అప్పలరాజు రైతులకు అవగాహన కల్పించారు. వరినాట్లు వేసిన పొలంలో అజోల్లాను వేసినట్లయితే పొలం అంతా విస్తరించి కలుపు నివారణ జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం వలన పొలం భూసారంతో బాటు ఏవిధమైన హాని లేని పంట అధికంగా దిగుబడికి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఐసిఆర్పీలు లోవరెడ్డి, శ్రీను, రైతులు కోపూరి సోమరాజు, బూసరి సత్తిబాబు, పొత్తూరి వెంకటేశ్వర్లు, జర్తా లక్ష్మి, పొత్తూరి బోడమ్మ పాల్గొన్నారు.

## మారేడుబాకలో మహిళా సమైఖ్యలచే శ్రీమంతాలు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక గ్రామంలో సోమవారం గ్రామసమైఖ్య లీడరు మంపా నాగమణి ఆద్యక్షతన వెలుగు హెచ్‌డి సిసి నిర్మల పర్యవేక్షణలో శ్రీమంతాలను నిర్వహించారు. గ్రామానికి చెందిన చదల లోవ, చిట్టోజు వీరలక్ష్మి, వీరమ్మ, తొంటా బేబి అనే గర్భవతులకు శ్రీమంత కార్యక్రమంలో కుంకుమ పెట్టి పండ్లు, పువ్వులు, గాజులు ఇచ్చి మహిళలు ఆశీర్వదించారు. ఈసందర్భంగా హెచ్ డి సిసి నిర్మల మాట్లాడుతూ పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఆరోగ్య పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. ప్రసవ సమయానికి ముందే ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్యసేవలను పొంది పండంటి బిడ్డకు జన్మనివ్వాలన్నారు. సర్పంచ్ తొంటా ఆదిరాజు, ఏపియం ఆదినారాయణ, సిసి గౌరమ్మ శ్రీమంత మహిళలను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆదిరాజు, ఏపియం ఆదినారాయణ, విఓలీడరు మంపా నాగమణి, సెక్రటరీ గూడెం మంగ, సిసిలు నిర్మల, గౌరమ్మ, ఎఎన్ఎమ్ రాజులమ్మ, విఓఏ పాతగొలుసుల రమేష్‌బాబు, ఆశవర్కరు వడుగుల వీరగన్నిక పాల్గొన్నారు.

## బూదరాళ్ల అంగనవాడిహెల్పర్ పోస్టుకై పరిశీలనలు

కొయ్యూరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త



మండలంలోని బూదరాళ్ల అంగనవాడికేంద్ర ఆయాపోస్టుకై ధరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులకు సోమవారం ధృవపత్రాల పరిశీలనలు నిర్వహించారు. జి.మాడుగుల సిడిపిఒ జి.సువర్ణమ్మ, కొయ్యూరు ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంటు కె.ప్రవీణ్‌కుమార్ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అభ్యర్ధులయొక్క వివిధ ధృవపత్రాలను పరిశీలించారు. కాగా ఈనెల27న ఉదయం 10గంటలకు పాడేరు సబ్‌కలెక్టర్ కార్యాలమంలో నిర్వహించనున్న ఇంటర్వ్యూలకు అభ్యర్ధులు హాజరుకావాలని వారు తెలిపారు.

## విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాజశేఖర్ విగ్రహానికి వినతి



ములగాడ,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త

గత 15నుంచి 25ఏళ్లుగా విద్యుత్ మీటర్ రీడర్స్‌గా విధులు నిర్వహిస్తున్న తమకు తగిన న్యాయం చేస్తామని పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోన్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి, దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇచ్చి విద్యుత్ మీటర్ రీడర్స్ సోమవారం వినూత్నంగా నిరసనలను తెలిపారు. శ్రీహరిపురం ఏపిఇపిడిసిఎల్ కార్యాలయం పరిధిలో విద్యుత్ మీటర్ రీడర్స్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ పాలన నాలుగేళ్ళు పూర్తి అయిన ఇంకా తమ సమస్య పరిష్కరించకపోవడం బాధకరంగా ఉందని ఆవేదలను వ్యక్తం చేసారు. ఉద్యోగ భద్రత కల్పిస్తామని, రెగ్యులైజ్ చేస్తామని పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని కాని ఇంతవరకు దాని ఊసే లేదని మీటర్ రీడర్స్ ఆందోళన వ్యక్తం చేసారు. ఇప్పటికై సమస్యను గుర్తించి మీటర్స్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలవారి వేతనాలు అమలు చేయాలి అని, యాజమాన్యమే నేరుగా వేతనం చెల్లించాలని, కుదించిన పని దినాలను ఉపహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో ద్వరా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకేళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర కార్యాచరణ కమిటీ ఆదేశాల మేరకు ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్లు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టరు జరిగే గ్రామాలు ఇవే

రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో నిర్వహించే ఫ్యామిలీ డాక్టరు గ్రామాల వివరాలను 104 డిఇఓ శ్రీనివాస్ తెలిపారు. 26 తేదీన వెలగలపాలెం, 27 తేదీన జె.వణకరాయి, 28 తేదీన కరుదేవపాలెం గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాలు జరుగుతాయని శ్రీనివాస్ అన్నారు.

## చంద్రబాబు విడుదలకు హోమం

చోడవరం, సెప్టెంబరు 25. ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని శత్రు బాధల నుంచి విముక్తి కలగాలని కోరుతూ గవరవరం శివాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ కో ఆర్డినేటర్ కొమ్మనమంచి నరసింహ మూర్తి హోమం చేశారు.

## వైకాపాకోసం కష్టబడే వారికి గుర్తింపు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర మంత్రులు తానేటి వనిత మేరుగ నాగార్జునలకు వినతి

గాజువాక,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త



వైకాపా పార్టీబలోపేతానికి కష్టబడుతున్న మాల, మాదిగ, రెల్లి, కులాల వారికి తగిన గుర్తింపు ఇచ్చి, నామినేటేడ్ పదవులు కేటాయించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నగార్జున, హోంమంత్రి తానేటివనిత, మాజీ గిరిజనశాకా మంత్రి పుష్పశ్రీవాణిలకు సోమవారం గాజువాక నియోజకవర్గానికి చెందిన ఎస్సీ, రెల్లి కులాల ప్రతినిధులు వినతి పత్రాన్ని ఇచ్చారు. విజయవాడలో అమరావతి సెక్రటేరియట్ వద్ద మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, విజయానికి కష్టబడుతున్న తమకు తగిన న్యాయం చేయాలని, ఇంతవరకు గాజువాక నియోజకవర్గానికి చెందిన మాల, మాదిగ, రెల్లి సామాజిక వర్గాలకు చెందిన వారికి ఎటువంటి గుర్తింపు ఇవ్వలేదని, నామినేటెడ్ పదవులు కేటాయించలేదని, ఇప్పటికైన పార్టీ తగిన ప్రధానత్యత కల్పించాలని, తమకు నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని కోరుతూ మంత్రులకు వినతిపత్రాన్ని అందజేసామని తెలిపారు. వారు సానుకూలంగా స్పందించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తగిన ప్రాధాన్యత వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రాన్ని ఇచ్చినవారిలో రాష్ట్ర వైకాపా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారేడుపూడి పరదేశి, 75వ వార్డు వైకాపా అధ్యక్షుడు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, క్లస్టర్-1ఇంచార్జ్ పిట్టారెడ్డి, సెంట్రల్ టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ ములకలపల్లి వెంకటేష్, బైరెడ్డి నాగరాజు తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి నెల పండుగ మహోత్సవం

గాజువాక,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త



కొత్తగాజువాక రాజీవ్ మార్గ్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి నెల పండుగ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పోరేటర్ బొడ్డు నరసింహాపాత్రుడు,నాయకులు దొడ్డిరమణ, 59వ వార్డు వైకాపా అధ్యక్షుడు పుర్రె సురేష్ , శ్రీనివాసరావు, శ్రీ సత్తిమ్మతల్లి గౌరీ సేవా సంఘం సభ్యులు శివ, సింహాచలంనాయుడు, హరినాథ్, సత్యన్నారాయణ, కోటి, శివ,భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టును వ్యతిరేకిస్తూ తేదేపా వినూత్న నిరసన




గాజువాక,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త

స్కిల్ డవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అక్రమంగా ఇరికించి అరెస్టు చేసినందుకు నిరసనగా గాజువాక మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆద్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం పాత గాజువాక కూడలిలో గతకొన్ని రోజులుగా నిరసనల దీక్షలు నిర్వహిస్తున్న దిక్షాశిభిరాన్ని జైలుగా మార్చి వినూత్నంగా తెదేపా శ్రేణులతో నిరసన వ్యక్తం చేసారు. ఈ సంధర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అరెస్టులతో తెదేపాను భయపెట్టలేరని హెచ్చరించారు. 14ఏళ్ళు ఏపీ ముఖ్యమంత్రిగా,14ఏళ్ళు ప్రతిపక్షనేతగా, 40ఏళ్ళు సుధీర్ఘ రాజకీయ చరిత్ర కల్గిన విజన్ ఉన్న మహానేతగా దేశ విదేశాలలో సైతం మంచి పేరును సంపాదించుకున్న నిజాయితి పరుదు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని మండిపడ్డారు. ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతునొక్కి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడని దీనికి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ఇప్పటికైన చంద్రబాబునాయుడును నిర్దోషిగా ప్రకటించి, భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసారు, తేదేపా నాయకులు కోగంటి లెనిన్‌బాబు, గుమ్మడి నరేంద్ర, గంతకూరు అప్పారావు, గోమాడ వాసు, డివిజగదీష్, గంట అబ్బాయి, మహిళా నాయకులు సమ్మిడి ఉమ,పోలవరపు జ్యోతి, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ కాఫీకాన్ఫరెన్సు ప్రారంభించిన ఎంపి గొడ్డేటిమాధవి



కొయ్యూరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త

బెంగుళూరు కేంద్రంగా నాలుగురోజులపాటు జరగనున్న 5వ వరల్డ్ కాఫీ కాన్ఫరెన్సును సోమవారం కేంద్రకాఫీ బోర్డు సభ్యురాలు, అరకుఎంపి గొడ్డేటిమాధవి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎంపి మాధవి మాట్లాడుతూ-తమ అరకు నియోజకవర్గంలోని అరకుకాఫీకి ప్రపంచవ్యాప్తంగా పేరుప్రఖ్యాతులు తీసుకువచ్చేందుకు, అలాగే కాఫీరైతులను మరింత ప్రోత్సహించేందుకు తనవంతు సహకారం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే ప్రభుత్వం నుండి కాఫీరైతులకు అందాల్సిన రాయితీలను అందించడానికి తనవంతు కృషిచేస్తున్నట్టు ఎంపిమాధవి వివరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఎపిఒ అభిషేక్, జిసిసి ఎండి సురేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**

అసిల్‌మెట్ట జంక్షన్ బ్రాంచ్, విశాఖపట్నం-530016

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత: శ్రీ బోడి మధుసూదన్ కుమార్, నివాసం : 53-41-34, కెఆర్‌ఎమ్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. సహ- ఋణగ్రహీత: శ్రీ బోడి నాగమణి, నివాసం : 53-41-34, కెఆర్‌ఎమ్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013.

విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, అసిల్‌మెట్ట బ్రాంచి, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - బరోడా హౌసింగ్ లోన్ - PMAY- 12700600002494 & బరోడా సువిధ లోన్ లోన్ - 12700600002504 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.08-08-2023న** మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.07-08-2023** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **రూ.30,30,647/-** (అక్షరాల ముప్పై లక్షల ముప్పై వేల ఆరు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరదేశి పాలెం గ్రామం, ఎస్.నెం.9 పార్ట్ లోని 6025 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 3376 చ॥గ॥ల (అవిభాజ్యపు) యొక్క 40 చ॥గ॥లు లేదా 33.445 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలో యక్ష హోమ్స్ మొదటి అంతస్తు నందు 1100 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణంతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 84 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల ఫ్లాట్ నెం.108 ఆస్తి. **మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు** : బి. సురేష్ రెడ్డి గారి లే అవుట్, **దక్షిణం** : శ్రీమతి శాంతి అరవింద్ చిత్ర గారి భూమి (భగీరథ అపార్ట్‌మెంట్స్), **పడమర** : రాజశేఖర్ గారి లే అవుట్, **ఉత్తరం** : 100 అ॥ల వెడల్పు రోడ్డు. **మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.108 హద్దులు: తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **పడమర**: ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : కామన్ కారిడార్.

తేది : 25-09-2023 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

# దానాల్లో అన్నదానం గొప్పది

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



62వ వార్డు ప్రకాష్ నగర్ లో శ్రీ అభయ వినాయక ఆలయం వివిస్‌టీం ఆధ్వర్యంలో సచివాలయం కన్వీనర్ రావాడ అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ముందుగా శ్రీ అభయ వినాయక ఆలయంతో పాటు వివిస్‌టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాన్ని కాలనీలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపలను కూడా సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆడారి ఆనంద్‌కుమార్ కి ఘన స్వాగతం పలికి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దానాల్లో అన్నదానం గొప్పదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ప్రజలకు సూచించారు.శ్రీ గణనాధుని దీవెలను అందరి పైనా ఉండాలని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో 62వ ఆర్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా, యూత్ లీడర్ అనుదీప్ బొగవల్లి నాగభూషణం ఆడారి నాగరాజు, రావాడ అప్పారావు , జివిఎస్ఎన్ రాజు సోషల్ మీడియా స్పందన బాబురావు పీల అనంత భేసెట్టి వెంకట అప్పారావు, ఏ రంజిత్ కుమార్ నాగేంధ్ర, కామేశ్వరరావు వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవరికీ నష్టం వాటిల్లకుండా రహదారి నిర్మాణ పనులు చేపట్టండి

**-90వ వార్డు బాజీ జంక్షన్ నుంచి 80అడుగుల రహదారి నిర్మాణానికి చర్యలు**

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



90వ వార్డు బాజీ జంక్షన్ నుంచి కుమారి కళ్యాణమండపం వరకు 80అడుగలు రహదారి పనులు నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో లక్ష్మి నగర్ నివాసితులు 90వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌ని కలవడం జరిగింది. ఈమేరకు సోమవారం విశాఖ డైరీ లో ఆయన కారా ్యలయంలో వీరు అయన్ను కలిసి రహదారి నిర్మాణంలో భాగంగా తమ ఇళ్లకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడాలని ఆయనను కోరారు. రహదారి నిర్మాణం లో భాగంగా తమ ఇళ్ళను కొట్టే పరిస్థితి వస్తే తాము చాలా నష్టపోతామని తమ ఆవేదనను ఆయనకు తెలియజేశారు. దీంతో వారి ఆవేదనను విన్న ఆయన సానుకూలంగా స ్పందించి రహదారి నిర్మాణంలో భాగంగా ఎవరికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉన్నత అధికారులతో మాట్లాడి నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన వీరికి హామీ ఇచ్చారు.

# గ్లోబల్ టామోటా డ్రీమ్ కాంఆర్ట్ కాంటెస్ట్ విజేతలో ఒకరిగా వేమూరి శృతిమనోజ్ఞ

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) ప్రతిష్టాత్మకమైన 16వ గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేతలో ఒకరిగా విశాఖకు చెందిన యువ కళాకారిణి వేమూరి శృతి మనోజ్ఞని సత్కరించారు. 90దేశాలు ప్రాంతాల నుంచి 780,000మంది పాల్గొన్న ఈ పోటీలో టొయోటా టైమ్ ట్రాన్సిటర్ పేరుతో శృతి గీచిన చిత్రం ప్రతే ్యకంగా నిలిచింది.ఆమె సాధించిన అసాధారణ విజయానికి గుర్తింపుగా 12-15సంవత్సరాల వయస్సు విభాగంలో 3వేల యూఎస్ డీ ప్రైజ్ మనీని గెలుచుకుంది. ఆమె విశాఖలోని శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థిని 16వ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ కోసం అధికారిక అవార్డు బెంగళూరు సమీపంలోని బిడాడిలోని టీకే ఎం ప్లాంట్ జరిగింది.ఇది 15సంవత్సరాలు వయస్సులోపు పిల్లలను వారి డ్రీమ్ కార్లను గీయడం ద్వారా వారి ఊహ సృజనాత్మకతను ప్రదర్శించడానికి ప్రోత్సహించేకార్యక్రమం అని మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు.

# విద్యార్థులు దేశాభివృద్ధికి పాటుపడాలి

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



విద్యార్థులు ఎన్ఎస్ఎస్ లో చేరి దేశాభివృద్ధికి పాటుపడాలని ఆంధ్రవిశ్వకళాపరిషత్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర ఎస్ హరినాథ్ పేర్కొన్నారు. డా.వివిస్ కృష్ణా కళాశాలలో సోమవారం జాతీయ సేవా పథకం దినోత్సవం స్వచ్ఛతహి సేవా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ పరిశుభ్రత ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర ఐ విజయబాబు మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి కూడా చదువుతోపాటు సేవా చేసే గుణం అలవర్చుకోవాలని కోరారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి జయ మాట్లాడుతూ కళాశాలలో చదివిన విద్యార్థులు జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని కొనియాడారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కె రవిబాబు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ సేవ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు డాక్టర్ టి శామ్యూల్ దేవిడ్ రాజ్ డాక్టర్ జి వి ప్రతాప్, డాక్టర్ బి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ**

అనకాపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త




సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులపై తీసికున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అదించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 52ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు ఫిర్యాదుదారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబంధిత పోలీసు అధజకారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమం అదనపు ఎస్పీ పి సత్యనారాయణరావు, ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

# స్పందన దరఖాస్తులు పునరావృత్తం కారాదు

అనకాపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



స్పందనలో వచ్చే దరఖాస్తులు పునరావృత్తం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. స్పందనలో సమర్పించిన అర్జీలకు స్పష్టమైపన సమాధానం ఇచ్చినట్లయితే ఆ విషయంపై మరలా దరఖాస్తు చేసుకోరని చెప్పారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జహ్నవి అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణరాజ్, డిఆర్ఓ లక్ష్మీపతి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి 370అర్జీలు వచ్చాయి.

# ఘనంగా దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి

**-ముఖ్య అతిథి కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుషోత్తం రూపాల**

జగదాంబ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి తొమ్మిదిన్నర ఏండ్ల పరిపాలనసాగుతోందని కేంద్రమత్స్యశాఖ మంత్రి పురుషోత్తంరూపాల పేర్కొన్నారు. నగరంలోని లాసన్స్ బే కాలనీ బిజెపి కార్యాయంలో సోమవారం జరిగిన పండిట్ దీన్‌దయాళ్‌ఉపాధ్యాయ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతం ఏకాత్మ మానవ వాదా దర్శనం లక్ష్యంగా మోడి పరిపాలిస్తున్నారని కొనియాడారు. ఈ విధానం తీసుకువచ్చినా చిట్టచివరనున్న పౌరుని వరకు చేరాలనే సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు.గుజరాత్ ఎన్నికల అజెండాలో చేర్చకపోయినా పేదలకు 24 గంటలు విద్యుత్ ఇచ్చారన్నారు. 108 అంబులెన్స్‌ను మొదటిసారిగా గుజారత్‌లోనే అమలు చేసారన్నారు. నర్మాదా యోజన కింద 9కోట్ల మందికి తాగునీటిని అందించారన్నారు.అనంతరం మోడీ మరింత విస్తృతంగా అమలుచేస్తున్నారన్నారు. 50కోట్లమందికి ఆయుష్మాన్ భార్ కార్డును జారీచేశారన్నారు. 84 లక్షల ఆరోగ్యకేంద్రాలు జనరిక్ మందు దుకాణాలను ఏర్పాటుచేసారన్నారు.ఈ సమావేశంలోరాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు, మాజీ ఎమ్మెల్యేవిష్ణుకమార్‌రాజు,నగర బిజెపి అధ్యక్షుడు మేడపాటిరవీంద్ర, కాశీవిశ్వనాధరాజు తదిరులు హజరయ్యారు.

# సర్క్యులర్ స్టాటిస్టిక్స్‌పై గీతం జాతీయ వర్క్‌షాప్

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త




ప్రముఖ గణాంక శాస్త్రవేత్త ప్రొఫెసర్ సి ఆర్ రావు స్మారకంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం సర్క్యులర్ స్టాటిస్టిక్స్ , బిగ్ డేటా రంగాలలో నూతన అవిష్కరణలపై జాతీయ వర్క్‌షాప్ ను నిర్వహించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం ముఖ్య అతిథిగా హాజరై గణిత గణాంక శాస్త్రాలకు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. భారతీయులు గణితశాస్త్రంతో పాటు గణాంక శాస్త్రన్ని కలిపి అద్భుత ఫలితాలు సాధించి ప్రపంచానికి మార్గం చూపారని కొనియాడారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొపెషర్ కె ఎస్ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ వర్క్‌షాప్‌లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి, గణితశాస్త్ర విభాగం అధిపతి డాక్టర శిరీష, నిర్వాహక కార్యదర్శులు డాక్టర్ ఎ శ్రీధర్, డాక్టర్ జోగారావు డాక్టర అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.అమెరికాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం స్టాటిస్టిక్స్ విభాగం ప్రొఫెసర్ ఎస్ రావు జమ్మలమడక కీలక ఉపన్యాసం చేయగా వర్క్‌షాప్ రిసోర్స్ వర్సన్‌లుగా హాజరైన ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె శ్రీనివాసరావు టేటా మైనింగ్ అండ్ బిగ్‌డేటా అనే అంశంపై ప్రసంగించగా సిఎస ఐఆర్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఆశిష్‌శేన్ గుప్తా, సర్క్యలర్ స్టాటిస్టిక్స్ ప్రయోజనాలను వివరించారు. పాండిచ్చేరి విశ్వవిద్యాలయం స్టాటిస్టిక్స్ విభాగం అధిపతి డాక్టర వి ఎస్ విద్యానాధన్ డాక్టర్ విస్ణువర్ణన్‌లు అప్లైడ్ స్టాటిస్టిక్స్ ఉపకరణాల గూర్చి వివరించారు. ఈ వర్స్‌షాప్ కు దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి గణిత మరియు గణాంక శాస్త్ర అధ్యాపకులు, పరిశోధకులు విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



ఆరోగ్య రంగంలో పార్మసిస్టల పాత్ర కీలకం అని ముఖ్యంగా వైద్య ఆరోగ్యరంగాన్ని గ్రామీణ ప్రాంతాలలో సహితం బలోపేతం చేయాలంటే కమ్యూనిటీ ఫార మశీకి ప్రాధాన్యత పెరగాలని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రొఫెసర్ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర బి గీతాంజలి పేర్కొన్నారు. ప్రపంచ ఫార్మసిస్టల దినోత్సవ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్లాయయం స్కూల్ ఫార్మశీలో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైయ్యారు ఫార్మశీ రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో నిపుణులకు అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. రానున్న రోజులలో గ్రామీణ ప్రాంతాలలో ఫార్మసిస్టలు తమ సేవలను పెంచుకోవాలన్నారు. గీతం స్కూల్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ మాట్లాడుతూ వైద్య రంగం పరిది పెరుగుతోందని అలాగే ఫార మసిస్టలపై గురతర బాధ్యత ఉందన్నారు వృత్తి విలువలను పాటిస్తూ దేశ వైద్య అరోగ్య రంగంలో ప్రమాణాలు నెలకొల్పాలన్నారు అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రాజా మాట్లాడుతూ మానవాళి ప్రాణాలను రక్షించే ఔషదాల అభివృద్ధిలో తయారీలో ప్రజల వినియోగానికి అందించడంలో ఫార్మసిస్ట్ పాత్ర ముఖ్యమైనదన్నారు కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎల్ శ్రీనివాస్ సంధానకర్తగా వ్యవహరించారు. ప్రపంచ ఫార్మసిస్టల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీసేజ్ ఈఓయులకు ఆదాయపుపన్ను టిడిఎస్ నిబంధనలపై అవగాహన సదస్సు

విశాఖపట్నం సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



విశాఖపట్నంలోని దువ్వాడ లో వీసేజ్ , ఆంధ్రప్రదేశ్ యానాంలోని ఇతర ప్రైవేట్ సెజ్‌లలోని యూనిట్లు, 100శాతం ఈఓయులకు ఆదాయపు పన్ను టిడిఎస్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. వివిధ సెజ్ యూనిట్ల నుంచి దాదాపవు 100మంది ప్రతినిధులు సదస్సుకు హాజరాయ్యరు. కొల్లిపాక శ్రీనివాస్, ఆదాయపు పన్ను అదనపు కమిషనర్ , టిడిఎస్ రేంజ్ విశాఖపట్నం, వై.విష్ణువర్ధన్ రెడ్డి, ఆదాయపు పన్ను డిప్యూటీ కమిషనర్ టిడిఎస్ సర్కిల్ విశాఖ టిడిఎస నిబంధనలు , దేశ నిర్మాణం లో టిడిఎస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కె రోషిణి జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్ విసేజ్ వివిధ సెక్షన్లు గురించి ముందస్తుగా అవగాహన తీసుకురావడంలో ఆదాయపు పన్ను శాఖ చేస్తున్న కృషిని ప్రశంసించారు ఆదాయపు పన్ను చట్టం 1961లోని నిబంధనలను సెజ్‌లోని అన్ని యూనిట్లు పాటించాలని కోరారు. ఈ సమావేశానికి ఆదాయపు పన్ను ఆధికారి జి రవిశంకర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ పి వి రమేష్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ పి ఉమామహేశ్వరరావు సీనియర్ ట్యాక్స్ అసిస్టెంట్ సిహెచ్ భావన్నారాయణ తదితరులు హజరయ్యారు.

# ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ శాఖ మార్పు

జగదాంబ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఐసిఐసిఐ ప్రుడెన్సియల్ మ్యూచువల్ ఫండ్ విశాఖపట ంలోనికొత్త కొత్తకార్యాలయాన్ని ద్వారకానగర్‌లో ప్రారంభించింది. దీని ద్వారా వినియోగదారులకు మరింత మెరుగన సేలు అందించానికి అవకశం ఉందన్నారు. ఈఏరియాలో మా వృద్ధిని కనసాగించడానికి లోకల్ మారర్క్‌లో మరింత విస్తరణకోసం ఇది ఎంతగానో ఉపయోగపడనుందని తెలిపారు.దేశంలో ఉన్న రిటైల్ పెట్టుబడిదారును చేరుకోవడానికి కపెనీ కట్టుబడి ఉందన్నారు.మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ వ్యాప్తిని మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకువెళ్తున్నట్లు తెలిపారు.దేశంలో ఉన్న రిటైల్‌పెట్టుబడిదారులను చేరుకోవడానికి కంపెనీ కట్టుబడి ఉందన్నారు. మ్యూచువల్‌ఫండ్ పరిశ్రమ వ్యాప్తిని మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.రెండున్నర దశాబ్దాలుగా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల ఫండ ..ఫండ్ మేనేజ్‌మెంట్ స్పేస్‌లో రెండో అతిపెద్దదిగా ఉందన్నారు. నిర్వహణలో ఉన్న మొత్తం సగటు ఆస్తుల విలువ రూ.6.6లక్షల కోట్లు, 475 పైగాశాఖల ద్వారా ఎనిమిది మిలియన్లకు పైగా వినియోగదారులకు సేవలందిస్తుందన్నారు.

# ఇంపాక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషీయేటివ్ ఫర్ గ్లోబల్ హెల్త్‌లో వ్యవస్థాపక సభ్యులు

జగదాంబ, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

న్యూయార్క్ నగరంలో యునైటెడ్ నేషన్స్ జనరల్‌అసెంబ్లీ అత్యన్నత స్థాయి సమావేశాలలో భాగంగా జరిగిన గ్లోబల్‌హెత్‌కోసం ఇంపాక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషియేటివ్ (ట్రిపుల్) ప్రారంభ కార్యక్రమంలో ,యుఎస్ఎఐడి మద్దతు కలిగిన సమ్రిథ్ హెల్త్‌కేర్ బ్లెండెడ్ ఫైనాన్స్ ఫెసిలిటీ,దాని టెక్నికల్ సపోర్ట్‌యూనిట్, ఐఇఈ గ్లోబల్,37 ఇతర ప్రముఖ సంస్థలతో కలిసి వ్యవస్థాపక సభ్యులుగా ప్రకటించబడాయి. 203 నాటికమరంత సుస్థిర, సమానమైన, స్థిరైన సార్వత్రికారోగ్య కవరేజీ దిశగా అనే కర్యక్రమాన్ని జపాన్‌సొసైఈయునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ నిర్వహించింది.యూనివర్సల్ హెల్త్ కవరేజ్‌కి కట్టుబడి ఉన్న ప్రపంచ నాయకులు దీనికిహాజరయ్యరు.ఈకార యక్రమంలో జపాన్ ప్రధానమంత్ర ఫ్యూమియోకకిషిడా,బిల్‌గేట్స్,కో-చైర్, గేట్స్‌ఫౌండేషన్,జ7, జి20, రపపచ ఆరోగ్యసంస్థ,ప్రపంచబ్యాకు,యునిసెఫ్, మరియు ప్రతినిధులు ముఖ్యప్రసంగాలు చేసారు.ఐఇఈ గ్లోబల్ వ్యవస్థాపకుకు,మేనేజింగ్ డైరెక్టర్‌అశ్వజిత్‌సింగ్, హెల్త్‌కేర్‌లోఎక్కువపెట్టుబడికు భాగస్వామ్యాల సహకరాల అవసరాన్ని నొక్కిచెపా ్పరు.

# చంద్రబాబును విడుదల చేసే వరకు ఉద్యమాలు, నిరసన దీక్షలు ఆగవు

జగదాంబ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మాజీ మంత్రివర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గంటాశ్రీనివాసరావు ఆదేశాల మేరకువిశాఖ ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి విజయబాబు ఆధ్వర్యంలో 55వ వార్డు కంచరపాలెం గంగన్ననగర్‌లో పాత రామారావు హాస్పిటల్ వద్ద ఆ వార్డు సీనియర్ నాయకురాలు రాష్ట్ర తెలుగమహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత అధ్యక్షతన రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ముందుగాస్వర్గీయ ఎన్టీరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాబు విడుదల కావాలి,ఆయనక్షేమంగా ఉండాలని కోరుతూ సైకో పోవాలి-బాబురావాలి అని నినాదాలిచ్చారు. విశాఖ ఉత్తర నియెజకవర ్గం ఇన్‌చార్జి విజయ్‌బాబు మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసి నేటికి 15 రోజులు, ఈ 15 రోజులనుండి విశాఖ ఉత్తర నియెజకవర్గంలో వార్డుల వారీగా రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయని, చంద్రబాబుని భేషరతుగావిడుదలచేసే వరకుఈ నిరాహార దీక్షలు, ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జగన్మోహన్‌రెడ్డి సైకోలా కేవలం రాజకీయ కక్షతో చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులుపెటిటనా ఎన్నటికీ నిజాయితే గెలుస్తుందన్నారు. త్వరలోనేచంద్రబాబు నాయుడు విడుదలవుతారని ప్రజలు జగన్మోహనరెడ్డికి తగిన బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత, 55వ వార్డు అధ్యక్షుడు గంట్యాడ వీరుబాబు, ఎం.దేవి, మీసాల అప్పలనాయుడు,ఈతలపాక ఈశ్వరరావు,వి.అప్పలనర్సమ్మ, ఎస్.వర, డి.లీలావతి,రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి కుట్టాకార్తీక్, జిల్లాపార్టీఆర ్గనైజింగ్ సెక్రటరీ వాసుపల్లిరాజు,సీనియర్ నాయకులు సనపలకీర్తి, 14వవార్డు అధ్యక్షుడు గొంపధర్మారావు 24వ వర్డు సెక్రటరీ దేవుడు, ఐటిడిపి గంటాశ్రీను, వారు ప్రెసిడెంట్ ముక్కాకిషోర్, 42వ వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంకటరావు,44వవార్డు సతీష్,45వవార్డు భరణికాణ రాజు, 46వవార్డు పుక్కెళ్ళపైఇకండ, జోషియాదవ్, 48వ వార్డు ఐటిడిపి సాయిదినేష్,55వ వార్డు కార్యకర్తలు,మహిళలు, విశాఖ ఉత్తర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదు : ఆరిలోవ ట్రాఫిక్ ఎస్. ఐ. వెంకటకుమార్

ఆరిలోవ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



లైసెన్సులు లేకుండా వాహనాలు నడపకూడదని, ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోన్లలో మాట్లాడుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలు కోరుతెచ్చుకుంటున్నారని ఆరిలోవ ట్రాఫిక్ ఎస్.ఐ. వెంకటకుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం రహాదారి ప్రమాదాలు నివారణ చర్యలలో భాగంగా సీపీ రవిశంకర్ ఆదేశాలు మేరకు విశాలాక్షినగర్‌లో ఉన్న బి వి కె హై స్కూల్‌లో ద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మానవ తప్పిదాల వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్రవాహనాదారులు తప్పనిసరిగిహెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి .. ర్యాష్ డ్రైవింగ్‌తో వాహనాలు నడుపుతూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ట్రాఫిక్ నియమాలపై లోతుగా వివరించారు.

# అదరగొట్టిన ఎస్పీ బాసుబ్రహ్మణ్యం స్మృత్యంజలి

**ప్రేక్షకుల హృదయాలను దోచిన గాన గంధర్వుడు ఎస్పీబాలు**

జగదాంబ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ప్రముఖ చలనచిత్ర నేపథ్యగాయకుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 3వ వర్ధంతిని పురస్కరించుకుని యాక్మి స్వచ్ఛంద సాంస్కృతిక సంస్థ విశాఖపట్నం ఆధ్వర ్యంలో సోమవారం సాయంత్రం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో 'స్మృత్యంజలి' పేరిట బాలు స్వరం నుంచి జాలువారిన కొన్ని సంగీత కార్యక్రమం యాక్మి సంస్థ వ్యవస్థాపకుడు ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నగరమేయర్ గొలగానిహరివెంకటకమారి, మాజీ మంత్రి దాడివీరభద్రరావు,తదితరులు మాట్లాడుతూ ప్రేక్షకుల హృదయాలను దోచిన గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యఅని కొనియాడారు. ఈ సినీ సంగీత కార్యక్రమంలో ప్రముఖ సినీ గాయకులు రికార్డింగ్ ఆర్టిస్ట్ రాము (చెన్నై), తెలుగు ఇండియన్‌ఐడల్-2022 , ప్రముఖ యువగాయని కుమారి వైష్ణవి, కొవ్వూరి (హైరాబాద్), ఐజి కాళిదాసురంగారావు, పి.ఆనంద్, శ్రీమతి హాౖజత్‌లు, సంగీత ప్రియులను మూడు గంటలపాటు అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఆత్మీయ అతిధులుగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు,మంతెన సత్యనారాయణరాజు, విజయ్‌నిర్మాణ్‌కంపెనీఅధినేత సూరపరెడ్డి విజయ్‌కుమార్, సిఎంఆర్ గ్రూప్ అధినేత మావూరి వెంకటరమణ పైడాఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ పైడాకృష్ణప్రసాద్, లీడర్ పత్రికా సంపాదకుడు వివి.రమణమూర్తి,జగత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తులతో ప్రదర్శన

జగదాంబ,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త

తెలుగదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి నాయకులు,కార్యకర్తలు,అభిమానులతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. ఈనిరసన ర్యాలీ సెవెన్‌హిల్స్ మీదుగా ఉండి కాంప్లెక్స్ వరకు తండోపతండాలుగా కార్యకర్తలు కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పర్యటించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు తెలుగుశక్తి విజ్ఞప్తి

జగదాంబ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

వైఎస్‌జగన్మోహననరెడ్డిద పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాజుష్లంలో మానవ హక్కులకు విఘాతం, ఉల్లంఘనలు జరుగుతున్నాయని గతంలో ఎన్నడూ లేనివిధంగా కొనసాగుతున్నాయని తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసారు. సోమవారం ఉదయం దేశరాజధాని ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్ కార్యాలయానికి చేరుకున్న రామ్ తనఫిర్యాదును కమిషన్‌కు అందచేస్తూ రాష్ట్రంలో పరిస్థితులను వివరించరు. ముఖ్యమంత్రివైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలో సెక్షన్ 144, సెక్షన్ 30 అమలు చేస్తూ ప్రజల ప్రాథమికహక్కులకు భంగం కల్గిస్తున్నారని ఆరోపించారు.రాష్ట్ర సరిహద్దులో భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించడం ద్వారా దేశ సరిహద్దులు మాదిరిగా మార్చిఏసారని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితుల్లో వాస్తవాలు తెల్సుకునేందుకు ఏపిలో పర్యటించాలని బివిరామ్ విజ్ఞప్తి చేసారు. ఫిర్యాదు స్వీకరించిన జాతీయ మానవహక్కుల కమిషన్ కేసు నమోదు చేసారు.


यूनियन बैंक यూనియన్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈస్ట్‌పాయింట్ కాలనీ బ్రాంచ్-13321

డోర్ నెం. 8-23-1,జిసిసి బిల్డింగ్, ఈస్ట్‌పాయింట్ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017

**[రూల్ 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 03/07/2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 44,88,278.56 (అక్షరాల నలభై నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల డబ్బై ఎనిమిది రూపాయలు మరియు యాభై ఆరు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు) /హామీదారు(లు): **శ్రీమతి. పాతపట్నం జగదాంబ మరియు శ్రీ. మదగల అనిల్** గార్లను కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **21/09/2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఈ ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈస్ట్‌పాయింట్ కాలనీ బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 44,88,278.56 (అక్షరాల నలభై నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల డబ్బై ఎనిమిది రూపాయలు మరియు యాభై ఆరు పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**(విశాఖపట్నం, ద్వారకానగర్ ఎస్ఆర్ఓ, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.1222/2015, ప్రకారం పాతపట్నం జగదాంబ పేరునగల ఆస్తి):** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా మరియు ద్వారకానగర్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, విశాఖపట్నం, కప్పరాడ గ్రామం, పట్టాభిరెడ్డి గార్డెన్స్, టి.ఎస్. నెం. 10/3, డి.నెం.37-11-98/7, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.1087004553 కలిగిన **153.07 చ॥గ॥ లేదా 128.06 చ॥మీ॥ (మొత్తం 183.07 చ॥గ॥ లేదా 153.07 చ॥మీ॥లో 30 చ॥గ॥ లేదా 25.08 చ॥మీ॥ రోడ్డు వెడల్పుచేయుటకు పోగా నికర స్థలం ఏరియా)** స్థలంతో అందులోని **గ్రౌండ్ ఫ్లోర్ 1400 చ॥అ॥ మరియు ఫస్ట్ ఫ్లోర్ 1400 చ॥అ॥ గల ఆర్‌సిసి స్లాబ్ బిల్డింగ్. హద్దులు:** తూర్పు: గంగుల ఈశ్వరరావు యొక్క ఆస్తి, దక్షిణం: రాచకొండ మల్లేశ్వరరావు యొక్క ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మంకిన రామునాయుడు యొక్క స్థలం.

**తేది: 21/09/2023**
**ప్రదేశం: విశాఖపట్నం**

**సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## సీతంలో ఇండక్షన్ ప్రోగ్రాం ప్రారంభం

మాధవధార, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



సీతంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవం, ఇండక్షన్ ప్రోగ్రాం ప్రారంభోత్సవం ఘనంగా జరిగినది. ఈ ప్రారంభోత్సవ సభకు ముఖ్య అతిధులుగా జేఎన్టీయూ జీవీ రిజిస్టర్ ప్రొఫెసర్ జి.జయసుమ, సీతం సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ వచ్చారు. ప్రొఫెసర్ జి.జయసుధ మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకునేవారే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని విద్యార్థులంతా సమయాన్ని సద్వినియోగ పరుచుకోవడం అలవర్చుకోవాలని, ప్రాంగణ నియామకాలే లక్ష్యంగా నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. డాక్టర్ బొత్స ఝాన్సీ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల చదువును పర్యవేక్షిస్తూ ఉండాలని ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌ల ప్రాముఖ్యతను విస్తరిస్తూ విద్యార్థులు కళాశాలలో గల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌లలో భాగస్వాములు కావాలని, పరిశోధనాత్మక దృష్టితో విద్యలో ముందుకు సాగాలని, భావవ్యక్తీకరణ సామర్థ్యాలు పెంచుకోవాలని ప్రాంగణ నియామకాలకు కావలసిన అర్హతలు సాధించడానికి ప్రయత్నించాలని అన్నారు. డా.మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుండే క్రమశిక్షణతో చదువుతూ ఉంటే ప్రాంగణ నియామకాలు సులభంగా సాధించగలరని విద్యార్థులు చదువుతోపాటుగా సమకాలీన పరిస్థితులకు అవసరమైన సర్టిఫికెట్ కోర్సులు కూడా చేస్తూ ఉండాలని, పేటెంట్ల సాధనకు కృషి చేయాలని అన్నారు. బొత్స పూజిత మాట్లాడుతూ విద్యార్థులు భావవ్యక్తీకరణ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని తద్వారా ప్రాంగణ నియామకాలు సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా అన్నదాన వితరణ

మాధవధార, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



శ్రీ కుంచుమాంబా యూత్ కమిటీ ఆధ్వర్యంలో 40 వసంతాలు పూర్తి చేసుకొని శ్రీ వరసిద్ధి వినాయక నవ రాత్రి మహోత్సవములు సందర్భంగా అన్నదాన వితరణకు కార్యక్రమం మాధవధార గ్రామస్తుల సహాయ సహకారములతో గణముగా జరిగినవి. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు వార్డ్ కార్పొరేటర్ వావిలిపల్లి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ పూజారి మధుసూదన రావు, సనపల కీర్తి, పప్పల వర, పైడి శ్రీను, నాగన్న, అజయ్, పప్పల గౌరి, గోవింద, రమేష్ మాధవ యువజన సమాజం కమిటీ సభ్యులు పప్పల రామచంద్రరావు, వావిలపల్లి వెంకటరావు, జర్నలిస్టులు మాధవ ప్రసన్న, హరిబాబు, వైసిపి మహిళా నాయకులు పప్పుల సునీత, భగాది శ్యామల, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం, రైల్వే యూనియన్ నాయకులు పప్పల శ్రీహరి దంపతులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## విశాఖలో వరలక్ష్మి చీటీల పేరుతో మహిళల ఘరానా మోసం

### ధోనిక రెడ్డి లక్కీ స్కీం పేరుతో గృహిణిలకు కుచ్చు టోపీ పెట్టి మోసం చేసిన ఘరానా మహిళలు -సుమారు రూ.1.5 కోట్లు చీటీ డబ్బులు ఎగవేత

మాధవధార, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



విశాఖలో మహిళలకు, వరలక్ష్మి చీటీ, పప్పుల చీటీ, పాట చీటీ, ఆర్డీ, ఫిక్స్ డిపాజిట్ పేరుతో ఎయిర్ పోర్ట్ జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కరసా ప్రాంతంలో నివాసం ఉంటున్న బోర రాణి కిరణ్మయి, బోర శ్రీదేవి అనే ఇద్దరు మహిళలు ధోనిక రెడ్డి లక్కీ స్కీం పేరుతో మాధవధార ప్రాంతానికి చెందిన మహిళలకు సుమారు 20లక్షలు రూపాయలు ఎగవేసి కుచ్చు టోపీ పెట్టారు. గతేడాది కూడా నమ్మకంగా డబ్బులు వసూలు చేసి గత ఏడాది 2022లో 12 లక్షలు ఇవ్వవలసి ఉండగా, ఆ డబ్బును తన వద్దే ఆర్డీ పేరు మీద ఉంచితే రెండు రూపాయల వడ్డీ ఇస్తానని నమ్మబలికి, ఈ ఏడాది ఇవ్వవలసిన రూ.10 లక్షలతో కలిపి మొత్తం డబ్బు చెల్లిస్తామని నమ్మ బలికారు. తాము కట్టిన డబ్బులు తిరిగిచ్చే ప్రసక్తే లేదని తెలుసుకున్న బాధితులు ఎయిర్ పోర్ట్ జోన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ చీటీల వ్యవహారంపై పోలీస్ వారు కూడ వారు ఆరా తీస్తున్నారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు మీడియాతో మాట్లాడుతూ మహిళలకు వరలక్ష్మి చీటీ పేరుతో కరసా ప్రాంతంలో నివాసం ఉంటున్న బోర రాణి కిరణ్మయి, బోర శ్రీదేవి అనే మహిళలు ధోనిక రెడ్డి లక్కీ స్కీం పేరుతో వరలక్ష్మి దేవి చీటీలు, పండుగ చీటీలు, పలు స్కీమ్‌ల పేర్లతో మహిళలను నమ్మించి బోర్డు తిప్పేసిందని, వరలక్ష్మి పండుగకు, డబ్బులు ఇస్తామని చెబుతూ వందలాది మంది మహిళల నుంచి లక్షలలో డబ్బులు కట్టించుకున్న బోర రాణి కిరణ్మయి, బోర శ్రీదేవి అనే మహిళలు ఇప్పుడు టోకరా ఇచ్చారని, దీంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులు ఎయిర్ పోర్ట్ జోన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఇంట్లో రూపాయి దాచుకొని చీటీలు కట్టడం జరిగిందని కేవలం మాధవధార ప్రాంతానికి చెందిన మహిళలకు సుమారు రూ.20లక్షలు మోసం చేసిందని ఇదే విధంగా నగరం నలుమూలల నుంచి సుమారు మహిళల దగ్గర నుంచి కోటి 50లక్షలు రూపాయలు చీటీలు పేరుతో మోసంకు పాల్పడ్డారని ఇప్పుడు తమకు దిక్కెవరని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో పోలీసులు కలగజేసుకొని తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు. నగర నలుమూలల నుంచి ఎంతో మంది మహిళలు వారి వద్ద చీటీలు కడుతున్నారని దయచేసి ఇటువంటి వ్యక్తుల వద్ద చీటీలు కట్టి మోసపోవద్దని బాధిత మహిళలు మీడియా ముఖంగా తెలిపారు. డబ్బులు ఇవ్వవలసి వచ్చిన సమయానికి తిరిగి తమపైనే కంప్లైంట్ నమోదు చేశారని, ఇలాగే డబ్బులు అడిగిన అనేక మందిపై వీరు చాలా కంప్లైంట్ చేశారని పోలీస్ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు పప్పల శ్రీదేవి, పేదాడ శైలజ, నంబార్ల తరంగిణి, పప్పల రమాదేవి, నంబార్ల కన్నారావు, నీలమ్మ, నంబార్ల నిలిమ, నంబార్ల కన్య తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా శిబిరాన్ని అధికారులు తొలగించడం అప్రజాస్వామికం

పాడేరు,సెప్టెంబర్25, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా, పాడేరు మండలం ఐటిడిఏ కార్యాలయం ఎదుట ఆదివాసీ ఉద్యోగులు సమస్యలపై చేపట్టిన దీక్షా శిబిరాన్ని అధికారులు తొలగించడం అప్రజాస్వామిక మైనది. అని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ రమణారావు దొర, జేఏసీ స్టేట్ చైర్మన్ మొట్టడం రాజబాబు జేఏసీ ముఖ్య సలహాదా రులు సోనాయి గంగా రాజు పేర్కొన్నారు. ప్రతి సాధారణ పౌరుడు నుంచి ఉద్యోగిని ఉద్యోగులు తమ హక్కులపై భంగం కలుగుతుంటే ప్రశ్నించే హక్కు ఉంటుందని ఆదివాసి జేఏసీ తెలిపారు. అనేకమార్లు అధికారులతో తమ తమ సమస్యలను పరిష్కరించాలని అడిగినప్పుడు సమస్యలను పట్టించుకోకుండ పెడచెవిన పెట్టిన యెడల ఉద్యమాలు ధర్నాలు, దీక్షలు చెయ్యవలసి వచ్చిందన్నారు. గత మూడు రోజుల నుంచి దీక్ష శిబిరం కొనసాగుతున్నప్పటికీ ఉద్యోగులు ఆధ్వర్యంలో దీక్ష శిబిరాన్ని రూపంలో లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని, సమన్వయంతో చర్చించి సమస్యల తీర్చే అధికారులలో అస్సలు ఉద్యమాలే చెయ్యకూడదు అనే స్పందలో దీక్ష శిబిరాన్ని తొలగించడం దుర్మార్గపు చర్యగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ పేర్కొంది. ఏజెన్సీలో ముఖ్యంగా ఉద్యోగులు భోగోళికంగా సాంకేతికంగా అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఉన్నత అధికారులు క్రింది స్థాయి ఉద్యోగిని ఉద్యోగులతో ముఖ్యంగా సమన్వయంగా పరస్పర సహకారంతో కొనసాగితే తప్ప ఏజెన్సీలో అభివృద్ధి సాధ్యం కాదని ముఖ్యంగా ఏజెన్సీలో విద్యాసంస్థలు అభివృద్ధి కావని అధికారులకు ఆదివాసీ జేఏసీ హితవు పలికింది. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు జేఏసీ ముఖ్య సలహాదారులు ఉన్నాయి గంగరాజు తామర సురేష్, స్టేట్ మీడియా ప్రతినిధి బూడిదే సుమన్, జన్నాడి సూర్యనారాయణ, బి.మాధవరావు కె ప్రభాకర్ బోయిని అనిల్ కుమార్, శోభ దానియేల్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా శిబిరాన్ని అధికారులు తొలగించడం అప్రజాస్వామికం

పాడేరు,సెప్టెంబర్25, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా,పాడేరు మండలం ఐటిడిఏ కార్యాలయం ఎదుట ఆదివాసీ ఉద్యోగులు సమస్యలపై చేపట్టిన దీక్షా శిబిరాన్ని అధికారులు తొలగించడం అప్రజాస్వామికమైనదని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ రమణారావు దొర, జేసీపీ స్టేట్ చైర్మన్ మొట్టడం రాజబాబు జేఏసీ ముఖ్య సలహాదారులు సోనాయి గంగా రాజు పేర్కొన్నారు. ప్రతి సాధారణ పౌరుడు నుంచి ఉద్యోగిని ఉద్యోగులు తమ హక్కులపై భంగం కలుగుతుంటే ప్రశ్నించే హక్కు ఉంటుందని ఆదివాసి జేఏసీ తెలిపారు. అనేకమార్లు అధికారులతో తమ తమ సమస్యలను పరిష్కరించాలని అడిగినప్పుడు సమస్యలను పట్టించుకోకుండ పెడచెవిన పెట్టిన యెడల ఉద్యమాలు ధర్నాలు, దీక్షలు చెయ్యవలసి వచ్చిందన్నారు. గత మూడు రోజుల నుంచి దీక్ష శిబిరం కొనసాగుతున్నప్పటికీ ఉద్యోగులు ఆధ్వర్యంలో దీక్ష శిబిరాన్ని రూపంలో లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని, సమన్వయంతో చర్చించి సమస్యలు తీర్చే అధికారులలో అస్సలు ఉద్యమాలే చెయ్యకూడదు అనే స్పందలో దీక్ష శిబిరాన్ని తొలగించడం దుర్మార్గపు చర్యగా ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ పేర్కొంది. ఏజెన్సీలో ముఖ్యంగా ఉద్యోగులు భోగోళికంగా సాంకేతికంగా అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఉన్నత అధికారులు క్రింది స్థాయి ఉద్యోగిని ఉద్యోగులతో ముఖ్యంగా సమన్వయంగా పరస్పర సహకారంతో కొనసాగితే తప్ప ఏజెన్సీలో అభివృద్ధి సాధ్యం కాదని ముఖ్యంగా ఏజెన్సీలో విద్యాసంస్థలు అభివృద్ధి కావని అధికారులకు ఆదివాసీ జేఏసీ హితవు పలికింది. జేఏసీ వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు జేఏసీ ముఖ్య సలహాదారులు ఉన్నాయి. గంగరాజు తామర సురేష్, స్టేట్ మీడియా ప్రతినిధి బూడిదే సుమన్, జన్నాడి సూర్యనారాయణ, బి.మాధవరావు కె ప్రభాకర్ బోయిని అనిల్ కుమార్, శోభ దానియేల్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల అరెస్టులు అమానుషం

### సి.పి.ఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ రావు అరెస్ట్ దారుణం

పాడేరు,సెప్టెంబర్25, ప్రభాతవార్త

అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని ఉద్యోగ సంఘాలు ఐక్యంగా విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేయడానికి వస్తున్నవారిని ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించడాన్ని సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స తీవ్రంగా ఖండించారు. వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు, తరువాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, వైసిపి ప్రభుత్వం హామీలిచ్చి మాట తప్పింది. ధర్నాకు అనుమతి కోరినా పోలీసులు నిరాకరించారు. పైపెచ్చు విజయవాడ వస్తున్న అంగన్‌వాడీలను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించారన్నారు. కుటుంబ సభ్యులను పోలీసు స్టేషన్‌లలోకి తీసుకెళ్ళారనీ, విజయవాడలో రైల్వే స్టేషన్ నుండి వస్తున్న వందలాది మందిని అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లు, కళ్యాణమండపాల్లో నిర్బంధించడం అప్రజాస్వామికం. అంగన్‌వాడీ టీచర్స్ వెల్ఫేర్‌లకు మద్దతు తెలిపిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ రావును అరెస్ట్ చేయడం దారుణమన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబిరాణి, రాష్ట్ర నాయకులు ఎన్‌సిహెచ్.సుప్రజ, ట్రేడ్ యూనియన్ నాయకులు వి.ఉమామహేశ్వరరావు, ఐఎఫ్‌టియు నాయకులు పోలారి, ఎఐటియుసి నాయకులు ఓబులేసు తదితరులను ముందస్తు అరెస్టు చేశారు. అనేక మంది నాయకులను గృహ నిర్బంధం చేశారు. మహిళలనే విచక్షణ కూడా చూడకుండా పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తున్నారు. రోడ్డునపోయే ప్రజలను బస్‌స్టేషన్‌లు, రైల్వే స్టేషన్‌లలో సామాన్య ప్రజల్ని కూడా తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అంగన్‌వాడీలు, ఉద్యోగులు, కార్మికుల గొంతునొక్కడం పచ్చి నిరంకుశత్వం తప్ప మరొకటి కాదు. ప్రభుత్వ నిర్బంధాన్ని అన్ని పార్టీలు, సంఘాలు, ప్రజాస్వామికవాదులు ఖండిరచాలని కోరుతున్నాము. అరెస్టు చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ అసెంబ్లీ సమావేశాల్లో అంగన్‌వాడీల కోర్కెలను ఆమోదిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని అప్పలనర్స విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీల సమస్యలైనా పరిష్కరించాలి

పాడేరు,సెప్టెంబర్25, ప్రభాతవార్త



అంగన్వాడీల సమస్యలైనా పరిష్కరించాలని నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం అల్లూరి జిల్లా పిడి ప్రాజెక్టు డైరెక్టర్ ఆఫీస్ ముందు అంగన్వాడి కార్యకర్తలు ఆందోళనకు దిగారు. సమస్యలు విన్నవించుకోవటానికి విజయవాడ వెళ్తున్న అంగన్వాడీలకు గృహనిర్బంధాలు పోలీస్ బెదిరింపులతో ఎక్కడెక్కడ అడ్డుకున్నారని ఆరోపించారు. దీనికి నిరసనగా అల్లుడి జిల్లా పిడి ఆఫీస్ ముందు ఆందోళనకు దిగిన అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడిన చిన్నయ పడాల్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను మోసం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ అంగన్వాడీల కన్నా ఒక్క రూపాయి అయినా ఎగస్ట్రా ఇస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చింది జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. నిర్బంధలతో పోరాటాలని ఆపలేరని అన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయవలసిందేనని నిలదీశారు. అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మా సమస్యలతోపాటు కొత్త కొత్త యాప్ లుతీసుకొచ్చి మానసిక శోభకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడకక్కడ అరెస్టు చేసిన వాళ్లందర్నీ విడుదల చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా కన్వీనర్ అమర్ మాట్లాడుతూ అంగన్వాడీల సహనాన్ని పరీక్షించవద్దని హితవు పలికారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పిడి అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా నాయకులు అప్పలకొండ పడాల్. విజయ చిన్నారి అల్లూరి జిల్లా 11 మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములపై యాజమాన్యపు హక్కు గొప్పవరం

### రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



అసైన్డ్ భూములపై పేదలకు యాజమాన్యపు హక్కులు కల్పించడం అనేది గొప్ప వరమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఈ నిర్ణయంతో పేదల జీవితాల్లో కొత్త మార్పు, వెలుగులు రాబోతున్నాయని ఆమె అభివర్ణించారు. జగన్మోహన్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైనదని పేర్కొన్నారు. అసైన్డ్ భూములపై సోమవారం అసెంబ్లీలో జరిగిన చర్చ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల వారికి బాసటగా నిలుస్తూ వారికి చేయూత అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. భూములు లేని నిరుపేదలకు ఇచ్చే అసైన్డ్ భూములపై యాజమాన్యపు హక్కులు కల్పించడం అనేది చాలా గొప్ప విషయమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైనదని ఆమె తెలిపారు. రాష్ట్రంలో చాలామంది పేదవారికి అసైన్డ్ భూములు ఇవ్వడం జరిగిందనీ కానీ వారి అవసరాల నిమిత్తం క్రయవిక్రయాలు జరుపుకునే అవకాశం లేదన్నారు. 1977 అసైన్డ్ భూముల బదిలీ నిషేధ చట్టంలో నిబంధన వలన క్రయవిక్రయలు సాధ్యం కాలేదన్నారు. ఎటువంటి సవరణలు చేస్తే పేదవారికి ప్రయోజనాలు కలుగుతాయన్న ఆలోచనలతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, చీఫ్ కమిషనర్ సాయి ప్రసాద్ అధ్యక్షతన తాను కూడా ఇందులో భాగమై అనేక రాష్ట్రాల్లో అసైన్డ్ భూములకు కల్పించిన యాజమాన్య హక్కుల చట్టాలపై అధ్యయనం చేసిన అనంతరం 20 ఏళ్లు పాటు అసైన్డ్ భూముల్లో సాగుదారులుగా ఉన్నవారికి యాజమాన్య హక్కులు కల్పించే సవరణలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇది శాసనపరమైనటువంటి నిర్ణయమే మాత్రమే కాదని న్యాయ, సాధికారత, ప్రజా శ్రేయస్సు దిశగా వేస్తున్న శక్తివంతమైన ముందడుగు అని ఆమె అభివర్ణించారు. ఈ నిర్ణయంతో అసైన్డ్ భూములున్న రైతుల జీవితాల్లో గొప్ప మార్పు, వెలుగులు రాబోతున్నాయని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.

## సికిల్ సెల్ ఎనీమియా విద్యార్థుల్లో అవగాహన


పాడేరు,సెప్టెంబర్25, ప్రభాతవార్త



పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారిక సంస్థ డబ్ల్యుఈసి సంయుక్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సికిల్ సెల్ ఎనీమియా అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించడం అయినది. దీనిలో భాగంగా నోవర్తిస్ ఆరోగ్య పరివార్ రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ సతీష్ కపూర్ మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా అనేది వ్యక్తులకు వంశ పరింపరంగా వస్తుందని కానీ ఇది అంటువ్యాధి కాదని ఈ వ్యాధి ఆనవాలు కనిపించగానే ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే ఆకుకూరలు పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ వ్యాధి ఎక్కువ ఉందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, మహిళా సాధికారిక కన్వీనర్ అశ్విని రెడ్డి మాట్లాడుతూ ఈ సికిల్ సెల్ ఎనీమియా ఎక్కువగా మహిళల్లో ఉందని మరియు గర్భిణులలో బాగా అవగాహన కల్పించాలని అలాగే ఎన్ఎస్ఎస్ దత్తత గ్రామాలలో ప్రజలలో అవగాహన కల్పించాలని పి రమేష్ కుమార్ జి గౌరీ శంకర్రావు తెలియజేశారు. పి శంకర్రావు బి అమిత్ కుమార్ సిహెచ్ అచ్యుత్ యాక్టివేసి కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరులో దీక్ష చేస్తున్న దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

పాడేరు,సెప్టెంబర్25,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు మాజీముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పాడేరు కేంద్రంలో జరుగుతున్న రిలే నిరా హార దీక్షలు 17వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో జీ.కే.వీధి మండలం క్లస్టర్-2 జోన్ పంచాయితీలు గల యూనిట్ ఇన్చార్జి, బూత్ కన్వీనర్, మండల నాయకులు, కార్యకర్తలు పాడేరు మండలనాయకులు కార్యకర్తలు ముఖ్యఅతిథిగా, పరిశీలకు లు రాజమండ్రి నారాయణ, జీ.కే వీధి మండల ప్రెసిడెంట్ ముక్కలి రమేష్, ముర్ల కోటేశ్వరరావు (తెలుగు యువత అధ్యక్షులు జీకే విధి), వడేలు పాండురాజు, క్లస్టర్ ఇన్చార్జి, యూనిట్ ఇన్చార్జి గుంట బుజ్జి బాబు, అంపురంగి ఈశ్వరరావు, బూత్ కన్వీనర్ మొట్టడం. రాజబాబు, మొట్టడం. జోగి దొర, కొర్ర రాంబాబు, కొర్ర సుబ్బారావు, వంతల కృష్ణ, ఉల్లి గాంధీ, మాజీ ఎంపిటిసి రంగారావు, యామన శ్రీను, తగ్గి శ్రీరాములు, ఎస్‌టి సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం, ఐటిడిపి ఇంచార్జ్ బుద్ధ జ్యోతి కిరణ్, నాయకులు రొబ్బి రాము పాడేరు వైస్ ఎంపీపీ జీ శివకుమార్, మండల తెలుగు యువత అధ్యక్షులు డి.వెంకటరమణ (బుజ్జీ)రైతు సంఘం అధ్యక్షులు రేగం కొండబాబు, ఎస్‌టి సెల్ అధికార ప్రతినిధి కొట్టగుల్లి రమేష్ నాయుడు నాయకులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేసిన ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య

పాడేరు,సెప్టెంబర్25, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా అరకు నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం జనసైనికుల క్రియాశీలక సభ్యత్వ కిట్లు అరకు జనసేనపార్టీ నాయకులు కొన్నేడి లక్ష్మణ్ రావు, బంగరు రామదాస్‌లకు పాడేరు జనసేనపార్టీ కార్యాలయంలో అందించిన జనసేనపార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళి కృష్ణ, అశోక్ జన సైనికులు పాల్గొన్నారు.

## అక్టోబర్ ఒకటి నుండి జగనన్న ఆరోగ్య సురక్ష

### వాలంటీర్లు తప్పనిసరిగా సేవలందించాలి -తహశీల్దార్, ఎంపిడిఓలదే కీలక పాత్ర : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, సెప్టెంబర్25, ప్రభాతవార్త



అక్టోబర్ ఒకటవ తేదీ నుండి 45 రోజుల పాటు నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరాలు ప్రణాలికా బద్దంగా, ఫక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ దిశగా ప్రతి వ్యక్తీ ఆరోగ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఇంటింటి సర్వే జరుగుతోందని, తద్వారా ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా బిపి, షుగర్, పరీక్షలు నిర్వహించి తగు మందులు అందజేయాల న్నారు. అదే విధంగా క్రానిక్ వ్యాదులైన కేన్సర్, గుండె పోటూ, కిడ్నీ సమస్యలు లాంటివి గుర్తించి ఆయా మండలాలలో నిర్వహించే వైద్య శిభిరాలకు తరలించి స్పెషలిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స అందించాలని, అవసరమైతే ఉన్నత ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అందుకు అవసరమయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. ఇందులో తహసిల్దార్లు, ఎంపిడిఓలు కీలక పాత్ర వహించాలని సూచించారు. ఇంటింటి సర్వేలో వాలంటీర్లు పాల్గొనటం లేదని తన దృష్టికి వచ్చిందని, వాలంటీర్లు తప్పనిసరిగా పాల్గొనే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని ఎంపిడిఒలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా మన జిల్లాలో రక్త హీనతతో బాధ పడేవారు, పౌష్టికాహార లోపంతో భాద పడేవారు, ఎక్కువగా ఉన్నారని వారిని గుర్తించి వైద్య శిబిరాలకు తరలించి చికిత్స అందించాలని కోరారు. ఇంటింటి సర్వే రెండు బృందాలుగా నిర్వహించాలని, ప్రతి ఇంటినీ తప్పని సరిగా కవర్ చేయాలని సూచించారు. అదేవిధంగా వైద్య శిభిరాల నిర్వహణకు తగు స్థలం సమయం గుర్తించి రెండు, మూడు రోజుల ముందుగా ఆయా గ్రామాలలో విస్తృత ప్రచారం గావించాలని ఆదేశించారు. ముఖ్యంగా జగనన్న ఆరోగ్య శిభిరం కేవలం వైద్య శాఖకు చెందినదిగా భావించవద్దని, ఇందులో స్త్రీ, శిశు సంక్షేమం, విద్యా శాఖలు కూడా పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. ఎటువంటి గ్యాప్‌లను సాహించబోనని హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రాలలో, పాఠశాలలలో బరువు తక్కువ, రక్త హీనత, ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి వారిని కూడా వైద్య శిభిరాలకు తరలించి చికిత్సలు అందించాలన్నారు. ప్రతి మండలానికి కనీసం ఇద్దరు ప్రత్యేక వైద్య నిపుణులు విధులు నిర్వహిస్తారని, వారి ఫోన్ నంబర్లను ఆరోగ్య కేంద్రాల వైద్యాదికారులకు షేర్ చేయాలని డిఎంహెచ్ఓకు ఆదేశించారు. జిల్లాలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలన్నారు. దిగువ మాదాపుట్టులో నేడు పైలట్ ప్రోగ్రాం జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ ఒకటి నుండి 45 రోజుల పాటు 290 జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిభిరాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. నేడు (మంగళవారం) దిగువ మాదాపుట్టు లో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిభిరాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద నిర్వహిస్తామని, తద్వారా లోపాలు, లోటు పాటులు తెలుసుకుని వాటిని అధిగమించటానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఈ వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈసమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ బాష, రాష్ట్ర నోడల్ అధికారి డా.రమేష్ బాబు, డిసిహెచ్ఎస్ డా.కృష్ణారావు, టి.బినియంత్రణాధికారి డా.విశ్వేశ్వర నాయుడు, మండలాల నుండి తహశీల్దార్లు, ఎంపిడిఓలు, వైద్యాదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ కాఫీ కాన్ఫరెన్స్... అరకు కాఫీ మార్కెటింగ్‌కు వేదిక

### ఎంపి మాధవి, ఐటిడిఎ పిఓ అభిషేక్

పాడేరు,సెప్టెంబర్25,ప్రభాతవార్త



బెంగళూరులో జరుగుతున్న వరల్డ్ కాఫీ కాన్ఫరెన్స్... అరకు కాఫీ మార్కెటింగ్ కు ప్రత్యేక వేదిక గా నిలిచిందని పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి పేర్కొన్నారు. బెంగళూర్‌లో జరుగుతున్న ప్రపంచ కాఫీ సమావేశంలో ఐటిడిఎ, జిసిసి ఏర్పాటు చేసిన కాఫీ పెవిలియన్‌ను ఎంపి మాధవి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ప్రారంభించారు. ఎంపి మాట్లాడుతూ బెంగళూరు మహారాణి కోటలో ప్రపంచ వ్యాప్తంగా 80 దేశాల ప్రతినిధులు పాల్గొన్న వరల్డ్ కాఫీ కాన్ఫరెన్స్‌కు ఆంధ్రప్రదేశ్ నుండి పాడేరు ఐటిడిఎ, జిసిసి పాల్గొనడం శుభ పరిణామమని, అరకు కాఫీ ప్రపంచ వ్యాప్తంగా అందరికీ పరిచయం చేయటంతో పాటు కాఫీ మార్కెటింగ్‌కు విస్తృత అవకాశాలు లభిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకుని అరకు కాఫీని ప్రపంచ స్థాయిలో మార్కెటింగ్ చేయాలని ఎంపి సూచించారు. అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేయటానికి ఈ వేదికను ఉపయోగించుకోవాలని, అల్లూరి జిల్లాలో కాఫీ పంటను విస్తృత పరిచే దిశగా రైతులు ముందుకు వస్తే వారికి ప్రోత్సాహం అందిస్తామని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్, జనరల్ మేనేజర్ యూస్తఫ్, కాఫీ డిడి రమేష్, ఎడి అశోక్, మాజీ మంత్రి మణికుమారి, చింతపల్లి మాక్స్ ప్రతినిధులు, సుమారు 150 మంది కాఫీ రైతులు పాల్గొన్నారు.

## వంజంగి హిల్స్ మొదలైన పర్యాటకుల తాకిడి

పాడేరు,సెప్టెంబర్25, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి హిల్స్ మేఘాలను, మేఘాల నుంచి వచ్చే సూర్యోదయం దృశ్యాలను, దీవులను తలపించేలా కనిపించే ప్రకృతి అందాలను తిలకించడానికి పర్యాటకులు తాకిడి వంజంగి హిల్స్ మొదలైంది. సోమవారం తెల్లవారు జామునే పర్యాటకులు వంజంగి చేరుకుని ప్రకృతి అందాలను తిలకిస్తూ ఎంజాయ్ చేశారు.

## కరెంటు ఉంటేనే నీరు- లేదంటే తప్పని అవస్థలు

### రింతాడ ప్రభుత్వ పాఠశాల బాలికల కష్టాలు- పట్టించుకోని అధికారులు -పాఠశాల యాజమాన్యం తీరుపై మండిపడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



హంగులు ఆర్భాటాలతో నాణ్యమైన విద్యా వసతితో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా దూసుకుపోతున్నాయని నాయకులు ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారు తప్ప గిరిజన ప్రాంతాలలో అనేక పాఠశాలలో కనీస వసతులు కరువైన పరిస్థితిని నాయకులు అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జీకేవీధి మండలంలో రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నీటి ఇబ్బందులు తప్పడం లేదు. ఆదివారం సాయంత్రం నుంచి పాఠశాలకు కరెంటు లేకపోవడంతో నీరు కట్ అన్నట్లుగా అక్కడ పరిస్థితి నెలకొంది. పాఠశాల ప్రాంగణంలో కనీస బోర్లకు మరమ్మత్తులు చేయకపోవడంతో విద్యార్థుల కాలకృత్యాలకు పాఠశాల బయట వెళ్లి బకెట్లతో నీరు మోసుకో రావలసిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయంగా హ్యాండ్ పంప్ బోర్లు ఏర్పాటు చేయకపోవడంతోనే విద్యార్థులు గ్రామంలో ఉన్న ఊటగడ్డపై ఆధారపడాల్సి వస్తుంది. ఊటగడ్డ నుంచి నీళ్లు తీసుకెళ్లి వంటకు, విద్యార్థుల కాలకృత్యాలు తీర్చుకునే పరిస్థితి అధికారుల నిర్లక్ష్యమేనని వాపోతున్నారు. తమ పిల్లలకు అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానికి పూర్తి బాధ్యత పాఠశాల యాజమాన్యమే వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలలో హ్యాండ్ పంప్ బోర్లు ఉన్నప్పటికీ కనీస మరమ్మతులు చేయకపోవడంతోనే విద్యార్థులు ఊట గడ్డలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్కూల్ యజమాన్యం, అధికారులు చొరవ చూపి కరెంటు మోటార్ బోర్లకు ప్రత్యామ్నాయంగా హ్యాండ్ పంప్ బోర్ల నిర్మాణానికి చొరవ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు జీకేవీధి మండల చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు మడపల సోమేష్ కుమార్ కోరారు.

## మావోయిస్టు వారోత్సవాలతో విస్తృతంగా తనిఖీలు

### అనుమానిత ప్రదేశాలలో జాగిలాలతో అణువణువున జల్లెడ పడుతున్న పోలీసు బలగాలు

గూడెంకొత్తవీధి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసులు ఆంధ్ర ఒరిస్సా బోర్డర్‌ను జల్లెడ పట్టి ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసు బృందాలు చర్యలు చేపట్టాలని అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలలో భాగంగా జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ఎస్ఐ అప్పలసూరి నేతృత్వంలో జీకేవీధి మండల పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పేదవలస నుండి గరికబంద వరకు ఉన్న రహదారులను బాంబ్ స్క్వాడ్ మరియు స్నైపర్ డాగ్ సహాయంతో కల్వర్టులను, వంతెనాలను క్షుప్తంగా పరిశీలించి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జీకేవీధి పోలీసులు మాట్లాడుతూ ప్రాంతాలలో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే లేదా ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే జీకేవీధి పోలీసు వారికి సమాచారం అందించాల్సిందిగా కోరారు.

## మోతూగూడెంలో 5లక్షల విలువ చేసే గంజాయి పట్టివేత

మోతుగూడెం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త



మోతుగూడెం ఎస్సై గోపాలరావు తెలిపిన వివరాల ప్రకారంగా వాహనాలు తనికి చెస్తుండగా సిఫ్ట్ డిజైర్ ఎపి 31 బివి9009 కారులో తరలిస్తున్న 3 కేజిల గంజాయిని ఇరువురు మట్టి ప్రవిణ్ వై సాయిలను అదుపులోకి తీసుకున్నామని అదే సమయంలో వచ్చిన బోలేరో కెఎల్ 07 బిజి 4217లో100 కేజిల గంజాయి తరలిస్తున్న కేరళ రాష్ట్రంనకు తరలిస్తున్న అబ్దుల్ నిజాద్ మరియు మహమ్మద్ తపిక్యులను అదుపులోకి తీసుకుని విచారించగా ఒడిషా రాష్ట్రంలో కోనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో తెలిపారన్నారు. వాహనాలను షిజ్ చేసి నిందుతులను రంపచోడవరం కొర్టుకి తరలిస్తున్నట్లు తెలిపారు పట్టుబడిన గంజాయి విలువ సుమారుగా ఐదు లక్షలవరకు ఉంటుందన్నారు.

## శ్రీసంపత్ వినాయగర్ కమల గణపతిగా దర్శనం

7వ పేజీ తరువాయి..

శ్రీ గణపతి స్వామి వారు కమల గణపతిగా అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అభిషేకాలు ఉదయం 7గంటల నుంచి 12గంటల వరకు అభిషేకం బకింగ లేని వారికి సర్వదర్శనం ఉదయం ఆరుగంటల నుంచి 12గంటల వరకు కలదు, ఈ కార్యక్రమంలో వ్యవస్థపక ధర్మకర్త వ్యవ స్థాపక కుటుంబ సభ్యులు, దేవాలయం అర్చకులు పి మోహన్‌స్వామి సిబ్బంది, వేదపండితులు, నాదస్వర కళాకారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## త్వరలో మెట్రో రైలు ప్రాజెక్టు పనులకు శ్రీకారం

7వ పేజీ తరువాయి..

పనులకు శ్రీకారం చుడతారని సమాచారం. నాలుగు దశల్లో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట పనులు జరగనున్నాయి. మొదటి దశను గాజువాక నుంచి కొమ్మాది వరకు , రెండవ దశ గురుద్వారా నుంచి పాతపోస్టాఫీసు వరకు, మూడవ దశను తాటిచెట్లపాలెం నుంచి చిన్నవాల్తేరు వరకు, నాలగవ దశను కొమ్మాది నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు చేపట్టనున్నారని అధికార వర్గాలు అంటున్నాయి. ఇదీ ఇలా ఉండగా, నేషనల్ హిస్టరీ మ్యూజియం, సిగ్నేచర్ టవర్స్, కన్వెన్షన్ సెంటర్, కైలాసగిరి సైన్స్ సిటీ, భీమిలిలో వాటర్ పార్కు, కళావాణి ఇండోర్ స్టేడియం నిర్మాణ పనుల ప్రారంభానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు ఇచ్చారు.

## కోవిడ్ అనంతరం...

7వ పేజీ తరువాయి..

1830 మంది విద్యార్థులకు విదేశీ విద్యాదీవెన కింద సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించిందన్నారు. ఈ పథకం కింద కోటి నుంచి కోటి 25 లక్షల రూపాయలు వరకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఆయన చెప్పారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం పదిలక్షల నుంచి 15 లక్షల రూపాయలరకు మాత్రమే విదేశీ విద్య కోసం ఆర్థిక సహాయం ఇచ్చారన్నారు. స్కిల్ స్కాంలో తప్పు చేయకపోతే, సాక్ష్యలు లేకపోతే చంద్రబాబు, లోకేష్ సన్నిహితులు ఒక్కొక్కొరు విదేశాలకు ఎందుకు పారిపోతున్నారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల తర్వాత టీడీపిది పూర్తిగా పలాయనవాద మేనని ఆయన చెప్పారు. రాజమండ్రిలో చంద్రబాబు కుటుంబసభ్యుల పరామర్శలో సింపతీ ఏరులై పారేలా రక్తకట్టించడానికి డబ్బిచ్చి జనాన్ని తీసుకువస్తున్నారన్నారు. డబ్బు వెదజల్లితే ఏ పని అయిన జరిగిపోతుందని ఇప్పటికీ, ఎప్పటికీ గట్టిగా నమ్మే పార్టీ టీడీపీ అన్నారు. తేదేపా పునాదులే దోపిడిపైన ఏర్పడ్డాయని విజయసాయి రెడ్డి చెప్పారు.

## ప్రజాసామ్యంలో ...

జగదాంబ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

విశాఖ పోలీసులు ప్రజాస్వామ్యం గొంతునొక్కుతున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరు సావేశంలో పల్లాశ్రీనివాసరావు మాట్లాడుతూ శాంతియుతంగా చేస్తున్న నిరసనలకు కూడా పోలీసులు అడ్డుపడుతున్నారన్నారు. ప్రజాసామ్యంలో నిరసనల గొంతు నొక్కుతున్నారని విమర్శిం చారు. టిడిపి కార్యకర్త అయితే చాలు ఇంటి ముందు పోలీసు పహారలు పెడుతున్నారన్నారు. బీచ్‌లో మహిళా క్యాండిల్‌ర్యాలీ కోసం అనుమతి అడిగాం అనుమతి ఇవ్వకుండా నిన్న బీచ్‌లో పర్యాటకులుగా ఉన్నవారిని కూడా అరెస్టుచేసి తీసుకుని పోలీస్‌లు తీసుకువెళ్ళారని విమర్శించారు.పోలీసులు, అధికారులు ప్రవర్తిస్తున్న తీరుసమంజసమేనా అని ప్రశ్నించారు. వైసిపివల్లనష్టం జరిగితే ప్రశ్నిస్తే వారి మీద భౌతిక దాడులు చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేసారు.పదవులు కోసం పోలీసులు ఈ విధంగా ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని వరుసగా ఆరు రోజులు అరెస్టు చేసారన్నారు.తెలుగుదేశం నాయకులు ,కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన పోలీస్‌లపై ప్రైవేట్ కేసులు పెడతామని హెచ్చరించారు. చంద్రబాబు కడిగినముత్యంలా బయటికి వస్తారన్నారు.విశాఖలో ప్రజలు వైసిపికి గెలుపు ఇవ్వలేదని అందుకే సిఎం జగన్ విశాఖను అడ్డాగాచేసుకుని అణగదొక్కాలని చూస్తున్నారన్నారు.

## త్వరలో ఏయూలో ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్సిటీలో త్వరలో 528బోధనా సిబ్బందిని అత్యంత పారదర్శకంగా నియమించ నున్నామని వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి వెల్లడించారు. ఆయన ఏయూ కన్వెన్సన్ సెంటర్లో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వర్సిటీలో 1993వ సంవత్సరం నునంచి నేటి వరకు బోధనా సిబ్బంది నియామకం జరగక పోవడంతో అరకొరగా వున్న 190మంది సిబ్బందితోనే విద్యార్థులకు తరగతులు బోధిస్తున్నామన్నారు. దీన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఏయూకకు 528మంది బోధనా సిబ్బంది నియామకానికి అనుమతి ఇచ్చిందన్నారు ఈనియామక ప్రక్రియ కు సంబంధించిన నోటిఫికేషన్ను వారం రోజుల్లోనే విడుదల చేస్తామన్నారు. ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్ రోస్టర్ను పాటిస్తూపూర్తి పారదర్శకంగా ఇంట్యూకి 1.4నిష్పత్తి లో ఎంపిక చేస్తామన్నారు. దీనికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల జరిగిన 87నుంచి 90వ రకు గల 4స్నాతకోత్స వాలనుఒకే సారి ఈనెల 9 న విజయవంతంగా నిర్వహించామన్నారు. దీనికి వర్సిటీ ఛాన్సలర్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరై పట్టాలు ప్రధాన చెయ్యడం ఆనందంగా వుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో స్నాతకోత్స వాన్ని విజయవంతం చేయడంతో పాటుగా దాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడంతో అదిక సంఖ్యలో ప్రజలు వీక్షించారన్నారు. మరో రెండు 91, 92 స్నాతకోత్స వాలను ఈ ఏడాది డిసెంబర్లో నిర్వహిస్తామన్నారు. ఆ తరువాత వచ్చే స్నాతకోత్స వాలన్నీ ఆలస్యం చెయ్యకుండా ప్రతి సంవతసరం నిర్వహిస్తామన్నారు. విద్యా ఉపాది రంగాల్లో తమ వ ర్సిటీ ప్రగతిని గమణించిన ముంబయి సంస్థ తమకు మేకింగ్ ఇండియా ఎంప్లాయబుల్ అవార్డును ఇచ్చి గౌరవించిందన్నారు. వర్సిటీలోని ఇంజినీరింగ్ విద్యార్థులకు పారిశ్రామిక ఉపాధికి అవకాశమిచ్చే ఇండస్ట్రీయల్ ఫర్ డాట్ కామ్ విభాగాన్ని మొట్టమొదటిగా ప్రారంబించామన్నారు. దీని గుర్తించిన భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు ఏయూను సందర్శించి 4.5కోట్ల రూపాయల గ్రాంట్ను మంజూరు చేశారన్నారు. వర్సిటీలోని అన్ని కళాశాలల్లో అన్ని శాఖల్లో గల 95శాతం పైగా సీట్లు భర్తీ కావడం వర్సిటీ ప్రగతికి నిదర్శన మన్నారు. తమ వర్సిటీలో చేరిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రత్యేకంగా ప్లేస్మెంట్ అధికారిని నియమించి ఆ దిశగా కృషి చెయ్యడం తమ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈసమావేశంలో రిజిస్ట్రార్ కృష్ణమోహన్ వర్సిటీలోని వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం దరఖాస్తుల పరిష్కారం మరియు పలు విషయాలపై అధికారులతో జిలాల కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెంబుదాంకు వచ్చే అర్జీదారులు చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. అలాగే రీఓపెన్ అయిన అర్జీలు సంతృప్తి చెందని దరఖాస్తులు ఏపి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ అదికారులు సిబ్బంది ప్రజలకు సేవకులుగా భావించి జవాబుదారీతనంతో పని చేయాలని సూచించారు. వచ్చిన అర్జీలు నిర్ణిత గడువులోగా పరిష్కరించి బడాలని ఆదేశించారు ఏపి పోర్టల్ నందు పెండింగులో ఉన్న అర్జీలన్నింటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 269 విజ్ఞప్తులు అందాయి. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జీవిఎంసీ , ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టును సామాన్య ప్రజలు సైతం వ్యతిరేకిస్తున్నారు

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

చంద్రబాబు అరెస్టును సామాన్య ప్రజలు సైతం వ్యతిరేకిస్తున్నారని శాసన సభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి అన్నారు సోమవారం దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్ట ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ సోమవారం 32వ వార్డు లోని పూతివారి మాన్యం భీమ్‌నగర్ లో ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను ఇంటింటికి చెప్పే కార్యక్రమంలో భాగంగా పర్యటించిన ఆయనకు పలువురు మహిళలు తమ మద్దతును తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లిన 70ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తిని మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేయడం దారుణమని చెబుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల్ని కొనగోలు చేసి ఆధికారం చేజిక్కించుకుందామని ప్రతిపక్ష పార్టీల నాయకుల అరెస్టు చేసి బై భ్రాంతులకు గురిచేస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు బయటకు రాలేరనే భ్రమ లో జగన్ రెడ్డి ఉన్నాడని అన్నారు. ఆ ధీమాతోనే జగన్ ముందుకెళ్తున్నాడని రాబేయే ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా బుద్ది చెప్తారని బాబ్జిఅన్నారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు దుర్గారెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి గణగళ్ళ సత్యదానన్న సత్యనారాయణ, దుర్గారావు శ్రీనివాస్ రెడ్డి, సాయిరెడ్డి నేల వతి తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలుష్య నిర్మూలనకు సహకరించండి

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

కాలుష్య నిర్మూలనకు అందరూ సహకరించాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి నగర ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం ఆమె నగర కాలుష్య నిర్మూలనలో భాగంగా తమ క్యాంపు కార్యాలయం నుంచి ఎపిఎస్ ఆర్టీసీ బస్సులో జీవిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని డయల్ యువర్ మేయర్ జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని నగరంలో శబ్ద కాలుష్యం వాయు, కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రజలు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాన్ని ఉపయోగించాలని కాలుష్య రహిత వహనాలను వినియోగించాలని ప్రతి ఒక్కరు మొక్కలను పెంచాలని ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు జివిఎంసీ ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టేందని అందులో భాగంగా ప్రతి సోమవారం ఉద్యోగులతో పాటు అధికారు లు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే కాలుష్యం నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలు పరిశ్రమలు వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.

## మహాగణపతి హోమం నిర్వహించిన కెకె రాజు

7వ పేజీ తరువాయి..

ఉత్సవ కమిటీ సభ్యులు ఆళ్ల శివ గణేష్, అంబటి శైలేష్, రాజం రాజు వార్డు అధ్యక్షులు నీలి రవి, గుజ్జు వెంకటరెడ్డి పైడి రమణ, షేక్ జుబేర్ కె పి రత్నాకర్, దువ్వలపూడి శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనర్లు బులును జగదీష్, అమర్‌రెడ్డి, మురళీకృష్ణరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు నూకరాజు పైడి శ్రీను, ప్రసాద్ కోడూరి సుశీల, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సచివాలయం కన్వీనర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణాలలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవు : కలెక్టర్

### రూ.4 కోట్ల 31 లక్షల వ్యాయంతో నూతిబంధ నుండి రెయిన్ గేజ్ వరకు

### నిర్మాణ రహదారిని పరిశీలించిన అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

జీకే వీధి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

రహదారుల నిర్మాణంలో గుత్తేదారులు నిర్లక్ష్యంగా నాణ్యత లేకుండా నిర్మాణాలు జరిపితే చర్యలు తప్పవని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన గూడెంకొత్తవీధి మండలంలో నాలుగు కోట్ల 31 లక్షల వ్యయంతో నిర్మాణమవుతున్న నూతిబంధ నుండి రెయిన్ గేజ్ వరకు పది కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి రహదారి పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అధికారులిచ్చిన అంచనాల ప్రకారంగానే నిర్మాణాలు జరగాలని సూచించారు. మెరుగైన మెటీరియల్‌తో రహదారుల నిర్మాణాలు చేపట్టాలని గుత్తేదారులకు సూచించారు. అనంతరం నూతిబంధ నుండి జీకేవీధి వరకు అస్తవ్యస్తంగా ఉన్న రహదారిని పరిశీలించి రహదారి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల నిర్మాణంలో జాప్యం లేకుండా సకాలంలో పనులు పూర్తిచేసే విధంగా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలన్నారు. మారుమూల గ్రామాలలో సైతం రహదారుల నిర్మాణంలో ఆలస్యం లేకుండా రహదారి మంజూరైన ప్రాంతాలకు పనులు వేగవంతం చేయుటకు అధికారులు చొరవ చూపలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఆర్ అండ్ బిఈఈ, ఆర్ అండ్ బి ఏఈ ఎస్ఐ అప్పల సూరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



యలమంచిలి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష 13 రోజులో భాగంగా యలమంచిలి నియోజకవర్గ నాయకులుచే జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు హాజరయ్యారు. మాజీ ఎంపీ పప్పల చలపతి రావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి చంద్రబాబునాయుడుపై అవినీతి మరక అంటించాలని ఈ ప్రభుత్వం చూస్తుందని, చంద్రబాబు నాయుడు ఆయన జీవితంలో అవినీతి ఎక్కడ ఆస్కారం ఇవ్వలేదని, నీతిగా నిజాయితీగా పరిపాలన చేశారని అలాంటి వ్యక్తిని అన్యాయంగా అక్రమంగా ఇరికించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ మా అధినేత, తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విజన్ గల నాయకుడని, యువతకు ఉద్యోగాలు కల్పనా భాగంగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని తీసుకొచ్చారు తప్ప, మీలా,మీ ప్రభుత్వంను అడ్డం పెట్టుకొని కోట్లు సంపాదించలేదని, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం చంద్రబాబు నాయుడు, అలాంటి మచ్చలేని వ్యక్తిని అరెస్టు చేస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు బయటకు వచ్చి ఉద్యమాలు చేస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం తన తప్పును తెలుసుకొని బేషరతుగా విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజన రమేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులురి విజయబాబు, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి కసిరెడ్డి ప్రసాద్, టౌన్ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, వసంతవాడ దిన్ బాబు, దొడ్డి శ్రీనివాసరావు, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కొఠారు సాంబ, టౌన్ సెక్రెటరీ ఆడారి రమణబాబు, జనసేన పార్టీ నాయకులు బొద్దపు శ్రీనివాసరావు, రాజాన సోమునాయుడు, క్లస్టర్ ఇంచార్జీలు ఆదిమూర్తి, శ్రీనివాసరావు, కరణం రవి, పండూరి శ్రీనివాసరావు, యల్లపు శ్రీను, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవం



చింతూరు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవం ఘనం గా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభకు అధ్యక్షత వహించిన ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. హారతి మాట్లాడుతూ 1969 సెప్టెంబర్ 24న జాతీ య సేవా పథకం ప్రారంభించబడి నేటికి 54సం.కు పైగా సామజిక సేవలో ఏంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిందన్నారు. సామజిక సేవా భావంతో విద్యార్థులు బాధ్యతగా మెలగాలని, విద్యార్థి దశనుంచే సేవాదృక్పదాన్ని అలవార్చుకోవాలన్నారు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయన్నారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన వాక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి వెంకట్రావు ముల్లి శేఖర్ కె శకుంతల డాక్టర్ వై పద్మ అప్పనమ్మ కె శైలజ శ్రీదేవి సిహెచ్ రాజాబాబు కె శ్రీలక్ష్మి ఆర్ మౌనిక పి గౌతమి జి సాయికుమార్ పి ఏడుకొండలు అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## సుధారాజు సోదరులను అభినందించిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ...

నక్కపల్లి, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త



మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికొన్నత కళాశాలకు బాలికల అవసరాలను గుర్తించి టిఫిన్‌కు అవసరమైన గ్రైండర్ను అందజేసిన ఇందుకూరు సుధా రాజు, రవిరాజు సోదరులను ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలు అభినందించారు. ప్రతిరోజు టిఫిన్ పెట్టేందుకు 250 మంది పిల్లలకు అవసరమైన పప్పు రుబ్బుకునే గ్రైండర్ లేక నెల రోజులుగా ఇబ్బంది పడుతున్న పరిస్థితులను గుర్తించిన నానాజీ సుదారాజు, రవిరాజుల దృష్టికి తీసుకువెళగా స్పందించిన వారు ముందుకొచ్చి 20000 రూపాయలు విలువచేసే గ్రైండర్ను అందజేశారు. ఈ మేరకు సోమవారం ఈ గ్రైండర్ను ఎంపీపీ, వైస్ఎంపీపీల చేతుల మీదుగా ప్రిన్సిపాల్ సలీమా ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇదిలా ఉండగా ఎస్.రాయవరం మండలం అడ్డు రోడ్డుకు చెందిన ఎంబి షాపింగ్ మహల్‌కి చెందిన నాగేశ్వరరావు మిక్సర్‌ను కళాశాలకు అందజేశారు. వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ఉన్నారు.

## వేంపాడులో భారీ అన్న సమారాధన...



నక్కపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని, వేంపాడు గ్రామం శెట్టి బలిజ వీదిలో గణపతి నవరాత్రులు సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమంను పెద్ద ఎత్తున సోమవారం నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ నిర్వహించిన అన్న సమారాధనలో పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు (బంగారు రాజు), వార్డు సభ్యులు అయినంపూడి సురేష్ రాజు, పాము నాగేష్, సర్పంచ్ కుమారుడు సూర్యనారాయణ, శెట్టిబలిజ యూత్ కమిటీ సభ్యులు, సంతర్పణలో పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్స్ ప్రతిపాదనలపై భగ్గుమంటున్న గ్రామస్తులు....

నక్కపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట సమీపంలో ఉన్న గ్రామాలను ఆనుకొని ప్రతిపాదన సిద్ధం చేసిన బల్క్ డ్రగ్స్ సెంటర్‌ను వ్యతిరేకిస్తూ చుట్టుపక్కల గ్రామాల మత్స్యకారులు ప్రజలు నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ మేరకు మండలంలోని అమలాపురం గ్రామంలో సోమవారం గ్రామ ప్రజలందరూ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తానటున్న ప్రమాద కరమైనటువంటి రసాయన పరిశ్రమలు బల్క్ డ్రగ్స్ కంపెనీస్‌ని మా దగ్గర ఏర్పాటు చేయడానికి వీళ్ళు లేదని నినాదాలు చేశారు. ఎక్కడో తిరస్కరించిన బల్క్ డ్రగ్స్ కంపెనీస్ ఎక్కడ నెలకొల్పాలని చూస్తేని అడ్డుకుంటామని ముక్తా కంఠంతో గ్రామ పెద్దలు తీర్మానం చేశారు. అవసరం అయితే ప్రాణాలైనా అర్పిస్తామని ఈ కంపెనీ రావడానికి వీల్లేదని మండల ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిచడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఇక్కడ రసాయన పరిశ్రమలు ఏర్పాటు చేయడం వలన ఇక్కడ బ్రతుకుతున్నటువంటి మత్స్యకారులు, శెట్టిబలిజలు వారితోపాటు అన్ని వర్గాలకు చెందిన వారికి జీవనోపాధి కూడా దెబ్బ తింటుదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు.

## విశాఖలో వరుస హత్యలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో వరుస హత్యలు భయాందోళన రేపుతున్నాయి. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న తనంలోనే వ్యసనాలకు బానిసయ్యి, స్థానిక రౌడీ షీటర్‌ను ఆదర్శంగా తీసుకున్న ఓ బాలుడుని సిగరెట్ కోసం తన తోటి స్నేహితులు గొంతుకోసి హతమార్చిన ఘటన జరిగిన మరోసటి రోజు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ హత్య సంఘటన కలకలం నెలకొంది. ఈ ఘటన జరిగి గంటల వ్యవధిలోనే ఆదివారం అర్ధరాత్రి ఓ యువకుడ్ని తోటి స్నేహితుడే మేడపై నుంచి తోసి హతమార్చాడు. దీంతో మరోసారి విశాఖ ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నాను. పోలీసుల సమాచారంమేరకు సీతమ్మ పేట రాజేందర్ నగర్ కు చెందిన కిషోర్ (25) కోకో కోల సేల్స్ బాయిగా పనిచేస్తున్నాడు. రామాటాకీస్ ప్రాంతానికి చెందిన శివారెడ్డి మెడికల్ రిప్రజెంట్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరూ స్నేహితులు తరచూ వీరిద్దరూ కలిసి అర్ధరాత్రి మద్యం సేవిస్తూ ఉంటారు. శివారెడ్డి తన భార్య వేరొకరితో వివాహేతర సంభందం పెట్టుకొందని, దానికి తన స్నేహితుడు కిషోర్ సపోర్ట్‌గా నిలుస్తున్నాడనే అనుమానం పెట్టుకొన్నాడు. ఈ విషయమై తరచూ ఇద్దరికి గొడవలు కూడా జరుగుతూ ఉండేవి. ఇదిలా ఉండగా ఆదివారం రాత్రి కిషోర్ వినాయక నిమజ్జనంలో పాల్గొని ఇంటికి వెళ్లిపోయాడు. అదే సమయంలో దొండపర్తి ప్రాంతానికి చెందిన దయ అనే స్నేహితుడు కిషోర్ వద్దకు వచ్చి, రా మద్యం సేవిద్దాం అని పిలుచుకొని రామా టాక్స్‌లో ఉన్న శివారెడ్డి ఇంటికి తీసుకెళ్లాడు. అప్పటికే అక్కడ శివారెడ్డి, కిరణ్, మద్యం సేవిస్తున్నారు. వీరు నలుగురు కలిసి మద్యం సేవించారు. ఆ సమయంలో పాత గొడవలను మనసులో పెట్టుకొన్నశివారెడ్డి తన స్నేహితుడు కిషోర్ ను మాట్లాడాలని పక్కకు రమ్మని పిలిచాడు. దీంతో శివారెడ్డితో మాట్లాడడానికి వెళ్లిన కిషోర్‌ను మూడంతస్థుల మేడపై నుండి తోసేశాడు. ఒక్కసారిగా శబ్దం రావడంతో మిగిలిన వాళూ కిందకు వెళ్లి చూడగా కిషోర్ రక్తస్రావం మధ్య కొట్టు మిట్టాడుతున్నాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 6 గం.కు కిషోర్ మృతి చెందాడు.ద్వారకా పీఎస్ సిఐ సింహాద్రి నాయుడు నేతృత్వంలోని సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని నింతుదీని అదుపులోకి తీసుకొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రంలో రాక్షసి పాలన కొనసాగుతుంది : సిపిఎం జిల్లా కార్యదర్శి పి అప్పల నర్స



అరకులోయ,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో జగన్ రాక్షస పరిపాలన చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి పి అప్ప నర్సయ్య అన్నారు. సోమవారం అంగన్వాడి ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ఖండిస్తూ అంగన్వాడీలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. ఎన్నికల్లో జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలుకై న్యాయమైన డిమాండ్ కై ఉద్యమిస్తుంటే, మహిళలను కూడా చూడకుండా రాక్షసత్వంగా పోలీసులు చేత ఉద్యమాన్ని అణిచివేస్తున్నారని అన్నారు. అంగన్వాడీ చేస్తున్న పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. కార్మికులు సమస్యలు పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ప్రతిపక్షం టిడిపి, వైసిపి, బిజెపి, వీరి వైఖరి కూడా కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని ఒక్క వామపక్షాలే కార్మికులకు అండగా ఉంటున్నాయని చెప్పారు. ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు అసెంబ్లీ, పార్లమెంట్‌లో మాట్లాడకపోవడం విచారకరమని అన్నారు. భవిష్యత్తులో పోరాడే వ్యక్తుల్ని అసెంబ్లీకి పార్లమెంట్‌కి పంపించాలని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీలు ఉద్యమానికి వెళుతుంటే నేరం చేసిన వాళ్ళుగా పోలీసులు అక్రమంగా నిర్బంధించి పోలీస్ స్టేషన్లో పెడుతున్నారని, ఇది ఎంత వరకు సమంజసమని అన్నారు. అంగన్వాడీలు పోరాటాన్ని అనిచివేస్తే రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జయ మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి మహిళా సంఘం అండగా ఉంటుందని ఎన్ని నిర్బంధాలు వచ్చినా ఎదురుద్దీ పోరాడే చరిత్ర అంగన్వాడి సంఘానికి ఉందని అన్నారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దుర్గా నాగమ్మ అధ్యక్షతన జరిగింది. సిఐటియు అరకు వ్యాలీ మండల కార్యదర్శి జె. భగత్ రామ్, అంగన్వాడి నాయకులు పి వెంకటలక్ష్మి, కళావతి, లక్ష్మి, కొండమ్మ, సత్యవతి, మంజుల, నిర్మల పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ రోడ్డులో ఘనంగా అన్న సమారాధన



అరకులోయ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన అరకులోయ పట్టణంలోని ఎస్‌బిఐ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద సోమవారం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సురేష్ పాత్రో ఆధ్వర్యంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అరకులోయ పట్టణానికి చెందిన వారే కాకుండా ఎండపల్లి వలస, అరకు, పప్పుడు వలస, చొంపి తదితర గ్రామాలకు చెందిన భక్తులు కూడా అన్న సమారాధన కార్యక్రమానికి తరలివచ్చి ప్రసాదం స్వీకరించారు. సుమారు 4 వేల మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దర్శించుకుని, ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ పాణిగ్రహీ, కొల్లా రమేష్, జగదీష్ పాత్రో, కాపుగంటి సాకేత్, కిరణ్, కస్తూరి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయ చేరుకున్న సిపిఎం బైక్ యాత్ర



అరకులోయ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థ పరిరక్షణకై సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న బైక్ యాత్ర సోమవారం అరకులోయకు చేరుకుంది. ఈ నెల 20న ప్రారంభమైన బైక్ యాత్ర సాయంత్రం 5గం.ల సమయంలో అరకులోయకు చేరుకుంది. బైక్ యాత్ర సందర్భంగా స్థానిక దండకారణ్య కళాశాల ఆవరణలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రమాదేవి, కె లోకనాథంలు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం యువతి, యువకులు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్టీల్ ప్లాంటును అదాని, అంబానీలకు అమ్మి వేయాలని చేస్తున్న కుట్రను సాగినివ్వమని ఈ సందర్భంగా అన్నారు. విశాఖపట్నం కు ఆర్థిక కేంద్రమైన విశాఖ స్టీల్ ప్లాంట్, ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు ఉపాధిగా ఉందని, అటువంటి స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేసి ఉపాది రహిత విశాఖ చేయాలనే కుట్ర ను బట్టబయలు చేయాలని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుండి ఉక్కు రక్షణ యాత్ర సాగుతుందని అన్నారు. వచ్చేనెల 5వ తేదీన విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభతో ఈ కార్యక్రమం ముగుస్తుందని చెప్పారు. జాతీయ సంపదను కాపాడవలసిన ప్రభుత్వాలు రక్షించకుండా, బక్షించడానికి చూస్తుంటే అందుకు ప్రతిపక్షాలు కూడా సహకరిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఉక్కు రక్షణ యాత్ర నాయకులు బి జగన్, తిరుపతిరావు, భాస్కరరావు, పద్మ, సత్యనారాయణ, మన్మథరావు, రామ్మోహన్రావు కృష్ణారావు, సోమన్న, అల్లూరి జిల్లా కార్యదర్శి పి అప్పల నర్స, డి గంగరాజు, వి ఉమామహేశ్వరరావు, పోతురాజు, కే సురేంద్ర కె రామారావు, పి రామన్న, పి నాని బాబు, జి చిన్నబాబు పి బాలదేవ్, కే బుజ్జిబాబు, కే అప్పన్న, జీ బుజ్జి బాబు, వి వి జయ, కే మగ్గన్న కే జగన్నాథం, సహదేవ్, పి జోషి కె ధనలక్ష్మి, ఐసు బాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కావాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించిన సివేరి అబ్రహం



అరకులోయ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని గాలికొండ వ్యువ్ పాయింట్ వద్ద కొలువై ఉన్న అంజనేయ స్వామి గుడి వద్ద సోమవారం టిడిపి యువ నేత, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం ఆంజనేయ స్వామిని ప్రార్థించారు. ఉదయం అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావుతో కలిసి గాలికండ వ్యూ పాయింట్ ఆంజనేయ స్వామి గుడి వద్దకు చేరుకున్న అబ్రహం చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ పేద యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్య శిక్షణ ఇప్పించడమే చంద్రబాబు చేసిన నేరమా అంటూ ప్రశ్నించారు. ప్రజలలో తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక, వైకాపా ప్రభుత్వం చంద్రబాబు మీద అక్రమంగా కేసులు పెట్టినట్లు తెలిపారు. చంద్రబాబు ను వేంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువత కిల్లో దయానిధి, సురేష్, గొల్లొరి ప్రశాద్, పాంగి జాని, నవీన్, గెమ్మెలి వేంకట్ తదితరులు పాల్గొన్నారు

## గంగవరంలో భారీ అన్నసమారాధన



గాజువాక సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

గంగవరం 7స్టార్ స్పోర్ట్స్ యూత్ ఆధ్వర్యంలో బడి వారి వీధిలో సోమవారం వినాయక మహోత్సవాలు సందర్భంగా భారీ అన్నసమరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, నాయకులు తిప్పల దేవన్రెడ్డి, వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద రెడ్డి, బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసిగరావు, గల్లా శంకర్సాయిరాం, ధర్మాల శ్రీను, కేతా బాలకృష్ణ, 7 స్టార్ ప్రతినిధులు గంగవరం గోపి, బడి రా జన్న, చోడిపిల్లి నూకరాజు, బడి లక్ష్మణరావు, నెట్టెం మంగరాజు, పల్లేటి పోలయ్య, బడి సోములు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి తక్షణ సహాయం అందించిన మల్కాపురం సీఐ జీడీబాబు



ములగాడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

డాక్ యార్డ్ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైన ద్విచక్ర వాహదారునికి మల్కాపురం పోలిస్టేషన్ శాంతిభద్రతల విభాగం సిఐ జిడి బాబు తక్షణ సహాయం అందించి ప్రమాదబారి నుంచి రక్షించారు. సోమవారం రాత్రి మల్కాపురం పోలిస్టేషన్ పరిధిలో ద్వి చక్ర వాహనంలో డాక్‌యార్డ్ మీదుగా నగరానికి వెళుతున్న యువకుడు మార్గ మధ్యలో డాక్‌యార్డ్ వద్ద ప్రమాదానికి గురై కిందపడ్డాడు. స్టేషన్ నుంచి అటుగా నగరానికి వెళుతున్న మల్కాపురం సిఐ సంఘటనను చూసి బాధితునికి తక్షణ సహాయం అందించి రక్షణగా నిలిచారు. ప్రథమ చికిత్స అందించారు. ఏ సహాయం కావాలన్న తనని సంప్రదించాలని, ప్రమాద బహధితునికి భరోసా కల్పించి పంపించారు. మార్గంలో వెళుతున్నవారు ఇది చూసి సిఐ జీడీ బాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ పాత గాజువాక జంక్షన్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

గాజువాక సెప్టెంబర్ 25,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాతగాజువాక జంక్షన్లో సోమవారం క్యాండిల్ ర్యాలీ జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అరాచక పాలన నడుస్తుందని అన్నారు. వైసీపీ నాయకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు, 65వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొవిరి హరికృష్ణ, 64వ అధ్యక్షులు రట్టి వాసు, తెలుగు యువత నాయకులు నక్క సింహాచలం, దేవులపల్లి శ్రావణ్, నాయకులు మల్కపల్లి పెంటయ్య, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తమిరే శివప్రసాద్, మహిళా నాయకులు సమ్మిడి ఉమా, రాంబోయ్, సన్యాసమ్మ, సరోజినీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరుతూ..

విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ అందజేశారు 21వ వార్డు లో 80లక్షలతో శ్రీకనకమ్మ ప్రాంగణంలో ఏసీ కళ్యాణ మండపం నిర్మాణం 21వవార్డులో 25లక్షలతో శ్రీకనకదుర్గ అమ్మ వారి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం త్వరలో విశాఖ నుంచి పాలనా వ్యవహారాలు సాగిస్తామని సీఎం ప్రకటన పట్ల ధన్యవాదాలు తెలిపారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వివరించారు. ఆధునిక వసతలు కల్పనతో పాటు ఏసీతో ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిధిలో ప్రస్తుతం అమలు జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై కూలంకశంగా చర్చించారు. త్వరలో విశాఖనుంచే పరిపాలన వ్యవహారాలు నిర్వహిస్తామని సీఎం ప్రకటన పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్వాడీ కార్యకర్తల నిర్బంధం అమానుషం : సిపిఎం



వి.ఆర్.పురం,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

తమ న్యాయమైన హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని, ప్రభుత్వం పోలీసుల చేత నిర్బంధాలతో అడ్డుకోవటం అమానుష చర్య అని సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ఆరోపించారు. నిర్బంధాలతో పోరాటాలను, ఆందోళన ఎంతకాలం ఆపిని వేయలేరన్నారు. సోమవారం మండల కేంద్రం రేఖపల్లి లోని బొప్పెన భీమయ్య భవనంలో ఆ పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. సమావేశంలో మాట్లాడిన సత్యనారాయణ అంగన్వాడీ కార్యకర్తల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు మాట్లాడారు. అంగన్వాడీలు ఏవో గొంతెమ్మ కోర్కెలు కోరడానికి బయలుదేరలేదని, శ్రమకు తగ్గ గౌరవ వేతనం పెంచండి, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించమంటు పోరాడేందుకు బయలు దేరారా న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించి, వారికి రూ.26 వేల గౌరవ వేతనం ప్రకటించా లన్నారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు పంకు శ్రీరామమూర్తి, మండల నాయకులు వడ్డాది రమేష్, నాళ్లవరపు ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

పీఎం పాలెం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

26న మంగళవారం పెందుర్తి సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణంలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్టు మధురవాడ జోన్ 3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ (విశ్రాంతి న్యాయమూర్తి) సత్యనారాయణ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో వినియోగదారులు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

## లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి నగదు బహుమతి

పీఎం పాలెం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవంలో భాగంగా గత జూలై నెలలో జరిగిన కార్యక్రమంలో లక్కీ డ్రాలో గెలుపొందిన తాత్కాలిక గర్భ నిరోధక పద్ధతి, జి.జ్యోతి, కొత్తవలస, తాత్కాలిక పద్ధతి జనవసంతి వేయించుకున్న కె.భాగ్యలక్ష్మి, వేసెక్టమ వేయించుకున్న కె.జీవన్‌కుమార్ వారికి అదే విధంగా తాత్కాలిక గర్భనిరోధక పద్ధతి అంతర ఇంజక్షన్ చేయించుకున్న డి.సునీత, వారికి ఒక్కొక్కరికి రూ.5వేలు జిల్లా కలెక్టర్ వారి చేతులమీదుగా అందజేశారు. అదేవిధంగా జిల్లాలో పిపిఐయుసిడి వేసిన డాక్టర్ విభాగంలో డా.పి.ఉషి అగనంపూడి సిహెచ్‌సి నుండి ఎంపికయ్యారని వీరికి మొదటి బహుమతి రూ.7వేలు, రెండవ బహుమతిగా డా.వి.విజయకుమారి, విశాఖపట్నం రూ.5వేలు, అదేవిధంగా ఉత్తమ వేసెక్టమి సర్జన్‌గా ఎంపికైన డా.యుగంధర్, విశాఖపట్నం వారికి రూ.4వేలు అదేవిధంగా ఉత్తమ మోటివేటర్ ఆర్ఎంఎన్‌సిహెచ్ కౌన్సిలర్ జె.సత్యకుమారి, రూ.3వేలు డివిఎన్‌పిహెచ్ మహాలక్ష్మి, విరియా హాస్పిటల్ అగనంపూడి నుండి ఆర్ఎంఎన్‌సిహెచ్ కౌన్సిలర్ రూ.3వేలు అదేవిధంగా పి.వనిత కౌన్సిలర్ విశాఖపట్నం రూ.3వేలు, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు ఎక్కువ చేయించినందుకు గాను, ఎన్.నాగలక్ష్మి, బుచ్చిరాజుపాలెం, వి.వెంకటలక్ష్మి, పి.ఎం.పాలెం మరియు ఆశా కార్యకర్తలు బి.విజయ, పి.ఎం.పాలెం, ఎ.జయలక్ష్మి, నరవ ఒక్కొక్కరికి రూ.2,500 లు చెక్కుల రూపంలో ప్రశంసా పత్రములు, మెమెంటోలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారి సమక్షంలో జిల్లా కలెక్టర్ వారి చేతులమీదుగా ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా పండిట్ దీనదయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఘన నివాళులు

ముంచంగిపుట్టు, సెప్టెంబర్25, ప్రభాతవార్త



ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సేవా పక్షోత్సవాల సందర్భంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా, అరకు నియోజకవర్గం, ముంచంగి పుట్టు బీజేపీ కార్యాలయంలో అంత్యోదయ ప్రవచిత మహర్షి.. అఖండ భారత స్వాప్నిక ఋషి.. ఏకాత్మ మానవతా వాద సిద్ధాంత కర్త.. రాజకీయ దివినిలో శిఖరాగ్రం.. జాతీయవాద భావజాల అంతరార్థ.. శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నాడు వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సంతకరిబాబు మాట్లాడుతూ దేశంలో అట్టడుగు పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే బీజేపీ కేంద్ర ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గిరిజన ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు కావడం శుభపరిణామం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు కొర్ర సుబ్బారావు,గిరిజన మోర్చ అధ్యక్షులు వనుగు కర్రిబాబు, మహిళా మోర్చ అధ్యక్షురాలు ఆల్లూ శాంతి, కించాయి పుట్ శక్తి కేంద్ర ప్రముఖ్ ముక్కి సోమలింగం, జర్రెల కృష్ణ రావు, బీజేపీ కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## చలో విజయవాడ మహాధర్నా కార్యక్రమానికి మద్దతుగా ధర్నా



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగి పుట్టు మండలంలో (సిఐటియు మండల కార్యదర్శి) కె శంకర్ రావు ఆధ్వర్యంలో అంగన్వాడి సమస్యల పరిష్కా రానికై చలో విజయవాడ మహాధర్నా కార్యక్రమం మద్దతు గా సిఐటియు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ కార్యకర్తలు పాల్గొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక కళ్యాణ మండపం నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు భారీ ఎత్తున ర్యాలీతో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రధానమైన డిమాండ్, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్రంలో అంగన్వాడీ అందరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా గ్రాట్యుటీ 26000 వేతనం అమలు చేయాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని హెల్పర్స్ ప్రమోషన్లకు వయోపరిమితి 50సం.కు పెంచాలని ప్రమోషన్లను రాజకీయ జోక్యం అరికట్టాలి, మినీ సెంటర్లను మేన్ సెంటర్లుగా మార్చాలి, వర్కర్తో సమాన వేతనం ఇవ్వాలి, మినీ వర్కర్లకులు ప్రమోషన్లు ఇవ్వాలి, వైఎస్ఆర్ సంపూర్ణ మెను చార్జీలు క్వాంటిటీ పెంచాలి, అంగన్వాడి సెంటర్లకు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహార సరఫరా చేయాలి, పప్పు బియ్యం ఆయిల్ క్వాంటిటీ పెంచాలి సర్వీస్‌లో ఉండి చనిపోయిన కుటుంబాలలో ఒకరికి ఉద్యోగ అవకాశం ఇవ్వాలి, బీమా సౌకర్యం అమలు చేయాలి, అడ్డెస్ విధానం ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలి, నాణ్యమైన యాప్ అమ్మలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సుజాత ఈశ్వరి పద్మలత భవాని సత్యవతి రాధా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగాహా


## రంపచోడవరం, దేవిపట్నం మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ..

రంపచోడవరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని, యూనియన్, సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విజయవాడ సోమవారం ధర్నా చౌక్లో ధర్నాకు పిలుపు నివ్వగా, రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కరించ కుండా, పోలీసులను ఉపయోగించుకొని, నాయ కుల్ని, అంగన్వాడి మహిళల్ని, నోటీస్ లిచ్చి, గృహ నిర్బంధం చేసి, ఎక్కడపడితే అక్కడ అక్రమ అరెస్టులు చేసినందుకు, నిరసనగా, సోమవారం, రంప చోడవరం, దేవిపట్నం మండలంలో రంపచోడవరం సీఐటీయూ ఆఫీసు నుండి ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించారు, రంపచోడవరం ఐటీడీఏ ముందు, దేవిపట్నం పోలీస్ స్టేషన్, వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరంహాసీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.శాంతిరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలని, తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని చెప్పే నాలుగున్నర సంవత్సరాలైనా అమలు చేయలేదని, మాట తప్పిన సీఎం డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. అక్రమ అరెస్టుల ఆపాలని, అరెస్టు చేసిన నాయకులను బేసరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం, సమస్యల పరిష్కరించకపోగా, పోలీసుల చేత, ఉద్యమాన్ని అనచాలని, నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని, జగన్మోహన్ రెడ్డి దుర్మార్గంగా మహిళలను చూడకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. బ్రిటిష్ ప్రభుత్వానికి కన్నా దుర్మార్గంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,హా సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గ్రాడ్యుయేట్ అమలు చేయాలని, పెన్షన్హా సౌకర్యం అమలు చేయాలని, పేస్ యాప్పుహా రద్దు చేయాలని, ఆరు సంవత్సరాల నుండి బకాయిలు ఉన్నహాటిఏ, డిఎలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే అసెంబ్లీలో ముఖ్యమంత్రి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేకుంటేహా నిరవధిక సమ్మెలో పోతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇతపలి సిరిమల్లిరెడ్డి సీఐటీయూ జిల్లా నాయకులు కొమరం, చెల్లాయమ్మ. అంగన్వాడీ నాయకులు సుభద్ర రుక్మిని, అంగనివాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైస్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలు



గొలుగొండ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఏ ఎల్ పురం హై స్కూల్ విద్యార్థులకు హెల్త్ ఐ కేర్ ప్రాజెక్ట్ ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి నట్లు ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం తెలిపారు. కంటి వైద్యులు సిహెచ్ వంశీ కృష్ణ పాఠశాలలో 350 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలు అందజేశారు. దృష్టిలోపం ఉన్నవారికి ఉచితంగా మందులు కూడా అందించి చూపు పెరిగేందుకు జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు టి మాణిక్యం, వరలక్ష్మితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



రంపచోడవరం. సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహెచ్ శ్రీనివాస రావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో స్పందన కార్యక్రమం రంపచోడవరం ఏపీ ఓ జనరల్ నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహెచ్ శ్రీనివాస రావు మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే వారి ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈవారం సుమారు 40 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం మండలం కాకివాడ నుండి కొయ్యలగూడెం గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఈతపల్లి కాలువపై వంతెన ఏర్పాటు చేయాలని ఆకూరు పంచాయతీ సర్పంచ్ కత్తుల సరస్వతి. ఎంపీటీసీ నర్రి పాపారావు, ఎం. సీతన్నదొర, ఎస్ గంగన్న దొర దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం కుట్రవాడ పంచాయతీలోని ఇలివాడ గ్రామంలో మంజూరైన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ పనులు వెంటనే ప్రారంభించి నెట్వర్క్ సౌకర్యం ఏర్పాటు చేయాలని పాములేరు గ్రామ మాజీ సర్పంచ్ సార్ల మంగిరెడ్డి. కత్తుల సుగ్గి రెడ్డి పల్లాల పండురెడ్డి దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం గుజ్జుమామిడివలస పంచాయతీ పరిధిలో గ్రామాలలో గిరిజనులకు 10 ఎకరాలకు పైబడి భూములు ఉన్నావని రేషన్ కార్డులు వివిధ రకాలైన పింఛన్లు రద్దు చేయడం జరిగిందని వెంటనే రద్దు చేసిన పింఛన్లు రేషన్ కార్డులు తిరిగి మంజూరు చేయాలని జిఎం వలస గ్రామ పంచాయితీ సర్పంచ్ కారం లక్ష్మి, కారం వెంకన్న దొర దరఖాస్తు సమర్పించారు. అదేవిధంగా ఈ వారం భూములకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా రావడం జరిగిందని ఎపిఓ జనరల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్ రాజ్. డి.ఎస్ శాస్త్రి డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎండి యూసఫ్ సుబ్బయ్య పిఎఓ రాంబాబు సీనియర్ మేనేజర్ ముర్ల నాగ వెంకట రాజారెడ్డి ఎంపీడీవో హరికృష్ణ డాక్టర్ ఇందిరా డివిజనల్ సివిల్ సప్లై అధికారి సి.శ్రీహరి సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి యం.సావిత్రి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, చైతన్య. రాజేంద్ర బాబు శ్రీరామచంద్రమూర్తి పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాస్ ఏపీ ఈపీడీసీఎల్ డిఇ శ్రీనివాసరావు మలేరియా అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష బిల్వార్చన



మాడుగుల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాడుగుల మూడు రోజుల జంక్షన్లో శ్రీ బాల వినాయక యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలలో ఏకాదశి పరిష్కరించుకొని సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లక్ష బిల్వర్చన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. 68సం.గా ఇక్కడ సాంప్రదాయబద్ధంగా ప్రతి ఏడాది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది దానిలో భాగంగానే ఈ ఏడాది కూడా లక్ష బిల్వార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రధాన అర్చకుడు పట్టిసపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20 మంది గణపతి స్వాములు సహర్చనతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం నిర్విరామంగా సాగింది. గ్రామంలో గల అనేకమంది భక్తులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరై పూజాది కార్యక్రమాలను తిలకించి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈనెల 27న స్వామివారి అనుపు ఉత్సవము, 30న అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్టు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## దేశం 13వ రోజు దీక్షలో అర్ధనగ్న ప్రదర్శన



మాడుగుల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త

చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమంలో భాగంగా 13వ రోజు సోమవారం మాడుగుల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు.మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమం మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాద రావు, ఇంచార్జి పీవీజీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని సిఎం జగన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సంతకాలు చేశారు. ఈ సందర్భంగాపైలా ప్రసాదరావు, పివిజి కుమార్‌లు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుతో తెలుగు ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వ కక్ష్య సాధింపులుకు రాష్ట్ర ప్రజలు జగన్‌కు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుండి టిడిపి నాయకులు, జనసేన నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 30లోగా ఈ కేవైసీ చేయించుకోవాలి

మాడుగుల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



ఈనెల 30వ తేదీలోగా రైతులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం వాసుదేవ రావు విజ్ఞప్తి చేశారు. సోమవారం అయన మాడుగుల మండలంలో గోటివాడ అగ్రహారం వీరవెల్లి పోతనపూడి గ్రామాలలో జరుగుతున్న ఈ కేవైసీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో మాడుగుల మండలంలో 14, 128 ఎకరాల్లో రైతులు అన్ని రకాల పంటలు వేశారని కానీ ఇప్పటివరకు 4000 ఎకరాలకు మాత్రమే ఈ కేవైసీ చేయించారని చెప్పారు మిగిలిన వారు కూడా ఈ నెలాఖరులాగా ఈ కేవైసీ చేయకపోతే వ్యవసాయ శాఖ ద్వారా రావలసిన రాయితీలను కోల్పోతారని చెప్పారు. కాబట్టి రైతులందరూ దగ్గరలో గల రైతు భరోసా కేంద్రంలో పీకేవైసీ చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్‌బికే సిబ్బంది ఏ శ్రీనివాసరావు, జి మేఘమాల, టి గౌరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహికంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం



చోడవరం, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త

చోడవరం శివారు పి.ఎస్.పేట బ్రాహ్మణ వీధిలో వేంచేసియున్న శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో 132వ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం వేద పండితులు ఆధ్వర్యంలో భక్తులుచే సామూహికంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. వేకువ జాము నుండి స్వామి వారికి పంచామృత అభిషేకములు, గంధం. విభూతి, తేనె, పళ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలుతో ప్రత్యేక అభిషేకములు నిర్వహించినట్టు ఆలయ చైర్మన్, శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పుత్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. లక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 27 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ రోజూ ఉదయం 6 గంటలకు భక్తులచే సామూహికంగా లక్ష్మీ గణపతి హోమం నిర్వహిస్తున్నామన్నారు. భారీ అన్న సమారాధన, సాయంత్రం మహిళలు, భక్తులచే సహస్ర దీపాలంకరణ, స్వామి వారి ఊరేగింపు జరిపారు. ప్రతీ ఏడాది జరిగే గణపతి నవరాత్రి ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి విశాఖ, హైదరాబాద్ వంటి పట్టణాల నుండి భక్తులు తరలి వస్తారని, శ్రీ లక్ష్మి గణపతి స్వామిని దర్శనం చేసుకుంటే, భక్తులు తలచిన కోర్కెలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని పలు ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చెడి భక్తులు చెబుతుంటారు. స్వామి అనుగ్రహం పొంది సుఖ సంతోషంతో వుండాలి అని కోరుతూ, ఆలయ అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ శ్యాం ప్రసాద్ కోరుతున్నారు.

## 28న వి.మాడుగులలో బైక్ ర్యాలీ

మాడుగుల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త




విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణకు వ్యతిరేకంగా ఈనెల 28 మాడుగులలో బైక్ ర్యాలీని జయ ప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి కె.భవాని విజ్ఞప్తి చేశారు. సోమవారం శంకరం పంచాయితీలో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అమ్మేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలుగు ప్రజలు పోరాడి 32 మంది ప్రాణ త్యాగాలతో, 64 గ్రామాలు 24 వేల ఎకరాల భూ త్యాగం ఫలితంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న ప్లాంట్‌ను రక్షించుకుని తీరతామని స్టీల్ ప్లాంట్ కార్మికులు,ఈ ప్రాంత ప్రజలు గత 1000 రోజులకు పైగా పోరాడుతున్నారని తెలిపారు. అయినా ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదన్నారు. మన రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఈ పోరాటానికి విశాల మైన మద్దతు లభిస్తోందని అన్నారు. సిపిఎం పార్టీ ఆది నుండి ఈ పోరాటంలో తన వంతు కీలక పాత్ర పోషిస్తోందన్నారని,దీనిలో భాగంగా ఈ నెల 20 నుండి 29 వరకు ఉత్తరాంధ్రలో బైక్ యాత్ర చేపాట్టిందని ఇందులో బాగంగానే ఈనెల 28 ఉదయం పదిగంటలకు మాడుగుల చేరుకుంటుందని తెలిపారు. 29 కూర్మన్నపాలెం జంక్షన్ లో వేలాది మందిలో జరిగే బహిరంగ సభతో ముగుస్తుందని అన్నారు ఉత్త రాంధ్ర ప్రజలు బైక్ యాత్ర, బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పరిశ్రమగా ఉండి రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడం ద్వారానే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకో గలమని అన్నారు దీనికి భిన్నంగా రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, పార్టీలు ఏదో మొక్కుబడిగా కార్మికుల పోరాటంలో తామూ ఉన్నామని మోసపుచ్చడం తప్ప నిజాయితీగా కేంద్ర ప్రభుత్వ దుర్మార్గమైన నిర్ణయాన్ని అడ్డుకోవడం లేదన్నారు. ఈకార్యక్రమంలో దెవదాసు కోటి శీనుబాబు, విజయశాంతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు కుంకుమ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వయంభు



చోడవరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఏకైక స్వయంభు దేవాలయంగా విరాజిల్లుతున్న చోడవరం శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న వినాయక ఉత్సవాలలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో రోజేనా సోమవారం స్వామివారు పసుపు కుంకుమ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిది రోజులు కూడా స్వామివారు తొమ్మిది అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. సందర్భంగా కుంకుమ స్వామి వారిని భక్తులు పుర ప్రముఖులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి బృందించే పూజాది కార్యక్రమాలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

## జిల్లా స్థాయి ఆటల పోటీల్లో విజయం సాధించిన గురుకుల విద్యార్థులు

గొలుగొండ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



జిల్లాస్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో గురుకుల కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారని ప్రిన్సిపల్ రుత్తుల రామకృష్ణ తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ వివరాలను అందజేశారు. అండర్ 17, అండర్ 14 విభాగాల్లో విద్యార్థులు తమ సత్తా సాటి జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచార న్నారు. అండర్ 17 భాగంలో వాలీబాల్ పోటీల్లో పురుషేశ్వర్, రాజు, నాగరాజు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్ 14 విభాగంలో కబడ్డీలో నందకిషోర్, త్రో బాల్‌లో వెంకట శివ, సిద్దు, వెయిట్ లిఫ్టింగ్‌లో కుమారస్వామి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పిఈటి టీచర్ శ్యాంమ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ కెవి రమణ విద్యార్థులను అభినందించారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ.. మేము సైతం మీతో..

### దార మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు పూజలు



గొలుగొండ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు నిరసిస్తూ టిడిపి నాయకులు మహిళలు భారీగా తరలివచ్చి ధారమఠం దార మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అధ్యక్షతన పాత మల్లంపేట సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి, గెడ్డం ఆనంద్ ఆధ్వర్యంలో దార మల్లేశ్వర స్వామికి అభిషేకాలను నిర్వహించారు. తమ నాయకుడిని తక్షణం విడుదల చేయాలంటూ నిరసన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా గుణపాఠం చెప్పాలంటూ దార మల్లేశ్వరుని వేడుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి మొక్కు చెల్లించారు. సైకోను రాష్ట్రం నుండి వెళ్లగొట్టేందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హత్యా రాజకీయాలను రాష్ట్రానికి అంటగట్టుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసే విధంగా ప్రజలు టిడిపికి మద్దతు పలకాలని కోరారు. నేడు చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో నిరసన కార్యక్రమాలకు కొనసాగుతున్నాయని అన్నారు. ఇంతటి దుర్మార్గమైన పాలన మునుపేన్నడు ప్రజలు సవి చూడలేదని సైకో జగన్ పోయి సన్మార్గమైన మార్గం రావాలని ఒక్క టీడీపీ తోనే సాధ్యమని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, గొలుగొండ మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, గింజర్తి మాజీ సర్పంచ్ గడ్డం సత్యనారాయణ, పాత మల్లంపేట మాజీ ఎంపీటీసీ భీమిరెడ్డి అచ్యుత సూర్యనారాయణ, గెడ్డం నానాజీ, టిడిపి కార్యకర్తలు మహిళలు తరలివచ్చి స్వామివారికి మొక్కలు సమర్పించారు.

## రంపచోడవరంలో 29న మినీ జాబ్ మేళా

అడ్డతీగల, సెప్టెంబరు25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ ఆధ్వర్యంలో రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఈనెల 29వ తేదీన ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు రెండు కంపెనీలతో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ మినీ జాబ్ మేళాలో డిమార్ట్, అపోలో టైర్ కంపనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. 18సం, నుండి 24సం. మధ్య వయస్సు గల పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు, ఆధార్ కార్డు, సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేల కూలడానికి సిద్ధంగా ఉన్న మామిడిచెట్టు

పెదబయలు, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త



నేల కూలడానికి సిద్ధంగా ఉన్న మామిడిచెట్టు బంగారుమెట్ట, మంగబంధ సమీపంలో మెయిన్‌రోడ్డుకు అనుకొని ఉన్న మామిడిచెట్టు నెలకులడానికి సిద్ధంగా ఉంది. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తక్షణచర్యలు చేపట్టిచెట్లను తొలగించాలని వాహన దారులు కోరుతున్నారు. వర్షకాలం కావడంతో ఏ క్షణంలో చెట్టు నెలకులు తుం దని స్థానికులు భయందోళన గురవుతున్నారు. చెట్టు మొదటి భాగనా కాలిపోవడంతో పల్చటి పోరతో చెట్టు నిలబడి ఉంది గాలి ఎంతమాత్రాన వస్తే అటు ఇటు ఊగుతుంది. మంగబంద చెట్టు బంగారుమెట్ట క్షణానా నెలకూలిన పాడేరు వైపు వాహన దారులు పెదబయలు వైపు వాహనదారులు ఇబ్బందులు ఎదురుకొనక తప్పనిసరి పరిస్థి నెలకొని ఉంది. స్థానికులు నరికి పడేదామన అటవీశాఖ అధికారులు కేసులు నమోదు చేస్తారేమో అన్ని ఆందోళన చెందుతున్నారు.ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చెప్పటలని కోరుతున్నారు.

## కూనవరంలో వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



కూనవరం, సెప్టెంబర్25, ప్రభాతవార్త

కూనవరంలో అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిం చిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం సాయిబాబా ఆలయ ఆవ రణలో జరిగిన వ్రతాల్లో సుమారు 100కు పైగా దంపతులు పట్టు వస్త్రాలు ధరించి వ్రతాల్లో పాల్గొన్నారు. అలాగే 250 మంది భక్తులు సైతం వ్రతంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు వారికి కావాల్సిన వస్తు సామాగ్రిని దేవస్థానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ సూపరింటెండెంట్లు కేవివిఎస్ మూర్తి, ఎంవికే సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అర్చకులు వీర్రాజు తదితరులు నిర్వహించారు. ఇదిలా ఉండగా ఆదివారం రోజున గ్రామంలో సత్య రథంతో ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది.

## ముల్లూరు గ్రామాన్ని పోలవరం ముంపు జాబితాలో చేర్చాలి

కూనవరం, సెప్టెంబర్25, ప్రభాతవార్త



పోలవరం ముంపులో అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని ముల్లూరు గ్రామాన్ని చేర్చాలని, ఈ మేరకు గతంలో గత వరదల్లో పర్యటించిన రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి, అప్పటి ప్రాజెక్టు అధికారి వెంకటరమణ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని గ్రామస్తులు వివరించారు. సోమ వారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇప్పటికైనా తమ గ్రామాన్ని పోలవరం ముంపు గ్రామంగా ప్రకటించాలని వారు కోరారు. పోలవరం నిర్వాసితుల వ్యవసాయ భూములకు గతంలో 1.15,000 రూపాయలు ఇచ్చిన భూములకు ఐదు లక్షలు ఇస్తామన్న ముఖ్యమంత్రి వాగ్దానం నెరవేర్చుకోవాలని అన్నారు. అలాగే గిరిజనుల భూములకు భూములు ఇవ్వడం మరిచారని వారు అన్నారు. ముల్లూరు గ్రామంలో ఇండ్ల సర్వే నిర్వహించారని, అలాగే ముంపు జాబితాలో చేర్చాలని వారు అన్నారు. గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసితుల పోరు యాత్ర నిర్వహించిన అనంతరం ఈ విషయాలన్ని అధికారులకు, రాష్ట్ర మంత్రులకు వివరించడం జరిగిందని కూడా వారు గుర్తు చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, మహిళా సంఘ నాయకురాలు కుంజా రాధ, నేలం పిచ్చయ్య, సోడి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



**సీకారి సచివాలయం భవనం నిర్మాణం పనులు పర్యవేక్షణ చేసున్న సీకారి సర్పసంచ్ జి క్రిష్ణరావు, సచివాలయం కన్వీనర్ వైఎస్సార్సీపీ మండల కన్వినర్ కొర్రా. కనకరాజు ఇంజనీరింగ్ అసిస్టెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు. (పెదబయలు, ప్రభాతవార్త)**

## ఎంపిడిఒల సంఘ ప్రదాన కార్యదర్శిగా రామకృష్ణ రాజు

గరివిడి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల మండల అభివృద్ధి అధికారుల సంఘ ప్రదాన కార్యదర్శిగా చీపురుపల్లి ఎంపిడిఒ కె.రామకృష్ణరాజు ఎన్నికయ్యారు. అలాగే చీపురుపల్లి నియోజకవర్గ సమన్వయకర్తగా గరివిడి ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు ఎన్నికయ్యారు పార్టీ ఎన్నికపట్ల నియోజకవర్గంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. కాగా ఎంపిడిఒల సంఘ (ఉమ్మడి విజయనగరం) గౌరవాధ్యక్షులుగా కె.రాజ్‌కుమార్, అధ్యక్షులుగా శంబంగి రామకృష్ణ, ఉపాధ్యాక్షులుగా సాల్మన్‌రాజు సంయుక్త కార్యదర్శులుగా ఎ.రమాదేవి, బి.స్.కె.పట్నాయక్, కోశాదికారి కె.శేషుబాబు, ప్రధాన కార్యదర్శిగా కె.ఆర్.కె రాజు ఎన్నికయ్యారు. నియోజవర్గ సమన్వయకర్తలగా శివరామకృష్ణ, విజయలక్ష్మి, పి. త్రివిక్రమరావు, రమామణి జి.రవికుమార్, జి.బాస్కరరావు, డి.డి స్వరూపారాణి, జి.వి.రవికుమార్ తదితరులు పర్యవేక్షణలో జరిగిన ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. కాగా నూతనే కార్యవర్గానికి జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అభినందించారు. ఎంపిడిఒలుగా పదోన ఏనతి పొందిన 13 మంది అధికారులకు మండల అభివృద్ధి అధికారుల అసోసియేషన్ ఘనంగా సత్కరించారు. పివిఎన్ ఆంజనేయులు, అప్పలనాయుడు, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, మల్లిఖార్జునరావు, సూర్యనారాయణ, మేనకారత్నం, రమాదేవి, రవికుమార్, రాధిక, శ్యామలాకుమారి, శశిభూషనరావులు పదోన్నతలు పొందారు.

## గురుదేవా చారిటబుల్ ట్రస్టు సేవలు అమోఘం

### దగ్గుబాటి పురందేశ్వరి

కొత్తవలస, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గాజువాక వద్ద గ్రీన్‌సీటిలో శ్రీ గురుదేవా ఈ క్లినిక్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, వైజాగ్ ప్రొఫైల్స్ సురేష్‌బాబు విచ్చేశారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్నందుకు పురందేశ్వరి ట్రస్టు చైర్మన్ రావర్తి జగదీష్‌కుమార్‌ని అభినందనలు తెలిపారు. జగదీష్ కుమార్ చిరునవ్వు వెనుక ఎంత బాద దాగి ఉన్న సుమారు రెండు లక్షలకు పైగా దివ్యాంగులకు ఉచిత సేవలు, శ్రీ గురుదేవా హాస్పిటల్, క్లినిక్‌లు ప్రారంభించి ఉచితంగా వైద్య సేవలు, ఇతర సేవలు ఎంతో గొప్ప మనుసుతో చేస్తున్నందుకు చైర్మన్‌ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండువందల మంది భజన బృందం సభ్యులకు చీరలు, ఫ్యాంట్ షర్ట్స్, గజ్జెలు, కోలాటం స్టిక్స్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సీఈఓ అచ్యుత రామయ్య, ఇతర డాక్టర్స్, వైజాగ్ ప్రొఫైల్స్ సింహాద్రి టీఎంటి బృందం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలపై ఆరు వేల కోట్ల విద్యుత్ బారాలు వేసిన ప్రభుత్వం

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలపై ట్రూ అప్ చార్జీల పేరుతో ఆరు వేల కోట్ల రూపాయల విద్యుత్ చార్జీలు బారాలు వేశారని తక్షణమే వాటిని ఉపసంహరించుకోవాలని, కేంద్రంలో బీజేపీ, మోడి విద్యుత్ సంస్కరణలు బిల్లు రద్దు చేయాలని ప్రజా ఉద్యమాలపై నిర్బంధం విడనాడాలని కోరుతూ సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన వామపక్షాలు ఆధ్వర్యంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ కార్యక్రమం సీపీఎం పార్టీ జిలా కార్యదర్శి సభ్యుడు రెడ్డి శంకరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందరభంగా రెడ్డి శంకరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సీపీఎంఎల్ జిల్లా నాయకులు బెహరా శంకరరావులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు ఫలితంగా రోజురోజుకి విద్యుత్ ధరలు పెరుగుతూ పేద మధ్యతరగతి, పేద ప్రజానీకానికి ఆర్థిక ఇబ్బందులకు కారణమవుతున్నాయన్నారు. ఇప్పటికే ప్రజలు పెరిగిన ధరలతో సతమతమవుతుంటే ఇవి చాలదన్నట్లు మూలుగుతునన నక్కపైన తాటిపండు పడినట్లు విద్యుత్ చార్జీలను కూడా పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి పెరిగిన ధరలు తగ్గించాలని కోరుతూ విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని, ట్రూ ఆప్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు బారాలు పెంపు ఆపాలని, అలాగే ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలని కోరుతూ 27న కలెక్టరేట్ వద్ద దర్నా జరుగుతుంఇ. దీనిలో ప్రజలు పాల్గొనాలని సీపీఎం, సిపిఐ, సిపిఎంఎల్ పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భూషణం, కేసిపిఐస్ జిల్లా కార్యదర్శి ఆనంద్, పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచంద్రరావు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త




భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న 40 వేల పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ కలెక్టర్ ఆఫీస్ వద్ద దర్నా చేయడం జరిగింది. ఈ సందర్బంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్ హరీష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోని నిరుద్యోగులు ఎక్కువవుతున్నారు. దాంట్లో భాగంగానే డిఎస్‌సి కోసం ఎదురు చూసే వాళ్ల సంఖ్య ఆరు లక్షలు పైగా ఎదురు చూస్తున్నారు. నేటి పరిస్థితి చూసుకుంటే నేనున్నాను, మీ సమస్యలు విన్నానంటూ వచ్చిన జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి సంవత్సరం కూడా డిఎస్సీ తీస్తారన్నారు. ఈ రోజుకీ ఒక పోస్టు కూడా తీయకపోగా శాసనమండలిలో విద్యాశాఖ మంత్రి అయిన బొత్స సత్యనారాయణ డిఎస్సీలో కేవలం 8000 పోస్టులే ఉన్నాయని అబద్దపు మాటలు ఆడుతున్నారు. దాదాపుగా ఏడు సంవత్సరాల పాటు ఎదురు చూస్తూ ఉన్నా డిఎస్సీ అభ్యర్థులందరూ నిరాశే చెందారు. కేంద్రం 40 వేలు పోస్టులు ఉన్నాయని చెప్పింది ఇప్పుడు కూడా మెగా డిఎస్సీ తీయాలని చెప్పారు. ఇప్పుడు కూడా మేల్కొనకపోతే రాబోయే ఎన్నికల్లో యువత అందరూ కూడా తగిన బుద్ది చెబుతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం మెగా డిఎస్సీ తీసేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. కలెక్టర్ ఆఫీస్ గేట్ వద్ద జరిగే దర్నాలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.సతీష్, డిఎస్సీ అభ్యర్థులు 40 మంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

మెంటాడ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మండంలోని పిట్టాడ పంచాయతీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పిట్టాడ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లాంచింగ్, ఫైలట్ హెల్త్ క్యాంపు ప్రోగ్రాం మంగళవారం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పీడక రాజన్నదొర సూచనల మేరకు నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హాజరు కానున్నారన్నారు. మండలంలో ఉన్నటువంటి పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

## రెడ్ రిబ్బన్ క్విజ్ మండలస్థాయి విజేతలు వీరే

రామభద్రపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్‌రిబ్బన్ క్విజ్ మండలస్థాయిలో నిర్వహించడమంది. మండల విద్యాశాఖ అధికారి పెంటయ్య, ప్రదానోపాధ్యాయులు కె.కామేశ్వరరావు, ఇన్‌చార్జి ప్రదానోపాధ్యాయుల ఎం.నాగభూషణరావు, పాఠశాల క్యాదర్శి ఎం. మురళీధర్‌రావు, జీవశాస్త్ర ఉపాధ్యాయిని వి.రమాదేవి, రామభద్రపురం కేజీబీవీ భూసాయి వలస, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రొంపల్లి గైడ్‌టీచర్లు హాజరయ్యారు. విజేతలైన జిల్లా పరిషత్ ఉననత పాఠశాల విద్యార్థులు పి.నాగేశ్వరి, ఎం.నవ్య, ఎం.గోపిక శ్రీవల్లి మండల స్థాయి విజేతలుగా నిలిచినట్లు క్విజ్ నిర్వహించిన దాలినాయుడు మాస్టర్ తెలిపారు. ఈ విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఈ నెల 27వ తేదీన హాజరు కావాల్సి ఉంటుందని ఎంఇఒ పెంటయ్య తెలిపారు.

## అంగన్వాడీ నాయకుల ముందుస్తు అరెస్టులపై నిరసన

సాలూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు విజయవాడలో జరిగే సమ్మెకు వెళ్లనీయకుండా ఎక్కడికక్కడే అంగన్వాడీ నాయకులను అరెస్టులు చేస్తునన నేపథ్యంలో పట్టణ, గ్రామీణ అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు బారీ ర్యాలీ చేపట్టిన నిరసన తెలియజేశారు. సోమవారం ఉదయం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వై.నాయుడు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుంచి బయలుదేరి ర్యాలీ బోసుబొమ్మ సెంటర్‌కు చేరుకుని నిరసన తెలియజేశారు. అనంతరం నాయుడు మాట్లాడుతూ జగన్మోహన్‌రడ్డి ఎలక్షన్ ముందు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రిని చేస్తే తెలంగాణ అంగన్వాడీల కంటే ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీలకు వెయ్యి రూపాయలు జీతం ఎక్కువగా ఇస్తారని వాగ్దానం చేశారన్నారు. అంతేకాకుండా ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తానని భరోసా కల్పించారు. ఈ విషయాన్ని చలో విజయవాడ కార్యక్రమం ద్వారా సీఎంకు తెలియజేయడానికి వెళ్ళే అంగన్వాడీ నాయకులు బలగరాధను హౌస్ అరెస్టు చేయడం అన్యాయమన్నారు. వెంటనే అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉప అధ్యక్షరాలు శ్యామల, కార్యదర్శి వరలక్ష్మి, సెక్టార్ లీడర్లు పార్వతి, మేరీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలివ్వాలి

పాచిపెంట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మండలంలో కోటికిపెంట పంచాయతీ పరిధిలో గల కొత్తపేట ఒడిసెలమద గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులు తమ పూర్వీకుల నుంచి గత దశాబ్దాలు కాలంగా సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ తహశీల్దార్ ఎం.రాజశేఖర్‌కు వినతి పత్రాన్ని కోటికిపెంట సర్పంచ్ అప్పలనాయుడు, గిరిజనులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తహశీల్దార్ వద్ద కేవలం గిరిజన గ్రామాల్లో నివస్తున్న గిరిజనులు కొండపోడులో సాగు చేస్తున్నప్పటికీ పలుమార్లు అధికారులకు తెలియజేశామని అయినప్పటికీ గిరిజనులకు ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదని ఆయన తహశీల్దార్ వద్ద వాపోయారు. ఈ విషయంపై తహశీల్దార్ స్పందించి గిరిజనుల సమస్యను ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్ళి తదుపరి వారి ఆదేశాల మేరకు గిరిజనులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ వెంట పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీ అధికారంలోకి వస్తుంది

శృంగవరపుకోట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని అక్రమ అరెస్టులకు నిరసనలు వ్యక్తం చేస్తూ ఎస్.కోటలోని గాంధీ బొమ్మ జంక్షన్ సమీపంలో దారగంగమ్మ పంక్షన్‌హాల్ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు కార్యక్రమం ఆదివారంలో 13వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ పదేళ్లుగా బెయిల్ మీద తిరుగుతూ మన రాష్ట్రానికి సైకో జగన్ ముఖ్యమంత్రి కావడం మనకే సిగ్గు చేటని ఆమె ఆరోపించారు. ఈ రోజు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అభివృద్ధి కనిపిస్తుందంటే అది గతంలో టీడీపీ అధికారంలో చంద్రబాబు కృషి వల్లనేనని ఈ విసయం అందరికీ తెలుసునని ఆమె తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి సైకో జగన్ చాలా తప్పు చేశాడని ఆయన నిజాయితీగా బయటకు వస్తారని ఆ తరువాత సీఎం జగన్‌తో సహ మంత్రులు ఎమ్మెల్యేలు చాలా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని అందకు అందరూ సిద్దంగా ఉండాలని ఆమె హెచ్చరించారు. చంద్రబాబు జైల్లో నుంచి విడుదల విషయమై ఈ సందర్భంగా కోరారు. ఈ రిలేనిరాహారదీక్షలకు తిమిడి గ్రామం నుంచి సంచార జాతికి చెందిన గంగిరెద్దులు, దుడుబసవన్నలు, కోమ్మఉ దాసరలు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు జీ.ఎస్‌నాయుడు, నాయకులు రెడ్డి వెంకన్న, రమణాజీ, మల్లేశ్వరరావు, ఇందుకూరి శ్రీనురాజు, సూరప్పారావు, సుబ్బారావు నియోజకవర్గ టీడీపీ శ్రేణులు, తెలుగు యువత, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మేకల పెంపకం దారుల కలెక్టరేట్ వద్ద నిరసన

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



దత్తిరాజేరు మండలం చినచామలపల్లి గ్రామం గొర్రెల మేకల పెంపకం దారులు సోమవారం కలెక్టరేట్ వద్ద వారికున్న యాభై ఎకరాల భూమిని కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు తీసుకోకూడదని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున దర్నా చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిదారుల హక్కులను హరించి భూములు లాక్కోవడం దుర్మార్గమని అన్యాక్రాంతం చేసిన పెద్ద పెద్ద వారి దగ్గర నుంచి భూమి తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు వృత్తి నిలబడటానికి 25 ఎకరాలు భూమిని కేటాయించే జీవోను నాశనం చేయవద్దని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతిరావు, సర్పంచ్ మజ్జి భారతి, మాజీ ఎంపిటిసి ఎరుక నాయుడు, మాజీ సర్పంచ్ జి.సూర్యనారాయణ, ఉప సర్పంచ్ బి.శివ, మన్యాల అప్పలనాయుడు, బి.శంకరరావు, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోం

శృంగవరపుకోట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోమని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోకనాథం, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ తెలిపారు. సోమవారం ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ వద్ద వారు మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను అమ్మేయాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించిందని తెలుగు ప్రజలు పోరాడి 32 మంది ప్రాణత్యాగాలతో 16 వేల మంది రైతులు 22 ఎకరాల భూమి తాయగం చేశారని దాని ఫలితంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న స్టీల్ ప్లాంట్‌ను రక్షించుకుని తీరుతామని వారు తెలిపారు స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయవద్దని కార్మికులు ఈ ప్రాంత ప్రజలు గత మూడు సంవత్సరాలకు పైబడి పోరాడతున్నారని అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఏ మాత్రం మార్పు లేదని దీనిని అమ్మడం సాధ్యం కాకపోతే మూసివేస్తామని పార్లమెంటు సాక్షిగా కేంద్రమంత్రి బెదిరింపులకు పూనుకున్నారని ఇది ఎంత వరకు న్యాయమని వారు ప్రశ్నించారు. అందుకవి నేడు జరుగుతున్న బైకు యాత్రను జయప్రదం చేసి జరుగుతున్న పోరాటంలో నిర్మాణ రంగ కార్మికులు నిరుద్యోగ యువతీ, యువకులు యావత్ ప్రజానీకం పాల్గొని మోడీ దురా మ్గర్గపు విధానాన్ని ఎండగట్టాలని సీపీఎం పార్టీగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున సీపీఎం పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

## తమ్మిరాజుపేట పంచాయతీలో బాబుతో నేను

మెంటాడ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని తమ్మిరాజుపేట గ్రామంలో బాబుతో మేము సైతం రిలే నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టారు. గుర్లతమ్మిరాజుపేట కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలుమూరు వెంకటరావు, మాజీ వైస్ సర్పంచ్ చొక్కాకు సన్యాసినాయుడు, కొరపల్లి రాజు, తాతాసాహెబ్, సిరిపురం తిరుపతి, రొంగలి సూర్యనారాయణ, గొర్లె అప్పలనాయుడు, పైల రాము, యువకులు, యువతి గ్రామ పెద్దలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

గజపతినగరం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఓపెన్ స్కూల్ దూర విద్యా విధానంలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.బీమేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి పాసైన విద్యార్థులు, ఇంటర్మీడియట్ మధ్యలో చదువు మానేసిన విదాయర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికేట్లతో ఈ నెల 31వ తేదీలోగా కళాశాలలో సంప్రదించి అడ్మిషన్లు పొందాలని పేర్కొన్నారు.

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన

పార్వతీపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నిర్వహించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ, దిశా డిఎస్‌పెస్ ఆర.హర్షిత కలిసి నేరుగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఆర్జీలను స్వీకరించి, ఆర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. వారి సమస్యలపై సంబందిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందిచంఏలా కృషి చేయాలని స్పందనలో ఫిర్యాదు చేసిన వ్యక్తి పదే పదే పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉండకూదని, బాధితులకు చట్టపరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని చర్యలకు సంబంధించి నివేదికను జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం తొమ్మిది ఫిర్యాదులు అందాయన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో ఎస్‌బి.సి.ఐ సి.హెచ్. లక్ష్మణరావు, డిసిఆర్‌బి సిఐ ఎస్.వి.ప్రభాకరరావు, ఎస్.ఐ పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో 14 వాలంటీర్ పోస్టుల భర్తీకి చర్యలు

నెల్లిమర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయితీలోని పలు వార్డు సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న 14 వలంటీర్ పోస్టుల భర్తీకి అర్హులైన వ్యక్తుల నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఆహ్వానిస్తున్నట్లు కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లిమర్ల మొయిద జంక్షన్ సచివాలయ పరిధిలో 2, అగురువీధిలో 5, ఇందిరాకాలనేఈ, గాంధీనగర్ కాలనీల్లో ఒక్కొక్కటి, జరజాపుపేట 1వ సచివాలయంలో 3, 2వ సచివాలయంలో 2 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 29, 30 తేదీల్లో నగర పంచాయితీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, ఎంపికఅయిన వారికి 30 వ తేదీన నియామక పత్రాలు అందజేస్తామని కమీషనర్ బాలాజీ ప్రసాద్ తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం 25 Glorious years వార్త

## కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల నిరసన

పార్వతీపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, గ్రాడ్యుటీ అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం చలో అసెంబ్లీ కార్యక్రమం పిలుపులో భాగంగా విజయవాడ వెళ్ళిన అంగన్వాడీలను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ఈ రోజు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎలక్షన్ ముందు తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీల న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపించకుండా ప్రజాస్వామ్యంలో పౌరహక్కులు, కార్మిక హక్కులను కాలరాస్తూ నిర్బందించడాన్ని తాము ఖండిస్తున్నామని అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతన ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చెలి ంచాలని లాగే ఫేస్ ఆఫ్ రద్దు చేయాలని అన్నారు. అనంతరం పిడి విజయ్‌గౌరి వినతి పత్రం అందజేస్తూ యూనియన్ నాయకులు మాట్లాడుతూ స్తానిక సమస్యలపై జాయింట్ కమిటీ వేయాలని యూనియన్ నాయకులు కోరగా జాయిట్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.ఉమామహేశ్వరి, యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు వి.ఇందిర, ఐద్వా జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీదేవి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటరమణ తదితరులు అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సహాయ్ ఆధ్వర్యంలో ఘనంగా బాలు వర్థంతి వేడుకలు

గరివిడి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం వర్థంతి వేడుకలు సోమవారం సహాయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సహాయ్‌పార్క్‌లో ఘనంగా జరిగాయి. సహాయ్ అధ్యక్షుడు ఉప్పు శ్రీను ఆధ్వర్యంలో జరిగిన వర్థంతి వేడుకల్లో సహాయ్ ప్రతినిధులు, పుర ప్రముఖులు బాల సుబ్రహ్మణ్యం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్పీ బాలు విగ్రహానికి పూలమాలలు వేసిన ఉప్పు శ్రీను, ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు వి.వి.ఎస్.ఎన్.ఎన్.గుప్తా, మేదరమెట్ల వెంకటశ్వరరావు సహాయ్ ప్రతినిధులు శ్రద్ధంజలి ఘటించారు. సంగీత ప్రియుల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచే మధుర గాయకుడు 40 వేలుపై చిలుకు పాటలు పాడిన మధుర గాయకుడు బాలు అంటూ వారు ఆయన ప్రతిభను కొనియాడారు. ఆయన ఘన కీర్తిని వారంతా స్మరించకున్నారు.

## సిమ్మెంటు రోడ్డు పనులు ప్రారంభం

దత్తిరాజేరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని మరడాం మధుర గ్రామమైన మర్రివలస గ్రామంలో జాతీయ రహదారి నుంచి మర్రివలస బరియల్ గ్రౌండ్ వరకు సిమ్మెంటు రోడ్డు పనులు సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ పోతుల రామలక్ష్మి భర్త శంకరరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పంచాయతీరాజ్ స్పెషల్ ప్యాకేజి కింద 80 లక్షలతో కిలోమీటరు వరకు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య సహకారంతో మరడాం మర్రివలస గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపించారని గత ప్రభుత్వాలు ఎన్నో కల్లబొల్లి కబుర్లు చెప్పడం తప్ప అభివృద్ధి లేదన్నారు. మా గ్రామానికి రోడ్డు వేసినందుకు ఎమ్మెల్యేకు సర్పంచ్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్తిస్థాయిలో వినతులు పరిష్కరించండి

పార్వతీపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన వినతులను సత్వరమే పూర్తిస్థాయిలో పరిష్కరించి ఆర్జీదారులు సంతృప్తి స్థాయి పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన వినతులను ప్రతిష్టాత్మకంగా తీసుకుని శాఖలవారీగా సత్వరమే పరిస్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్టు ధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావులతో కలిసి ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 187 దరఖాస్తులు అందగా ఎక్కువగా భూసమస్యలు పరిష్కరించాలని ఆర్జీలు అందజేశారు. ఈ కార ్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు, ఇతర శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ తీరుపై అంగన్వాడీలు ఆగ్రహం


విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



ఛలో విజయవాడ కార్యక్రమం సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ, సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఇన్‌గేటు వద్ద బైఠాయించారు. అంగన్వాడీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న విధంగా వేతనాలు పెంచాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. పెద్దఎత్తున సమస్యలు పరిష్కారం కోసం, అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా నినదించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అద్యక్ష, కార్యదర్శులు బి.పైడిరాజు, ఎస్.అనసూయ, సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి కె.సురేష్, నాయకులు టి.విరమణలు, మద్దిల మాణిక్యం మాట్లాడుతూ అంగన్వాడీలను అన్యాయంగా అక్రమంగా అరెస్టులకు రాష్ట్ర ప్రభుత్వం దిగిందన్నారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రాడ్యుటీ చెల్లించాలని, పెన్షన్, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. అనంతరం కలెక్టరేట్ ఔట్‌గేటు ఎదురుగా జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు ఎ.జగన్మోహన్, నాయకులు మాలతి, రమణమ్మ, ప్రభావతి అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంచూరియన్‌లో ఎన్‌సిసి యూనిట్ ఏర్పాటుకు చర్యలు

నెల్లిమర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఎన్‌సిసి యూనిట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని ఛాన్సలర్ ప్రొఫసర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. సోమవారం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ తపస్ మండల్, లెఫ్టినెంట్ కల్నల్ పల్లవి వర్మ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్బంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నెల్ తపస్ మడలల్ ఎన్‌సిసి ప్రాధాన్యత గురించి వివరించారు. లెఫ్టినెంట్ కల్నల్ పల్లవి వర్మ మాట్లాడుతూ ఎన్‌సిసి లో చేరడం వల్ల వ్యక్తి ఆలోచన ధోరణి, క్రమశిక్షణ వంటివి అలవడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, ఐక్యూ ఎసి డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎంఎల ఎన్ ఆచార్యులు, డాక్టర్ నూకరాజు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఆరోగ్య సురక్ష సర్వేను పక్కాగా నిర్వహించాలి

### నగర పంచాయితీ కమీషనర్ బాలాజీ ప్రసాద్

నెల్లిమర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష సరే ్వను పగడ్బందీగా చేపట్టాలని కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ ఆదేశించారు. నగర పంచాయతీ పరిధిలోని మొయిద జంక్షన్ 2వ సచివాలయం పరిధిలో చేపడుతున్న సర్వేను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వేను సకాలంలో శత శాతం పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమం ఉద్దేశంపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని వలంటీర్లుకు, వైద్య సిబ ్బందికి సూచించారు. అలాగే 8వ వార్డు సచివాలయాన్ని కూడా సందర్శించారు. రికార్డులను పరిశీలించారు.సిబ్బంది సయయ పాలన పాటించాలని, యూనిఫారం విధిగా ధరించాలని సూచించారు. సచివాలయ పరిధిలో నిర్మాణంలో ఉన్న అర్బన్ పిహెచ్‌సి పనులను పరిశీలించారు. ఆసుపత్రి భవనాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు.

26-9 Pg 9cheli :Layout 1 1/1/02 6:03 AM Page 1



# ముఖాన్ని ఎలా కడుగుతున్నారు?



వాతావరణ కాలుష్యం, పోషకాహార లోపం, జంక్‌ఫుడ్, దుమ్మూధూళి.. మొటిమలు రావడానికి కారణాలెన్నో! తగ్గవు, తగ్గినా మచ్చల భయం. పోగొట్టుకోవడానికి ఎన్నో ఉత్పత్తులనూ ఆశ్రయిస్తుంటాం. బదులుగా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చాలు. సమస్యను పరిష్కరించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అవేంటంటే..

- రోజూ ఉదయం, రాత్రి పడుకునే ముందు రెండుసార్లు సహజ క్లెన్సర్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. మీ స్కిన్‌కి సరిపడేవి ఎంచుకుంటే మంచిది రసాయనాల గాఢత ఎక్కువ ఉండే సబ్బులను వాడకపోవడమే మంచిది.
- మేకప్ తొలగించకుండా నిద్రపోవద్దు. వీటికి మార్కెట్‌లో దొరికే మేకప్ రిమూవర్లను వాడొచ్చు. లేదంటే కొబ్బరినూనెతో అయినా తొలగించొచ్చు.
- గోరువెచ్చని నీటినే ముఖాన్ని కడగడానికి ఉపయోగించాలి. తువ్వాలు మెత్తగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. లేదంటే చర్మం మీద దద్దుర్లు వంటివి ఏర్పడతాయి.
- ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత మీ చర్మతత్వానికి సరిపడే మాయిశ్చరైజర్‌ని తప్పక రాయాలి. ఇది మీ చార్మన్ని తేమగా ఉంచేందుకు సాయపడుతుంది. ❑

# ఏ తోడూ లేని మహిళలకు అండగా..

తల్లిదండ్రుల్లేని ఓ అమ్మాయి.. భవిష్యత్తు గురించి బంగారు కలలు కనకూడదా? భర్తలేడు.. పిల్లలు ఉన్నా ఆదరించరు. అప్పుడు ఆ స్త్రీ ఎవరిపై ఆధారపడాలి? పెళ్లికాని మహిళలు జీవితాంతం నిస్సహాయంగా ఉండిపోవాల్సిందేనా? ఇలా ఏ తోడూ లేని మహిళలకీ, వాళ్ల పిల్లలకీ అండగా ఉండేందుకు తమిళనాడు ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. ఆ వివరాలను ఫ్యూచర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకు రాలు, ఈ కమిటీలో కీలక సభ్యురాలు కల్యాణంతి సచ్చిదానందం గూర్చి తెలుసుకుందాం..



వితంతు, ఒంటరి నిస్సహాయ మహిళలు ఎవరో ఒకరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిందే. అదీ లేనివారికి ఎన్జీవోలు కాస్త అండగా ఉంటున్నాయి. అయితే ఆ సంస్థలకు సరైన నిధులు అందకపోతే వాళ్లూ ఏం చేయలేకపోతున్నారు. దీంతో తల్లి దండ్రులని కోల్పోయిన.. వింతతు మహిళల పిల్లలు నేరాలకు పాల్పడతున్నారు. పట్టించుకునే వారు లేక మత్తు పదార్థాలకు బానిసవుతున్నారు. ఇలాంటి వారందరికీ ఒక దారి చూపించేందుకే.. గతేడాది సెప్టెంబరులో తమిళనాడు ప్రభుత్వం విడో, డెస్టిట్యూట్ విమెన్ వెల్ఫేర్ బోర్డుని ఏర్పాటు చేసింది. ఇందులో వివిధ రంగాల్లో పని చేసే నిపుణులు, ఎన్జీవో సారథులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సహా 24 మంది కీలకపాత్ర పోషించారు. వీరంతా నిస్సహాయ స్త్రీలకు తోడుగా ఉండటంపై వివిధ ప్రణాళికలు తయారు చేశారు. ఈ తరహా బోర్డు ఏర్పడటం దేశంలోనే తొలిసారి.



**ఏ కష్టమొచ్చినా....** వివిధ ప్రజా పథకాల అమలు గురించి ప్రజలతో చర్చిస్తున్నప్పుడు చాలామంది ఒంటరి మహిళలు తమ కష్టాల గురించి చెప్పుకొచ్చారు. అలా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, సామాజిక సంక్షేమ, మహిళా సాధికారతశాఖ మంత్రి, ఈ కమిటీ ఛైర్మన్ పి.గీతాజీవన్‌ల సారథ్యంలో ఈ బోర్డు ఏర్పాటైంది. రాజ్యసభ ఎంపి కనిమొళి సోము, చెంగల్పట్టు ఎమ్మెల్యే వరలక్ష్మి, మహిళలు, పిల్లల నేర విభాగంలో పనిచేస్తున్న ఐపిఎస్ అధికారిణి కల్పనా నాయక్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి ఇన్నోసెంట్ దివ్యతో పాటు సేవామార్గంలో నడుస్తున్న మహిళలు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

**ఫిర్యాదు అందగానే ......** ..వితంతు, నిస్సహాయ మహిళ నుంచి సాయం కావాలని ఫిర్యాదు అందగానే ఆమె అవసరాలకు అనుగుణంగా వివిధ శాఖల్ని అప్రమత్తం చేసేలా ఏర్పాటు చేస్తున్నాం. ముందు ఆమెకు ఆశ్రయం కల్పించడం, కౌన్సెలింగ్ నిర్వహించడం, అవసరమైతే చదువుకొనేలా చేయడం, అర్హతను బట్టి ఉద్యోగం చూపించడం, ఉపాధి అందుకోవడానికి కావాల్సిన శిక్షణ ఇవ్వడం, ఆమెకున్న అర్హతను బట్టి వివిధ పథకాల నుంచి సాయం అందేలా బోర్డు బాధ్యతలు తీసుకుంటుంది. వారి ఆరోగ్యం, వ్యక్తిగత భద్రత కూడా బోర్డు బాధ్యతే. నీడలేని వారికి వన్‌స్టాప్ విమెన్ కేంద్రాలు, హాస్టళ్లు, సేవా కేంద్రాల్లో చేర్పిస్తాం. ఒంటరి మహిళలు, వారి పిల్లలు చదువులు, ఇతరత్రా భరోసా ప్రభుత్వ ఖర్చుతోనే పూర్తవుతాయి. శాఖల సమన్వయంతో ఆ పిల్లల్ని రోల్‌మెడల్‌గా మార్చి వారు మరొకరికి సాయపడే స్థాయిలో ఉద్యోగం, ఉపాధి పొందేలా బోర్డు కార్యచరణ రూపొందిస్తోంది.❑

# గృహాశోభకు సింపుల్ చిట్కాలు..

ఇల్లు అందంగా ఉంటే మనకు ఆహ్లాదంగా ఉంటుంది. మరి ఉన్న సరంజామాని పొందిగ్గా అమర్చుకునేందుకు ఇంటీరియర్ డిజైనర్లు సూచిస్తున్న సలహాలు పాటించి చూడండి.

- కుర్చీలు, సోఫాలు లాంటివి స్టోరేజ్‌కి పనికొచ్చే తరహావి కొనండి. అప్పుడు చిన్న చిన్న వస్తువులు అందులోకి వెళ్లిపోయి కొంత ఖాళీ స్థలం మిగులుతుంది.
- వంటింటి కబోర్డ్స్‌లో ఉప్పుపప్పుల డబ్బాలు కావచ్చు. హాలు, డ్రాయింగ్ రూముల అరల్లో అలంకరణ వస్తువులూ బొమ్మలు కావచ్చు. ఒక దానికొకటి మ్యాచ్ అయ్యేలా చూసుకోండి అప్పుడే చూడముచ్చటగా ఉంటాయి.
- డైనింగ్ టేబులు పక్కనున్న గోడ మీద చెట్టుచేమల్లాంటి ల్యాండ్‌స్కేప్ చిత్రించండి. అద్వితీయం ఉంటుంది. అయితే కర్టెను, టేబుల్ క్లాత్, కార్పెట్ మొదలైనవి ఆ చిత్రానికి అనుకూలమైన రంగులవ్వాలి.



- ఈ తరం పిల్లలకి ఎన్ని దుస్తులున్నా తృప్తి లేక ఇంకా ఇంకా కొంటూనే ఉంటారు. మరి అవన్నీ భద్రపరచడానికి బీరువాలు, వార్డ్‌రోబ్‌లూ సరిపోవు కదా!కబోర్డ్స్ పక్కన రాడ్స్ ఏర్పాటు చేసుకుంటే దాంతో చాలా దుస్తులు అక్కడ హ్యాంగర్లకి తగిలించవచ్చు.
- రాక్స్‌లో పై వరసన కొన్ని హుక్స్ పెట్టిస్తే.. హ్యాండ్‌బ్యాగ్, షాపింగ్‌బ్యాగ్, బెల్టులు లాంటివి తగిలించవచ్చు. అడ్డు అనిపించవు. ❑

# డిప్రెషన్‌ను తగ్గిస్తుంది..



కొన్ని పదార్థాల్లో ఆలివ్ నూనెనే ఉపయోగించమంటారు ఆహార నిపుణులు. ఆనీ ఇతర నూనెల కంటే ధర ఎక్కువ కనుక కొందరు సంకోచిస్తారు. ఇంతకీ ఈ నూనె ఎందుకు మంచిదో, దీని ప్రత్యేకత ఏమిటో చూద్దాం. విటమిన్లు, ఖనిజాలు ఉన్న పోషకాహారమిది ఇందులో గుండెకు మేలు చేసే కొవ్వు ఉంది. అత్యంత ఆరోగ్య కొవ్వుగా దీన్ని వర్ణిస్తారు. ఈ నూనె ఉపయోగించేవారిలో రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తనాళాలు పనితీరు మెరుగవుతుంది. సాధారణ నూనెకు బదులు ఆలివ్ నూనె ఉపయోగించే వారిలో గుండె జబ్బులు చాలా తక్కువని అధ్యయనాల్లో తేలింది. మధుమేహాన్ని నివారిస్తుంది. కీళ్లనొప్పులను తగ్గిస్తుంది. దీనికి చేపనూనె జతచేస్తే సత్వర ప్రయోజనం ఉంటుంది. చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. మచ్చలను మొటిమలను పోగొడుతుంది. ముడతలు పడకుండా కాపాడుతుంది. కాళ్ల పగుళ్లు తగ్గుతాయి. ఇందులోని ఇ-విటమిన్ రక్తం గడ్డ కట్టకుండా కాపాడుతుంది. కళ్ల కింద వలయాలు ఏర్పడనివ్వదు. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్నందున రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఊబకాయం రాదు. ఇది యాంగ్జయిటీ, డిప్రెషన్లను కూడా తగ్గిస్తుంది. ఆలివ్ నూనె అల్జీమర్స్, కాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతుందని చెబుతున్న శాస్త్రవేత్తలు ఈ అంశమై మరిన్ని పరిశోధనలు చేస్తున్నారు. ❑

# చెలి చిట్కా

కొంచెం నిమ్మరసాన్ని పాదాలకు రాసపి కాసేపయ్యాక స్నానం చేస్తే వాటికి పట్టిన మురికి దూరమవుతుంది. పాదాలు మృదువుగానూ మారతాయి.

# కిడ్నీ స్టోన్స్‌తో బాధపడుతున్నారా?



శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్, ఉప్పు, కాల్షియంను కిడ్నీలు వడబోసి బయటకు పంపిస్తాయి. కాల్షియం, మినరల్స్, యూరిక్‌ఆసిడ్ వంటి వాటి కలయిక వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడు తుంటాయి. కిడ్నీలో రాళ్లు చిన్నసైజులో ఉంటే అవి మూత్రం ద్వారా బయటపడిపోతాయి. అయితే పెద్ద సైజులో ఉండే రాళ్లు కిడ్నీలోనే ఉండి భరించలేని నొప్పిని కలగజేస్తాయి. అయితే జీవనశైలిలో మార్పులు చేసుకోడం ద్వారా కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. 'కిడ్నీ స్టోన్స్' నుంచి బాధ తప్పించుకోవాలంటే....

**కిడ్నీ బీన్స్ :** వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే కిడ్నీలో రాళ్లు పొడి కావాల్సిందే కిడ్నీ బీన్స్‌ను నాన బెట్టి తరువాత ఉడికించుకుని ఇంగువ కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఉండే ఫైబర్ కిడ్నీ స్టోన్స్‌ను మూత్రం ద్వారా బయటకు విసర్జించేలా చేస్తుంది.

**ఆపిల్ సిడార్ వెనిగర్ :** ఇది కాల్షియం ఆక్సలేట్, ఇతర మినరల్స్ వల్ల ఏర్పడిన రాళ్లను ముక్కలు చేస్తుంది. భోజనానికి ముందు ఒక టేబుల్‌స్పూన్ ఆపిల్ సిడార్ వెనిగర్ తీసుకుంటే కిడ్నీలో ఏర్పడిన రాళ్ల ముక్కలు మారి మూత్రం ద్వారా బయటకు పోతాయి.

**తులసి ఆకులు :** ఎండిన తులసి ఆకులను నీళ్లలో వేసి మరిగించి, ఆ నీటిని తాగినా ఫలితం ఉంటుంది. రోజూ మూడుసార్లు ఈ నీరు తాగితే రాళ్లు ఇట్టే కరిగిపోతాయి.

**దానిమ్మరసం :** రోజూ దానిమ్మ, నిమ్మరసం తాగినా ఫలితం ఉంటుంది. ❑

# విరామం తీసుకోవాల్సిందే..

ఇంటిపనీ, ఆఫీసుపనీ ఎంత సమర్థంగా నిర్వర్తిస్తున్నా.. అప్పుడప్పుడు అలసట, అసహనం తప్పకపోవచ్చు. ఇందుకు ఈ పొరపాట్లు కారణం కావొచ్చు.

- ఆఫీసు నుంచి ఇంటికొచ్చాక విశ్రాంతి పేరుతో సెల్‌ఫోన్లోనో, ఐపాడ్‌లోనో సినిమాలు చూసేందుకు ప్రాధాన్యం ఇస్తాం. ఆ ప్రభావం మన నిద్రపై పడుతుంది. మగత నిద్ర కాస్తా.. మర్నాడు బడలికను తెచ్చేస్తుంది. దాంతో ఆ ప్రభావం పనిపైనా పడుతుంది. అందుకే నిద్రపోయే ముందు కనీసం గంట ముందు.. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు దూరంగా ఉండటం అవాటు మార్చుకోవాలి.
- కార్యాలయంలో పనిచేసే బల్లపై, రకరకాల కాగితాలూ, పెన్నులూ, తినే పదార్థాలు, వంటివన్నీ పేర్చేస్తున్నారా? వన్నీ తెలియకుండానే మానసిక శక్తినిహరించేస్తాయంటున్నారు కొన్ని అధ్యయనాలు. కాస్త తీరిక చేసుకుని అన్నీ ఓ క్రమంలో పెట్టి చూడండి. చెత్తను తీసేయండి ఎంత ప్రశాంతంగా ఉంటుందో మీకే అర్థమవుతుంది.



- ఈరోజుల్లో కంప్యూటరుతోనే ఎక్కువ పనులు, మరి మీరు కూర్చున్న స్థలంలో వెలుతురు సరిగా ఉందో లేదో చూసుకున్నారా? తక్కువ వెలుగులో కూర్చుని పని చేయడం, జిగేల్‌మనేంత వెలుతురు ఉంచుకోవడం రెండూ పొరపాటే. వీటివల్ల నష్టాలు వెంటనే కనిపించకపోవచ్చు. కానీ కళ్ళు త్వరగాఅలసిపోతాయి. మీ సిస్టమ్ లైటింగ్ పరిశీలించుకోండి.
- . ఆఫీసుకు వెళ్లింది మొదలు.. గంటల తరబడి కూర్చుని పనిచేస్తుంటాం. దానివల్ల బరువు పెరగడం ఒక్కటేకాదు. శక్తి కూడా తగ్గుతుంది. అందుకే అవకాశం వచ్చినప్పుడల్లా బరువు పెరగడం ఒక్కదే కాదు. శక్తి కూడా తగ్గుతుంది. అందుకే అవకాశం వచ్చినప్పుడల్లా విరామం తీసుకోండి. లేదంటే ఈ ప్రభావం మెదడుపై పడి క్రమంగా ఒత్తిడి మొదలవుతుంది. అలసలాట తప్పదు, ఐదు నిమిషాల విరామమైనా తీసుకుంటూ ఉంటే సాంత్వన దొరుకుతుంది. ❑

# పిల్లల్లో జ్ఞాపకశక్తికి..

కొంతమంది పిల్లల్ని ఏం అడిగినా.. తెలియదు, మర్చిపోయా వంటి సమాధానాలు వస్తుంటాయి. మరి ఇలాంటి పిల్లలు చురుగ్గా ఉండి.. చకచకా సమాధానాలు చెప్పాలంటే ఏం చేయాలి?

- ఒమేగా-3, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లతో నిండిన ఆహారాన్ని ఇవ్వాలి. అలాగే పండ్లూ, కూరగాయాలూ, తృణ ధాన్యాలూ, గింజలూ, చేపలను భోజనంలో చేర్చండి. సమతుల్య ఆహారం మెదడును ఆరోగ్యంగా ఉంచి జ్ఞాపకశక్తిని పెంచుతుంది.
- పిల్లలకు తగినంత నిద్ర అందుతోందో లేదో చూసుకోండి. ఎందుకంటే జ్ఞాపకశక్తికీ, నిద్రకీ దగ్గర సంబంధం ఉంది. అలాగే పిల్లలు ఆటలాడు కొనేలా, వ్యాయామం చేసేలా వారిని ప్రోత్సహించండి. ఈ విధమైన శారీరక శ్రమ మెదడులో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. పిల్లలు చురుగ్గా ఉండేలా చూస్తుంది.
- పజిల్స్, చెస్ వంటి జ్ఞాపకశక్తిని మెరుగుపరిచే ఆటల్లో చిన్నారుల్ని నిమగ్నం చేయండి. పుస్తకాలు చదివించి.. అందులో ప్రశ్నలు అడగండి. లేకపోతే వాళ్ల అర్థం చేసుకున్న దాన్ని ఒక కథలా చెప్పమనండి. ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతుంది.
- కొన్ని విషయాలు ఎంత చెప్పినా అర్థం కావు. అలాంటప్పుడు బొమ్మలు వేసి చెప్పండి. యానిమేషన్ కథలుంటే చూపించండి. ఎందుకంటే కొందరు పిల్లలు చిత్రాల రూపంలో చూసిన విషయాన్ని ఎప్పటికీ మర్చిపోరు. అలాగే వాళ్లకి ఏమైనా ఒత్తిడి ఉందేమో తెలుసుకోండి. ఆ వయసులో ఒత్తిడేంటి అనుకోవద్దు. ఆ చిట్టిబుర్రకీ ఎన్నో సమస్యలుండొచ్చు. మాట్లాడి అదేం పెద్ద సమస్యకాదు. నాన్నా అని సరిద్దచెప్పండి. వాళ్ల ఆసక్తి చూపిస్తే ధాన్యం నేర్పించండి. ❑



# మొటిమలను తగ్గించే చింతపండు..

వంటకాలకు పుల్లపుల్లటి రుచిని అందించే చింతపండు.. సౌందర్య పోషణలోనూ ఉపయోగ పడుతుందన్న విషయం చాలామందికి తెలిసుండదు. కానీ మొటిమలు, మచ్చలు.. వంటి చర్మ సమస్యల్ని తగ్గించడం దగ్గర్నుంచి ముఖ కాంతిని పెంచేదాకా.. అందాన్ని ఇనుమడింపజేసే శక్తి దీని సొంతం అంటున్నారు సౌందర్య నిపుణులు. ఈ క్రమంలో చింతపండుతో ఇంట్లోనే తయారుచేసుకొనే కొన్ని ఫేస్‌ప్యాక్స్ ఏంటో తెలుసుకుందాం.

**మొటిమలకు...** నిమ్మకాయంత పరిమాణంలో చింతపండును తీసుకొని దాన్ని పావుకప్పు



వేడినీటిలో వేసి కాసేపు నాననివ్వాలి. ఆపై దీన్నుంచి పిప్పిని వేరుచేయాలి. ఇందులోంచి టేబుల్ స్పూన్ గుజ్జును తీసుకోవాలి. దీనికి ఒక చెంచా ముల్తానీ మట్టి, కొద్దిగా రోజ్‌వాటర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి ముఖానికి, మెడకు మాస్క్‌లా వేసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒకేసారి ఎక్కువ మొత్తంలో చేసుకొని ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవచ్చు. ఈ ఫేస్‌ప్యాక్ తరచుగా వేసుకుంటూ ఉంటే మొటిమల సమస్య క్రమంగా తగ్గుముఖం పడుతుంది అంతేకాకుండా చర్మం కొత్త మెరుపును సంతరించుకుంటుంది.

**ప్రకాశవంతమైన చర్మం కోసం...** టేబుల్‌స్పూన్ చింతపండు గుజ్జును తీసుకొని దానికి అరచెంచా పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి రాసుకొని ఇరవై నిమిషాల తరువాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ మీ చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది.

**బ్లీచ్‌గానూ....** చింపతండు గుజ్జుకు అరటిపండు గుజ్జు, శెనగపిండిన జతచేసిపేస్ట్‌లా చేసుకోవాలి.దీనిని చర్మానికి పట్టించి ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఈ మిశ్రమం బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేసి చర్మాని శుభ్రం చేస్తుంది.

**స్క్రబ్‌గా...** చింతపండు గుజ్జును కొద్ది మొత్తంలో తీసుకొని దానికి టేబుల్‌స్పూన్ నిమ్మరసం, అరచెంచా బేకింగ్ సోడా, చెంచా పంచదార కలపాలి. ఈ మిశ్రమంతో శరీరాన్ని మృదువుగా మర్దన చేసుకొని పదిహేను నిమిషాల తర్వాత వేడినీటితో స్నానం చేయాలి. ఈ మిశ్రమం జిడ్డు చర్మం కలిగిన వారికి, మొటిమల సమస్యతో బాధపడే వారికి మంచి ఔషధంలా పనిచేస్తుంది.

**టోనర్‌గా...** రెండు చెంచాల చింతపండు రసాన్ని తీసుకొని.. దీనికి రెండు చెంచాల టీ డికాషన్‌ను కలపాలి. ముఖం కడుక్కున్న తర్వాత ఈ మిశ్రమంలో దూదిని ముంచి ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లటి నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన అంశం ఏంటంటే చింపండును చర్మానికి నేరుగా రాసుకోకూడదు. దీనిని ఇతర పదార్థాలతో కలిపి మాత్రమే వాడాలి. అంతేకాదు. చింతపండును ఉపయోగించడం వల్ల కొంతమందిలో అలర్జీ వంటి దుష్ప్రభావాలు కూడా రావచ్చు. కాబట్టి ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసిన తర్వాతే ఉపయోగించడం మంచిది. ❑

# వినాయకుడిని నిమజ్జనం ఎందుకు ?

ఆధ్యాత్మికం

భాద్రపదమాసంలో ఎటుచూసినా పచ్చదనమే కనిపిస్తుంది. ఆ ప్రకృతిలో తిరగడమే ఓ పండుగలా తోస్తుంది. సృష్టికి కారణమైన శక్తికి ప్రతిరూపంగా, ఆ వాతావరణం నిలుస్తుంది. ఆ శక్తిని తల్చుకుంటూ, తమ జీవితాలు ఎలాంటి ఆటంకాలూ లేకుండా ముందుకు సాగిపోవాలనుకుంటూ.. విఘ్నాధిపతి అయిన వినాయకుడిని కొలుచుకుంటాము. అదే వినాయక చవితి. వినాయక చవితి సంప్రదాయం యావత్తూ, ప్రకృతికి అనుగుణాగానే సాగుతుంది. నదులోను, వాగులలోనుదొరికే ఒండ్రుమట్టితో ఆ స్వామి ప్రతిమను రూపొందిస్తాము. ఏకవింశతిపత్రపూజ పేరుతో 21రకాల ఆకులతో ఆయనను కొలుస్తాము. ఇలా కొలుచుకున్న స్వామిని, ఆయనను పూజించిన పత్రితో సహా నిమజ్జనం చేస్తాము. సృష్టి, స్థితి, ఆయనే మూడు దశలూ ఈ పూజలో కనిపిస్తాయి. ఈ మూడింటికి విరుద్ధంగా పూజ సాగిందంటే.. అందులో ఏదో కృత్రిమత్వం మొదలైందనే అర్థం. వినాయకుడి పూజ కోసం మట్టి విగ్రహం, పత్రాలు ఉపయోగించడం వెనక మరో కారణం కూడా కనిపిస్తుంది. ఒండ్రు మట్టిలోనూ, పత్రాలలోనూ ఔషధ గుణాలు ఉంటాయి. గణపతికి చేసే షోడశోపచార పూజలో భాగంగా మాటిమాటికీ ఈ విగ్రహాన్ని, పత్రాలనూ తాకడం వల్లా.. వాటిలోని ఔషధ తత్వం మనకి చేరుతుంది పూజ ముగిసిన తర్వాత ఓ తొమ్మిది రోజుల పాటు ఆ విగ్రహాన్నీ, పత్రాలనూ ఇంట్లో ఉంచడం వల్ల.. చుట్టూ ఉన్న గాలిలోకి ఆ ఔషధ గుణాలు చేరతామయి.

ఇలా తొమ్మిది రోజులపాటు విగ్రహాన్నీ, పత్రాలనీ ఇంట్లో ఉంచుకున్న తర్వాత దగ్గరలో ఉన్న జలాశయంలో నిమజ్జనం చేస్తాము. ఈ క్రతువులో ఎక్కడా ఎలాంటి శేషమూ మిగలదు. అంతేకాదు ! వినాయక చవితి నాటికి వర్షాలు ఊపదుకుంటాయి. వాగులూ, నదులూ ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటాయి. అలాంటి సమయంలో తీరం వెంబడి మట్టి విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల వరద పోటు తగ్గే అవకాశం ఉంటుంది. పైగా ఈ కాలంలో ప్రవహించే నీటిలో క్రిమికీటకాలు ఎక్కువగా ఉంటాయని అంటారు. నిమజ్జనంలో విడిచే పత్రితో నీరు కూడా క్రిమి రహితంగా మారిపోతుందన్నది పెద్దల మాట. అందుకేనేమో! నిమజ్జనం చేసే ఆచారం ఉన్న దసరా, బతుకమ్మ పండుగలు కూడా వర్షరుతువులోనే వస్తాయి. ఇదండీ నిమజ్జనం వెనుక ఉన్న విశేషం. అయితే ప్రకృతి పరమైన విశేషాలతో పాటు ఇందులో సామాజికాంశాలూ లేకపోలేదు. వాడవాడలా వినాయక చవితి విగ్రహాలు వెలసిన తర్వాత, ఇరుగూపొరుగూ కలిసి కోలాహలంగా ఈ వేడుకని జరుపుకోవడమూ చూడవచ్చు. మొహమాటాన్ని వీడి నలుగురితో ఆడుతూ పాడుతూ బంధాలని పెంచుకోవడమూ జరుగుతుంది. అయితే ఆ వేడుకలోని హోరు శృతి మించడం, ప్రతిష్ట కోసం భారీ రంగు విగ్రహాలని నీటిలో కలపడం.. నిమజ్జనం వెనుక ఉన్న ఉద్దేశాలని దెబ్బతీస్తున్నాయి. ప్రకృతిని కొలవడం, భక్తితో పూజించడం అన్న లక్ష్యాలని పక్కన పెట్టి ప్రకృతి వినాశనానికీ, ఆడంబరానికీ పెద్ద పీట వేస్తున్నాయి. ❑

## తప్పు చేయని చంద్రబాబునాయుడుని కక్ష పూరితంగా జైలులో పెట్టారు

**కావలి ప్రతిభా భారతి**



వంగర, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో జగన్‌రెడ్డి కక్ష కార్పణ్యంతో ఎటువంటి తప్పు లేకుండా చేయని నేరానికి కావాలని చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసు పెట్టి అక్రమంగా అరెస్ట్ చేశారని మాజీ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. సోమవారం ఆమె మండలంలో గల ఎం.సీతారాంపురం, కె.కొత్తవలస గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. పోలీసులు, జగన్‌మోహన్‌రెడ్డి కలిసి చంద్రబాబునాయుడుపై పెట్టిన కేసు తప్పా మా నాయకుడు ఎటువంటి తప్పు చేయకుండా జైలులో పెట్టారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎటువంటి ఆధారాలు లేకుండా లేని దాన్ని సృష్టించి ముందస్తు నోటీసులు, సమాచారం లేకుండా అరెస్ట్ చేసి జైలులో పెట్టడం జగన్‌రెడ్డి దుర్మార్గానికి నిదర్శనమన్నారు. 16 నెలలు జైలులో ఉన్న జగన్‌రెడ్డి ఎలాగైనా చంద్రబాబునాయుడును జైలులో పెట్టాలని తప్పు లేకుండా అరెస్ట్ చేయడం చాలా తప్పు చేసి అన్యాయానికి వడి కట్టారని ధ్వజమెత్తారు. ఏ తప్పు చేయని మా నాయకుడు చంద్రబాబునాయుడని, నిర్దోషిగా బయటకు వస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ముందుగా ఎం.సీతారాంపురంలో, కె.కొత్తవలసలో తెలుగుదేశం నాయకుడు గుడివాడ కన్నంనాయుడు మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి మాజీ చైర్మన్ పైల వెంకటరమణ, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు బి.త్రినాధులు, శాశపు కేశవనాయుడు, తెలుగుదేశం సీనియర్ నాయకులు లెంక సింహాలు, గంటెడ అప్పలనాయుడు, గుడివాడ గోవింద తదితర దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజాంలో కల్తీ వాటర్ బాటిల్స్? చోద్యం చూస్తున్న అధికారులు



రాజాం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో కల్తీ టీపొడి, కారం, చాలా నాశిరకమైన నిత్యావసర వస్తువులు చెలామణి అవుతున్నాయి. ఇటీవల కాలంలో వాటర్ కంపెనీ నుంచి తయారైన నాశిరకమైన వాటర్ ప్యాకెట్లు, బాటిల్స్ బార్ అండ్ రెస్టారెంట్‌లలో, పాన్‌షాపుల్లో దర్శనమిస్తున్నాయి. వాటర్ బాటిల్స్ ప్యాకెట్స్ తయారు చేయాలంటే తప్పనిసరిగా ఐఎస్ఐ అనుమతి తీసుకోవాలి. తప్పనిసరిగా బార్ కోడ్‌ను కలిగి ఉండాలి. అవేమీ లేకుండా తూతూ మంత్రంగా పొగిరి సమయంలో ఆర్కే సంస్థకు చెందిన వాటర్ మినరల్ ప్లాంట్లులో తీర్థ కంపెనీతో వాటర్ బాటిల్స్ తయారు చేస్తున్నారు. ఆ వాటర్ బాటిల్ లేబుల్‌పై ఎటువంటి ఐఎస్ఐ, బార్ కోడ్ లేకుండా తయారు చేస్తున్నారు. ఈ కంపెనీలపై ఆహార కల్తీ నిఘా అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. ఇది ముమ్మాటికి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడటమే అని తెలుస్తోంది. తక్షణమే అధికారులు స్పందించి ఆయా కంపెనీలపై చర్యలు తీసుకోవల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఏపీపేటలో వసంతపూజ



బూర్జ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని ఏపీ పేట గ్రామంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని మహిళలందరూ వసంత పూజలను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. బూర్జ వేద పండితులు అంపోలు కేశవశర్మ మంత్రోశ్చరణతో సాంప్రదాయబద్ధంగా ఈ పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో అనేక మంది మహిళా భక్తులు పాల్గొన్నారు. అలాగే లక్కిపురం పంచాయతీ గ్రామంలో వినాయక విగ్రహం వద్ద భజన నిర్వహించారు. చిన్న కురంపేట గ్రామంలో పరిసర ప్రాంతాల భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. అనంతరం వినాయక నిమజ్జనం నిర్వహిచారు.

## పండిట్ దీన్‌దయాల్ సేవలు ఆదర్శం



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

జనసంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ సేవలు ఆదర్శమని బిజెపి జిల్లా కార్యదర్శి వల్లంపాటి కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక వికెపి ఫంక్షన్ హాలులో దీన్‌దయాల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ మోర్చ కార్యదర్శి మంగి లక్ష్మి, సాలిన ఢిల్లీ, బాబూరావు, ఎర్రయ్య, దుర్యోధన, రాంప్రసాద్, నారాయణ, లిమాయి, రఘు, భగవాన్, సాలిన కిషోర్, కేశవ, తులసయ్య, మురళీ బెహరా తదితరులు పాల్గొన్నారు.

## పెదలక్ష్మిపురం రొయ్యలచెరువులపై చర్యలు తీసుకోండి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలం పెద్దలక్ష్మిపురం రొయ్యల చెరువుల వల్ల నీరు కలుషితమై రైతులు నష్టపోతున్నారని బిజెపి మహిళా మోర్చ కార్యదర్శి మంగి లక్ష్మి అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో ఫిర్యాదు చేశారు. పంట కాలువలకు కలుషిత నీరు చేరడం వల్ల రైతులు పంట నష్టపోయి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షులు భిర్లంగి ఉమామహేశ్వరరావు అట్టాడ రవిబాబ్జీ దృష్టికి కూడా సమస్యలను తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉలాసి ఎర్రయ్యరెడ్డి, ధర్మరాజు, మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించాలి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలని జనసేన నాయకులు దాసరి రాజు కోరారు. విజయవాడ ధర్నాకు వెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తలను అడ్డుకోవడం పట్ల నిరసనగా బస్టాండ్‌లో మానవహారం, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నీలవేణి, కలియా, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే అశోక్ ఆదివారంరాత్రి పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని నిర్బంధించిన అంగన్వాడీ కార్యకర్తలకు బాసటగా నిలిచారు. న్యాయమైన డిమాండ్లును పరిష్కరించాలని శాంతియుత ధర్నాకు వెళ్తున్న వారిపై చర్యలు సరికాదని అన్నారు. అంగన్వాడీలకు సంపూర్ణ మద్ధతు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్‌కొండ శంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## 13వ రోజు రిలే నిరాహారదీక్షలో మున్సిపాలిటీ నాయకులు




ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో 13వ రోజు మున్సిపాలిటీ నాయకులు దీక్షలో కూర్చున్నారు. నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్‌యాదవ్, కౌన్సిలర్లు ఆశి లీలారాణి, గేదెల శేఖర్, నారాయణబెహరా, నందిగాం కోటి, మల్లా వైకుంఠరావు, నిమ్మన మోహన్, గిన్ని కేశవరావు, గోవింద్ మహాపాత్రో, మట్ట పాపారావు, రెయ్యి పురుషోత్తం, కోరాడ లక్ష్మమ్మ, లోపింటి తారకేశ్వరరావు, తదితరులు కూర్చున్నారు.

## ఎం.తోటూరులో ఘనంగా కుంకుమపూజలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలం మండపల్లి పంచాయతీ ఎం.తోటూరు గ్రామంలో ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహాగణపతి మండపం వద్ద నిర్వహించిన కుంకుమపూజల్లో 70 మంది మహిళలు పాల్గొన్నారు. పెద్దఎత్తున పూజలు నిర్వహించారు.

## వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మేఘవరం సచివాలయంలో సోమవారం సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆయుష్మాన్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సూరాడ రాజారావు, కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, సెక్రటరీ విద్య, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీలోని చెత్త నుంచి సంపద సేకరణ కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ అధ్యక్షతన స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు సత్కరించారు. అలాగే పారిశుధ్య కార్మికులతో కలిసి కాఫీ తాగుతూ వాళ్లకు ప్రేరణ కలిగించి ప్రోత్సహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి మీతో సాధ్యపడుతుందని చెప్పి మానసికంగా సిద్ధపడేలా చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రేమలీల, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే చంద్రబాబుపై అక్రమ కేసులు



ఆమదాలవలస, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించారని టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. సోమవారం టీడీపీ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షకు మద్ధతుగా మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని, ప్రశ్నించిన వారి గొంతును నొక్కి అక్రమ కేసులు పెట్టి జైలుపాలు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నిరంకుశ పాలపకు చరమగీతం పాడేరోజు దగ్గరలోనే ఉందని మండిపడ్డారు. 32 అవినీతి కేసుల్లో ముద్దాయిగా ఉన్న భారతదేశంలో ఏకైక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. చంద్రబాబును ప్రత్యక్షంగా ఎదుర్కొనే దమ్ము లేక, రానున్న ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతోనే ఈ అక్రమ అరెస్టని అన్నారు. రానున్న రోజుల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, అన్నెపు రామకృష్ణ, మొదువలస రమేష్, నూకరాజు, తమ్మినేని అమర్నాథ్, సుజాత, ఎండ అప్పలనాయుడు, బగాది భాస్కరరావు, సనపల నర్సింగరావు, కూన సంజయ్, రాడ విజయ్‌కుమార్ సంపదరావు మురళీధర్, నేతింటి జ్యోతిశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## దీన్‌దయాల్ సేవలు చిరస్మరణీయం



ఆమదాలవలస, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మానతావాద సిద్ధాంత కర్త, అంత్యోదక స్ఫూర్తి ప్రదాత పండిట్ దీన్‌దయాల్ దేశానికి చేసిన సేవలు అమోఘమని, సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తి ప్రభుత్వ పథకాల్లో భాగస్వాములు కావాలని తన జీవితం అంకితం చేసిన సమాజ సేవకుడు, ప్రంచంలో భారతీయ జనతాపార్టీ అతిపెద్ద పార్టీగా ఏర్పడడానికి పునాదులు వేసిన రాజకీయ నాయకుడని నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపునాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతాడ అప్పారావు, సీనియర్ నాయకులు సనపల రామారావు, పైడి ఏకాంబేశ్వరరావు, సింగూరు గోవిందరావు, సంపతిరావు రామారావు, మొదలవలస కృష్ణ, ఎన్ని ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## జగనన్న పాలనలో ప్రజలంతా సురక్షం



పాతపట్నం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు సురక్షితంగా ఉన్నారని పాతపట్నం వైసీపీ శ్రేణులు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాతపట్నం వైసీపీ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు, కులాలకు, వర్గాలకు అతీతులుగా ముఖ్యమంత్రి జగనన్న పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా నీతివంతమైన పరిపాలన అందిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో సంక్షేమ పథకాలు గూర్చి ప్రజలు కాలు అరిగిపోయేలా తిరిగేవారని నేడు జగనన్న పాలనలో ప్రతి సంక్షేమ పథకం ప్రజల ఇంటికి అందేలా అమలు చేసే పద్ధతి ఈ దేశంలో ఎక్కడా లేదని ఇటువంటి విధానాన్ని అందించేందుకు ఎన్నో రాష్ట్రాలు సమాయుక్తమవుతున్నాయని తెలిపారు. అధికారం రాకముందు ఇచ్చిన హామీలు అధికారం వచ్చాకపూర్తిస్థాయిలో అమలు చేసి మహానేత కొడుకు జననేత అనిపించుకున్నారని తెలిపారు. పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ప్రతి వీధి, ప్రతి వాడ, ప్రతి ఊరు తిరుగుతూ నియోజకవర్గ ప్రజలు బాగోగులను చూస్తూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ నియోజకవర్గంలో శాంతియుతమైన పరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, జెసిపి విభాగ జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షులు గురాడి అప్పన్న, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, కోదూరు సర్పంచ్ ప్రతినిధి పనుకు మోహనరావు, వైసీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, సిహెచ్‌సి డైరెక్టర్ మజ్జి వరదరాజు, తూర్పు కాపు జిల్లా నాయకుడు టంకాల సుధాకర్, మజ్జి తిరుపతిరావు, మోడల్ స్కూల్ చైర్మన్ ధనుంజయరావు, వైసీపీ సీనియర్ నాయకులు పాలుబోతు బుడ్డు, కనకల బైరాగి, అవనాపు నాగరాజు, పెద్దింటి సుందరరావు, పెద్దింటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.


## దుర్గమ్మవీధిలో అన్నసంతర్పణ



పాతపట్నం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

పాతపట్నం దుర్గమ్మ గుడివీధిలో శ్రీవరసిద్ధి వినాయక నవరాత్రుల సందర్భంగా సోమవారం భారీ స్థాయిలో అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. పాతపట్నం ఎస్ఎన్‌డి మెడికల్, మెయిన్‌రోడ్డు, దుర్గమ్మగుడి వీధి వారు నిర్వహించిన ఈ అన్న సంతర్పణ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు వచ్చి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్న సంతర్పణలో ఎస్ఎన్‌డి యువత ఎంతగానో సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐ.శ్రీధర్, మాజీ ఎంపీడీఓ సలాన చిరంజీవి, పాతపట్నం వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, ఎస్ఎన్‌డి శివ, యువకులు దినేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కుట్రపూరితంగా చంద్రబాబు అరెస్ట్



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కుట్రపూరితంగా అరెస్ట్ చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పద్మశాలి బీసీ సాధికార సమితి డైరెక్టర్ కూచెట్టి కాంతారావు అన్నారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ శాంతియుత నిరాహారదీక్షలు టీడీపీ శ్రేణులు కొనసాగిస్తున్నారు. ఈ దీక్షలో పాల్గొన్న కాంతారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో చేనేత కార్మికులకు అన్ని విధాలా ఆదుకుందని ప్రస్తుత ప్రభుత్వంలో ఆ సామాజిక వర్గానికి ఎలాంటి మేలు జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల జీవన పరిస్థితి దీన స్థితిలో ఉందన్నారు. దేశ విదేశాల్లోని తెలుగువారు చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పప్పు కృష్ణారావు, బెండి రాము, కొన్ని రామకృష్ణ, మొండి చంద్రరావు, దూబ సూరిబాబు, తేరిశెట్టి దశరథ, దాశెట్టి కృష్ణారావు, కూశెట్టి భానుప్రకాష్, కొన్ని చిన్నయ్యతో పాటు మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మట్ట సుందరమ్మ, కర్రి అప్పారావు, టెక్కలి, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషు, జీరు భీమారావు, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, మెండ దమయంతి, రెడ్డి అప్పన్న, లాడి శ్రీనివాసరావు, ధర్మాన నాగరాజు, తంగుడు సునీల్, నాలుగు మండలాల నుంచి హాజరైన చేనేత సోదరులు, కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## బైక్ వేలం

పాతపట్నం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

పాతపట్నం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం జరిగిన బైక్ వేలం పాటలో సబ్ ఇన్‌స్పెక్టర్ వై.లక్ష్మణనాయుడు, పాతపట్నం ఎస్సై మహమ్మద్ యాసిన్ సమక్షంలో కాపు గోపాలపురం గ్రామానికి చెందిన బడియాల అప్పలనాయుడు అనే వ్యక్తి 5వేల రూపాయలకు మోటార్ సైకిల్ సొంత చేసుకున్నారు.



# శ్రీకాకుళం వార్త

25 Glorious years

## దండుమెరక భూములకు పట్టాలు మంజూరు చేయాలి



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి పంచాయతీలోని దండుమెరకలో గల ఏడు ఎకరాల పోరంబోకు భూమిలో 25 మంది రైతులు 40 సంవత్సరాలుగా సాగు చేస్తున్నామని వాటిపై మాకు పూర్తి హక్కులు కలిగించి పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ తహశీల్దార్ జామి ఈశ్వరమ్మకు సోమవారం సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం అందజేశారు. మా తాత ముత్తాతల నుంచి ఆ స్థలంను చదును చేసి సాగు చేస్తున్నామని అప్పట్లో ఈ భూములకు మాకు డిపట్టాలు కూడా ఇచ్చారని దానిపై రుణాలు కూడా తీసుకున్నామన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం పదేళ్లుగా ప్రభుత్వ భూమిని సాగు చేస్తున్న రైతులకు ఆ భూమిపై పూర్తి హక్కులు కల్పిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసియున్నారని ఆ మేరకు భూములపై పూర్తి హక్కులు కల్పించి పట్టాలు మంజూరు చేసి పాస్‌పుస్తకాలు ఇవ్వాలని ఆ వినతిపత్రంలో వారు పేరొన్నారు. గత పది సంవత్సరాలుగా మా సామాజికవర్గానికి చెందిన వారు సర్పంచ్‌లుగా ఉన్నప్పటికి మాకు ఎలాంటి మేలు జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు ఉర్జాన నర్సింహులు, జోగి గున్నయ్య, కాళ్ల నర్సింహులుతో పాటు దండుమెరక భూమి రైతులు కుప్పిలి మురళి, దేవాది మల్లేసు, కూన ఎర్రయ్య, రమేష్, ముత్యాలమ్మ, కుప్పిలి రాజారావు, ముదిరి నాగభూషణ్, కూన నర్సింహమూర్తి, కుప్పిలి మల్లేస్, శివాజీ, దేవాది ఉమా, కూన గవరమ్మ, కుప్పిలి చిన్నమ్మి, అప్పలనర్సమ్మ, రామారావు, గొల్ల మల్లేసు, తదితరులు ఉన్నారు.

## మృతుడు రామజోగి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేత



నరసన్నపేట/జలుమూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

నరసన్నపేటకు చెందిన ఆర్మీ ఉద్యోగి గుడ్ల రామజోగి పాముకాటుకు గురై 20-4-23న మృతి చెందాడు. ఈ మేరకు ఇన్సురెన్స్ మొత్తం 30లక్షల రూపాయల చెక్కును భారతీయ స్టేట్‌బ్యాంక్ అధికారులు మృతుని భార్య భారతికి అందజేశారు. రుప్ప సురేష్, చీఫ్ మేనేజర్ వీరభద్రరావు, సర్వీస్ మేనేజర్ రమణమూర్తి, లోకల్ సెక్రటరీ బాలమురళీకృష్ణ, క్యాష్ ఆఫీసర్ కళ్యాణ చక్రవర్తి, ఫీల్డ్ ఆఫీసర్‌తో పాటు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## పదివేల మందికి అన్నదానం

### అందరికీ ఆదర్శంగా నిలిచిన శ్రీకృష్ణ సేవా సంఘం



వీరఘట్టం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

వినాయక చవితి పంచరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని కూరాకులవీధిలో శ్రీకృష్ణ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమానికి సుమారు 10వేల మంది హాజరై స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆధ్యాత్మిక ఆరాధికులు జామి లక్ష్మీనారాయణ నేతృత్వంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు హాజరై సంతృప్తికరంగా భోజనాలను స్వీకరించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి కూడా భారీ సంఖ్యలో ప్రజలు తండోపతండాలుగా హాజరయ్యారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం భారీ ఎత్తున ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజి ఆధ్వర్యంలో లక్ష పత్రి పూజలు అత్యంత దిగ్విజయంగా నిర్వహించారు. అలాగే వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23వ తేదీన బళ్ల వేషాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కూరాకుల వీధిలో ఒకే మాట, ఒకే బాట అనే నినాదంతో ఐకమత్యంతో ముందుకు సాగి కార్యక్రమాలను విజయవంతం చేయడం పట్ల మండలంలో వారి పట్ల ఒక ప్రత్యేక స్థానం ఏర్పడింది.

## సత్యసాయిబాబా మందిరంలో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం



రాజాం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

రాజాం సత్యం మందిరంలో అంధత్వ నివారణ సంస్థ విజయనగరం సౌజన్యంతో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 100 మంది కంటి రోజులకు పరీక్షలు చేయగా, 50 మందికి కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేయడం జరిగింది. వీళ్లకు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో చికిత్సలు చేయిస్తారు. నిర్వాహకులు మాట్లాడుతూ కంటికి సంబంధించిన కంటి నరాలు చికిత్స, రెటీనా సమస్య, కంటి నీటి సమస్య, కంటి రెప్పల సమస్య, చిన్నపిల్లలకు సంబంధించిన ఎటువంటి కంటి సమస్యలు ఉన్నా పరీక్షించి కంటి స్పెషలిస్ట్ వైద్యులచే ఉచితంగా చికిత్సలు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతరావు, సత్యన్నారాయణ, కృష్ణమూర్తి, సాయి, పెంకి చైతన్యకుమార్, వెంకటరావు, కార్తీక్, శ్రీనివాసరావు, వీరభద్రుడు, గోవింద, రాజు, మల్లేష్, శంకర్ ఫౌండేషన్ ఆప్తాలమిక్ మేనేజర్ సురేష్, క్యాంప్ కోఆర్డినేటర్ ఎం.సాయికుమార్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ నాయకులు అరెస్ట్




రాజాం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ప్రతిపక్ష హోదాలో ఉండి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా నేడు తలపెట్టిన మహాధర్నాను చేపట్టేందుకు ఛలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొన్నందుకు తరలి వెళ్లిన అంగన్వాడీలు, నాయకులను ముందస్తుగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అంగన్వాడీ నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది. ఇది ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గ చర్య అని సిఐటియు జిల్లా కార్యదర్శి రామ్మూర్తినాయుడు తెలిపారు.

## సివిల్ రైట్స్‌డే సందర్భంగా రెల్లివీధిలో ప్రత్యేక సమావేశం

కొత్తూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



కొత్తూరులోని రెల్లివీధిలో సివిల్ రైట్స్‌డేను పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ అధికారిణి మరియు స్థానిక తహశీల్దార్ ఎం.పావని, ఎం.చక్రవర్తిలు సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ మేరకు వీరిరువురు మాట్లాడుతూ సివిల్ రైట్స్‌డే ప్రాధాన్యతలను వీధి వాసులకు వివరించారు. గ్రామంలో అంటరానితనం, కులవివక్ష వంటి సాంఘిక దురాచారాలు ఏమైనా ఉన్నాయా అని కమ్యూనిటీకి అధికారులు అడగుగా అటువంటి పరిస్థితులు గ్రామంలో లేవని కమ్యూనిటీ జవాబిచ్చారు. గ్రామస్థాయిలో చాలా రోజులుగా కొన్ని సమస్యలు పట్టి పీడిస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకు రాగా సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వీధిలో కమ్యూనిటీ హాలు లేక వీధిలో చాలా అవస్థలు పడుతున్న సంగతిని అధికారులకు తెలిపారు. అలాగే వీధిలో డ్రైనేజీ కాలువలు ఉన్నా ఎప్పటికప్పుడు పూడికలు పేరుకుపోయి ఆరోగ్య సమస్యలు బారిన పడుతున్న సందర్భాలు ఉన్నాయని తెలుపుతూ పంచాయతీ సర్పంచ్, పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు సేవలు అందిస్తున్నా కాలువలు వెడల్పుగా లేకపోవడంతో చెత్త వాడుక నీరు యధేచ్ఛగా వెళ్లే పరిస్థితులు లేవని తెలియజేశారు. కమ్యూనిటీ చెప్పిన సమస్యలు విన్న అధికార బృందం పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం.పావని, తహశీల్దార్ ఎం.చక్రవర్తి, కొత్తూరు 2 ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనందరావు, ఇన్‌చార్జ్ కార్యదర్శి రంప భట్టు, విఆర్వో జంప రాము, పోలీస్ కానిస్టేబుల్‌లతో పాటు కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టాటా గ్లూకో ప్లస్ స్పోర్ట్స్ డ్రింక్‌ను ఆవిష్కరించిన అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్

ఎల్.ఎన్.పేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ మరియు భారతదేశంలోని అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ యొక్క ప్రాంతీయ స్పాన్సర్ అయిన టాటా గ్లూకో ప్లస్ మార్కెట్ కోసం కంపెనీ అభివృద్ధి చేసిన కొత్త స్పోర్ట్స్ డ్రింక్, టాటా గ్లూకో స్పోర్ట్స్ డ్రింక్‌ను విడుదల చేశారు. ఈ భాగస్వామ్యం ఏఎఫ్ఏతో ఒప్పందంలో భాగంగా వినియోగదారుల అనుభవాలను మెరుగుపర్చడంలో మరింత చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడంలో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ నిబద్ధతను ఏకీకృతం చేస్తుంది.



## ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన టీమిండియా మహిళల జట్టు

**హాంగ్జౌ, సెప్టెంబరు 25:** ఆసియా క్రీడల్లో భారత క్రికెట్టు జట్టు సత్తా చాటింది. టి20 పోటీల్లో స్వర్ణపతకాన్ని సాధించింది. ఫైనల్స్‌లో శ్రీలంకను ఓడించి గోల్డ్‌మెడల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్స్‌లో శ్రీలంకను భారత మహిళల జట్టు 19 పరుగుల తేడాతో ఓడించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలం జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 97 పరుగులు మాత్రమే చేసింది. భారత జట్టులో స్మృతి మంధాన 46 పరుగులు, జెమీమి రోడ్రిగ్స్ 42 రన్స్ చేశారు. శ్రీలంక జట్టులో హాసిని పెరేరా 25 రన్స్, నీలాక్షి డిసిల్వా 23 పరుగులు చేశారు.



## టీమిండియాకు నీ దిష్టి తగలకూడదు!

### మైకేల్ వాన్‌పై వసీం జాఫర్ సెటైర్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ఓపెనర్ వసీం జాఫర్, ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ మధ్య సోషల్ మీడియా వేదికగా జరిగే మాటల యుద్ధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. భారత్, ఇంగ్లండ్ జట్ల ప్రదర్శనలపై కామెంట్స్ చేస్తూ ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు ఒకరిపై ఒకరు జోకులు వేసుకుంటారు. ఇక టిమిండియా అంటే మైకేల్ వాన్ విద్వేషంతో రగిలిపోతాడు. ఎప్పుడూ భారత జట్టుకు వ్యతిరేకంగా పోస్ట్‌లు పెడుతుంటాడు. వాటికి వసీం జాఫర్ దిమ్మతిరిగే కౌంటరిస్తాడు. ఈ ఇద్దరి సోషల్ మీడియా వార్‌ను ఫ్యాన్స్ తెగ ఎంజాయ్ చేస్తారు. అయితే కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ఈ ఇద్దరూ భారత్, ఆస్ట్రేలియా సిరీస్ సందర్భంగా మరోసారి వార్తల్లో నిలిచారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య రెండో వన్డే సందర్భంగా మైకేల్ వాన్ ఆసక్తికర పోస్టు పెట్టాడు. ఎప్పుడూ భారత్‌కు వ్యతిరేకంగా పోస్టు పెట్టే వాన్ ఈ సారి మాత్రం అందుకు భిన్నంగా ట్వీట్ చేశాడు. స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా వంటి టాప్ క్లాస్ ప్లేయర్లు లేకపోయినా కెఎల్ రాహుల్ సారథ్యంలోని భారత జట్టు ఆసీస్‌పై మెరుగైన ప్రదర్శన చేస్తుందంటూ వాన్ కొనియాడాడు. శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్ సెంచరీలతో కదం తొక్కడంతో భారత్ భారీ స్కోరు చేయడం ఖాయమే అని అంటూ టీమిండియా 400 స్కోరు దిశగా అడుగులేస్తోందని కితాబిచ్చాడు. అంతటితో ఆగకుండా వన్డే ప్రపంచకప్ జట్టులో భారత్‌ను ఓడించే జట్టే విజేతగా నిలుస్తుందని జోస్యంచెప్పాడు. ఇక వైకేల్ వాన్ వరుస ట్వీట్లకు వసీం జాఫర్ తనదైన శైలిలో కౌంటరిచ్చాడు. అద్భుతంగా ఆడుతున్న టీమిండియాకు ఎవరి దిష్టి తగలొద్దు అనే అర్థం వచ్చేలా మిరప కాయలు, నిమ్మకాయ,బొగ్గుముక్క వేలాడదీసిన ఫొటోను వాన్‌షేర్ చేశాడు. ఈ పొటోకు భారత్, ఆస్ట్రేలియాఅనే హ్యాష్‌ట్యాగ్ జతచేశాడు. వసీంజాఫర్ ఇచ్చినకౌంటర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## వరల్డ్‌కప్‌కు ముందు టీమిండియాకు మరో శుభసూచకం

### ఈ సారి ట్రోఫీ పక్కాగా మనదే!

**ముంబయి:** ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు వరుస శుభసూచనాలు ఎదురవుతున్నాయి. 2011 వరల్డ్‌కప్ లాగా ఈ సారి కూడా మెగా టోర్నీ భారత్‌లోనే జరుగుతుండటం మొదటి శుభసూచకమైతే రెండోది టీమిండియా ఆటగాళ్ల అరివీర భయంకరమైన ఫామ్. ఈ రెంటితో పాటు భారత్‌కు తాజాగా మరో శుభసూచకం కూడా ఎదురైంది. అదేంటంటే ఈసారి భారత్ ప్రపంచ నంబర్ వన్‌జట్టుగా బరిలోకి దిగనుండటం ప్రపంచ నంబర్ వన్ జట్టైనంత మాత్రాన భారత్ వరల్డ్‌కప్ ఎలా గెలుస్తుందని చాలామందికి సందేహం కలగవచ్చు. అయితే ఐసిసి తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్‌వన్ వన్డే జట్టుగా అవతరించిన విషయం తెలిసిందే. వన్డేలతో పాటు భారత్ మూడు ఫార్మాట్లలోనూ టాప్ జట్టుగా కొనసాగుతుంది. ఆసీస్‌పై తొలి వన్డేలో విజయంతో భారత్ ఈ అరుదైన ఘనతను సాధించింది. వరల్డ్ నంబర్‌వన్ జట్టు హోదాలోనే భారత్ మూడు ఫార్మాట్లలోనూ టాప్‌జట్టుగా కొనసాగుతుంది. ఆసీస్‌పై తొలి వన్డేలో విజయంతో భారత్ ఈ అరుదైన ఘతనలను సాధించింది. వరల్డ్ నంబర్ వన్‌జట్టు హోదాలోనే భారత్ ప్రపంచకప్ బరిలోకి కూడా దిగనుంది. చరిత్రను ఓసారి పరిశీలిస్తే గత రెండు వన్డే వరల్డ్‌కప్‌ల్లో నంబర్‌వన్ జట్లుగా బరిలోకి దిగిన జట్లే జగజ్జేతలుగా ఆవిర్భవించాయి. 2015 వరల్డ్‌కప్‌లో నంబర్‌వన్ టీమ్‌గా బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఐదోసారి వరల్డ్ చాంపియన్‌గా అవతరించగా 2019 వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్ కూడా నంబర్ వన్ వన్డే జట్టుగా బరిలోకి దిగి తమ తొలి వన్డే వరల్డ్‌కప్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. అంతకుముందు 2003,2007 ఎడిషన్లలో కూడా ఆస్ట్రేలియా నంబర్‌వన్ వన్డే జట్టుగా వరల్డ్‌కప్ బరిలోకి దిగి టైటిల్ చేజిక్కించుకుంది. ఈ లెక్కన ఈసారి నంబర్‌వన్డే జట్టుగా రంగంలోకి దిగుతున్న భారత్, వన్డే ప్రపంచకప్‌కు ముచ్చటగా మూడోసారి ముద్దాడటం ఖాయమని అభిమానులు అనుకుంటున్నారు.








## విజయ్‌సేతుపతి కుటుంబాన్ని బెదరించారు

### ముత్తయ్య మురళీధరన్ వ్యాఖ్యలు

**చెన్నై:** దిగ్గజ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని తెరకెక్కుతోన్న చిత్రం 800. ఎంఎస్.శ్రీపతి దర్శకుడు. అక్టోబర్ 6వ తేదీన ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మురళీధరన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. సినిమా విశేషాలను పంచుకున్నారు. అనంతరం ఆయన ఈ ప్రాజెక్టు నుంచి విజయ్‌సేతపతి వైదొలగడానికి గల కారణాన్ని వెల్లడించారు. 800 చిత్రాన్ని తెరకెక్కించాలని మేము ఎప్పుడో అనుకుఅనుకున్నాం. ఐపిఎల్ ఆడుతోన్న రోజుల్లో ఓ సారి మేము ఉన్న హోటల్‌లోనే విజయ్‌సేతుపతి సైతం బసచేశారు. షూట్ నిమిత్తం ఆయన ఆ హోటల్‌లో ఉండాల్సి వచ్చింది. దీంతో మా దర్శకుడు విజయ్‌సేతుపతితో నాకు మీటింగ్ ఏర్పాటు చేశాడు. దాదాపు అయిదు రోజుల తర్వాత రెండు గంటలపాటు ఆయన మాకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. నా ఆట తీరంటే తనకెంతో ఇష్టమని ఆయన నాతో చెప్పారు. ఈ క్రమంలోనే ముము 800 కథ గురించి ఆయనతో డిస్కస్ చేశాం. కథ విన్నాక ఆయన ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కథలో నటించే అవకాశాన్ని తాను వదుకోనని తప్పకుండా భాగం అవుతాననని చెప్పారు. మా మధ్య డీల్‌కూడా కుదిరింది. ఈ క్రమంలోనే తమిళనాడుకు చెందిన పలువురు వ్యక్తుల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడం, కుటుంబ సభ్యులు సైతం బెదిరింపులు ఎదుర్కోవడంతో ఆయన ఈ ప్రాజెక్టు నుంచి పక్కకు జరిగారు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో 800 వికెట్లు తీసిన ఏకైక బౌలర్. శ్రీలంక ఆఫ్ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ జీవిత కథతో తెరకెక్కిన చిత్రం 800. టైటిల్ పాత్రను మధుర్ మిత్తల్ పోషించారు. ఈ సినిమాలో ప్రధాన పాత్రధారుడిగా మొదట విజయ్ సేతుపతిని ఎంచుకున్నారు. దీనిపై పలువురు తమిళులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయ్‌సేతుపతికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. దీంతో ఆయన ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు.



## కపిల్ దేవ్ కిడ్నాప్ .. విడియో వైరల్

**న్యూఢిల్లీ:** భారత దిగ్గజ క్రికెటర్, వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ కపిల్ దేవ్ కిడ్నాప్‌కు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసిన అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. కపిల్‌దేవ్ నిజంగా కిడ్నాప్ అయ్యారా? అని ప్రశ్నిస్తున్నారు. భారత్ మాజీ క్రికెటర్, బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్ సైతం ఇదే ప్రశ్న వేసాడు. కపిల్ దేవ్ కిడ్నాప్‌కు సంబంధించిన వీడియోను ట్వీట్‌చేసిన గంభీర్ ఎవరికైనా ఈ వీడియో క్లిప్ వచ్చిందా? ఇందులో ఉన్నది కపిల్ దేవ్ కానుకుంటున్నా. ఆయన సురక్షితంగా ఉన్నారని భావిస్తున్నా అని క్యాప్షన్‌గా రాసుకొచ్చాడు. ఈ వీడియోలో ఇద్దరు వ్యక్తులు కపిల్‌దేవ్‌ను చేతులు వెనక్కు కట్టి, నోటికి బట్ట కట్టి లాక్కెళ్తున్నారు. వెనక్కు చూసిన కపిల్‌దేవ్ ఏవో సైగలు చేస్తూ కనిపించాడు. అయితే ఈ వీడియో ఓ అడ్వర్టైజ్‌మెంట్ కోసం చిత్రీకరించారని కొందరు అంటుంటే ఇది మార్ఫింగ్ వీడియో అని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. కపిల్‌దేవ్ సురక్షితంగా ఉన్నారని, ఇది జనాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఇంకొందరు తీసిపారేస్తున్నారు. కపిల్‌దేవ్ కిడ్నాప్ అయితే పరిస్థితి గందరగోళంగా ఉంటుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.ఇది అడ్వర్టైజ్‌మెంట్ స్టంట్ అని, జనాలను పిచ్చోళ్లను చేసేందుకు కంపెనీలు ఎంతకైనా దిగజారుతాయి అనేందుకు ఈ వీడియో నిదర్శనమని అభిమానులు మండిపడుతున్నారు. ఈ తరహా వీడియోలు గతంలోనూ వైరల్ అయ్యాయని ఆ తర్వాత ఇవన్నీ వ్యాపార ప్రకటనలుగా తేలాయని నెటిజన్లు గుర్తు చేస్తున్నారు. ఈ వీడియోపై కపిల్‌దేవ్ స్పందిస్తేనే క్లారిటీ రానుంది. ఇక కపిల్‌దేవ్ చివరిసారిగా ప్రధాని నరేంద్రమోడీతో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో కనిపించారు.

## హైడ్రామా తర్వాత పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌కు వీసాలు మంజూరు చేసిన ఇండియా

**న్యూఢిల్లీ:** వారం రోజుల నుంచి కొనసాగిన హైడ్రామా తర్వాత పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు, టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఇండియా వీసాలను మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో 27వ తేదీ రాత్రి దుబాయ్ మీదుగా పాక్ జట్టు ఇండియాకు బయల్దేరనుంది. దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు చేరుకోనుంది. భారత్ వీసాలను మంజూరు చేయకపోవడంతో ఐసిసికి పాక్ క్రికెట్ బోర్డు ఈ రోజు లేఖ రాసింది. ప్రపంచకప్ సమయంలో పాకిస్థాన్‌పట్ల ఇండియా వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని లేఖలో పిసిబి పేర్కొంది. 29వ తేదీన హైదరాబాద్‌లో ప్రాక్టీస్ మ్యాచ్ ఉన్న సమయంలో కూడా ఇంతవరకు వీసాలు మంజూరు చేయలేదని అసహనం వ్యక్తం చేసింది. ఈ పరిణామాల అనంతరం పాక్‌జట్టుకు ఇండియా వీసాలను మంజూరు చేసింది.

# వాణిజ్యం

## నిలకడగా పసిడి ధరలు

**ముంబై, సెప్టెంబరు 25:** రెండు రోజులుగా పసిడి ధరలు స్థిరంగా ఉండడంతో మధ్య తరగతి ప్రజలు షాపింగ్ చేసేందుకు మొగ్గుచూపతున్నారు. ఈక్రమంలో 22 క్యారెట్ల 10 గ్రాముల రిటైల్ ధరలను దేశ వ్యాప్తంగా పరిశీలిస్తే, చెన్నైలో రూ.55,200, ముంబైలో రూ.54,950, ఢిల్లీలో రూ.55,100, కోల్‌కతాలో రూ.54,950, హైదరాబాద్‌లో రూ.54,950, కేరళలో రూ.54,950, పుణెలో రూ.54,950, వడోదరలో రూ.55వేలు, జైపూర్‌లో రూ.55,100, మధురైలో రూ.55,200, నాసిక్‌లో రూ.54,980 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరలు పరిశీలిస్తే, చెన్నైలో రూ.60,220, ముంబైలో రూ.59,950, ఢిల్లీలో రూ.60,100, కోల్‌కతాలో రూ.59,950, బెంగళూరులో రూ.59,950, కేరళలో రూ.59,950, వడోదరలో రూ.60వేలు, జైపూర్‌లో రూ.60,100, లక్నోలో రూ.60,100, మధురైలో రూ.60,220, నాగపూర్‌లో రూ.59,950, నాసిక్‌లో రూ.59,980 వద్ద స్థిరంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, కడప, అనంతపురం, విశాఖపట్నం, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర 54,950 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.59,950లుగా కొనసాగుతోంది. ఇక వెండి రిటైల్ ధరలను పరిశీలిస్తే, కేజీ వెండి ధర రూ.79 వేలుగా విక్రయించబడుతోంది.



## నిధుల సమీకరణకు బ్యాంకుల ప్లాన్ !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** పలు అవసరాల కోసం ఆయా లిస్టెడ్ కంపెనీలు, బ్యాంకులు డెట్ రూట్‌లో నిధులు సేకరిస్తుంటాయి. ఇందులో భాగంగా రెండు రోజుల్లోనే ఏకంగా 18వేల కోట్ల సేకరణకు పూనుకున్నాయి. లిస్టెడ్ కార్పొరేట్‌లు, బ్యాంకులు సెప్టెంబరు 25-26 మధ్య డెట్ మార్గంలో 18,101 కోట్ల వరకు సమీకరించబోతున్నారని తెలిసింది. సోమవారం ఒక్కరోజు దాదాపు 4,671 కోట్లు సమీకరణకు రేడీ అయ్యారు. నెలారంభం నుంచి సెప్టెంబరు 22 వరకు బ్యాంకులు సహా పలు కార్పొరేట్ సంస్థలు 31వేల కోట్లకు పైగా నిధులు సమీకరించాయి. నెలాఖరు నాటికి ఈ మొత్తం 50వేల కోట్లకు చేరుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేళ అదే జరిగితే, ఈ ఆర్థికస సంవత్సరం ప్రారంభం నుంచి డెట్ మార్గంలో 50వేల కోట్లకుపైగా నిధులు సమీకరించడం ఇది మూడోసారి అవుతుంది. ఏప్రిల్‌లో 52వేల కోట్లకుపైగా జూన్‌లో అత్యధికంగా ఒక లక్ష కోట్లకుపైగా ఇప్పటికే ఆయా సంస్థలు సమకూర్చుకున్నాయి. ఇప్పుడు తాజాగా దాదాపు 5వేల కోట్ల సమీకరణ జరుగుతోంది. సెప్టెంబరు 25న 10యేళ్ల కాలానికి శాశ్వత బాండ్ల ద్వారా 2 వేల కోట్లు సమీకరించడానికి ఆర్ఇసి సిద్ధంగా ఉంది. దాదాపు ఏడేళ్ల పరిమితితో శ్రీ సిమెంట్ 700 కోట్లు, 10 యేళ్ల సబార్డినేటెడ్ బాండ్లతో హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో 320 కోట్లు, 21 నెలలతో హెచ్‌డిబి ఫైనాన్షియల్ 300 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నాయి. ఇవికాక మూడున్నరేళ్ల వ్యవధితో గోద్రెజ్ ఇండస్ట్రీస్ 500 కోట్లు, 5యేళ్లతో ఎన్ఎస్‌పి కన్‌స్ట్రక్షన్స్ 551 కోట్లను సమీకరించనున్నాయి. ఇక ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు శాశ్వత బాండ్ల ద్వారా 3వేల కోట్లు, కెనడా బ్యాంకు 10యేళ్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్ల ద్వారా 5వేల కోట్లు, ఐదేళ్ల సామాజిక ప్రభావ బాండ్ల ద్వారా నాబార్డ్ 3వేల కోట్లను నేడు సమీకరించనున్నట్లు తెలిసింది. దేశీయ అతిపెద్ద రుణదాత ఎస్‌బిఐ తన నాలుగవ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్ల జారీ ద్వారా 7.49శాతం కూపన్ రేటుతో 10 వేల కోట్ల రూపాయలను ఇప్పటికే సమీకరించింది.



## రూ.2వేల నోట్ల మార్పిడికి 5రోజులే గడువు!

**ముంబై, సెప్టెంబరు 25:** రెండు వేల రూపాయల నోట్ల మార్పినడికి గడువు దగ్గరపడుతోంది. బ్యాంకుల్లో మార్చుకోవడానికి ఆర్‌బిఐ ఇచ్చిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. అంటే ఇంకా అయిదు రోజులే మిగిలుంది. ఒక వేళ ఇప్పటికీ రూ.2వేల నోట్లు మార్చుకోకుంటే వెంటనే ఆ పని పూర్తి చేయండి. ఆర్‌బిఐ క్లీన్ నోట్ పాలసీలో భాగంగా రూ.2వేల నోట్లను ఉపసంహరించుకున్న విషయం విదితమే. నోట్ల మార్పుడికి మే 23 నుంచి బ్యాంకుల్లో మార్చుకు నేందుకు అనుమతిచ్చింది. ఏదైనా బ్యాంకు శాఖలో ఒక రోజులో గరిష్టంగా రూ.20వేల విలువైన రూ.2వేల నోట్లను మార్చుకోవచ్చు. అదే సాధారణ సేవింగ్స్ అకౌంట్లు, జన్‌ధన్ ఖాతాల్లో డిపాజిట్లకు మాత్రం ఎలాంటి పరిమితీ లేదు. ఒకవేళ ఒకే రోజు రూ.50వేలకు పైబడి డిపాజిట్ చేయాల్సి వస్తే మాత్రం ఐటి నిబంధనల ప్రకారం పాన్ వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. నోట్ల మార్పిడికి స్లిప్ గానీ, ధ్రువీకరణ పత్రం గానీ అవసరం లేదని ఆర్‌బిఐ చెప్పినప్పటికీ, కొన్ని బ్యాంకులు మాత్రం ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని పేర్కొటున్నాయి. సెప్టెంబరు 26, 27 తేదీల్లో నోట్లు మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది. 28న మిలాద్-ఉన్-నబి కారణంగా బ్యాంకులు పని చేయవు. మళ్లీ 29, 30 తేదీల్లో బ్యాంకులు పనిచేయనున్నాయి. ఆయా తేదీల్లో బ్యాంకు పనివేళల్లో పనినోట్లు మార్చుకోవచ్చు. సెప్టెంబరు 1 నాటికి 7శాతం నోట్లు వెనక్కి రావాలని ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయి. గడచిన 25 రోజుల్లో ఎన్ని నోట్లు బ్యాంకులకు చేరాయి. ఇంకా మొత్తంగా ఎన్ని చేరుతాయి? అనేది తెలియరావాలి. అలాగే సెప్టెంబరు 30 తర్వాత రూ.2వేల నోటు గురించి ఆర్‌బిఐ ఏం నిర్ణయం తీసుకుంటోందనేది ఆసక్తికరం. అయితే నిర్దేశిత గడువు దాటిన తర్వాత కూడా రూ.2వేల నోటు లీగల్ టెండర్‌గా కొనసాగే అవకాశం ఉందని, లావాదేవీలకు అనుమతివ్వకుండా ఆర్‌బిఐ శాఖల వద్ద మాత్రమే మార్చుకునేందుకు అవకాశం ఇవ్వొచ్చని తెలుస్తోంది. అదే సమయంలో డెడ్‌లైన్‌లోపు ఎందురు మార్చుకోలేకపోయిందీ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.






## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 25:** దేశీయస్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు, రోజంతా ఒడుదుడుకుల మధ్య కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 14.54 పాయింట్లు లాభపడి 66,023.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 0.30 పాయింట్ల అతి స్వల్ప లాభంతో 19,674.55 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలోరూపాయి విలువ రూ.83.14 వద్ద నిలిచింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్ మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, విప్రో, టిసిఎస్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఎల్అండ్‌టి, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. శ్యామ్ మెటాలిక్స్ షేరు విలువ 2.82 శాతం పెరిగి రూ.447 వద్ద నిలిచింది. ఈ కంపెనీ లిథియం ఐయాన్ బ్యాటరీకి కావాల్సిన అల్యూమినియం ఫాయిల్స్‌ను తయారుచేయనున్నట్లు ప్రకటించింది. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా ఐపిఒలో తొలిరోజు 28శాతం షేర్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. రిటైల్ విభాగంలో పూర్తి షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి.


## హోల్‌మార్క్ ఆప్టో లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబరు 25:** హోల్‌మార్క్ ఆప్టో మెకాట్రానిక్స్ కంపెనీ ఐపిఒ సోమవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. తొలిరోజే ఇన్వెస్టర్లను ధనవంతులను చేసింది. ఏకంగా 65శాతం ప్రీమియంతో రూ.65.25 రేటుకు జాబితా చేయబడింది. అసలు కంపెనీ ఒక్కో షేరును రూ.40 కి విక్రయించగా, ప్రారంభంలోనే రూ.25.25 లాభాన్ని సంపాదించి పెట్టింది. ఐపిఒ లిస్టింగ్ తర్వాత హోల్‌మార్క్ ఆప్టో మెకాట్రానిక్స్ షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కుచేరాయి. దీంతో కంపెనీ షేర్లు రూ.68.50 రేటుకి చేరాయి. కంపెనీ ఐపిఒ 15 సెప్టెంబరు 2023న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడి సెప్టెంబరు 20న ముగిసింది. కంపెనీ ఐపిఒ దరఖాస్తుదారులకు షేర్ల కేటాయింపును 25 సెప్టెంబరు 2023న ఖరారు చేసింది. కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో ఇన్వెస్టర్ల నుంచి బలమైన స్పందనను పొందింది. ఈ క్రమంలో 85.81 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒ రిటైల్ కేటా 75.78 రెట్లు, ఇతర కేటగిరీల్లో 93.27 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ పెట్టుబడిదారులు ఒక లాట్‌కు 3వేల షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుందని కంపెనీ నిర్ణయించింది. అంటే ఇన్వెస్టర్లు ఐపిఒలో పాల్గొనాలంటే 1.20 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఐపిఒకు ముందు కంపెనీలో ప్రమోటర్ల వాటా 87.30 శాతం ఉండగా, ప్రస్తుతం అది 62.54 శాతానికి తగ్గింది.




## డెల్టా కార్ప్ షేరు పతనం

**ముంబై, సెప్టెంబరు 25:** ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలపై ఇటీవల భారత ప్రభుత్వం జిఎస్‌టి పెంచింది. ఇది కాకుండా నిబంధనలు పాటించడంలో గతంలో అలసత్వం వహించారంటూ జిఎస్‌టి విభాగం షాకిచ్చింది. గేమింగ్, క్యాసినో వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రముఖ కంపెనీకి ఈ వ్యవహారంపై నోటీసులు అందాయి. దీంతో దాని షేర్లలో భారీ పతనం నమోదైంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ నుంచి మొత్తం 16,822 కోట్లకు గాను పన్ను నోటీసుఏలు అందినట్లు డెల్టా కార్ప్ తెలిపింది. జులై 2017-మార్చి 2022 మధ్య కాలానికి ఈ నోటీసులు వచ్చినట్లు పేర్కొంది. ఇదే విషయాన్ని గత శుక్రవారం ఎక్స్ఛేంజీలకు కూడా తెలియచేసింది. దీంతో సోమవారం షేరు విలువ ఏకంగా 20శాతం క్రాష్ అయింది. డెల్టా కార్ప్ ఇలా క్రాష్ కావడం దాదాపు 3 నెలల వ్యవధిలో ఇది రెండోసారి. మొదటిసారిగా ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలపై జిఎస్‌టి కౌన్సిల్ 28శాతం టాక్స్ విధించిన సమయంలో ఈ యేడాది జులై 12న 23శాతం నష్టపోయింది. కాగా ప్రస్తుతం 20శాతం పడి పోవడంతో రెండో అతిపెద్ద క్రాష్‌గా నమోదైంది. షేరు వాల్యూ క్షీణతతో డెల్టాకార్ప్ మార్కెట్‌క్యాప్ 4,692 వేల కోట్ల నుంచి 3,850 కోట్లకు పడిపోయింది. ఈ రెండు భారీ క్రాష్‌ల వల్ల ఈ యేడాదిలో 30.91శాతం క్షీణించింది. అయితే మొత్తం టాక్స్ డిమాండ్ విలువలో డెల్టా కార్ప్‌పై 11,140 కోట్లు, దాని అనుబంధ సంస్థలు క్యాసినో డెల్టిన్‌డెన్ జాంగ్, హైస్ట్రీట్ క్రూయిసెస్, డెల్టా ప్లెజర్ క్రూయిసెస్‌పై దాదాపు 5,682 కోట్లకు జిఎస్‌టి విభాగం నోటీసులు ఇచ్చింది. పన్ను డిమాండ్లు కేవలం డెల్టా కార్ప్ ఒక్క సమస్యే కాదు, పరిశ్రమ వ్యాప్తంగా ఉన్నాయి. ప్రస్తుతం మాకు అందిన ఈ నోటీసులు ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా ఉన్నట్లు మా న్యాయనిపుణులు భావిస్తున్నారు. వీటిని సవాలు చేయడానికి అందుబాటులో ఉన్న చట్టపరమైన అన్ని పరిష్కారాలను అనుసరిస్తాము' అని కంపెనీ వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.